డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# ప్రశ్న తంత్ర



ఆంగ్ల మూలం
డాక్టర్ బి.వి.రామన్

తెలుగుసేత
కే.వి.మల్లికార్జునరావు

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

డాక్టర్ **బి.వి. రామన్** జ్యోతిష గ్రంథావళి

# ప్రశ్న తంత్ర

## PRASNA TANTRA

ఆంగ్ల మూలము

**డాక్టర్ బెంగుళూరు వెంకట రామన్**

తెలుగు సేత

**కే.వి. మల్లికార్జునరావు**

**బి.ఇ., ఎం.ఐ.ఇ., ఎమ్.ఎ., బి.ఇడి.,**




ప్రకాశకులు : ☎ 246 2565

**మోహన్ పబ్లికేషన్స్**

**అజంతా హోటల్ ఎదురుగా,**

**కోటగుమ్మం, రాజమహేంద్రవరం-1**

Like us on follow Face book / Mohan publications
google play android app / Mohan publications
www.granthanidhi.com / www.mohanpublications.com
sale e-books at :- dailyhunt...app
www.kinige.com

# విషయసూచిక

మొదటి ముద్రణకు తొలిపలుకు 05
నామాట 06
ఆరవ ముద్రణకు ముందుమాట 06
సాధారణ ఉపోద్ఘాతం 07

అధ్యాయం - 1

ప్రశ్నశాస్త్ర ఉపయోగములు 13
ప్రశ్నవేసే విధానం ఏమిటి ? 13
నిజమైన జ్యోతిష్కుడు 13
పృచ్ఛకుని (లక్షణాల) గురించి 14
ఒకటికంటే హెచ్చు ప్రశ్నలకు జవాబు చెప్పట 15
గ్రహ అవస్థలు 15
అవస్థల ఫలితములు 16
గ్రహ సంజ్ఞలు 16
వివిధ ఇండ్లచే (భావములచే) కల్గు సంఘటనలు 19

అధ్యాయము - 2 భావప్రశ్న

సాధారణమైన అంచనా 20
ఆశించిన ఉద్దేశ్యము నెరవేరుట 21
పాప సంబంధ సమ్మేళనములు 22
ఒకటవ ఇల్లు (భావం) 23
రెండవ ఇల్లు (భావం) 26
మూడవ ఇల్లు (భావం) 28
నాల్గవ ఇల్లు (భావం) 29
అయిదవ ఇంటి ప్రశ్నలు 31
ఆరవ ఇంటి ప్రశ్నలు 36
యజమాని - ఉద్యోగుల సంబంధములు 40
ఏడవ ఇంటి ప్రశ్నలు 41
ఎనిమిదవ ఇంటి ప్రశ్నలు 48
తొమ్మిదవ ఇంటి ప్రశ్నలు 51
పదవ ఇంటి ప్రశ్నలు 54
పదకొండవ ఇంటి ప్రశ్నలు 59
పన్నెండవ ఇంటి ప్రశ్నలు 62

అధ్యాయం - 3 ప్రత్యేక ప్రశ్నలు

ఇల్లువదలి వెళ్ళిన వ్యక్తి తిరిగి వచ్చుట 63
తప్పిపోయిన వ్యక్తి జీవించి యున్నాడా ? లేక మరణించెనా ? 65
ప్రయాణీకుడు జీవించియున్నాడా ? లేక మరణించెనా ? 70
కోట ముట్టడి 74
రోగి స్వస్థత చెందుట 75
దేవతల శాపప్రభావము 77
యజమాని సేవకుల సంబంధాలు 79
వేరొక యజమానితో భవిష్యత్తు 80

| | |
|---|---|
| పోయిన సొమ్ము తిరిగి పొందుట | 81 |
| దొంగయొక్క ఆనవాళ్ళు | 90 |
| సంతానమునకు సంబంధించిన కొన్నిప్రముఖసూత్రాలు | 91 |
| భోజనము గురించి | 94 |
| స్వప్నముల గురించి | 98 |
| క్రీడల గురించి | 99 |
| విభేదాలకు సంబంధించి | 100 |
| ప్రయాణము చేయువాని గురించి | 101 |
| బంధితుడైన ప్రయాణీకుని విడుదల | 102 |
| నావలకు సంబంధించు ప్రశ్నలు | 105 |
| పుకార్లయొక్క నిజానిజాలు | 106 |
| కొనుగోలు అమ్మకముల గురించి | 107 |
| పంటల గురించి | 108 |

అధ్యాయం - 4 మిశ్రమ విషయాలు

| | |
|---|---|
| ధనలాభము | 110 |
| ఇండ్ల సాధారణ నిర్ణయము | 111 |
| సమయ నిర్ధారణ గురించి | 112 |
| వ్యక్తియొక్క స్వంత ఆలోచనల గురించి | 115 |
| కామ సంబంధ విషయాల గురించి | 120 |
| వర్తక వాణిజ్యముల గురించి | 122 |
| వ్యక్తి భవిష్యత్తు గురించి | 123 |
| తాజక సిద్ధాంత దృష్టుల గురించి | 124 |
| ఇథశాల యోగము | 126 |
| ఈసరాఫ యోగము | 127 |
| నక్త యోగము | 127 |
| యమయ యోగము | 128 |
| కంబూల యోగము | 129 |
| కొన్ని ఉదాహరణలు | 130 |
| 1. ధనవంతుడనగుదునా ? | 131 |
| 2. తల్లి ఆయుర్దాయము | 131 |
| 3. సంతానము పొందుట | 132 |
| 4. తప్పిపోయిన వ్యక్తి జీవించగలడా ? మరణించెనా ? | 133 |
| 5. అనారోగ్యం | 134 |
| 6. వివాహము | 135 |
| 7. కార్మికుల సమ్మె ముగింపు | 136 |
| 8. దొంగిలించబడిన ఆస్థి తిరిగి స్వాధీనపడుట | 136 |
| 9. దావాయొక్క ఫలితము | 137 |
| 10. విదేశ ప్రయాణము | 138 |
| 11. ప్రస్తుత ఉద్యోగమును వదిలివేయుట | 138 |
| 12. వృత్తి | 139 |
| సాంకేతిక పదముల విషయసూచిక | 140 |

# మొదటి ముద్రణకు తొలిపలుకు

ప్రశ్న శాస్త్రము లేక ప్రశ్న జ్యోతిష శాస్త్రము అన్నది పేరుపొందిన శాస్త్రమే కాకుండా మనప్రతిరోజునందలి జీవితచర్యలను ప్రభావితం చేసే వెంటనే జరుగబోవు ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగే ప్రాతిపదిక ప్రాముఖ్యం కలదికూడా. విస్తారణమైన వివరణ, ఉదాహరణలతో ప్రస్తుతము సమర్పించుతున్న ప్రశ్నతంత్ర యొక్క ఆంగ్ల అనువాదము జ్యోతిష విద్యార్థులకే కాకుండా జ్యోతిష ప్రావీణ్యులకు కూడా చాలాకాలం నుండిగల కోరకను తీర్చుటకు ఉద్దేశించబడినది. ప్రశ్న తంత్రలో ఈయబడిన వివరణ పద్ధతి నేను చాలా సందర్భాలలో పరీక్షించి, అది చాలా సంతృప్తికరంగా వుండడం గమనించాను.

చాలాకాలం నుండి ప్రామాణికత లోపించి, అనేక రకాల చవక బారు జ్యోతిష పుస్తకాలు బజారులో విపరీతంగా వరదలా కొట్టుకొని వస్తూండడం చేత, ఒకరకమైన చైతన్యం తీసుకురావటం దీని ముఖ్యో ద్దేశము. జ్యోతిషం యొక్క శాస్త్రబద్ధతకు నిజమైన శ్రద్ధ కనపరచే ఉద్దేశం వున్న చదువుకున్న వారి సంఖ్య అదృష్టంకొద్దీ పెరుగుతున్నది కూడా. పాండిత్య సాధికారికతను జ్యోతిష విద్యార్థుల, జ్యోతిష ఔత్సా హికుల, జ్యోతిషవృత్తి ననుసరించు వారి వాస్తవిక అవసరాలను తీర్చ టానికి ఈ పుస్తకం ముఖ్యంగా ఉద్దేశించ బడింది.

ప్రశ్న జ్యోతిషం ఉపయోగించే జ్యోతిష్కుడు తనను సలహా కోరేవారికి తన తీర్పులను శాస్త్రబద్ధంగా మలచటం ద్వారా సలహా ఈయగలిగి వుండాలి. గతించిన సంవత్సరాలలో నా అన్ని పుస్తకాలను ఉత్సాహంగా ఆదరించిన విధంగానే చదువుకున్న ప్రజలచేత ఈ పుస్తకం కూడా స్వీకరించబడుతుందని నేను ఆశిస్తున్నాను.

బెంగుళూరు **బెంగుళూరు వెంకట రామన్**

తేది : 8-8-1969

## నా మాట

**పూజ్యులు నా గురుదేవుల డాక్టర్ బి.వి.రామన్‌గారు అనుమతించగా వారి ఈ పుస్తకాన్ని సామాన్య తెలుగు పాఠకుడికి అర్థం అవటం కోసం, ప్రశ్న జ్యోతిషంవైపు తెలుగు పాఠకుడు ఆకర్షితుడవటం కోసం నా శక్తి మేరకు ప్రయత్నించాను. ముఖ్యంగా పాఠకుడికి సంస్కృతం రాకపోయినా గ్రంథ పఠనానికి ఆటంకం లేని విధంగా అనువదించటం జరిగింది. నా ఈ ప్రయత్నం ఎంతవరకు సఫలీకృతం అయిందో తెలుగు పాఠకులు తెలియజేయ ప్రార్థన.**

**ఈ నా కృషిలో విశేషంగా సహకరిస్తున్న పబ్లిషర్ శ్రీ ఆకుల పవన్ కుమార్‌గార్కి నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నాను.**

**కే.వి.మల్లికార్జునరావు**
తేది. 3-5-1998

## ఆరవ ముద్రణకు ముందుమాట

కొంతకాలంగా అచ్చులో లేని ప్రశ్నతంత్ర ఆంగ్ల అనువాదం యొక్క ఆరవ ముద్రణను ఇందులో అందిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ఉపయోగకరమైన విజ్ఞాన శాఖగా జ్యోతిషపఠనము, జ్యోతిష గుణ గ్రహణము చేస్తున్న చదువుకున్న ప్రజలయొక్క పెరుగుతున్న ఉత్సాహం ఉన్నదన్న సూచనను, చాల తక్కువ వ్యవధిలోనే కొత్తముద్రణ అవసరం వచ్చిందన్న వాస్తవం ధృవీకరిస్తున్నది.

ముఖ్యంగా మన దైనందిన జీవితాలలో ఎదురయ్యే సమస్యలను చేపట్టటానికి ప్రశ్నతంత్ర (గ్రంథము) గొప్ప ఉపయోగముగల ఏకైక ప్రచురణ అవుతుంది.

నా ఇతర అన్ని రచనలకు ఇచ్చినట్లే చదువుకున్న ప్రజలు ప్రశ్నతంత్ర (గ్రంథముకు) కూడా అదేరకమైన హృదయపూర్వక ఆదరణ ఇస్తారని నేను ఆశిస్తున్నాను.

బెంగుళూరు **బెంగుళూరు వెంకట రామన్**

# సాధారణ ఉపోద్ఘాతం

జ్యోతిషశాస్త్రంకి చెందిన మూడు ముఖ్యమైన విభాగాలలో ప్రశ్న జ్యోతిషం అతి ప్రముఖమైనది. జాతకం (ఫలితజ్యోతిషు), ముహూర్తము అన్నవి మిగిలిన రెండు విభాగాలుగా గుర్తింపబడ్డాయి. ప్రశ్నఅడిగిన తక్షణమేవేసిన రాశిచక్రమే భవిష్యత్ సంఘట నలను జోస్యము చెప్పటానికి పునాదిగా తీసుకొనబడుతుంది. ప్రశ్న అడిగిన సమయం ఖచ్చితంగా తెలియ జేయటం అనే అంశమువలన ప్రశ్న జ్యోతిషం ఒకరకంగా ఫలిత జ్యోతిషం కంటే హెచ్చులాభం కలిగి వుంది. నిజానికి ప్రశ్నవేయబడిన సమయం పృచ్ఛకుని (ప్రశ్నవేయువాని) మనస్సులో కలిగిన ఆలోచనయొక్క సరియైన జనన సమయం అవటం చేత దీనికి అధిక ప్రాధాన్యత వుంది. మనఃపూర్వకంగా జవాబుకావాలన్నా, సరియైన ఫలితాలను పొందాలన్నా ప్రశ్నను ఉపేక్షించరానిదిగా (హాస్యము లేనిదిగా, వేళాకోళంకి కాకుండా) అడగాలి. సరదాకి, పెంకెతనంగానూ అడిగే ప్రశ్నలను జ్యోతిష్కుడు బహిష్కరిం చాలి. మనస్సులో కలిగిన ఆలోచనకు, అదేక్షణంలో భచక్రంలోగల గ్రహస్థితికి మధ్యగల సంబంధాన్ని తెలుసు కునే కళే ప్రశ్న జ్యోతిషం అవుతున్నది.ఒక సంఘటన ముందుగా చెప్పడానికి ఇది కిటుకు యిస్తుంది. అందువలన ప్రశ్న జ్యోతిషం అత్యంత ఆచరణాత్మకము, ఉపయోగకరమైన విజ్ఞానశాఖ అవుతున్నది.

ప్రస్తుతము సమర్పింపబడు ఆంగ్ల అనువాదమగు ప్రశ్నతంత్ర అను ప్రశ్న జ్యోతిషమునకు సంబంధించు మూలగ్రంథము నీలకంఠ దైవజ్ఞునిచే రచింపబడెను. కొంతమంది ఉద్దేశం, ఇది నీలకంఠుని ప్రత్యేక రచన కాదనీ, నీలకంఠుని ఉద్గ్రంధమగు "తాజక నీలకంఠీయము"నందలి మూడవ భాగమనీ, మిగిలిన రెండు భాగములు సాముగ్నతంత్ర (మూలసూత్రములు); వార్ష తంత్ర (సంవత్సర ఫలజాతక చక్రము)గా వుంది. ప్రత్యేక రచన అయినా, లేదా ఉద్గ్రంధము నందలి భాగము అయినా, దీనికి ప్రశ్న జ్యోతిష మునకు సంబంధించుముఖ్య విషయములను స్పష్టంగా సులభభాషలో వ్రాయబడిన లక్షణాలు వున్నాయి.

ప్రాచీన ఋషులచే రచింపబడిన ఈ ప్రశ్న జ్యోతిషంకి సంబంధించిన ఎన్నో గ్రంథాలు, ఛప్పన్న లేక షట్పంచాశిఖ, లంపక, ప్రశ్నజ్ఞాన, ప్రశ్న భూషణ, ప్రశ్నసింధు, ప్రశ్న చింతామణి, భువనదీపిక, జ్ఞానేంద్రమాల క్రిష్ణీయ, ప్రశ్నమార్గ మొదలగు అనేక గ్రంథాలున్నా వాటిలో ఆఖరుగాచెప్ప బడిన ప్రశ్నమార్గ అను గ్రంథము ప్రశ్నకు సంబంధిం చిన అత్యంత విస్తార మైన, శ్రమతో కూడిన పరిపూర్ణమైన వివరణములుగల గ్రంథము. ప్రశ్న మార్గ గ్రంథమును నేను ఇంగ్లీషులో విస్తారమైన వివరణతో అనువదించగా అది బహుశా 1979 చివరలో ప్రచురించబడవచ్చును.

నేను ప్రశ్నతంత్రను ఇంగ్లీషులో అనువదించటానికి మూడు కారణా లున్నాయి. ఒకటి, ఇది చిన్నదైనా విస్తారమైన వివరణగలది, రెండు, ఈ గ్రంథము స్పష్టంగా వుండి దీనిలో ఈయబడిన సూత్రాలు చాలావరకు ఆధునిక కాలానికి వర్తింప జేయగల్గినవి, మూడు, నా అనుభవంలో ముఖ్యంగా ఈ పుస్తకం ఆధారంగా చేసుకుని చెప్పిన ఎన్నో జోస్యాలు అద్భుతంగా ఫలించాయి.

ఈగ్రంథరచయిత నీలకంఠ దైవజ్ఞ అతడు వ్రాసిన తాజక, అతడి ఇతర మూలములద్వారా, అతను జ్యోతిష్కుల కుటుంబానికి చెందినవానిగా సేకరించిబడింది. అతను చింతామణి దైవజ్ఞయొక్క మనుమడు, అనంత దైవజ్ఞ కుమారుడు, రామదైవజ్ఞయొక్క సోదరుడు, గర్గ్య గోత్రమునకు చెందిన వాడుగా తెలుస్తున్నది. వర్షతంత్ర ఆఖరిభాగంలో నీలకంఠుడు ఈ గ్రంథాన్ని శక సంవత్సర 1509, అనగా క్రీ.శ. 1567, ఆశ్వీయుజ మాసశుక్లపక్ష అష్టమి (ఎనిమిదవ దినము)న వ్రాసినట్లుగా చెప్పుకొనుట జరిగింది. అతను విదర్భ దేశానికి చెందినవాడుగానూ, ఈ గ్రంథ రచనా సమయానికి అతను 43 లేక 44 సంవత్సరాల వయసువాడని కూడా సాక్ష్యాలు అగుపడు తున్నాయి. నీలకంఠుని ఉద్గ్రంథము నందలి మొదటి రెండు భాగాలైన సాముగ్నతంత్ర వర్షతంత్రలను విశ్వనాథ దైవజ్ఞ అను వ్యాఖ్యాత బహుశా శకసంవత్సరం 1551 అనగా క్రీ.శ. 1639లో వ్రాసి వుండవచ్చు. ప్రశ్న తంత్రగా చెప్పబడుతున్న మూడవ భాగం ఎవ్వరూ వ్యాఖ్యానము చేసియుండ లేదు. ఆ కారణంచేత ప్రశ్నతంత్ర వేరు గ్రంథంగా రూపుదాల్చి వుండ వచ్చును. మూలగ్రంథమును ఇంగ్లీషులో అనువదిస్తున్నప్పుడు అక్షరాలకు కాకుండా గ్రంథకర్తయొక్క అభిప్రాయానికి ప్రాధాన్యత ఈయబడింది.

జ్యోతిషం అన్నది ఒకశాస్త్రబద్ధమైన అంశము. అత్యున్నత భావగర్భిత మైన లోపరహితమైన సంస్కృత భాషనుండి దీని భావాలను ఆధునికమైన, అభివృద్ధి చెందుతున్న భాషవంటి ఇంగ్లీషులోకి తర్జుమా చెయ్యటానికి ప్రయత్నిస్తున్నపుడు కొంచెమైనా గందరగోళం పడుట త్రోసిపుచ్చలేము. నేను ఈ అనువాదం మాటకు మాట సరిగ్గా అర్థం వచ్చేటట్లు మాత్రమే చేయకుండా స్వతంత్రపరంగా చేశాను. హిందూ జ్యోతిషపఠనం అమితంగా అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో పాశ్చాత్య ప్రపంచానికిగానీ, సంస్కృత భాషకుగానీ సంబంధించినంతవరకు తక్కువ పరిజ్ఞానము వున్న హిందూ ప్రజలను, తగు సమాచారము వాస్తవిక అనుభవపూర్వక ఉపయోగ ములను గుర్తింపజేయు ప్రశ్న జ్యోతిషమందలి పద్ధతికి, సన్నిహితులను చేయాలన్నదే ముఖ్యోద్దేశము. విధేయతగల నా ప్రయత్నాలలో నేను ఎంత వరకూ సఫలీకృతుడనయ్యానో విజ్ఞులైన పాఠకులే నిర్ణయించాలి.

ప్రశ్న విచార (ప్రారంభ విషయాలు), భావప్రశ్న (వివిధ భావాలకు సంబంధించు ప్రశ్నలు), విశేష ప్రశ్న (ప్రముఖ ప్రశ్నలు) ప్రకీర్ణాధ్యాయ (ముగింపు సూచనలు) అను నాలుగు అధ్యాయాలుగా ప్రశ్నతంత్ర విభజించ బడింది.

ప్రశ్నవలన ఉపయోగము, గ్రహ సహజ లక్షణాలు, గ్రహ ప్రవృత్తి, వివిధ ఇండ్ల ద్వారా తెలుసుకొనగల్గు విషయాలు వంటి వివరాలకు ఒకటవ అధ్యాయం తెలియజేస్తుంది.

రెండవ అధ్యాయం చాలా విస్తారమైనది. వివిధ ఇండ్లకు సంబంధిం చిన ప్రశ్నలయొక్క ఫలితాలను నిర్ణయించటానికి (కావలసిన) సమ్మేళనము లకు ఇది తెలియజేస్తుంది.

ఇంటినుండి వెళ్ళిపోయినవ్యక్తి తిరిగివచ్చుట, అతడు బ్రతికి వున్నాడా, మరణించాడా, అతను తిరిగి వస్తాడా, రాడా; వ్యాధి, రోగి కోలుకుంటాడా, వ్యాధి లక్షణాలు, వ్యాధి నిర్ధారణము మొ॥ ప్రస్తుత ఉద్యోగం వదిలి, క్రొత్త ఉద్యోగముకోసం వెదకుట;

తగవులు, వాజ్యములు మొ॥ జయాపజయ ములు, దొంగతనము, వస్తువులు పోవుట, దొంగయొక్క వయసు, లింగము మొ॥ వస్తువు పూర్తిగా పోయిందా, లేక దొరుకుతుందా, దొరికేటట్లయితే ఏవిధంగా దొరుకుతుంది; సంతానం; వివాహం; కలలు; ఆహారం; వేట; గొడవలు; బంధనము; సముద్రముపై నావల గురించి; కొనుగోలు అమ్మకం; పంటలు వేయటం మొ॥ అను ప్రత్యేక ప్రశ్నలను మూడవ అధ్యాయం తెలియజేయును.

ధనలాభము, సాధారణ దృక్పథము; లబ్ధి సమయము; ఆలోచనలను గ్రహించుట; స్త్రీల గురించి వాకబు, స్త్రీతోగల సంబంధ లక్షణములు, వాతావరణం, పంటల లక్షణాలు మొదలగువాటికి సంబంధించు ప్రశ్నలను నాల్గవ అధ్యాయం తెలియజేయును. తాజక సిద్ధాంతమునకు చెందు కొన్ని దృష్టులు, యోగములకు సంబంధించిన కొంత ముఖ్యమైన సమాచారం ఇస్తూ నాల్గవ అధ్యాయం ముగించబడింది.

చివరి వరకూ పూర్తి వివరణాత్మకంగా పుస్తకం కొనసాగింది. కొన్ని సందర్భాలలో వివరించబడిన అంశాలు కలగలుపు చేయబడటం జరిగింది. ఉదాహరణకు రెండవ అధ్యాయంలో వివాహం, సంతానానికి సంబంధిం చిన ప్రశ్నల వివరణ వుండగా అవే అంశాలు తిరిగి అధ్యాయం-3లో ఇంకొంత వివరణతో పునశ్చరణ చేయబడ్డాయి. మొత్తంమీద ప్రశ్న జ్యోతిష సరళి అంతా నేర్పుతో పేర్చబడి జ్యోతిష్కుని వివేకానికి వదిలివేయబడింది. ఇందులో ఈయబడిన సూత్రాలను ఈ పుస్తకంలో చేర్చబడని ప్రశ్నలకు కూడా జవాబు చెప్పడానికి ఎంత బాగా అన్వయించవచ్చునన్నది జ్యోతిష్కుని వివేకం మీద ఆధారపడి వుంటుంది.

ఈ పుస్తకంలో పరిగణించబడిన దృష్టులు తాజక సిద్ధాంతానికి సంబంధించినవి. సులభ భాషలోచెప్పాలంటే ముఖ్యమైన దృష్టులు:3/11 దృష్టి (సెక్స్టైల్ అను 60 డిగ్రీలు), కేంద్ర దృష్టి (90డిగ్రీలు), పరస్పర ఎదురెదురు దృష్టి ($180^0$) త్రికోణ దృష్టి (120డిగ్రీలు) మరియు కలయిక దృష్టి (సున్నాడిగ్రీలు) దృష్టికి దానికే చెందువర్తుల పరిధిలేదు. కానీ గ్రహాలకు ఆచరణాత్మకమైన వర్తుల పరిధివుంది. అది రవి-15 డిగ్రీలు, చంద్రుడు12 డిగ్రీలు, కుజుడు-7 డిగ్రీలు, బుధుడు-7 డిగ్రీలు, గరుడు-9 డిగ్రీలు, శుక్రుడు-7 డిగ్రీలు, శని-8 డిగ్రీలు. భౌగోళికపరమైన దృష్టులు పరిగణింప బడలేదు. దృష్టియొక్క, యుతియొక్క స్వభావములు వాటిని కల్గించుచున్న గ్రహముల స్వభావముపై ఆధారపడి వుంటుందని చెప్పబడినా; 90డిగ్రీల, 180డిగ్రీల దృష్టులు సాధారణంగా అనుకూలముకాని దృష్టులుగానూ; 120 డిగ్రీల, 60డిగ్రీల దృష్టులు శుభఫలితాలు ఇచ్చే దృష్టులుగానూ పరి గణించబడుచున్నవి. శుభగ్రహములయొక్క కలయిక శుభఫలితములను, పాపగ్రహములయొక్క కలయిక అశుభఫలితములకు కలుగజేయును. ఉదాహరణకు శని కుజుల కలయిక తప్పకుండా అశుభత్వాన్ని సూచిస్తూ తీవ్రమైన పరిస్థితులను కలుగజేయును. గురుశుక్రుల కలయిక సమానంగా శుభత్వాన్ని సూచిస్తూ శుభప్రదమైన పరిస్థితులను కలుగజేయును.

ప్రశ్న జ్యోతిషంలో గ్రహాలు కారకులుగా మారుతాయి. ఉదాహరణకు మూడవ ఇంటి అధిపతి సోదరుల కారకుడు (అనగా సోదరులను సూచిం చును.) మూడవ ఇంటి అధిపతి శని అగుచూ, లగ్నాధిపతి గురుడుఅగుచూ (ధనుర్లగ్నము) శని గురులు

కలిసి వున్నచో, ప్రశ్న ఇద్దరు సోదరుల నడుమ గల పరస్పర సంబంధము గురించి అయితే, గురునిచే సూచింపబడిన సోదరుడు (పృచ్ఛకుడు) చాలా తీవ్రముగా (విరుద్ధముగా) బాధింపబడటం జరుగుతుంది.

సరిగ్గా అన్వయింపు, విడిపోవు దృష్టుల ఆధారంగా తాజక సిద్ధాంత మందలి యోగాలు ప్రతిపాదించబడ్డాయి. మిగిలిన వివరాలకు నా పాఠకు లకు నా పుస్తకం వార్షఫల్ లేదా ది హిందూ ప్రోగ్రెస్సుడ్ హారోస్కోప్‌ను నేను సూచిస్తాను. తాజక సిద్ధాంతాన్ని అది పూర్తిగా వివరిస్తుంది.

గ్రహముల కారకత్వ విషయంలో నీలకంఠుడు నిస్సందేహంగా వాటిని అందమైన వివరణాత్మకమైన పద్ధతిలో నిర్వహించాడు. కానీ ఇతర ప్రాచీన ప్రామాణిక గ్రంథాలగు ప్రశ్నమార్గ, క్రిష్ణీయవంటి గ్రంథాలయందు సూచింపబడిన కారకత్వములను కూడా మనము ఆశ్రయించవలసి వుంది.

ప్రశ్న చక్రాలను వివరించే సమయంలో నిర్దేశిత నాజూకుతనంకూడా గమనించబడవలసి వుంది. లగ్నాధిపతి ఎల్లప్పుడూ పృచ్ఛకుడుగానీ లేదా అతని ప్రతినిధిగానీ సూచించేది అయినా, లగ్నము, లగ్నమునందలి గ్రహ ముల కూడా సహకారకులే అవుతారు. నిర్దేశిత ఇంటియొక్క అధిపతి సంఘటనయొక్క కారకుడు అవుతాడు. ఉదాహరణకు వివాహమునకు కారకుడు, ఏడవ ఇంటిలో వున్న గ్రహాలు వాటి స్వంతపాత్రగా కొంత ప్రాతినిధ్యం కూడా వహించినప్పటికీ, ఏడవ ఇంటి అధిపతే అవుతాడు. ఆరోగ్యంకి సంబంధించిన విషయాల వరకూ ఒకటవ ఇంటినే పరిశీలిం చాలి. కానీ అనారోగ్యంని ఆరవ ఇల్లు సూచిస్తుంది. ధనంకి సంబంధించిన విషయాలు రెండవ ఇంటికి చెందితే భూములు స్థిరాస్థులను నాల్గవ ఇల్లు సూచిస్తుంది. వివిధ ఇళ్ళు సూచించు సంఘటనలయొక్క కారకత్వముల ఇతర వివరాలకై పుస్తక లోపలి భాగము గమనించగలరు.

తన సోదరుని భార్య గురించిగాని ఒక పృచ్ఛకుడు ప్రశ్నవేస్తే, అప్పుడు మూడవ (సోదర) ఇంటినుండి ఏడవ (భార్య) ఇల్లు అగు తొమ్మిదవ ఇంటిని మనం పరిశీలించాలి. అదేవిధంగా స్నేహితునికి చెందు వస్తువు దొంగిలించబడితే పదకొండు (స్నేహితుడు) నుండి నాల్గవ (ఆస్తి) ఇల్లు అగు రెండవ ఇంటిని పరిశీలించాలి. ఇథషాల మొదలగు యోగములు ఎంత తక్కువ దూరములో (దగ్గరగా) వుంటే ఫలితం అంత హెచ్చుగా నిర్దేశించబడుతుంది. వివాహానికి సంబంధించిన ప్రశ్నలో లగ్నాధిపతి, ఏడవ ఇంటి అధిపతుల మధ్య 90 డిగ్రీల దృష్టి కల్గితే సంఘటన తప్ప కుండా జరుగుతుంది కానీ కొన్ని ఆటంకాలను అధిగమనించవలసి వస్తుంది. చంద్రుని యొక్క స్థితి ఎల్లప్పుడూ పృచ్ఛకుని గానీ లేదా అతని ప్రతినిధియొక్క మనస్సుకి సంబంధించిన మర్మము (కిటుకు) తెలియ జేస్తుంది. సరియైన జవాబును నిర్ధారించటానికి వివిధ ఋజువుల సూచన లను జాగ్రత్తగా తూకంవేసి అంచనా వెయ్యాలి. జ్యోతిష్కుడు ప్రశ్నయొక్క మూలంని పట్టుకుని, ఇతర అనుబంధ అంశాలకు హెచ్చు ప్రాధాన్యత ఇయ్యకుండా సమాధానాన్ని ధైర్యంగా ప్రకటించాలి. అన్ని ప్రశ్నలను ఆయా సంబంధిత ఇండ్లకు, అందున్న గ్రహాలకు లేక ఆధిపత్యము మొదలైన సంబంధిత గ్రహాలకు అన్వయిస్తూ జాగ్రత్తగా పరిశీలించాలి.

కాంతియొక్క మార్పిడి ఈ పుస్తకంలో పరిశీలించబడిన మరియొక అంశము. తనకన్నా మందగతిగల గ్రహమునుండి ఒక శీఘ్రగ్రహము మరియొక దానిని యుతి ద్వారాగానీ లేదా దృష్టిద్వారాగాని దాటితే అప్పుడు కాంతి మార్పిడి జరుగును. మార్పిడి చేయుచున్న గ్రహము సూచించు వ్యక్తియొక్క సహాయముద్వారా ప్రశ్నకు సంబంధించు ఫలితము పొంద బడును. ఆ విధంగా వివాహానికి సంబంధించిన ప్రశ్నలో ఏడవ ఇంటి అధిపతియొక్క కాంతిని బుధుడు లగ్నాధిపతికి మార్పిడి చేయుచున్నచో, అది అనుకూల దృష్టి అయితే, మార్పిడి చేస్తున్న గ్రహం సూచించు వ్యక్తి ద్వారా అనుకూల ఫలితములు కల్గును. దృష్టిగానీ అనుకూలముకానిది అయితే (పాపదృష్టి అయితే) కాంతి మార్పిడి చేస్తున్న గ్రహము సూచించి వ్యక్తి ద్వారా అప్పుడు అపజయము, అసంతృప్తికల్గును.

జాతకచక్రంలో మాదిరిగానే ప్రశ్న జ్యోతిషంలోకూడా సమయ నిర్ధారణ తరచూ చాలాకష్టతరమైనదే అవుతుంది. ఒక ప్రశ్నయొక్క అతి ముఖ్యమైన అంశము ఆ ఫలితం ఎప్పుడు కులుగుతంది అన్నదే. ప్రశ్న జ్యోతిష గ్రంథాలలో సూత్రాలు ఈయబడ్డాయి అన్నది నిస్సందేహమే అయినా, వాటిలో చాలావరకూ పూర్తిగా నమ్మదగినవిగా గుర్తింపబడలేదు. ప్రశ్నయొక్క స్వభావాన్ని అనుసరించి ప్రతి ప్రశ్నకు పరిశీలించబడాలని నేను అనుకుంటున్నాను. సంతానం కలగటం గురించి ఒక ప్రశ్న వేయబడిందను కోండి. ఆ స్త్రీ పూర్ణ గర్భవతి అవుతుండగా ప్రశ్న సమయానికి కారకునికి, లగ్నాధిపతికి 2 డిగ్రీల దూరం వుందనుకోండి. అలాంటప్పుడు మనం సునాయాసంగా ప్రసవం రెండు వారాలలోగా జరుగుతుందని చెపుతూ గోచారంబట్టి సరియగు తేదీని నిర్ణయించవచ్చును. వివాహానికి సంబంధిం చిన ప్రశ్నలో అదేదూరం (యుతి లేక అనుకూలదృష్టి) కారకుల మధ్య గమనిస్తే కారకుడు వున్న చర, స్థిర, ద్విస్వభావ రాశినిబట్టి నిర్ధారించాలి. క్రిష్ణీయ అను ప్రఖ్యాతి చెందిన గ్రంథరీత్యా లగ్నమునకు, కారకునికి మధ్య గల నక్షత్రముల సంఖ్యకు సమానమగు దినములు, అది స్థిరరాశి అయితే, పరిగణింపబడాలి. లగ్నం ద్విస్వభావరాశి అయితే పైన వచ్చిన సంఖ్యకు రెండు రెట్లుగాను, లగ్నం చరరాశి అయితే పైన వచ్చిన సంఖ్యకు మూడు రెట్లుగాను సమాధానం భావించాలి.

అదే గ్రంథములో ఈయబడిన వేరొక విధానము ఈ విధంగా వుంది; లగ్నమునకు, కారకుడు గల ఇంటికి మధ్యగల రాశులను 12చే హెచ్చవేయ వలెను. అటువంటి గుణకార లబ్దము అన్నిరోజులు, మాసములు, లేక సంవత్సరములుగా లబ్దము క్రమంగా చర, ద్విస్వభావ, స్థిర రాశి అయితే సూచింపబడుతుంది. పైన తెల్పిన రెండు పద్ధతులుకూడా అంత సంతృప్తి కరమైన పద్ధతులుగా కన్పించలేదు.

ఇంకొంచెం సంతృప్తికరమైన పద్ధతిగా, లగ్నాధిపతికి, కారకునికి మధ్యగల దృష్టికి చెందు డిగ్రీలను అన్ని రోజులుగా చరరాశి అయితే, అన్ని వారాలుగా ద్విస్వభావ రాశి అయితే, అన్ని మాసాలుగా స్థిరరాశి అయితే పరిగణించటం, తీసుకొనబడింది.

గణనీయమైన జయమునిచ్చు మరియొక పద్ధతి ప్రశ్న చక్రమును వార్షఫల చక్రముగా భావించి, వార్ష ఫలదశలను గణనచేసి ఫలిత సమయ మును నిర్ధారించటం. అయితే ఈ పద్ధతిలో గల ఒకలోటు ఏమిటంటే సమయం మొత్తం 12 మాసాలకు పరిమితం చేయాలి. ఈ పుస్తకంలో ఈయబడిన వాస్తవ ఆచరణీయ ఉదాహరణ సమక్షంలో

పాఠకుడు తనకు బాగున్నదను పద్ధతిని స్వీకరించటం మంచిపని అవుతుంది. సంఘటన జరుగు సమయాన్ని ఖచ్చితంగా నిర్ధారించటం సాధారణంగా కష్టతరమౌ తుంది. కానీ జ్యోతిష విద్యార్థి సాధన ద్వారా సహజంగానే ఏ పద్ధతితనకు అనుసరణీయమో, తెలుసుకొనగల్గి సాధారణంగా అతను జయంసాధిస్తాడు.

ప్రశ్నవేసిన సమయంనందే ఫలిత విత్తనాలు నాటబడినవిగా ప్రతిపా దించే ముందుగా సూచించు ఒకపద్ధతిగా ప్రశ్న జ్యోతిషం గుర్తింపు కల్గి వుంది. ప్రశ్నచక్రమును జ్యోతిష్కుడు వివరించే సమయంలో ఘనమైన దైవికశక్తియొక్క ప్రేరణలచే అతడు సహాయం పొందగల్గివుండాలి.

ఈ విధమైన జ్యోతిష విభాగమును సాధనచేయు జ్యోతిష్కుడు నిర్దేశిత నైతిక బాధ్యతలను కలిగివుండాలి. ఉదాహరణకు అనారోగ్యముతో వున్న తండ్రి మరణము గురించి ఒక ప్రశ్న వేయబడితే సమాధానం వెనువెంటనే ఈయకూడదు. మొట్టమొదటగా జ్యోతిష్కుడు చక్రము ద్వారా పృచ్ఛకుని ఉద్దేశమ ప్రేమాభిమానాలతో ప్రశ్నవేయబడినదా లేక తండ్రి ఆస్తిని కాజేయు పాపపుటాలోచనలతో వేయబడినదా అనుదానిని గ్రహించాలి. అదేవిధంగా భార్యయొక్క లేదా భర్తయొక్క ప్రవర్తనకు సంబంధించిన ప్రశ్నలకు, పృచ్ఛ కుని ఉద్దేశములు అనుమానస్పదములైతే, సమాధానము చెప్పరాదు. ఆవిధంగా జ్యోతిష విద్యార్థికి సమాజపరంగా కొన్ని నిర్దేశిత నైతిక బాధ్యతలు వున్నాయి. ఇతరులకు అపకారము చేయుటకొరకు లేదా భయము, నొప్పి, బాధలను కల్గించుటకు అతని కళ ఉపయోగింపబడరాదు.

ప్రశ్న జ్యోతిషమును ఆరంభించిన వాడు ప్రశ్న చక్రమును వివరించ టంలో చాలా జాగ్రత్తవహించాలి.

విధేయతగల నా పరిధిలో ప్రశ్నతంత్రను ఇంగ్లీషులో ఎంతగా వివ రించవచ్చునో అంతగా అనువదించుటకు నా శక్తి మేరకు నేను ప్రయత్నిం చాను. ఈ నా కృషిలో నేను ఎంతగా సఫలీకృతుడనయ్యానో చదవుకున్న ప్రజలు నిర్ణయించాలి. ఈ అనువాదాన్ని నా పాఠకుల చేతులలో వుంచుతూ ఏదైనా పొరపాట్లు దొర్లివుంటే నేను వారి దయను అర్థిస్తున్నాను.

నా పాఠకులకు జ్ఞానము కల్గించేదిగాను, ఉపయోగకరమైనదిగాను వుంటే, పారితోషికము పొందినట్లుగా నేను భావిస్తాను.

బెంగుళూరు **బెంగుళూరు వెంకటరామన్**

తేది : 8-8-1969

ఓం

శ్రీరస్తు

శ్రీ పరశరాయనమః

## అధ్యాయం - 1

# ప్రశ్నశాస్త్ర ఉపయోగములు

**దైవజ్ఞస్య హిద్దైవేన సదసత్ఫల వాంఛయా ।**
**అవశ్యం గోచరే మర్త్యః సర్వః సముపనీయతే ॥ 1**
**అశ్రౌషీశ్చ పురా విష్ణోర్జ్ఞానార్థే సముపస్థితః।**
**వచనం లోకనాథోఽపి బ్రహ్మ ప్రశ్నాది నిర్ణయం ॥ 2**

శ్లోకము 1,2, : జ్యోతిష్కుల అభిప్రాయము ప్రకారము మానవులంతా (దైవ) ప్రేరణచే తమజీవిత వర్తమానమందలి మంచి చెడులను గురించి తెలుసుకొనుటకు ఆశింతురు. ఒకానొకప్పుడు, సృష్టికర్త బ్రహ్మకూడా ప్రశ్న (జ్యోతిష) శాస్త్రము తెలిసి కొనుటకై విష్ణు భగవానుని దగ్గరకు వెళ్ళెను.

**వివరణ :** మొదటి రెండు శ్లోకములలో ప్రశ్నశాస్త్ర ప్రాముఖ్యత నొక్కి చెప్పబడింది. ప్రతివ్యక్తి దైవ ప్రేరణచే గానీ లేదా తన ఆత్మ ప్రబోధనచేగానీ తనయొక్క తక్షణ భవిష్యత్తును తెలుసుకొనుటకై ఒక జ్యోతిష్కుని సమీపించుట జరుగుతుంది. ఈసందర్భంలో "దైవం" అంటే ఒకఅదృశ్యశక్తిగా భావిస్తే సాధారణంగా (ఆది)వ్యక్తియొక్క గతమునందలి కర్మ అవుతుంది. వ్యక్తియొక్కగత కర్మల ఫలితంగా జ్యోతిష్కుని సంప్రదించాలనే ప్రేరణ కలుగు తుంది. వర్తమాన గ్రహస్థితి ననుసరించి ప్రశ్నశాస్త్రము భవిష్యత్తును తెలియజేస్తుంది.

# ప్రశ్న వేసే విధానం ఏమిటి ?

**తస్మాన్నృపఃకుసుమ రత్నాఫలాగ్రహస్తః ప్రాతః ప్రణమ పరయేదపి ప్రాఙ్ముఖస్థః**
**హోరాంగశాస్త్రకుశలాన్ హితకారిణశ్చ సంపృత్యదైవగణకాన్ సకృదేవ పృచ్ఛేత్॥3**

శ్లోకం 3: ఇంపైన స్వభావము కల్గిన, పాండిత్యము కల్గిన జ్యోతిష్కుని వద్దకు ప్రభాత సమయములో పళ్ళు, పువ్వులు, ధనము తీసుకొని తూర్పు ముఖముగా సమీపించి, జ్యోతిష్కునికి నమస్కరించిన తరువాత అనుకూల ప్రవృత్తిగల ఒకే ఒక ప్రశ్నను వేయవలెను.

**వివరణ :** సాంప్రదాయ ప్రకారము పృచ్ఛకుడు (ప్రశ్నవేయువ్యక్తి) సామాన్యుడైనా లేక యువరాజు అయినా జ్యోతిష్కునికి ప్రశ్నవేయు సమయంలో ఒకనిర్దేశిత విధానం అనుసరించవలసి వుంది. సంప్రదించటానికి ప్రభాతసమయం సరియైనదిగా భావించ బడింది. పువ్వులు, ఫల ములు మొదలైనవి శుభత్వాన్ని సూచిస్తాయి. జ్యోతిష్కుడు అనగా దైవజ్ఞుడు లేక దేవునియొక్క ఉద్దేశ్యము (చిక్కువ్రాతను) విడదీసి చదవుగల్గిన వానిగా భావించాలి. అందువలన జ్యోతిష్కునివద్దకు వినయ విధేయతలతో భక్తిప్రపత్తులతో సమీపిం చాలి. "ఇంపైనస్వభావం"కల్గిన జ్యోతిష్కుడు మాత్రమే సంప్రదించడానికి అర్హుడు. పైన తెల్పిన మూడు శ్లోకములు వరాహ మిహిరునికి అన్వయిస్తాయి.

# నిజమైన జ్యోతిష్కుడు

**శ్లో॥ దశభేదం గ్రహగణితం జాతక మవలోక్య నిరవశేషమపి ।**
**యః కథయతి శుమశుభం తస్య న మిద్యా భవేద్వాణీ ॥ 4**

శ్లోకము4: దశవిధములైన గ్రహస్ఫుటాదులను గణనచేయటంలో మంచి సామర్థ్యం కల్గిన, జ్యోతిషవిద్యయందు ప్రావీణ్యత కల్గినవ్యక్తి (జ్యోతి ష్కుని) జోస్యములు తప్పవు.

**వివరణ :**గ్రహస్ఫుటమును గణనచేయు వివిధ ఖగోళ పద్ధతులను వివరించ వలసిన అవసరంలేదు. ఎందుకంటే ఈ రోజుల్లో రాశిచక్రములు ఇత్యాదులు పంచాంగములను అనుసరించిగానీ లేదా నవీన ఎఫిమరైడులను అనుసరించిగానీ వేయబడుతున్నాయి. పై శ్లోకము "బృహత్ జాతకం" గ్రంథవ్యాఖ్యాత అయిన ఉత్పలునికి ఉద్దేశింపబడినది అందు వలన పైనశ్లోకములో వాడబడిన"జాతక"అనుపదమును కొందరు "బృహత్ జాతకము" నందు ప్రావీణ్యతగా భావిస్తున్నారు.

**శ్లో॥ సమరసారే - వినయావనతాయ దీయమానా ।**
**ప్రభవేత్కల్పలతేవ సత్ఫలాయేతి ॥ 5**

శ్లోకం5: పాండిత్యము, కృషి, అణుకువ కల్గినవారి చేతులద్వారా మాత్రమే జయప్రద మైన ఫలితములు కల్గుటకు అవకాశం ఉంది.

**వివరణ :** జాతకార్ణవం గ్రంథం ఈవిధంగా చెబుతున్నది. "భగవంతు డైన మహేశ్వ రుని స్వంత వాక్యాలలో నీచులకు, గర్విష్టులకు,నాస్తికులకు, ఉగ్రమైనస్వభావము గలవారికి, యోగ్యులుకానివారికి జోస్యము (చెప్పుటకు) ఈయరాదు.

## పృచ్ఛకుని (లక్షణముల) గురించి

**శ్లో॥ ఋజురయమనృజుర్వాఽయం ప్రష్టాపూర్వ పరరీక్ష్యలగ్నబలాత్ ।**
**గణకేన ఫలం వాచ్యం దైవం తచ్చిత్త గతం స్ఫురతి ॥ 1**

శ్లోకము1:ప్రశ్నను పృచ్ఛకుడు మనస్ఫూర్తిగా వేయుచున్నాడా లేదా అనువిషయమును లగ్నముయొక్క బలమునసనుసరించి గ్రహించవలెను. అప్పుడు మాత్రమే జ్యోతిష్కుడు ప్రశ్నయొక్క మంచిచెడులను పరిశీలించవలెను. అతని జోస్యము ఆ విధంగా ప్రేరణ పొందుతుంది.

**శ్లో॥ లగ్నస్థే శశిని, శనౌ, కేంద్రస్థే జ్ఞే దినేశ రశ్మిగతే ।**
**భౌమజ్ఞయోః సమదృశా లగ్నగ చంద్రేఽనృజుః ప్రష్టా ॥ 2**
**లగ్నే శుభగ్రహయుతే సరళః క్రూరాన్వితే భబవేత్కుటిలః ।**
**లగ్నే స్తే సౌమ్యదృశా విధుగురు దృష్ట్యా చ సరళోయమ్ ॥ 3**
**యది గురు బుధయోరేకః పశ్యత్యస్తాధి పంచరిపుదృష్ట్యా ।**
**తత్కుటిలః ప్రష్ట్యా ఖల్వనయోరేకస్తయోః సాధుః ॥ 4**

శ్లోకము2 నుండి 4 : 1. చంద్రుడు లగ్నమునందు, శని కేంద్రము నందు వుండగా బుధుడు అస్తంగత్వముచెందినచో 2. లగ్నమునందుగల చంద్రుని కుజ, బుధులు వీక్షించు చున్నచో 3.లగ్నము నందు ఒక పాపి వున్నచో 4. ఏడవయింటి అధిపతిని గురుడుగానీ, బుధుడుగానీ అనుకూల వీక్షణము కల్గించినచో ఈ సందర్భముల యందు పృచ్ఛకుని ఉద్దేశ్యము నిష్కపటమైనది కానేరదు. 1.లగ్నమునందు ఒక శుభుడు వున్నచో 2. గురునితో పాటు కుజుడుగానీ పూర్ణచంద్రుడుగానీ లగ్నమును వీక్షించుచున్నచో 3 ఏడవయింటి అధిపతిని గురుడుగానీ లేక బుధుడుగానీ అనుకూల వీక్షనమును కల్గించుచున్నచో, పృచ్ఛకుని ఉద్దేశ్యము నిష్కపటమైన నది అగును.

**వివరణ :** పైనతెల్పిన సమ్మేళనములు సులభతరమైనవి. కావున ఏ విధమైన వివరణ అవసరములేదు. కొంతమంది వ్యక్తులు పరిహాసమునకుగానీ జ్యోతిష్కుని పరీక్షించుటకు

గానీ ప్రశ్నలు వేయుటచే వారి ఉద్దేశ్యములు కపటమైనవిగా జ్యోతిష్కులు తప్పనిసరిగా గ్రహించాలి. జ్యోతిష్కుడు (ప్రశ్న) చక్రం పరిశీలించటంద్వారా పృచ్ఛకుడు నిష్కపటికాడు అనిగ్రహిస్తేఏవిధమైన జోస్యము చెప్పుటకైనా నిరాకరించాలి. ఎలాంటి పరీక్షించే ప్రశ్నలను అంగీ కరించరాదు.

తాజకసిద్ధాంతరీత్యా సూర్యునికి 14 డిగ్రీల దూరం లోపుగాగల బుధుడు అస్తంగ త్వము చెందును. నాల్గవశ్లోకంలో చెప్పబడిన అననుకూల, అనుకూల వీక్షణలంటే క్రమంగా పరస్పర కేంద్రస్థితి, పరస్పర కోణస్థితులవుతాయి. ఏడవయింటి అధిపతికి గురుడు కేంద్రస్థితిలో వున్నట్లయితే అననుకూల వీక్షణమవుతుంది.

## ఒకటికంటె హెచ్చు ప్రశ్నలకు జవాబుచెప్పుట

**శ్లో॥ ఆదిమం లగ్నతో జ్ఞానం చంద్రస్థానా ద్వితీయకమ్ ।**
**సూర్యస్థానా తృతీయం స్యాత్తుర్యం జేవగృహోద్భవేత్ ॥**
**బుధ బుగ్వోర్బలీయః స్యాత్తద్గృహాత్ పంచమం పునః॥ 5**
**సమ్యగ్విచార్య లగ్నం బ్రూయాత్ప్రశ్నం సకృద్యథాశాస్త్రమ్ ।**
**య స్త్వేకం బ్రూతేసౌతస్య నమిథ్యా భవేద్వాణి ॥ 6**

శ్లోకము 5 మరియు 6 : ఒకటవ ప్రశ్నను లగ్నం నుండి పరిశీలిం చాలి. రెండవది చంద్రుని నుండి, మూడవది రవి నుండి, నాల్గవది గురుని నుండి, అయిదవ ప్రశ్నను బుధ, శుకృలిద్దరిలో బలవత్తర గ్రహమునుండి పరిశీలించాలి.

లగ్నమును సరిగ్గా అంచనా వేయటం ద్వారా ప్రశ్నకు జవాబు చెప్పాలి అన్నది జ్యోతిష శాస్త్రము యొక్క సాధికార వచనము. ఒక్క ప్రశ్నకు మాత్రమే జవాబు చెప్పబడినచో జోస్యము తప్పు అవబోదు.

**వివరణ :** జోస్యము సరికావాలంటే ఒక్కప్రశ్నను మాత్రమే పరిగణిం చాలి అన్నది గ్రంథకర్త యొక్క అభిప్రాయంగా కనిపిస్తుంది. ఒకే సమ యంలో వరుసగా ఎప్పుడైనా ప్రశ్నలు వేయబడితే, అప్పుడు సమాధానాలు ఈవిధంగా చెప్పాల్సివుంటుంది.

ఒకటవ ప్రశ్న : లగ్నము
రెండవ ప్రశ్న : చంద్రుడువున్న రాశి నుండి
మూడవ ప్రశ్న : రవి వున్న రాశినుండి
నాల్గవ ప్రశ్న : గురుడువున్న రాశినుండి
ఐదవ ప్రశ్న : బుధుడుగానీ లేక శుక్రుడుగానీ వున్న రాశి నుండి

అయిదవ ప్రశ్న విషయంలో బుధ, శుక్రలిద్దరిలో ఏ గ్రహము బలమైనది అయితే అట్టి గ్రహము వున్నరాశిని పరిగణించాలి.

ప్రశ్నచక్రము నుండి ఒక్క ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పాలి అన్నదానికి ఆధారంగా నీలకంఠుడు "ప్రశ్న చింతామణి"ని ఉదహరించాడు. గణిత భాగమంతా పూర్తిచేసిన తరువాత ఒక్కప్రశ్నకు మాత్రమే జవాబు చెప్పవలెనని ప్రశ్నచింతామణి నందు చెప్పబడినది.

## గ్రహ అవస్థలు

**శ్లో॥ దీప్తాద్యం దశభేదం చ గ్రహాణాం భాంశజం ఫలం ।**
**విచార్య ప్రవదేద్యస్తు తస్యోక్తం నాన్యథా భవేత్ ॥ 7**

శ్లోకము 7 : దీప్తమొదలగు పదిగ్రహ అవస్థలను పరిశీలించటం ద్వారా (జ్యోతిష్కుడు) ఫలితాలను చెప్పాలి. అటువంటి జోస్యం తప్పుఅవదు.

**వివరణ :** పదిఅవస్థలవివరములు : 1.దీప్త–ఉచ్ఛ 2.దీన–నీచ3.ముదిత మిత్రక్షేత్రము 4. స్వస్థ – స్వక్షేత్రము 5. సుప్త – శత్రుక్షేత్రము 6. నిపీడిత గ్రహయుద్ధములో పరాజిత 7.ముషిత–అస్తంగత్వము 8. పరిహీన–నీచవైపు ఆవరోహణక్రమము 9. సువీర్యగ్రహము–ఉచ్ఛవైపు ఆరోహణము గ్రహము 10. అతివీర్యహెచ్చు శుభవర్గులు గల గ్రహము.

# అవస్థల ఫలితములు

**శ్లో॥ దీప్తే సిద్ధిశ్చ కార్యాణాం దీనే దుఃఖ సమాగమః।**
**స్వస్థే కీర్తిస్తథా లక్ష్మీరానందో ముదితే మహాన్ ॥ 8**
**సుప్తే రిపుభయం దుఃఖం ధనహానిర్నిపీడితే ।**
**ముషితే పరిహీనేచ కార్యనాశోఽర్థ సంక్షయః॥ 9**
**గజాశ్వ కనకావాప్తిః సువీర్యే రత్న సంపదః।**
**అధివీర్యే రాజ్యలబ్ధి గ్రహైర్మిత్రార్థ సంగమః॥ 10**

ప్రశ్నచక్రమునందలి వివిధ అవస్థలకు చెందు గ్రహములు ఈ విధమైన ఫలితము లనిస్తాయి.

దీప్తి, కార్యజయము, దీన–దుఃఖము, స్వస్థ–కీర్తి, ముదిత, సంపద, సంతోషము, సుప్త–దుఃఖము, శత్రుభయము, నిపీడిత–ధన నష్టము, ముషిత, పరిహీన–అపజయము, ధననష్టము, సువీర్య–వాహన, సువర్ణలబ్ధి, అతివీర్య–రాజకీయ విజయము, విలువైన పరిచయ సంబంధాలు.

**వివరణ :** పైన తెల్పిన శ్లోకములలో వివిధ అవస్థలకు గురి అయిన గ్రహముల ఫలితములు ఈయబడినవి. అనువాదములో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన విషయములు గైకొనబడ్డాయి. ఉదాహరణకు సువీర్య అవస్థకు చెందుగ్రహము ఏనుగులను, గుఱ్ఱములను, బంగారమును ఒసంగును. అనువాదములో "వాహనము"అను ఈ కాలము నకుచెందు విధముగా వాడబడినవి. ఈ రోజుల్లో గమనమునకు ఏనుగులు, గుఱ్ఱములు వాడబడుట అరుదుగా జరుగుతుంది. పైన చెప్పిన ఫలితములను గ్రహ ములు సందర్భాను సారముగా యిస్తాయి. ఉదాహరణకు వ్యాధికి సంబం ధించు ప్రశ్నయందు సంబంధిత గ్రహము సువీర్యావస్థనందున్నచో సువర్ణలబ్ధి అని చెప్పకూడదు. ప్రశ్నను అనుసరించి అన్వయింపు జరుగవలెను.

# గ్రహ సంజ్ఞలు

**శ్లో॥ పూర్వం సత్వం నృపస్తాతః క్షత్రం గ్రీష్మోరుణశ్చలః।**
**మధుదృక్ పైత్తికోధాతుః శూరః సూక్ష్మకచోరవిః॥ 11**

శ్లోకం11 : తూర్పు, సత్వగుణము, రాజయోగ్యత, తండ్రి క్షత్రియ కులం వేడి, రక్త వర్ణము, అస్థిర స్వభావము, తేనె రంగు కళ్ళు, కఫము, లోహములు, ధైర్యము, పలుచని జుత్తులను రవి సూచించును.

**శ్లో॥ కఫీ వర్షాం మృదుర్మాతా పయో గౌరశ్చ సాత్వికః।**
**జీవో వశ్యశ్చరో వృత్తో మారుతాంశో విదుః సుదృక్ ॥ 12**

శ్లోకం 12 : కఫము, వర్షఋతువు, మృదుత్వము, తల్లి,పాల తెలుపు వర్ణము, సాత్వికగుణము, ప్రాణులు, వైశ్యకులము, వేగము, వృత్తాకారము,గాలి,అందమైన కళ్ళు వీటిని చంద్రుడు సూచించును.

**శ్లో॥ గ్రీష్మః క్షత్రతమో రక్తో యామ్యః సేనా గ్రణీశ్వరః।**
**యువా ధాతుశ్చ పింగాక్షః క్రూరః పిత్తం శిఖీ కుజః॥ 13**

శ్లోకం 13 : గ్రీష్మఋతువు (జూన్, జూలై) క్షత్రియ కులము, రక్త వర్ణము, దక్షిణదిక్కు, సేనాధిపతి, అస్థిరత్వము, యవ్వనము ధాతువులు, తెల్లనికళ్ళు, క్రూరత్వము, పిత్తతత్వము, శిఖిని కల్గియుండుట, వీటిని కుజుడు సూచించును.

**శ్లో॥ శరదిశో హరిర్దీర్ఘః షండోమూలం కుమారకః।**
**లిపిశ్చ ఉత్తరేశశ్చ శూద్రః సౌమ్యస్త్రీ ధాతుకః॥ 14**

శ్లోకం 14 : శరదృతువు (అక్టోబరు, నవంబరు) నీలివర్ణము, పొడుగు శరీరము, నపుంసకత్వము, లోహములు, వారసుడు, రచనాపటిమ, ఉత్తర దిశ, శూద్రకులము, వాతపిత్తకఫమిశ్రమములను బుధుడు సూచించును.

**శ్లో॥ సత్వం విత్తో హిమః శ్లేష్మా దీర్ఘోమంత్రీ ద్విజో నరః।**
**మధ్యేశానీ కఫీ జీవో మధుపింగళ ధృక్ తథా॥ 15**

శ్లోకం15 : సత్వగుణము, ధనము, జలుబు, కఫప్రవృత్తి, పొడుగు శరీరము, ప్రధానమంత్రి, బ్రాహ్మణులు, పురుషులు, మధ్యాహ్నము, ఈశా న్యము తేనె వర్ణకన్నులను గురుడు సూచించును.

**శ్లో॥ శుక్ర శాంతో దివ్యజో నారీ వశ్యో మంత్రి చరః సితః।**
**ఆగ్నేయో దిక్కపశ్చామ్లః కుటిలా సిత మూర్ధజః॥ 16**

శ్లోకం 16 : శాంతి, బ్రాహ్మణులు, స్త్రీలు, సేవకులు, ప్రధానమంత్రి, అస్థిరత్వము, తెలుపురంగు, ఆగ్నేయము, కఫప్రవృత్తి, పులుపు, ఉంగరాల జుత్తు, వీటిని శుక్రుడు సూచించును.

**శ్లో॥ కృష్ణస్తమః కృశోవృద్ధః షండో మూలాన్త్యజ్యాలసం ।**
**శిశిరః పవనః క్రూరః పశ్చియో వాతులః శనిః॥ 17**

శ్లోకం 17 : నలుపురంగు, పాపప్రవృత్తి, బలహీనత, వృద్ధాప్యము, నపుంసకత్వము, ఖనిజములు, అంటరానివారు, అశ్రద్ధ, శిశిర ఋతువు (మార్చి–ఏప్రియల్) వాయువు, క్రూరత్వము, పడమరదిశ, వాత ప్రవృత్తి వీటిని శని సూచించును.

**శ్లో॥ రాహుర్ధాతుః శిఖీమూలం శేషమన్యచ్చ మందవత్ ।**
**చింతనీయం విలగ్నే జ్ఞాత్ కేంద్ర గాద్వా బలాధికాత్ ॥ 18**

శ్లోకం 18 : ధాతువులు, జుత్తుముడి, కూరగాయలు, శని సూచించు సంఘటనలను రాహువు సూచించును. బుధుని నుండిగానీ లేక లగ్నము నుండిగానీ కేంద్రమునందుగల రాహువు బలవంతుడు.

**వివరణ :** ఇక్కడ ఇవ్వబడిన కారకత్వములు చాలావరకు సకల గ్రాహల మైనవే. దొంగతనము, వృత్తి, పారిపోయిన వ్యక్తులు, వ్యాధి మొదలగువానికి సంబంధించిన అనేకరకములైన ప్రశ్నలకు సమాధానము యివ్వటానికి ఇవి చాల ఉపయోగకరమైనది. ప్రాచీన జ్యోతిష గ్రంధాలయందు గ్రహములకు ప్రత్యేకింపబడిన కారకత్వములను పరిగణించుట కూడా శ్రేయస్కరము.

పైన తెల్పబడిన సంపూర్ణకరమైన కారకత్వములకు అనుసంధానముగా ఈ క్రింది కారకత్వములను కూడా గుర్తించవచ్చును.

**రవి :** భవంతులు, గొప్పవంశము (ప్రభువు)లకు చెందిన, కంసాలి కులపువారు, ఔషధములు, కంటికి మరియు గుండెకు సంబంధించు వ్యాధులు, గర్వము, స్వతంత్ర ప్రవృత్తి, మానవత, పిత్రార్జితమైన ఆస్థి.

**చంద్ర :** వ్యవసాయము, ముత్యములు, స్త్రీలు, కళ్ళు, రాజత్వము, నావికులు, జలసంబంధమైన మొక్కలు, స్త్రీలవ్యాధులు, వాతరోగము, వ్యాధి గ్రస్తమైన మానసిక స్థితి, కురుపులు.

**కుజ :** నిప్పు, యిండ్లు మొదలగునవి తగులబడుట, కామప్రేరణము, దెబ్బలాడుతత్త్వము, ఆపదలు, గొప్పలు చెప్పుకొనుట, తగవులు, క్రూరమైన పనులు, అధికారులపై తిరుగుబాటు, దుడుకుతనము, దొంగతనము, హింస, ధైర్యము శస్త్రవైద్యము, వైద్యులు, క్షురకులు, రసాయనిక శాస్త్రజ్ఞులు సైన్యము, తీవ్రమైన జ్వరములు, గాట్లు గాయములు, రక్తసంబంధ వ్యాధులు, శస్త్రచికిత్సలు, కురుపులు, రాచపుండ్లు, భగంధర వ్యాధి(పిస్టులా) మూల శంకవ్యాధి, మూత్రపిండములందుగానీ మూత్రాశయమునందుగానీ రాళ్ళు మొదలగునవి.

**బుధ :** వ్రాత, గణితం, కవులు, వాస్తుశాస్త్రము, నపుంసకత్వం, గణకులు (ఎకౌంటెంట్సు) చావు పుట్టుకలు మొదలైన విషయములకు భీమాలకు సంబంధించిన లెక్కలను వ్రాయు లేఖకారులు, వ్యాపారస్తులు, వ్యాపారజ్ఞానము, చాడీలు చెప్పువాడు, పరువుపోయెడు అపనిందలు (స్కేండల్సు) సమాచారములు పంపుట, నరముల వ్యాధులు, వెట్టిలేక జడ్డి, వార్తాపత్రికలు, రాయబారులు, గుమాస్తాలు, జ్యోతిష్కులు, వాతరోగము, మెదడు వ్యాధులు, జ్ఞాపకశక్తిలోటు, మూగతనము.

**గురు :** బ్రాహ్మణులు, వేదపండితులు, మతగురువులు, పిల్లలు, దాతృత్వము, మైకములేకుండుట, న్యాయమూర్తులు, మంత్రులు, మతాధి పతులు, సంస్థ, కాలేయవ్యాధులు, మధుమేహము, కడుపులో వాయువు అధికమగుట, గుండె కొట్టుకొనుట.

**శుక్ర :** కాంతి, సత్ప్రవర్తనము, కళాకారులు, సంగీతము, నాట్యము, ప్రేమ, నాగరికులలో వాడుక, శుభ్రత, అనురాగము, నీతి, దుర్గుణము, కామపరపుశయ్యా సౌఖ్యము, హోటళ్ళు, మద్యం, సంగీతకళాకారుల, గుడ్డల మీదబూటా వేయుపని (ఎంబ్రాయిడరీ), భార్య, పరిమళ ద్రవ్యములు, పశువుల కాపరులు, సౌందర్యమును తీర్చిదిద్దు దుకాణములు, సుఖ వ్యాధులు, మర్మాంగములు, హెర్నియావ్యాధి.

**శని :** కూలిపని, ఇటుకపని, తాపీపని, ఆటంకము, మితభాషిత్వం, జుత్తు, ముష్టిఅడుగుకొనుట, గనులు త్రవ్వువారు, కళాయి, పూతగాళ్ళు, కార్మికులు గొఱ్ఱెలకాపరులు, క్షయరోగము, పచ్చకామెరలు, రక్తమూలవ్యాధి మరుగుపెరడులు, మరుగుదొడ్లు, మురికినీళ్లకాలువ, మురికి నారబట్ట.

**రాహు :** శనిని పోలియుండును.

**కేతు :** కుజుని పోలియుండును.

# వివిధ ఇండ్లుచే (భావములచే) కల్గు సంఘటనలు

**సౌఖ్యమాయుర్వయో జాతి రారోగ్యం లక్షనం గుణమ్ ।**
**క్లేశాకృతీ రూపవర్ణోస్తనోశ్చింత్యా విచక్షణైః॥ 19**

శ్లోకం 19 : సుఖసంతోషములు, ఆయుర్దాయము, వయసు, కులము, ఆరోగ్యము, స్వభావము, ప్రవృత్తి, దుఃఖము, ఆకృతి, రంగు అనునది ఒకటవ యింటివలన తెలియును.

**ముక్తాఫలంచ మాణిక్యమ్, రత్నధాతు ధనాంబరమ్ ।**
**హయకార్యధ్వ విజ్ఞానం విత్తస్థానా ద్విలోకయేత్ ॥ 20**

శ్లోకం 20 : ముత్యములు, విలువైన రాళ్ళు, ఖనిజములు, ధనము, దుస్తులు, గుఱ్ఱములకు సంబంధించుపని, రోడ్లు మొదలగునవి రెండవ యిల్లు సూచించును.

**భగినీభ్రుతభృత్యానాం దాసకర్మకృతామపి ।**
**కుర్వీత వీక్షణమ్ విద్వాన్ సమ్యగ్దుశ్చి క్మవేశ్మతః॥ 21**

శ్లోకం 21 : అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములు, సేవకులు, తక్కువ రకపు పనులు చేయువారలను మూడవ యిల్లు సూచించును.

**వాటికాఖలకి క్షేత్ర మహౌషధి నిధీనపి ।**
**వివరాదిప్రవేశం చ పశ్యేత్సాతాలతో బుధః॥ 22**

శ్లోకం 22 : మొక్కలునాటు భూమిలో కొంతప్రదేశము, కాయగూరలు పండించు స్థలములు, ప్రత్యేక ఔషధములు,నిధినిక్షేపములు, పగుళ్ళువీటిని నాల్గవయిల్లు సూచించును.

**గర్భాపత్యవినేయానాం మంత్ర సంధాన యోరపి । విద్యాబుద్ధి ప్రబంధానౌం సుతస్థానే వినిర్ణయః॥ 23**

శ్లోకం 23 : గర్భము, సంతానము సంచారములు, ఉచ్ఛారణలు, మంత్రములు, పంచాయతి, నేర్చుకొనుట తెలివితేటలు, ప్రసంగములను అయిదవ యిల్లు సూచించును.

**చౌరభీరిపుసంగ్రామ ఖరోష్ట్ర క్రూర కర్మాణామ్ ।**
**మాతులాంతక భృత్యానాం రిపుస్థానా ద్వినిర్ణయం॥ 24**

శ్లోకం 24 : చోరుల వలన భయము, శత్రువులు, పోట్లాట, గాడిదలు, దుర్మార్గపు పనులు, మేనమామ, భయము, ఆటంకము, సేవకులను ఆరవ యిల్లు సూచించును.

**వాణిజ్యం వ్యవహారం చ వివిదంచ సమంపరైః।**
**గమాగమ కళత్రాణి పశ్యేత్ర్వాజఞ కళత్రతః॥ 25**

శ్లోకం 25 : వాణిజ్యం, వ్యాపారలావాదేవీలు, తగవులు, ప్రయాణ ములు భార్యలేక భర్త ఈ విషయములు ఏడవ యింటి నుండి గ్రహించ వలెను.

**నద్యుత్తారే ధ్వవైషయ్యే దుర్గే శాత్రవ సంకటే ।**
**నష్టే దృష్టే రణే వ్యాధౌ చిద్రే చిద్రం నిరీక్షయేత్ ॥ 26**

శ్లోకం 26 : నదులను దాటుట, మార్గమధ్యములో అనారోగ్యము, కొండలు, శత్రుభయము, సంపదనష్టము, చెడుపనులు, యుద్ధములు, (గొడవలు) వ్యాధులు, రహస్యపు పనులు వీనిని ఎనిమిదవ యిల్లు సూచించును.

**వాపీకూప తటాకాది ప్రసాదేవ గృహాణి చ ।**
**దీక్షాం యాత్రాం మఠం ధర్మం ధర్మాన్ని శ్చిన్త్య కీర్తయేత్ ॥ 27**

శ్లోకం 27 : చెరువులు, నూతులు, సరస్సులు, జలాశయములు, దేవతలు, ప్రార్థనా స్థలములు, మఠములు, ప్రాయశ్చిత్తము, తీర్థయాత్రలు, ధర్మములను తొమ్మిదవ యిల్లు సూచించును.

**రాజ్యం ముద్రాం పరం పుణ్యం స్థానం తాతం ప్రయోజనమ్।**
**వృష్ట్యాది వ్యోమ వృత్తాంతం వ్యోమస్థానా నిరీక్షయేత్ ॥ 28**

శ్లోకం 28 : ప్రభుత్వము, అధికారము, యోగ్యతతో కూడిన పనులు నీతి, స్థితి, తండ్రి,ముఖ్య విషయములు, వర్షపాతము, ఖగోళదృగ్విషయము లను పదవ యిల్లు సూచించును.

**గజాశ్వయాన వస్త్రాణి సస్య కాంచన కన్యకాః।**
**విద్వాన్ విద్యార్థ యోర్లాభం లక్షయే ల్లాభలగ్నతంః॥ 29**

శ్లోకం 29 : ఏనుగులు, అశ్వారోహణము, దుస్తులు, ప్రధాన ఆహా రము బంగారము, కుమార్తె, సంపద లాభములను పదకొండవ యిల్లు సూచించును.

**త్యాగ భోగ వివాదేషు దానేష్టకృషి కర్మసు ।**
**వ్యవస్థానేషు సర్వేషు విద్ధి విద్వద్వ్యయం వ్యయాత్ ॥ 30**

శ్లోకం 30 : పరిత్యాగము, సుఖానుభవము, తగవులు, దాతృత్వ, వ్యవసాయము, సంస్థకు చెందు ఖర్చులను పన్నెండవ యిల్లు సూచించును.

**వివరణ :** పైన తెల్పబడిన కారకత్వములు పరాశర మహర్షి ప్రణీత గ్రంధములందు సూచింపబడి గ్రహముల కారకత్వములతో ఎక్కువగా విభేదించవు. తొమ్మిదవ యిల్లు తండ్రిని సూచించును. కానీ పైన తెల్పిన 28వ శ్లోకమురీత్యా పదవ యిల్లు తండ్రిని సూచించుచున్నది. సత్యాచార్య విరచితమైన “ధృవనాడి” గ్రంధమునందు శ్రమించి వ్రాయబడిన కారకత్వ ముల పూర్తి జాబితా గమనించగలము. పాఠకులు అది చదివినచో ఉప యోగము పొందుదురు. సత్యాచార్య సూచించిన కారత్వములు ప్రశ్నా శాస్త్రమునకు వర్తిస్తాయా అన్నవిషయం అనుభవ పూర్వకంగా మాత్రమే నిర్ణయించవలసి ఉంటుంది.

## అధ్యాయం - 2

# భావప్రశ్న

## సాధారణమైన అంచనా

**యోయో భావః స్వామి దృష్టో యుతోవా సౌమ్యైర్వా స్యాత్తస్యతస్యాస్తి వృధ్ధిః**
**పాపైరేవం తస్య భావస్య హానిర్నిర్ధేష్టవ్యా పృచ్ఛతో జన్మతోవా ॥ 1**

శ్లోకం1 :జాతకరీత్యాగానీ, ప్రశ్నరీత్యాగానీ ఏ ఏ భావములను శుభులుగానీ లేదా ఆయా భావాధిపతులుగానీ వీక్షించు చుండినా గానీ లేదా స్థితి చెందినా గానీ జరిగినచో అటువంటి భావములు చేతనత్వమును పొందును. పాపులు వుండినా లేదా చూచినా ఫలితములు విధ్వంసమగును.

**వివరణ :** ఇది అన్ని జ్యోతిష గ్రంధములందు వివరింపబడిన సాధారణ సూత్రము. ఈ క్రింద చేయబడిన మూడు సమ్మేళనములను ఒకటవ శ్లోకము స్పష్టము చేయుచున్నది.

1. భావాధిపతి భావమందుండినా, చూచినా భావము వృద్ధిచెందును.
2. ఒకశుభుడు భావమందుండినా, చూచినా భావము వృద్ధి చెందును.
3. పాపిచే స్థితిచెందియుండిగానీ, చూడబడినగానీ వున్నభావము వృద్ధి చెందదు.

పైనతెల్పిన శుభులు, పాపులు అని అంటే నైసర్గిక శుభులు, నైసర్గిక పాపులు అని అర్ధము. లగ్నాధిపతియైన తక్షణము నైసర్గికపాపి అయినా సరే తన పాపత్వము కోల్పోవును.

**సౌమ్యే విలగ్నే యది వా స్వవర్గే శీర్షోదయే సిద్ధిముపైతికార్యమ్।**
**అతో విపర్యస్తమ సిద్ధి హేతుః కృచ్ఛేణ సంసిద్ధకరం విమిశ్రం॥** 2

శ్లోకం 2 (ప్రశ్న) : లగ్నమునందు శుభులువుండినా, స్వవర్గులు లగ్నము నందుద యించినా లేక లగ్నము శీర్షోదయరాశి అయినా ప్రశ్న ఉద్దేశింప బడిన విషయము ఫలించును. లేనిచో ఉద్దేశ్యము నెరవేరదు. పై సమ్మేళన ములు మిశ్రమముగా వున్నచో మొదట ఆటంకములు ఏర్పడి చివరకు జయము కల్గును.

**వివరణ :** పైనతెల్పిన రెండు శ్లోకములు "షట్పంచశిక" నందలివి. ఈ క్రింద తెలియజేయబడిన సమ్మేళనములలో ఒకటి వున్నచో పృచ్ఛకుని వుద్దేశ్యము నెరవేరును.

1. లగ్నము నందు శుభులు వుండుట.
2. లగ్న స్ఫుటము స్వలేక మిత్రవర్గులను కల్గియుండుట
3. లగ్నము శీర్షోదయరాశి అగుట.

లగ్నమునందు పాపులున్ననూ, లగ్నము పాపుల వర్గుల యందున్ననూ అపజయము కల్గును. శుభుల, పాపుల రెండింటి ప్రభావము కల్గినచో ప్రారంభ ఆటంకము కల్గి అంతిమ విజయం కల్గును.

మిధునము, సింహము, కన్య, తుల, వృశ్చికము, కుంభరాశులు శీర్షో దయరాశులు (శీర్షముతో ఉదయించునవి అని అర్ధము) మిగిలిన రాశులను పృష్టోదయ రాశులు (లేక వెనుకభాగము నుండి ఉదయించునవి) అందురు.

## ఆశించిన ఉద్దేశ్యము నెరవేరుట

**లగ్నపతిర్యది లగ్నం కార్యాధిపతిశ్చ వీక్షతే కార్యం ।**
**లగ్నాధీశః కార్య కార్యేశః పశ్యతి విలగ్నమ్ ॥** 3
**లగ్నాధీశః కార్యేశం విలోకమేల్లగ్నవమ్ తుకార్యేశః।**
**శీతగు దృష్టో సత్యాం పరిపూర్ణా కార్య సంసిద్ధిః॥** 4

శ్లోకం 3మరియు4 : ప్రశ్నయొక్క ఉద్దేశ్యము ఈ క్రింది సందర్భము లలో నెరవేరును. లగ్నాధిపతి లగ్నమును వీక్షించుట మరియు కారకుడు అదే కారత్వమును సూచించు ఇంటిని వీక్షించుట, లేదా లగ్నాధిపతి (కారకత్వమునకు చెందు) ఇంటిని చూచుచుండగా కారకుడు లగ్నమును వీక్షించుట, లేక లగ్నాధిపతి మరియు కారకుడు, పరస్పరము వీక్షించు కొనుట లేక కారకుడు, లగ్నాధిపతి యిద్దరినీ చంద్రుడు వీక్షించుట.

**వివరణ :** ప్రశ్నకు సంబంధించు యింటి (భావము యొక్క) అధిపతి కారకుడు అగును. ఆవిధముగా ప్రశ్న సంపదకు సంబంధించినదిఅయినచో రెండవ యింటి అధిపతి కారకుడు అగును. వివాహమునకు సంబంధించి ప్రశ్న అయినచో కారకుడు ఏడవ ఇంటి అధిపతి అగును. శ్లోకములు సులభతరముగా గ్రాహ్యముగా నుండుటచే (దీని గురించి) ఇంకా వివరణ అవసరముగా కన్పించుట లేదు. పైన తెల్పిన రెండు శ్లోకములు "భువన ప్రదీప" గ్రంధము నందు గలవు.

**కథయంతి పాదయోగం పశ్యతి సౌమ్యో నలగ్నపో లగ్నమ్ ।**
**లగ్నాధిపతం చ పశ్యతి శుభగ్రహశ్చార్ధయోగోత్ర॥** 5

**ఏకః శుభో గ్రహో యది పశ్యతి లగ్నాధిపం విలోక్యతి ।**
**పాదోన యోగమాహుస్తదా బుధాః కార్యం సంసిద్ధౌ ॥ 6**
**లగ్నపతే దశమే సతి శుభగ్రహౌ ద్వౌత్రయో్యా థవా లగ్నమ్।**
**పశ్యన్తి యది తదా నీమాహుర్యోగం త్రిభాగోనమ్ ॥ 7**
**లగ్నేశ దర్శనే సతి పశ్యంతః పూర్ణ యోగకరాః ।**
**క్రూరవేక్షణవర్జ్య శ్యంద్రః సౌమ్యాశ్చ ఖేచరా లగ్నమ్ ॥ 8**

శ్లోకం 5 నుండి 8 : ప్రశ్న ఉద్దేశ్యము పావువంతు, అర్ధవంతు, ముప్పావువంతు, పూర్తిగా ఫలించుట అనునది క్రమముగా ఈక్రిందతెలియజేసిన సందర్భములలో జరుగును. 1. లగ్నాధిపతిచేగానీ శుభులచే గానీ లగ్నము చూడబడకుండ వున్నచో 2. లగ్నాధిపతి శుభులచే వీక్షింప బడినచో 3. లగ్నము లేక లగ్నాధిపతిని కనీసము ఒక్కశుభుడు వీక్షించుట. లేక లగ్నాధిపతిగాని ఇద్దరు లేక ముగ్గురు శుభులు పదవ యింటిలో నున్నచో లేక ముగ్గురుశుభులు లగ్నమును వీక్షించినచో 4. లగ్నము లగ్నాధిపతిచే వీక్షింపబడుట లేక చంద్రుడు పాపసంబంధము లేకుండా యుండగా శుభులు లగ్నమును చూచుట.

**వివరణ :** పై నాలుగు శ్లోకముల యందు ప్రశ్నకు అనుకూలమగు కార్యసిద్ధికి సంబంధించు వివిధస్థాయిలకు చెందు సమ్మేళనములు సూచింప బడినవి.

1. (1) లగ్నమునకు లగ్నాధిపతి వీక్షణము కలుగుకుండుట 25 శాతము కార్యసిద్ధి.
(2) లగ్నమునకు శుభుని వీక్షణము లేకుండుట 25 శాతము కార్యసిద్ధి
2. లగ్నాధిపతిని శుభులు వీక్షించుట 50 శాతము కార్యసిద్ధి.
3. (1) కనీసము ఒకశుభుడు లగ్నమునుగానీ లగ్నాధిపతినిగానీ వీక్షించుట.
(2) లగ్నాధిపతిగానీ లేక ఇద్దరు ముగ్గురు శుభులు పదవ యింటి నందుండుట.
(3) ముగ్గురు శుభులు లగ్నమును వీక్షించుట. 75 శాతము కార్యసిద్ధి.
(4) అ. లగ్నాధిపతి లగ్నమును వీక్షించుట.
ఆ. చంద్రుడు పాపుల సంబంధము లేకుండా యుండగా శుభులు లగ్నమును వీక్షించుట. 100 శాతము కార్యసిద్ధి.

## పాప సంబంధ సమ్మేళనములు

**క్రూరాక్రాంతః క్రూరయుతః క్రూర దృష్టశ్చ యో గ్రహః।**
**విరస్మితాం ప్రపన్నశ్చ సోఽనిష్ట ఫలదాయకం ॥ 9**

శ్లోకం 9 : పాపులచే గ్రహయుద్ధములో పరాజిత గ్రహములు, పాపులచే కలసిగానీ, చేరబడిగానీ యున్న గ్రహములు, అస్తంగత్వము చెందిన గ్రహ ములు అనుకూలముకాని ఫలితముల నిచ్చును.

**వివరణ :** రెండు గ్రహములు ఖచ్చితమైన యుతిపొంది యున్నచో అట్టి గ్రహములు గ్రహయుద్ధములో నున్నట్లుగా పరిగణింపబడును. రవి నుండి యిరువైపులా నిర్దేశిత దూరములో గ్రహములు వున్నచో అవి అస్తం గత్వము చెందినవిగా భావింపబడును. కుజుడు 12 భాగలు; బుధుడు 8భాగలు, గురుడు 9 భాగలు, శుక్రుడు 7 భాగలు, శని 8 భాగలు.

**అముకం గదేతి కార్య కదా భవిష్యత్యముత్ర పృచ్ఛాయామ్ ।**
**లగ్నాధిపతిః కార్యో లగ్నం కార్యాధిపః పశ్యేత్ ॥ 10**

**లగ్నస్థః కార్యేశః పశ్యతి చేల్లగ్నపం తదైవ భవేత్ ।**
**తత్కార్య యద్యన్యస్థితం తదా సత్వరం న స్యాత్ ॥ 11**
**పశ్యతి తదాచ లగ్నం ద్రక్ష్యతి చంద్ర విలగ్నపం చయదా ।**
**లగ్నే కార్యేచ యదా ద్వయోశ్చ యోగే తదా సిద్ధిః॥ 12**

శ్లోకం 10నుండి 12 : 'నేను ఎప్పుడు విజయమును పొందుదును?' అను ప్రశ్నకు ఈ విధముగా జవాబు చెప్పవలెను. 1. కారకత్వయిల్లు (భావము)ను లగ్నాధిపతి వీక్షించు చుండగా కారకుడు లగ్నమును వీక్షించు చుండినచో లేక 2. కారకుడు లగ్నము నందుండి, అచ్చటినుండి లగ్నాధిపతిని వీక్షించుట లేక 3. కారకుడు లగ్నముకాని ఇతర రాశి యందుండి అక్కడినుండి లగ్నాధిపతిని వీక్షించుట లేక 4. కారకుడు లగ్నము, లగ్నాధి పతి లేక చంద్రులను వీక్షించుట లేక 5. లగ్నమునందుగానీ సంబంధిత భావము (ఇల్లు) నందుగానీ లగ్నాధిపతి కారకుడు పరస్పర సంబంధము కల్గి యుండుట పైన తెల్పిన 2. విషయములలో ఫలితము తక్షణముగానూ 3. విషయములో ఫలితము జాప్యముగాను క్రమముగా జరుగును.

**వివరణ :** 10 నుండి 12 శ్లోకములు ముఖ్యమైనవి. ప్రశ్నయొక్క ఫలితము తక్షణము జరుగునో లేక కొంత జాప్యము తదుపరి కలుగునో జవాబు చెప్పుటకు ఈ శ్లోకములు ఉపయోగపడును. మేము ఉపయోగ పడును. మేము ఉపయోగించిన కారకత్వము, కారకుడు అనుపదములు క్రమముగా ప్రశ్నకు చెందు భావము (ఇల్లు), భావాధిపతి అని అర్ధమును సూచించును. ఆవిధంగా ఉదాహరణకు "తనకు వివాహం జరగటం ఎప్పుడు సఫలీకృతం అవుతుంది? అనే ప్రశ్నకు కారకత్వము ఏడవ యిల్లుకి వర్తిల్లుతుంది. కారకుడు ఏడవ ఇంటి అధిపతికి వర్తిల్లుతుంది. ఏడవ యింటి అధిపతి లగ్నము నందుండి లగ్నాధిపతినిగానీ వీక్షించినచో వివా హము అతి త్వరలో జరుగును. ఏడవ యింటి అధిపతి లగ్నమునందు వుండకుండా వేరొకచోటు నందుండి లగ్నాధిపతి వీక్షించినచో వివాహము కొంత జాప్యము తరువాత జరుగును.

**యది లగ్నపం న పశ్యతి కార్యోధీశో విలగ్నమథతస్య ।**
**కార్యస్యహానిరుక్తా లగ్నమృతే కిమపినో వాచ్యమ్ ॥ 13**

శ్లోకం 13 : కారకుడు లగ్నమునుగానీ లేక లగ్నాధిపతినిగానీ వీక్షించ కుండా వున్నచో ప్రశ్నయొక్క ఉద్దేశ్యము నెరవేరదు. జయము, అపజయము లకు సంబంధించు ప్రశ్నల సందర్భములో లగ్నము తప్పమరి వేరే ఏ యిల్లు ప్రముఖమైనదిగా పరిగణింపరాదు.

**వివరణ :** ఇతర తాజక సిద్ధాంత ప్రతిపాదితములకు చెందు "ప్రశ్న దీపిక" వంటి గ్రంధముల నుండి నీలకంఠుడు రాబోవు శ్లోకములను గ్రహించి పన్నెండు యిండ్లు (భావములకు) చెందు ప్రశ్నలను నిర్వహించటం జరిగింది.

## ఒకటవ యిల్లు (భావం)

**భూతం భవద్భవిష్యన్మమ కింకథయేతి జాతపృచ్ఛామయామ్ ।**
**లగ్నపతేః శశినో వా బలమన్వేష్యం బలాభావే ॥ 1**

శ్లోకం 1 : పృచ్ఛకుడు "నా యొక్క గతము, వర్తమానము, భవిష్యత్తులో ఎలా వున్నాయి ?" అన్న ప్రశ్నకు లగ్నముయొక్క, మరియు చంద్రుని యొక్క బలములను పరిశీలించాలి. ఈ రెండు కూడా బలహీనముగా వుంటే ప్రశ్న యొక్క వుద్దేశ్యము నెరవేరదు.

**దృష్ట్వా నవాంశక బలం శుభదృగ్యోగం చ సర్వకాలేషు ।**
**ప్రష్టుః శుబమాదేశ్యం విపరీతం వ్యత్త్వయాదే ॥ 2**

శ్లోకం 2 : ఎల్లప్పుడూ నవాంశ లగ్నము యొక్క బలమును పరిశీలిం చండి. అది శుభుల వీక్షనలను పొందుచున్నచో అనుకూల ఫలితములు కల్గును. పాపులవీక్షణలు అనుకూలము కాని ఫలితములను కలుగచేయును.

**లగ్నేశో మూసరిఫో యస్మాదతీత మాఖ్యేయమ్ ।**
**యేనయుతస్త స్మాద్భవదేష్యం యో యోక్ష్యతే తస్మాత్ ॥ 3**

శ్లోకం 3 : లగ్నాధిపతితో మూసరిఫ, యుతి, ఇథ్యశాలనందుగల గ్రహముల వలన క్రమముగా గణితమును, వర్తమానమును, భవిష్యత్తులను చదువవచ్చును.

**యదిలగ్నే లగ్నపతిః సోమ్యయుతో వా విలోకితః సౌమ్యః ।**
**తత్ర్పష్టు వ్యాకులతా శరీర దోషా వినశ్యన్తి ॥ 4**

శ్లోకం 4 : లగ్నాధిపతి లగ్నమునందున్ననూ లేక శుభులతో కలసి యున్ననూ పృచ్ఛకుడు అనారోగ్యమునుండి, బాధనుండి విముక్తుడగును.

**పాపోయది లగ్న పతిస్తదా కలివ్యాధి ధననాశః।**
**సౌమ్యే ల నిర్వృతి బుద్ధిర్త్వవ్యాప్తిః సోఖ్యమతులం చ ॥ 5**

శ్లోకం 5 : లగ్నాధిపతి ప్రాప్తియైనచో తగవులు, అనారోగ్యము, ధన నష్టము వంటివి కల్గును. లగ్నాధిపతి శుభుడైనచో మానసిక సమత్వము, ధన లాభము, సుఖ సంతోషముల వంటివి కల్గును.

**వివరణ :** లగ్నాధిపతితో ఒక గ్రహము మూసరిఫః నందున్నచో ప్రశ్న గత కాలమునకు చెందినదై యుండును. లగ్నాధిపతితో ఒక గ్రహము యుతి చెంది యున్నచో ప్రశ్నవర్తమానమునకు చెందినది అగును. లగ్నాధిపతితో ఒక గ్రహము యిధషాల నందున్నచో ప్రశ్న భవిష్యత్తునకు సంబంధించి యుండును. ప్రశ్నయొక్క ప్రవృత్తి ఇత్యాదులు లగ్నాధిపతితో పైవిధముగా సమ్మేళనము చెందు గ్రహము యొక్క ప్రవృత్తినిబట్టి గ్రహించవలెను.

మూసరిఫః యిధ్యషాలు మరియు ఇతర తాజక యోగములు నా పుస్తకము “వార్షఫల్” నందు పూర్తి వివరములతో వివరింపబడినది. పాఠ కుడు దానిని చదువుట శ్రేష్ఠము.

ఉద్దేశ్యము సఫలము కావలెనంటే అప్పుడు లగ్నము, చంద్రుడు బలముగా నుండవలెను.

నవాంశ లగ్నమునకు శుభుల సంబంధము కల్గినచో అనుకూల ఫలితములు కల్గును.

లగ్నమునందు శుభులు వున్నచో లేక లగ్నాధిపతి శుభులతో కలిసి యుండినా పృచ్ఛకుని ఉద్దేశ్యములు నెరవేరును. అతనికి ఆరోగ్యము, ఆదాయము కల్గును. లగ్నముగానీ లేక లగ్నాధిపతి గానీ పాప సంబంధము కల్గియున్నచో పృచ్ఛకుడు మానసిక శాంతిని కోల్పోవును, అనారోగ్యము పాలగును. ఆర్థిక నష్టములను పొందును.

జాతక చక్రము మాదిరిగానే ప్రశ్న చక్రము నందు కూడా లగ్నము ప్రముఖ పాత్రవహిస్తుంది. మొదటి యిల్లు ఎల్లప్పుడూ పృచ్ఛకుడిని అనగా ప్రశ్నవేయు వ్యక్తిని సూచించును.

లగ్న చంద్రుల రెండింటిలో హెచ్చుబలమైన దానిని పరిగణించవలెను. ఏ భావాధిపతితోనైనా లగ్నాధిపతి అనుకూల దృష్టి కల్గియుంటే అట్టి భావము యొక్క ఫలితమును నిజంగా అభివృద్ధి పరచబడతాయి.

ఏదైనా ప్రశ్నమూలమునకు చెంది వుండునని అనగా జన్మరాశి చక్రము బట్టి మాత్రమే పరిశీలించవలెనని లేదా ప్రశ్న చక్రము ప్రాతిపదికగా పరిశీ లించవచ్చుని కొంతమంది జ్యోతిష రచయితలు ఈ రెండింటి మధ్య వ్యత్యా సము నేర్పరచిరి. వినయముగల నా అభిప్రాయమురీత్యా జీవితమునకు సంబంధించిన అగ్ని అంశములకు చెందు ప్రశ్నలను ప్రశ్న చక్రముద్వారా జవాబు చెప్పవచ్చును.

| | | | |
|---|---|---|---|
| శని 13-27 | రాహు 3-7 | | |
| చంద్ర 23-4 | తే.11-12-1957 ది ఉదయం9.30 గంటలకు బెంగుళూరులో | | |
| కుజ 15-7 | | | గురు 13-38 |
| | రవి 26-16 బుధ 16-23 | లగ్నం శుక్ర 12-12 కేతు3-7 | |

పై ఉదాహరణలో లగ్నాధిపతియగు శుక్రుడు శీఘ్రగ్రహము అగుచూ (12 డిగ్రీల 12 నిమిషాలు) స్ఫుటముతో మందగ్రహమైన గురుని యొక్క భాగాల కన్నా (13 డిగ్రీల 38 నిమిషాలు) వెనకబడుతూ తక్కువలో నుండుటచే యిధషాల యోగము కలుగ జేయు చున్నాడు. శుక్రుడు లగ్నాధిపతి అయినా కేతుసంబంధ మువలన బలహీనపడుచున్నాడు. చంద్రుడు కూడా బలహీన పడినాడు. ఈ కారణములచే పృచ్ఛకుని సమీప భవిష్యత్తు అంత అనుకూలముగా నుండక యిబ్బందులు, మానసిక వ్యధలను అధిగమించ వలసి వచ్చును.

ఒకటవ యిల్లు (లగ్నము) పృచ్ఛకుని, వాని శరీర ఆకృతిని సూచిం చును. ఈ యింటినిబట్టి మనము ఆరోగ్యము, చేతనత్వము జయములను పరిశీలించగలము. బలమైన లగ్నము,లగ్నాధిపతులు, లగ్నమునకు సంబం ధించు సంఘటనల అన్నింటియొక్క శుభఫలములను మాత్రమే ప్రతిబిం బించును. ఆరోగ్యమునకు సంబంధించిన ప్రశ్న అయినప్పుడు లగ్నాధిపతికి అస్తంగత్వము లేకుండా 6,8,12 యింఢ్ల అధిపతులతో ఎవ్వనితోగాని కలయకుండా వుంటే మంచి ఆరోగ్యమును పృచ్ఛకుడు కలిగివుండుట జరుగునని మీరు చెప్పవచ్చును. చంద్రుడు, లగ్నాధిపతులు ఎంత బలముగా వుంటే ఆరోగ్యము అంత బాగుంటుంది. లగ్నమునందు పాపులు వుండరాదు. లగ్నాధిపతి మూస రిఫః యోగం పొంది యుండి, పాపితో యిధషాల యోగము కలుగజేయబోవు చున్నచో ఆరోగ్యము దెబ్బతిని పృచ్ఛకుడు స్వల్పకాలములో వ్యాధిగ్రస్తుడగును. ఆవిధంగా కాకుండా యిధషాల శుభునితో జరుగుటకాని లేక ఉచ్చగతుడు అవబోవుచుండుట మొదలైనవి జరిగితే పృచ్ఛకుడు ప్రశ్నసమయంలోగానీ అనారోగ్యంగా వున్నట్లయితే త్వరలో కోలుకొనుట జరుగుతుంది. లగ్నమునందు కుజలేక శనులు వుండగా లగ్నాధిపతి ఎనిమిదవ యింటి అధిపతి తోను మరియొక పాపితోను యిషారిఫః యోగము పొందనిచో పృచ్ఛకుని ఆయుర్దాయము బెదిరింపబడుతుంది. సరియైన అభిప్రాయములు (జోస్యము) వెలిబుచ్చుటకు తగినంత నేర్పుగూడార్ధ వివరణ శక్తి కావలసి వుంటుంది.

# రెండవ యిల్లు (భావం)

**ధన లాభస్య ప్రశ్నే లగ్నేశనేందుకునా ధ ధననాథః**
**కురుతే యదీత్థశాలం శుభయుతి దృష్ట్యాం భవేల్లాభః॥** **6**
**క్రూరగృహైర్ధవ స్థైర్ధారే లాభోన్నదప్యశుభమ్ ।**
**క్రూర ముథశిలే ధనేశే ప్రష్టా మ్రియతేథవా విలగ్నేశే ॥** **7**
**ధన ధన పతీత్థశాలే మందగతిర్యాత్ భావానామ్ ।**
**తను ధన సహజా దీనాం ప్రష్టస్తద్ ద్వారతో లాభః॥** **8**

శ్లోకం6నుండి 8 : ఆర్థిక సంబంధమైన ప్రశ్నవిషయంలో రెండవ యింటి అధిపతి చంద్రునితో గానీ లగ్నాధిపతితోగానీ యిధషాల చెందు చున్ననూ లేక శుభులతో కలసిగానీ చూడబడిగానీ వున్నచో ధనలాభమును జోస్యము చెప్పవలెను.

రెండవ యింటిలో పాపిగాని వున్నట్లయితే పృచ్ఛకుడు దూరపు భూమిచే లబ్ధిపొందును. కానీ కష్టములను ఎదుర్కొనును. రెండవ యింటి అధిపతి పాపులతో ముధషిలను పొందినచో పృచ్ఛకుని మరణము సంభ వించును.

రెండవ యింటితోగాని, రెండవ యింటి అధిపతితోగానీ లగ్నాధిపతి ఇధషాలను కలిగియున్నచో ఏ భావములో మందగ్రహము వుంటే ఆ భావము ద్వారా లబ్ధి కల్గును.

**వివరణ :** ఆరు,ఏడు శ్లోకములందు వివరింపబడిన సమ్మేళనములు అర్థము చేసికొను టకు సులభతరమైనది. ఎనిమిదవ శ్లోకం లగ్నాధిపతి, రెండవ యింటి అధిపతులిద్దరిలో

| | | | |
|---|---|---|---|
| | గురు 9 | | |
| | | | |
| | | | శని 11 |
| లగ్నం 8 | | | |

మందగ్రహము ఏ భావములో వుంటే ఆ భావము ద్వారా లబ్ధి కలుగునని చెప్పుచున్నది.

ఈఉదాహరణలో లగ్నాధిపతియగు గురునికి రెండవ యింటి అధిపతి యగు శని తొమ్మిది నందుండు టచే తొమ్మిదవ భావం సూచించు మూలము ద్వారా లబ్ధి చేకూరును.

**లగ్నస్థం చంద్రజం చంద్రైక్రూరో వాయది పశ్యతి ।**
**ధనలాభో భవత్యాశు కింస్వనర్థోఽపి పృచ్ఛతః॥** **9**

శ్లోకం 9 : లగ్నమునందు బుధుడు వుండగా చంద్రునిచేగానీ లేదా ఒక పాపిచే గాని వీక్షింపబడినచో సంపద లబ్ధి కల్గును, కానీ కొన్ని అవాంఛిత సంఘటనలు జరుగును.

**చంద్రలగ్నధనాధీశా దృష్టా యుక్తాః పరస్పరమ్ ।**
**ధనకేంద్రత్రికోణస్థాః సద్యోలాభకరాః స్మృతాః ॥** **10**

శ్లోకం 10 : చంద్రుడు, లగ్నాధిపతి, రెండవ యింటి అధిపతులు కలసిగానీ లేదా పరస్పర వీక్షణలుగానీ కల్గియుండగా రెండు నందుగానీ కేంద్రకోణముల యందుగానీ వున్నచోపృచ్ఛకునికివెనువెంటనే లబ్ధికలుగును.

**శుభదస్వామి షడ్వర్గేలగ్నే సోమ్యయుతేక్షితే ।**
**ప్రష్టస్తాత్కాలికీ లబ్ధిరలబ్ధిస్తు విపర్యయే ॥** **11**

శ్లోకం 11 : లగ్నాధిపతికి శుభుల షడ్వర్గులు కల్గియుండగా లగ్నము నందు శుభులువుండిగానీ లగ్నము శుభులచేచూడబడిగానీ వున్నచో పృచ్ఛకు నికి తక్షణము

లాభము చేకూరును. లేనిచో వ్యతిరిక్తఫలములు కల్గును.

**చతుర్థే సప్తమే చంద్రే ఖే రవ్ లగ్నగే శుభే ।**
**ప్రష్టుః సద్యోऽర్థలాభః స్యాల్లగ్నే వా సురమంత్రిణి ॥** **12**

శ్లోకం 12 : చంద్రుడు నాలుగు నందుగానీ ఏడునందుగానీ వుండగా పది యందు రవి, లగ్నమునందు ఒక శుభుడు వున్నచో తక్షణ ధనలాభము కల్గును. లగ్నమునందు గురుడు వున్నచో కూడా యిదే విధముగా కల్గును.

**వివరణ :** పైన తెల్పిన నాలుగు శ్లోకములు "ప్రశ్నదీపిక" నందలివి. సంపద, ఆర్థికపరము, అదృష్టము, అప్పు యిచ్చిన సొమ్ము, లాభములు మొదలగు అన్ని విషయములు రెండవ యింటికి చెందును. వ్యాధులకు సంబంధించినంతవరకు రెండవ యిల్లు గొంతు (మెడ)ను సూచించును. ఒకటి రెండు యిండ్ల మధ్యగానీ గురునితోగానీ శుభదృష్టులు కలిగివుంటే లాభము, అభివృద్ధి సూచింపబడతాయి. ఆర్థికపరమైన సమస్యలకు చెందు అన్ని ప్రశ్నల విషయంలో లగ్నాధిపతి రెండవ యింటిలో వున్నట్లయితే బీదతనము వెంటనే తొలగింపబడుట మా స్వానుభవమున గమనించట మైనది. రెండవ యింటిలో గత శనిగానీ రాహువుగానీ బీదతనమును ఆర్థికపరమైన విషయములలో చిక్కులను సూచిస్తాయి. భావాధిపతి రెండవ యింటి నందుండినా లేక రెండవ యింటి అధిపతితో కలసి యుండినా లాభములు, ఆర్థికపరమైన లబ్ధి కలుగును. ఆవిదముగా ఏడవ యింటి అధిపతి రెండునందున్నచో కళత్రమూలముగా (ధన) లాభము; పదవ యింటి అధిపతి రెండునందున్నచో తన వృత్తివలన (ధన) లాభము కల్గును.

రెండవ యింటినిగానీ, రెండవ యింటి అధిపతినిగానీ బలహీనము చేయు గ్రహము ఆర్థికపరమైన దుఃఖము, చిక్కులను కల్గించుటకు మూల మగును. ఎల్లప్పుడూ భావాధిపతిని సరిగ్గా అంచనా వేయటం ద్వారా మాత్రమే భావఫలితం చెప్పటంపై ఆధారపడాలని హెచ్చరిక చేస్తున్నాము. బలవంతుడైన పాపి శుభప్రదమైన స్థితిలో వున్నట్లయితే హెచ్చు శ్రమకలిగిన అనంతరం లాభం కల్గుట సూచించును. ధనకారకుడైన గురుడు, లగ్నాధిపతి, రెండవ యింటి అధిపతి కలసి కేంద్రములందుగానీ 1-2-11లలో గానీ వున్నట్లయినా లేక వారు పరస్పరముగా యిధ్యషాల (యోగము) కల్గియుండినా తప్పకుండా ఆర్థికాభివృద్ధి కలుగుతుంది. పైన తెల్పిన అధిపతుల మధ్య 90 డిగ్రీలు లేక 180 డిగ్రీల వీక్షణము కలిగితే అప్పుడుచాలా శ్రమఅనంతరం లాభం కలుగుతుందని మనం జోస్యం చెప్పగలము.

ఇక్కడ 'నేను ఎప్పటికైనా ధనము కలిగి వుంటానా?' అనే ప్రశ్నవుంది.

| | | | |
|---|---|---|---|
| | కుజ 22-0 | | రవి 25-52 |
| కేతు 26-45 | తే.11-12-1957 ది ఉదయం9.30 గంటలకు బెంగుళూరులో | | బుధ(వ) 6-49 |
| చంద్ర 17-43 | | | శుక్ర0-41 రాహు 26-45 |
| శని 22-3 గురు 4-27 | | లగ్నం 12-0 | |

లగ్నాధిపతియైన శుక్రుడు తొమ్మిదవ యింటి అధిపతిఅగు బుధునితో కలసి పదవ యింటిలో కలడు. రెండవ యింటి అధిపతి అగు కుజుడు తన యింటిలో ఏడునందు (వివాహసంబంధమైన యిల్లు కలడు. ధనకారకుడైన గురుడు లగ్నమునకుసుమారు 60 డిగ్రీల నందు, కుజునితో 120 డిగ్రీల నందు(సుమారు) కలడు. రెండవ యింటి అధిపతి అగు కుజుడు (సుమారు) 60డిగ్రీలలో రవి నుండి గలడు. జాతకుడు వివాహానంతరము(ధన)లాభము పొందుననీ, అతని ఆర్థిక పరిస్థితి గణనీయ

ముగా పెరుగుతుంది. అనీ జోస్యము చెప్పబడింది. గోచారరీత్యా కుజుడు లాభాధిపతి యగు (జన్మ) రవిని కలయు సమయము లాభము కలుగు సమయముగా జోస్యము చెప్పబడెను. జాతకుడు గణనీయమైన కట్నము పొంది, దాని ద్వారా వడ్డీ వ్యాపారము ప్రారంభించి అధిక లాభమును పొందటం జరిగింది.

## మూడవ యిల్లు (భావం)

**సహజ పతిర్యది సహజం సశ్యతి చేత్తద్ద్వయం శృభైదృష్టం ।**
**తద్భ్రాతరో గతరుజః స్వస్థాః కౄరేక్షణే వామమ్ ॥ 13**

శ్లోకం 13 : మూడవ యింటి అధిపతి మూడవ యింటిని చూచి నపుడుగానీ లేక మూడవ యిల్లు మరియు మూడవ యింటి అధిపతి శుభులచే చూడబడినట్లయినా పృచ్ఛకుని సోదరుని ఆరోగ్యము బాగుండి వారు సంతోషముగా నుందురు. లేనిచో వ్యతిరేక ఫలితములు కల్గును.

**వివరణ :** మూడవ ఇంటి అధిపతి మూడవ యింటిని వీక్షింపపోయినా లేక మూడవ ఇల్లు, మరియు ఇంటి అధిపతి పాపులచే బలహీనపడిన పృచ్ఛకునిసహోదరులు అనారోగ్యముపాలై సంతోషము లేనివారు అగుదురు. ఇటువంటి సమాధానము "సహోదరుల ఆరోగ్యము" నకు సంబంధించిన ప్రశ్నకు వర్తిల్లును.

**యది సహజ పతిః షష్ఠే తత్పతినా ముధశిలేఽధ తన్మాంద్యమ్।**
**వష్ఠేశే సహజస్థే సహజపతౌ కౄరితే వాఽపి ॥ 14**

శ్లోకం 14 : మూడవ యింటి అధిపతి ఆరునందుండగా ముధషిల యోగము ఆరవ యింటి అధిపతితో కల్గియున్నచో; లేక ఆరవ యింటి అధిపతి మూడవ యింటి నందుండినా, లేక మూడవ యింటి అధిపతి (పాపులచే) బలహీనపడినా పృచ్ఛకుని సహోదరులు అనారోగ్యము పొందు దురు.

**సూర్యస్య రశ్మిసంస్థే భయావహం ప్రష్టురాదేశ్యమ్ ।**
**షష్ఠాష్టమ భావేశౌ యద్వావేశేత్థశాలినౌ స్యాతామ్ ॥ 15**

శ్లోకం 15 : మూడవ యింటి అధిపతి అస్తంగత్వమును పొందినచో తన సహోదరుడు ప్రమాదకరమైన వ్యాధితో బాధపడును. ఆరవ యింటితో గాని లేదా ఎనిమిదవ యింటితోగానీ యిధషాల చెందు గ్రహమునకు సంబంధించిన వ్యాధి మూలకారణమైన వ్యాధి అగును.

**పీడాం తస్య ప్రవదేత్ షషా ష్టమ సంస్థితే వాఽపి ।**
**ఏవం సర్వే భావః పిత్రోస్తుర్యే సుతే సుతానాం చ ॥ 16**

శ్లోకం 16 : ఆరవ యింటి నందుగానీ లేదా ఎనిమిదవ యింటి నందుగానీ గల భావాధిపతి యొక్క భావ ఫలితములు భావకారకత్వములు దురవస్థలతో బాధింపబడును.) ఈ విధముగానే ఇతర అన్ని భావములు పొందు దురవస్థలను గ్రహింపవలెను.

**వివరణ :** భావాధిపతికి ఆరు లేక ఎనిమిది ఇండ్ల అధిపతితో ఏ విధమైన సంబంధము కల్గిననూ ఆ భావము ప్రతికూల ప్రభావమునకు లోనగునని 14 నుండి 16 శ్లోకములు ప్రముఖముగా తెలియచేయుచున్నవి. ఆవిధముగా నాల్గవ యింటి అధిపతి 6,8 ఇండ్ల అధిపతితో సంబంధము కల్గి యున్నచో తల్లి బాధింపబడును. అదే అయిదవ యింటి అధిపతి అయినచో కుమారుడు బాధ పొందును. ఇదేవిధముగా మిగిలిన విషయము

లను గ్రహించవలెను. ఇక్కడ గుర్తించ వలసిన విషయం ఏమిటంటే ఆరు, ఎనిమిది యిండ్ల అధిపతులు ఒకటవ రకపు (ఆధిపత్య) పాపులు అన్న విషయం.

సోదరులకు, సోదరిలకు, తక్కువ దూరపు ప్రయాణములకు, పొరుగు వారి గురించి సంబంధించు అన్ని ప్రశ్నలను మూడవ ఇంటి నుండి ధృవ పరచుకొనవలెను.

మూడవ యింటినందు పాపులు ముఖ్యముగా కుజుడుగానీ రాహువు గానీ వున్నచో పృచ్ఛకునికి, అతని సోదరులకు మధ్య కలతలు చెలరేగును. ఆవిధముగా మూడవ భావము హెచ్చుగా బలహీనపడినచో సోదరులు పృచ్ఛకునికి గర్భ శత్రువులగుదురు. సోదరులు కనబడకపోవుట, వారుండెడు తావులకు చెందు ప్రశ్నలకు మూడవ యింటి ఆధారంగా జవాబు చెప్పవలసి వుంటుంది. ఉదాహరణకు ప్రశ్న యిల్లు వదిలి వెళ్ళిపోయిన సోదరుని గురించి అయితే మూడవ యింటి అధిపతి ఎనిమిది నందు పాప సంబంధము కల్గి వున్నచో సోదరుని బ్రతుకు ప్రమాదములో నుండును. ఇది ఒక పద్ధతి ఇంకొక నమ్మదగు విధానము ఏమిటంటే మూడవ యింటిని సోదరుని లగ్నముగా భావించి అక్కడి నుండి లెక్కించుచూ సంఘటనలను పరిశీలించవలెను. ఆవిధముగా సోదరుని వృత్తికి సంబంధించిన ప్రశ్న అయితే మూడవ యింటి అధిపతి. అక్కడి నుండి పదవ యింటి (లగ్నాదిగా 12వ యింటి) అధిపతి పరస్పరము ఏవిధముగా స్థితి చెందియున్నారో గ్రహించవలెను. వీరిద్దరి మధ్య యిధషాల యోగము కల్గినచో అతని సహోదరుని వృత్తి నిజంగా అభివృద్ధికరంగా వుండును. ఈ పద్ధతి హెచ్చుగా ఫలితముల నిచ్చును. పుకారులు మొదలగునవి సరియైనవా ? లేక తపాలా ద్వారానూ లేక యితరత్రా పంపిన సమాచారము ప్రత్యుత్తరము కలుగ చేయునా ? అయితే ఏవిధముగా ప్రత్యుత్తర ముండును ? మొదలగు విషయములను కూడా మూడవ యిల్లు ప్రాతిపదికగా జవాబు చెప్పగలము. ఒకటవ యిల్లు ఎప్పుడూ పృచ్ఛకుని సూచించును. బంధువుకు సంబం ధించు యిల్లు గుర్తించండి. (ఉదా :- కుమారుడైతే 5వ యిల్లు. తండ్రి అయితే 9వ యిల్లువలె) ఈ ఇద్దరి అధిపతుల మధ్య యిధషాల యోగము కల్గినదీ లేనిదీ గమనించండి. అధిపతులు పాపులు అగుచూ ప్రతికూల దుష్టులను కలిగివుంటే ప్రతికూలమైన జవాబు లేక సమాచారము అందుతుంది. వారు శుభులగుచూ శుభదృష్టి కలిగి వుంటే కొంత జాప్యము తదుపరి అనుకూలస్పందనకు అవకాశము వుండును. వారు శుభులగుచూ శుభదృష్టి కలిగివుంటే ఆలస్యమేమీ లేకుండా అనుకూల వార్తను ఆశించ వచ్చును.

## నాల్గవ యిల్లు (భావం)

**లగ్నంపతీంచు చతుర్థే యది ముధశిల మథవా గ్రహేశమనమ్॥17**
**ప్రష్టః పృథ్వీలాభదమ సౌమ్య దృగ్యోగతో నైవ ।**
**యది పృచ్ఛతి కృషకో మే క్షేత్రాల్లాభో భవేన్నోవా ॥ 18**
**లగ్నం కృషికస్తుర్య భూమిర్ధ్యానంచ కృషిస్తరుర్దశమమ్ ।**
**లగ్నే క్రూరోపగతే స్యాచ్ఛారో దద్రవస్తు కృషి కర్తుః॥ 19**

శ్లోకం 17 నుండి 19 : లగ్నాధిపతికి నాల్గవ యింటిలోగల చంద్రు నితో ముధశిల కల్గిననూ లేక అట్టి చంద్రుడు తన యింటి నందున్ననూ పృచ్ఛకుడు భూములను కల్గియుండుట తటస్థించును. ఈ సమ్మేలనము పాపులచే బలహీన పరచబడినచో వ్యతిరేక ఫలములు కల్గును.

ఒక వ్యవసాయదారుడు "నిర్ధేశిత" పొలమును జయప్రదముగా సాగు చేయుట వీలగునా లేదా అను ప్రశ్న వేసినచో సమాధానము ఈ విధముగా ఈయవలెను.

లగ్నము వ్యవసాయదారుని సూచించును. పొలమును నాల్గవ యిల్లు సూచించును. ఏడవ యిల్లు సాగుచేయుట, పదవ యిల్లు పంటను సూచించును. లగ్నమునందు పాపులు వున్నచో చోరుల వలన వ్యవసాయ దారుడు నష్టపోవును.

**వక్రాతి చార వర్జ్యే క్రూరే చోరస్య కృషిలాభః।**
**లగ్నస్థే శుభఖేటే సాఫల్యం కర్షకస్య కృషితః స్యాత్ ॥ 20**

శ్లోకం 20 :లగ్నము నందుగల పాపగ్రహము వక్రము అతిచారముల నుండి దూరముగా నున్నచో చోరుడు లబ్ధిదారుడు అగును. లగ్నమునందు శుభులు వున్నచో వ్యవసాయదారుడు వ్యవసాయము వలన లబ్ధిపొందును.

**తుర్యేచ్ క్రూరగతే త్యక్త్వా భూమిం ప్రయాత్యేషః।**
**ద్యూనే చ శుభోపగతే శుభం కృషే స్త్వన్యథాతువిపరీతమ్ ॥ 21**

శ్లోకం 21 : నాల్గవ యింటినందు పాపి వున్నచో రైతు పొలమును వదిలించు కొనును. ఏడవ యింటినందు శుభులు వున్నచో వ్యవసాయము జయప్రదమగును. పాపులు వున్నచో పంట ధ్వంసమగును.

**దశమే దశమవతౌ వాశుభయుతే దృష్టే శుభా వృక్షాః।**
**భూభాటక పృచ్ఛాయాం లగ్నం ప్రష్టాచ భాటకం ద్యూనే॥ 22**
**తస్యోత్పత్తిర్దశమే తథాఽవసానం చతుర్థే స్యాత్ ।**
**లగ్నస్య లగ్నపస్యచ శుభయోగే శుభమశోభనం వామే॥ 23**

శ్లోకం 22,23 : పదవ యింటి అధిపతి పదినందు శుభులతో కలసిగానీ, వీక్షింప బడిగానీ వున్నచో పంట (సమృద్ధిగా) బాగుగా నుండును.

భూమి కౌలుకు చెందు ప్రశ్న విషయంలో లగ్నము పృచ్ఛకుని సూచిం చును. ఏడవయిల్లు కౌలును, పదవ యిల్లు ఉత్పత్తిని, నాల్గవ యిల్లు అంతిమ లాభము యిత్యాదులను సూచించును. లగ్నమునకు, లగ్నాధిపతికి శుభుల సంబంధము కల్గినచో లాభములు కల్గును. వాటికి పాపుల సంబం ధము కల్గినచో వ్యతిరేక ఫలితములు కలుగును.

**ద్యూనే క్రూరోపగతే యస్మాదపి భాటకస్తతోఽనర్థః।**
**దశమే క్రూరోపగతే నోత్పత్తిర్బహుతరా భవేత్రృష్టుః॥ 24**

శ్లోకం24 : ఏడవ యింటిలో పాపుల వున్నచో కౌలుదారుడు ఎవరైనా సరే నష్ట పోవును. పదవయింటి నందు పాపులు వున్నచో పంట సమృద్ధిగా పండిననూ పృచ్ఛకుడు ఏవిధమైన లాభమును పొందజాలడు.

**క్రూరార్దితే తు తుర్యేస్యాదవసానే శుభం నాస్య ॥ 24 1/2**

శ్లోకం : 24 1/2 : నాల్గవ యింటిలో పాపులు వున్నచో అంతిమ ఫలితము అనుకూలము కానిదది అగును.

**వివరణ :** 17 నుండి 24 1/2 వరకుగల శ్లోకములలో పొలముల, దానిని పొందుట, సాగుదల మొదలగు ప్రశ్నలు నిర్వహించబడినవి. ఒక విధంగా అప్పటి సాంఘిక స్థితిగతులను ఇది ప్రతిబింబింపచేస్తున్నది. ఈనాడు కూడ ఇదేరకపు సమస్యలు మనకు తలెత్తుతున్నాయి. కనుక ఈ సమ్మేళనములు పొలముకే కాకుండా ఇతర స్థిరాస్తులకు

సంబంధించు ప్రశ్నలకు కూడా జవాబు చెప్పటానికి మనకు సహాయపడతాయి.

భూమితోపాటు నాల్గవ యిల్లు తల్లి, స్థిరాస్తి దాచబడిన వస్తువులు, పొలములు మొదలైన వాటిని నాల్గవ యిల్లు సూచించును.

ఆస్తికొనుగోలుకు సంబంధించి ప్రశ్నలకు సమాధానము చెప్పుటకు మొదటి యిల్లును పృచ్ఛకుడు లేక కొనుగోలుదారుడిగా మనం భావించ వచ్చును. ఏడవ యిల్లు అమ్మకందారుని గానూ పదవ యిల్లు ఆస్తివిలువ లేక ఖరీదుగానూ, నాల్గవ యిల్లు ఆస్తిగాను భావించవలెను.

నాల్గవ యింటిలో పాపులున్నచో కొనుగోలుదారుడు హెచ్చుగా లాభము పొందదు. పదవ యింటిలో శుభులు వున్నచో ఆస్తినుండి మంచి ఆదాయము సూచింపబడుతుంది.

ఒకచోటనుండి వేరొకచోటుకు వెళ్ళి పోవుటకు సంబంధించు ప్రశ్న నందు లగ్నము, నాలుగు ఏడు యిండ్లు క్రమముగా పృచ్ఛకుడు, ప్రస్తుతము అతని నివాసస్థానము, అతను వెళ్ళవలెననుకున్న స్థానములను సూచిం చును. పదవ యిల్లు వ్యాపారమునకు సంబంధించినదిగానూ, నాల్గవయిల్లు వ్యాపారము కొనసాగు స్థలమును సూచించునవిగా మనము గ్రహించ గలము. పదవయింటి అధిపతి ఏడవ యింటి అధిపతితో కాని ఏడవ యింటితోగానీ యధషాల యోగమును కలిగియున్నచో వ్యాపారమును మరియొక కొత్తస్థలమునకు మార్చుట శ్రేయస్కరము కాగలదు.

నాల్గవ యిల్లు వాహనములనుకూడ సూచించును. లగ్నాధిపతి, నాల్గవ యింటి అధిపతి అనుకూల దృష్టులను కలిగియుంటే కొత్తకారు (ఆధునిక వాహనము)ను కొనుక్కోవలసినదిగా పృచ్ఛకుడు సలహా ఇవ్వబడతాడు. నాల్గవ యింటి అధిపతితో కుజుడు పాపసంబంధ దృష్టిని కలిగి యుంటే కొత్త కారుకొను వుద్దేశ్యము విడువవలెను.

"నేను నిర్దేశిత ఆస్తిని కొనుగోలు చేయు టలో విజయం సాధింతునా ?" అన్నది ప్రశ్న. మీనము ఉదయించు చున్నది. లగ్నాధిపతి యగు గురుడు నాల్గవ యింటి (ఆస్తి) ఏడవ యింటి (అమ్మకందారుడు) అగు బుధునితో ఇధ్యషాలను కలిగియున్నాడు. లగ్నము లగ్నాధిపతి యగు గురునిచే వీక్షింపబడుచుండగా ఏడవ యింటినందు ఏడవ యింటి అధిపతియగు బుధుడు కలదు. పృచ్ఛకుడు విజయం పొందుటే కాకుండా వ్యవహారము సరళముగా నుండును.

| | | | |
|---|---|---|---|
| లగ్నం | | | |
| | | | |
| | | | శని |
| | గురు | | బుధ |

# అయిదవ యింటి ప్రశ్నలు

**యది పృచ్ఛస్యేతస్యాః స్త్రియో భవేన్మే ప్రజానవా ? కశ్చిత్ ॥** 25
**లగ్నేందోర్హం సుతపతినా ముథశిల భావో ప్రసూతిః స్యాత్ ।**
**సుత భావ పతి లగ్నే లగ్న పచంద్రౌ సుతే ధవా స్యాతామ్ ॥** 26

శ్లోకం 25,26 : "ఈ స్త్రీ వలన నాకు సంతానము కల్గునా?" అను ప్రశ్న వేయబడితే, లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ అయిదవ యింటి అధిపతితో ముథషిల కలిగియుంటే అతనికి ఆ స్త్రీ వలన సంతానము కలుగునన్నది సమాధానము అగును.

అయిదవ యింటినందు చంద్రుడు, లగ్నాధిపతి యుండగా లగ్నము నందు అయిదవ యింటి అధిపతి వున్నచో పృచ్ఛకునికి తొందరగానే ఒక బిడ్డ కలుగును.

**సత్వారితమేవ వాచ్యా సవిలంబే నక్తమోగేన ।**
**ద్విశరీరే చ విలగ్నే శుభయుతపన్నతే ద్వయపత్యయోగోఽస్తి॥ 27**

శ్లోకం 27 : (అట్టి సందర్భములో) అక్కడ నక్త యోగముకానీ వున్నచో సంతానము పుట్టుట ఆలస్యమగును. లగ్నము ద్విస్వభావరాశి యగు చుండగా అందు శుభులు వున్నచో కవల పిల్లల జననము కలుగును.

**యదిలగ్నపుత్ర పతిః పుంరాశౌ చేత్యత్తదా సుతోగర్భే ।**
**పుంరాశే పుంగ్రహకృత ముధశిల యుక్తస్తదాఽపి సుతగర్భః॥ 28**

శ్లోకం 28 : లగ్నము, అయిదవ యింటి అధిపతి పురుషరాశుల యందున్నచో అప్పుడు పురుష సంతానము జన్మించును. చంద్రుడు బేసిరాశి యందుండగా, పురుష గ్రహముతో ముధశిల యోగము కలిగి యున్నచో అప్పుడు కూడా మగ సంతానమే కల్గును.

**అథవా విధుర వరాహ్ణే సేర్యత్రృష్ఠే తదా స్త్రీ స్యాత్ ।**
**హోరాస్వామీ పురుషః పుంరాశౌ చేత్తథా పి సుతగర్భః॥ 29**

శ్లోకం 29 : లేక మిట్ట మధ్యాహ్నము అనంతరము రవి వెనుక వైపు చంద్రుడు వుండగా ప్రశ్న వేయబడినచో అప్పుడు సంతానము స్త్రీ సంతానము అగును. హోరయొక్క అధిపతి పురుష గ్రహము అగుచూ పురుష రాశి నందున్నచో ఒక కుమారుడు కలుగును.

**వివరణ :** కృష్ణపక్షము (లేక బహుళపక్షము) నందు ఏడవ తిథి తర్వాత రవి వెనుక వైపు చంద్రుడుండును.

**చంద్రదయుక్తేక్షితే గర్భేభ సౌమ్యయుక్తేక్షితేఽపి।**
**ఉచ్ఛస్థేఽ భ్యుదితే తత్ర పుణ్యాపత్యం ప్రజాయతే ॥ 30**

శ్లోకం 30 : చంద్రుడు లేక బుధుడు అయిదు నందుండిననూ లేక అయిదవ యింటి అధిపతితో కలసిగానీ వీక్షిస్తుగానీ, వుండినా లేక అయిదవ యింటి అధిపతి ఉచ్ఛలో నుండినా, పృచ్ఛకునికి చట్టబద్ధమైన సంతానము కల్గును.

**ఏషా గర్భవతీ కిల నవ ప్రమాణం ప్రమాతి గర్భోఽయమ్ ।**
**ప్రశ్నే లగ్నప శశినోః సుతస్థయో ర్గర్భ వత్యేవ ॥ 31**

శ్లోకం 31 : “ఈ స్త్రీ గర్భము ధరించియున్నదా ?” అను ప్రశ్నకు సమాధానముగా లగ్నాధిపతి చంద్రుడు కలిసి అయిదవ ఇంటిలో వున్నచో ఆమె గర్భవతి అని జోస్యము చెప్పవలెను.

**యద్యే తయోర్ముధ శిలంకేంద్రేసుతపీన గర్భిణీ తదపి ।**
**ఆపోక్షి మేత్థశాలా దనీక్షణాల్లగ్న పుత్రయోర్నైనమ్ ॥ 32**

శ్లోకం 32 : చంద్రుడుగానీ లేక లగ్నాధిపతిగానీ ఆ పోక్లీయములో నుండగా లగ్నముతోగానీ లేక అయిదవ యింటితోగానీ యిధషాల లేక ముధశిల యోగము కల్గియుండి అయిదవ యింటి అధిపతిచే చూడబడినచో అప్పుడు ఆ స్త్రీ గర్భము ధరించలేదని చెప్పవచ్చును.

**చరలగ్నే క్రూరేందోర్ముధశి లభావే వినశ్యతి హి గర్భః।**
**లగ్నప శశినోస్తత్పతిస్థ వక్రి ముధశిలేఽ పి తథా ॥ 33**

శ్లోకం 33 : లగ్నము చరరాశి అగుచూ ఒకపాపి అందు ముథశిలను క్షీణచంద్రునితో కల్గియుండగా, లేక లగ్నము చరరాశి అగుచుండగా లగ్నాధి పతి గాని లేక చంద్రుడుగానీ అందువుండి ఒక వక్రగ్రహముతో ఇథషాలను కల్గియున్నచో అప్పుడు ఆ స్త్రీకి గర్భస్రావము కల్గును.

**జీవిత మరణ ప్రశ్నే బాలానా మన్యతే శుభైర్ద్భ ఋష్టే ।**
**కేంద్రస్థే సితపక్షే శభ యుక్తేస్త్యే విధౌ జీవేత్ ॥ 34**

శ్లోకం 34 : గర్భములోనున్న శిశువు జీవించునా లేక మరణించునా? అను ప్రశ్నకు సమాధానము ఈవిధముగా నీయవలెను. పన్నెండవ యింటి అధిపతి కేంద్రములోనుండి శుభులచే చూడబడిగానీ కలసిగానీ యున్నచో శిశువు జీవించును. లేక ప్రశ్న శుక్లపక్షములో (వృద్ధిచంద్రుడు) చంద్రుడు పన్నెండునందు శుభులతో కలిసియున్నచో గర్భములో వున్న శిశువు జీవించును.

**క్రూరశ్చే దన్త్యపతిర్ధ్గ శ్చాపోక్లియేఽ యుక్తః।**
**క్రూరస్తు జాతమాత్రో మ్రియతే బాలోఽధవా ధవాగర్భే ॥ 35**

శ్లోకం 35 : పన్నెండవ యింటి అధిపతి ఒక పాపి అగుచూ అస్తం గత్వము చెందినా, లేక ఆపోక్లీయములో నుండి శుభలతో కలసిగానీ చూడబడిగానీ యుండనిచో శిశువు జననము తర్వాత గానీ లేదా గర్భము నందేగాని మరణించును.

**వివరణ :** పైన చెప్పిన ఐదవ యింటికి చెందిన శ్లోకములలో మగపిల్ల వాడు కల్గునా లేక ఆడపిల్ల జన్మించినా, గర్భస్రావము జరుగునా? గర్భము నందే శిశువు మరణించునా లేక జన్మించిన వెంటనే మరణించునా మొద లగు ప్రశ్నలకు సమాధానము జోస్యము చెప్పుటకు సమ్మేళనములు విశదీకరింప బడినవి.

మా అనుభవంలో గమనించినది అయిదవ యింటి అధిపతి లగ్న మందు కానీ లేక లగ్నాధిపతి అయిదవ యింటినందుగానీ పాప సంబం ధము (బలహీన) లేకుండినచో సంతానము కల్గుట జోస్యము చెప్పగలము. అయిదవ యిల్లు రాహువు లేక కుజుడులచే బలహీనపడితే అది గొడ్రాలి తనమునకు సూచన. బీజస్ఫుటము లేక క్షేత్రస్ఫుటములను గణన చేయుట ద్వారా కూడా ప్రశ్న సంబంధించు వ్యక్తి పురుషుడా లేక స్త్రీనా అన్నది గ్రహించుట కూడా మంచిది. లగ్నమునందు కుజుడు లేక అయిదవ యిల్లు శని లేక రాహువులతో ఇథషాల కల్గినచో కష్టతరమైన ప్రసవము కల్గును.

**ప్రసవజ్ఞాన ప్రశ్నే భుంక్తా లగ్నాంశకాన్ పరిత్యజ్య ।**
**భోగ్యాద్విచిన్త్య శేషానను మిత్యేవం వదేద్ది వసాన్ ॥ 36**

శ్లోకం 36 : ప్రసవ సమయమునకు సంబంధించిన ప్రశ్న విషయంలో లగ్నములో గతించిన నవాంశలు గర్భముయొక్క కాలము (ఎన్ని నెలల గర్భము అను విషయము) సూచించును. శేషించిన నవాంశలు మరియు నవాంశలగ్నము నందు శేషించిన భాగలు ప్రసవము జరుగుటకు క్రమ ముగా ఎన్నిమాసముల ఎన్ని దినములు పట్టునో సూచించును.

**వివరణ :** ప్రసవ సమయమును జోస్యము చెప్పుట కష్టతరమైన సమస్య. దీనికి ఏవిధమైన ఖచ్చితమైన పద్ధతులు యింతవరకు కల్పింపబడ లేదు. అయితే బృహజ్జాతకము వంటి ప్రామాణిక గ్రంధముల యందిచ్చిన పద్ధతుల ననుసరించి కొంతమంది జ్యోతిష్కులు గర్భము ధరించు సమ యము ప్రాతిపదికగా ప్రసవ సమయము చెప్పగలుగుచున్నారు.

ప్రశ్న సమయమునకు సింహలగ్నము 25 డిగ్రీల 30 నిమిషాలలో ఉదయిస్తున్నదది భావిస్తే ఎనిమిదవ నవాంశ ఉదయిస్తున్నదనీ, ఎనిమిదవ నవాంశలో 2 డిగ్రీల 10 నిమిషాలు గతించినదని అర్థం. (ఒక్కొక్క 3 డిగ్రీల 20 నిమిషాల చొప్పున) 7 నవాంశలకు 23 డిగ్రీల 20 నిమిషాలు కాగా మిగిలినది 2 డిగ్రీల 10 నిమిషాలు అగుచున్నది.

తాజక పద్ధతి ద్వారా ఆ స్త్రీ ఎనిమిదవ మాసపు గర్భము కలిగినది. ఆమెకు ప్రసవము సుమారుగా ఇంకా రెండు మాసముల వ్యవధిలో జరుగును.

3 డిగ్రీల 20 నిమిషాలు కల్గిన ప్రతి నవాంశ 30 దినములకు సరి కావున, 2 డిగ్రీల 10 నిమిషాలు (ఎనిమిదవ నవాంశలో మిగిలిన భాగము) అంటే 12 దినములకు సమానము. దీని అర్థము ఆమె ప్రశ్న సమయము నుండి 1 మాసము 12 దినముల తర్వాత ప్రసవించునని అర్థము.

ఈ పుస్తకమునకు పరిచయ రూపంగా హెచ్చు వివరణతో నేను ప్రశ్న సమయంలో సమయ నిర్ధారణ అంశమును నిర్వహించాను. అయితే ఈ శ్లోకము నందు యివ్వబడిన భావము వాస్తవంగా వర్తిలుతున్నట్లుగా కన్పించుట లేదు. హెచ్చు సందర్భాల్లో కూడా యిది వర్తిల్లటంలేదు.

**మాస జ్ఞానస్య పృచ్ఛాయం గర్భిణ్యాం భృగు నందనః॥** **37**
**లగ్నాత్స్యాద్యావతి స్థానే మాసానాఖ్యాతి తావతః॥**
**సుతేత్సం ఖ్యా తదా వాచ్యా యదా ధర్మాత్పరం గతః॥** **38**

శ్లోకం 37,38 : లగ్నము నుండి శుక్రుడు వున్నస్థితి వరకు గల రాశులన్ని మాసములలో ఆస్త్రీ ప్రసవించును. శుక్రుడు 10,11,12 యిండ్లలోగాని వున్నచో అప్పుడు అయిదవ ఇంటినుండి శుక్రుడు వున్నంత వరకు గల రాశుల సంఖ్య ఆమె ప్రసవించబోవు మాసముల సంఖ్యను సూచించును. ఈ అభిప్రాయము "భువనప్రదీప" గ్రంథములో నున్నది.

**లగ్నాంతర్దిన రాశిర్దివా గ్రహో లగ్న పశ్చ దినరాశౌ ।**
**తద్దివసే జన్మవాచ్యం విపరీతే వ్యత్యయ శైషామ్ ॥** **39**

శ్లోకం39 :లగ్నము శీర్షోదయరాశి (డైయుర్నల్) అగుచున్ననూ, లేక ప్రశ్న పగటిపూట వేయబడిననూ, లేక లగ్నాధిపతి ద్విస్వభావ రాశి నందున్ననూ, శిశువు పగటిపూట జన్మించును. (ఆ విధమైన సమ్మేళన ములు) లేనిచో శిశువు రాత్రిపూట జన్మించును.

**వివరణ :** మేషం, వృషభం, కర్కాటక, ధనుస్సు, మకరములు పృష్టో దయరాశులు (నాక్టర్నల్ రాశులు) గాను, మిధునము, సింహము, కన్య, తుల, వృశ్చికము, కుంభరాశులు శీర్షోదయ రాశులు (డైయుర్నల్‌రాశులు) గానూ పరగణింపబడుచున్నవి.

పైనతెల్పిన "లేనిచో" అనుదానికి అర్థము వ్యతిరేకమైన సమ్మేళనములు అని అర్థము. లగ్నము నాక్టర్నల్ రాశి (పృష్టోదయరాశి) అగుచున్ననూ, లేక ప్రశ్నను రాత్రి సమయము నందు వేసిననూ, లేక లగ్నాధిపతి శీర్షోదయ రాశి నందున్ననూ వ్యతిరేక సమ్మేళనములు అగును.

**అధరాత్రి లగ్న మహ్నో తధిపతి శ్చేత్తు తస్య రాశిపతేః॥**
**బలమూహ్యం దినహోరా వుంరాశి స్త్రీగృహే ప్యేవమ్ ॥** **40**

శ్లోకం 40 : పృష్టోదయరాశి ఉదయించుచుండగా ప్రశ్న పగటి సమయములో వేయబడినచో ఫలితమును లగ్నాధిపతి, లగ్నాధిపతి వున్న రాశ్యాధిపతి, దినహోర మొదలగు వాని నాధారముగా జోస్యము చెప్పవలెను.

**వివరణ :** పృష్ఠోదయరాశి ఉదయించు చుండగా ప్రశ్న పగటిపూట వేయబడినదను కుందాము. లగ్నాధిపతి చంద్రుడు (రాత్రిపూట బలవం తుడు) వృషభరాశి (పృష్ఠోదయరాశి –రాత్రిపూట బలమైనది) శుక్రుడు కూడా రాత్రి బలరాశినందు గలడు. కాలహోర యొక్క అధిపతిని కూడా గుర్తించ వలెను. ఈ గ్రహముల యొక్క తారతమ్యబలములనుబట్టి జననము రాత్రి పూట జరిగినదీ, పగటిపూట జరిగినదీ నిర్ణయించవలెను.

ఇంతకు పూర్వము వేరొకచోట చెప్పనట్లే విద్యార్థి విశ్లేషించుటలో తగు అనుభవమును పొందునంతవరకు నిశ్చయమైన తీర్పును యిచ్చుట శ్రేయస్కరము కానేరదు.

**అస్మిన్వర్షే ఉపత్యం భవితా విలగ్న పంచమా ధీశౌ ।**
**భజతో తదీత్థశాలం తత్రైవా బ్దే భవతి నూనమ్ ॥ 41**
**యది వా మిథోగ్రహగతౌ స్యాతామే తౌచ సంతతిస్తదపి ।**
**వాచ్యా తస్మిన్వర్షే శుభయోగ దన్యథా నపునః॥ 42**
**సూతాప్రూత యువతి జ్ఞానే సుతపోఉధ షష్ఠపః సూర్యాత్ ।**
**నిర్నత్యోదయ మాయాత్తతః ప్రసూతే చ నారీయమ్ ॥ 43**
**అథ జీవ సౌమ్య శుక్రా ఆకాశే ఉదయినస్తథా ప్యేవమ్ ॥**

శ్లోకం 41 నుండి 43 1/2 వరకు : "నాకు ఈ సంవత్సరం బిడ్డ జన్మిస్తుందా ?" అనే ప్రశ్న వేయబడితే లగ్నాధిపతికి అయిదవ యింటి అధిపతికి మధ్య యిధషాల లేక ఇధ్యషాల యోగము కల్గితే సంతానము కల్గుట ఫలితము చెప్పవలెను.

లగ్నాధిపతి అయిదవ యింటి నందుండగా అయిదవ యింటి అధిపతి లగ్నము నందుండి శుభుల వీక్షణము కల్గినచో సంతానము కల్గునని జోస్యము చెప్పవలెను. లేనిచో సంతానము కలుగదు.

అయిదవ యింటి అధిపతిగానీ లేక ఆరవయింటి అధిపతిగా అస్తం గత్వము చెందకుండా వున్నచో, లేదా గురుడు, బుధుడు లేక శుక్రుడు లగ్నమందు ఉదయించిననూ, సంతానము కల్గును.

**వివరణ :** పైన తెల్పిన మూడన్నర శ్లోకములకు వివరణ అవసరం లేదు. 41వ శ్లోకము ప్రకారము లగ్నాధిపతి, అయిదవ యింటి అధిపతి ఇధషాల యందు ప్రవేశించు సంవత్సరమునందు సంతానము కల్గును. ఇంకా సులభరీతిగా అయితే లగ్నాధిపతి, పంచమాధిపతులు యిద్దరు ఎప్పుడు పరస్పరము 120 డిగ్రీలు లేక 60 డిగ్రీల దృష్టి పరిధిలోకి వస్తారో ఆ సంవత్సరమునందు సంతానము కల్గుట జోస్యము చెప్పవలెను.

| | | | |
|---|---|---|---|
| గురు 25 | | | |
| | తే.17-10-1963 | | |
| | | | |
| | లగ్నం 20 కుజ2 | | రవి 28 |

ప్రక్కన యిచ్చిన ప్రశ్న చక్రము నందు అయిదవ ఇంటి అధిపతియగు గురుడు మీనరాశినందు 25 భాగలలో అయిదవ యింటి నందు గలడు. ప్రశ్నవేసిన తేదీ 17-10-1963. ఇది నెలలు నిండిన గర్భుటు దాహరణ. గోచార రీత్యా కుజుడు సరిగా 120 భాగల కోణ పరిధిలోకి నవంబరు 17వ తేదికి రావటం జరిగింది. నిజానికి ప్రసవం 18-11-1963 నాడు జరిగింది. ప్రసవ సమయం సమీపంలో నుండగా ప్రశ్నగానీ వేయబడితే పైన తెల్పిన సంఘటన జరుగు పద్ధతి అంటే లగ్నాధిపతి, అయిదవ యింటి అధిపతుల ఇధషాల కల్గుట సంతృప్తికరంగా వర్తిల్లుతుంది.

మరొక పద్ధతి కూడా వుంది. దాని ప్రకారం అయిదవ యింటి అధిపతి అయిదవ భావ మధ్యమందుండి ఎన్నిరాశులు తొలగింపబడతాడో రాశి ఒక్కొక్కటికి ఒకమాసము చొప్పున అన్ని మాసములలో ప్రసవం జరుగు తుంది. వాస్తవంలో ఈ పద్ధతి ఎంతగా వర్తిల్లుతుందో నిరూపిత మవ్వాల్సి వుంది.

## ఆరవ యింటి ప్రశ్నలు

**రోగా దయ ముత్థాస్యతి నవేతి లగ్నం భిషక్ ద్యూనమ్ ॥** **44**
**వ్యాదిర్దశమం రోగీ హిబుకం భేషజమిహో హురాచార్యాః।**
**క్రూరార్దితే విలగ్నే వైద్యాన్న గుణస్తదౌషధా ద్రోగః** **45**

శ్లోకం 44,45 : వ్యాధి గురించి, అది నయమవుతుందా లేదా అను దానికి సంబంధించు ప్రశ్నకు సమాధాన మిచ్చుటకు లగ్నమును వైద్యుని గాను, ఏడవ యిల్లు వ్యాధిగానూ, పదవ యిల్లు రోగిగాను, నాల్గవ యిల్లు ఔషధముగా గానీ చికిత్సగా గాని భావించవలెను. లగ్నము నందు పాపులు వుండినా లేదా లగ్నమును పాపులు వీక్షించినా వైద్యుడు వ్యాధిని నయము చేయ జాలడు.

**వృద్ధి ముపయాతి దశమే క్రూరైర్నిజ బుద్ధిత్యోపఌ గుణః।**
**అస్తే చ క్రూరయుక్తే మాంద్యాన్మాద్యం తదౌష ధాన్యథౌ॥** **46**

శ్లోకం 46 : దానికి బదులు వ్యాధి ఉధృత మగును. పదదవ యింటి నందు పాపులు వున్నచో పృచ్ఛకుని యొక్క స్వంత పొరపాటు చేత చికిత్స పనిచేయదు. పాపులు ఏడవ యింటినందుగాని, నాల్గవ యింటినందు గాని వున్నచో ఒక చిక్కు మరియొక చిక్కుకు దారితీయును.

**సౌయ్యోపగతై రేతై రోగతే రోగిణో భవతి ।**
**లగ్నేశేం ద్వోః సౌమ్యేత్థ శాలతో రోగనాశనం వాచ్యమ్॥** **47**

శ్లోకం 47 : ఆ స్థలములలో శుభులు వున్నచో రోగి స్వస్థత చెందుటకు దోహదము చేయును. లగ్నాధిపతి మరియు చంద్రుడు ఇథషాలను కల్గి శుభులతో వున్నచో వ్యాధి నిర్మూలమగును.

**వక్రేతు తత్ర ఖేటే భూయ్యోపి గదః సమాపయాతి ।**
**భూమిస్థే లగ్నస్థే ద్యోనస్థే శశి ముథశిలే భవేస్మృత్యుః॥** **48**

శ్లోకం 48 : గ్రహములు (పైనచెప్పిన ఇండ్లఅధిపతులు) వక్రించి యున్నచో వ్యాధి తిరిగి కన్పించును. లేక పునఃప్రకోపము చెందును. ఆ విధముగా వక్రించిన గ్రహములు (1,4,7,10ల యందు) చంద్రునితో ఇథషాల కల్గియున్నచో రోగి మరణించును.

**వివరణ :** 45 నుండి 48 శ్లోకముల ప్రకారము లగ్నము, ఏడవ యిల్లు, పదవ యిల్లు, నాల్గవ యిల్లు క్రమముగా వైద్యుడు, వ్యాధి, రోగి, చికిత్సలను సూచించును.

లగ్నమునందు పాపులుండుట వ్యాధి తగ్గుటను సూచించదు. పదవ యింటి యందు పాపులున్నచో సరికాని ఆహారము తినుట మొదలగు రోగియొక్క స్వంత తప్పుల వలన చికిత్సమంచి చేయుదు. నాలుగు, ఏడు యిండ్ల యందు పాపుల సంబంధము కేంద్రీకృత మైనచో అప్పుడు చిక్కులు ఏర్పడును. శుభులురోగి స్వస్థత చెందుటకు సమకరింతురు. కాని అవివక్రించి యున్నచో వ్యాధి కొంతతగ్గుదల సూచనలు కన్పించిన తదుపరి పునః ప్రకోపము చెందును. అట్టిపాపులు చంద్రునతో ఇథషాల కల్గినచో ఫలితముగా మరణము కల్గును.

ఏడవ యింటికి వ్యాధి నిర్దేశింపబడినది. కాని విధేయత కల్గిన మా అనుభవము ప్రకారము ఆరవ యిల్లు వ్యాధిని సూచించునదిగా గుర్తించ వలెను. లగ్నము, లగ్నాధిపతి, లగ్నము నందలి గ్రహములు, ఆరవయిల్లు, ఆరవయింటి అధిపతి, ఆరవ యింటినందు గల గ్రహములు, ఈ రెండు (లగ్నము, ఆరు) జతల విషయములచే ఏర్పడు యోగములను ఆధారముగా చేసుకొని ఫలనిర్ణయము చేయవలెను. సంబంధిత భాజకములు అనగా లగ్నాధిపతి లేక ఆరవ యింటి అధిపతి చరరాశిలోనున్నచో రోగి త్వరగా స్వస్థత పొందును. స్థిరరాశి ఐనచో దీర్ఘవ్యాధిఅగును. ద్విస్వభావరాశి అయినచోవ్యాధి మధ్యస్థముగా నుండును.

లగ్నాధిపతి ఆరవ యింటి నందు, ఆరవ యింటి అధిపతి లగ్నము నందు వున్నచో రోగి అతి హెచ్చుగా బాధపడును. చాలాకాలము కూడా బాధపడును. ఆరవ యింటి అధిపతి, ఎనిమిదవ ఇంటి అధిపతులిద్దరూ లగ్నము నందున్నచో మరణము సంభవించును. ఆరవ యింటి, ఎనిమిదవ యింటి అధిపతులు పరివర్తనము చెందినచో తొందరగా కోల్కొనుట జరు గును. మా స్వీయ పఠనముల ఆధారముగా ఇవి గమనించటమైనది. అందువలన వాటిని పూర్తి సాధికారకమైనవిగా పాఠకుడు గ్రహించ నవసరములేదు.

**లగ్నస్థే రంధ్రపతౌ లగ్నవ శశినో వినాశేవా ।**
**లగ్నాధిపే చ సూర్యే తన్మరణం రోగిణో సప్తేశ ముధశిలవిదాయీ॥ 49**
**సప్తేశే షష్ఠస్థే తన్మరణం రోగిణో వాచ్యమ్ ।**
**రంధ్రేశేన వినష్టే నాస్తమితే నాపి కేంద్రస్థే ॥ 50**
**లగ్నేశ చ ముధశిలే మృత్యుః స్యాద్రోగ పృచ్ఛాయామ్ ।**
**అధవా తయోశ్చ కేంద్రే ముధశిలతః క్రూరపీడితే మరణమ్॥ 51**

శ్లోకం 49 నుండి 51 : ఈ క్రింది సమ్మేళనల యందు రోగి మరణించును. 1. ఎనిమిదవ యింటిఅధిపతి లగ్నము నందుండుట 2. లగ్నాధిపతిగానీ, ఎనిమిదవ యింటి అధిపతిగానీ చంద్రుని నుండి ఎనిమిదవ యింటిలో నుండుట 3. రవిలగ్నాధిపతి అగుచుండగా ఆరవ యింటిలోనున్న ఏడవయింటి అధిపతితో చంద్రుడు ఇధషాలను కల్గియుండుట 4. అస్తంగత్వముచెందిగానీ, వక్రించి యున్నగానీ గ్రహముతో కేంద్రములోగల లగ్నాధిపతికి గానీ లేదా ఎనిమిదవ ఇంటి అధిపతికిగానీ ఇధషాల కల్గియుండుట 5. లగ్నాధిపతికి ఎనిమిదవ యింటి అధిపతికి ఇధషాల కల్గుచుండగా వారిరువురకూ పాప సంబంధము గల కేంద్రముల యుందుండుట.

**వివరణ :** పైనతెల్పిన మూడవ సమ్మేళనము ప్రశ్నలగ్నము సింహ రాశి ఉదయించుచున్న సమయము అయినపుడు మాత్రమే వర్తిల్లును.

నాల్గవ సమ్మేలనము ప్రకారము ఎనిమిదవ యింటి అధిపతి లేక లగ్నాధిపతి కేంద్రములో నుండగా వక్రించి లేక అస్తంగత్వము చెందిన గ్రహముతో ఇధషాలను కల్గియుండవలెను.

**సూర్య ద్వాదశ భాగం ప్రవిష్టే లగ్నేశ్వర్యేఽ ప్యేవమ్ ।**
**లగ్నేచరే చ రోగో క్షణే స్యాదరుక్ సరుక్ చాపి ॥ 52**

శ్లోకం 52 : లగ్నాధిపతి రవియొక్క ద్వాదశాంశ యందున్నచో రోగి మరణించును. లగ్నముచరరాశి యందున్నచో రోగి కోలుకొనునట్లు కన్పించునుగానీ పునః ప్రకోపించును.

**వివరణ :** వ్యాధి కొంతకాలము అదుపులోనికివచ్చి తిరిగి ఉధృతమగు టకు లగ్నము చరరాశి యందుండగా లగ్నాధిపతి రవి యొక్క ద్వాదశాంశ యందుండవలెను.

**ద్విశరీరే పరరోగః స్థిరే గద స్యవ రోగత్వమ్ ।**
**శశినో వక్ర ముథశిలే స్థిర రోగో మంద ముథశిలే పూర్వమ్॥ 53**

శ్లోకం53 :లగ్నము ద్విస్వభావ రాశికి చెందినదైనచో అనుమానించిన వ్యాధికాకుండా మరియొక వ్యాధిఅగును. లగ్నము స్థిరరాశికి చెందినదైతే అనుమానించిన రోగమే కల్గియుండును. వక్రించిన గ్రహముతో చంద్రుడు ముథషిల యోగమును కల్గియున్నచో అది దీర్ఘ వ్యాధిని సూచించును.

**వివరణ :** రోగి అనుమానించిన వ్యాధితోనే బాధపడుచున్నాడా లేదా అనువిషయ మును, వ్యాధి దీర్ఘవ్యాధి అవునాకాదా అనువిషయములను నిర్ణయించుటకు ఈ శ్లోకము దోహదకారి అగును.

అనుమానించిన వ్యాధి కాకుండా మరియొక వ్యాధి అగుటకు ఉదయి స్తున్న రాశి ద్విస్వభావరాశి అవవలెను. లగ్నము స్థిరరాశికి చెందినదైతే మొదట నిర్ధారణ చేసిన వ్యాధియే కల్గియున్నవ్యాధి అగును. చంద్రుడు ఒకవక్రించిన గ్రహముతో ఇథషాల కల్గినచో అది దీర్ఘ వ్యాధి అగును.

**మూత్ర నిరోధాద్రోగోత్పత్తి ర్జ్ఞేయా కృత ప్రశ్నే ।**
**అథ పృచ్ఛాయాః పూర్వేసప్తాహాని చ విలోక్య చత్వరి॥ 54**
**యది తేషు శశి కవీ శుభయుత దృష్టొతదా శస్తమ్ ।**
**మందోఽయమథ నవేతి ప్రశ్నే లగ్నేశ్వరోఽథ చంద్రవా ॥ 55**
**షష్ఠేశ ముథశిలో స్యాదస్తమితో వా తదా మందః॥ 55 1/2**

శ్లోకం 54-55 1/2 : చంద్రుని ముథశిల ఒకమందగ్రహముతో జరిగినచో మూత్ర మార్గము అడ్డుపడుటచే ఉద్భవించిన వ్యాధి అగును. ప్రశ్నకునాలుగు లేక ఏడు దినముల ముందు రవిచంద్రులు శుభుల ప్రభావమునకు గురిఅయినచో రోగి కోలు కొనును. లగ్నాధిపతిగాని లేక చంద్రుడుగాని అస్తంగత్వము చెందినా లేక ఆరవ యింటి అధిపతితో ఇథషాల కల్గియుండినా వ్యాధి కొనసాగును.

**వివరణ :** మిగిలిన అన్ని గ్రహముల కంటె చంద్రుడు అతిశీఘ్ర గ్రహము. కావున 54వ శ్లోకమందలి మందగ్రహము అనునది శనిని మాత్రమే సూచించును. అయితే కొంతమంది వ్యాఖ్యాతలు అట్టిగ్రహము కుజ,గురు,శనిలలో ఏదేనిఅవవచ్చునని భావిం చారు.

మూత్ర బంధనకు చెందు అనేక సందర్భాల యందు, ప్రోస్టేటు గ్రంధి వ్యాధుల సందర్భాలలోనూ శనిగ్రహము యొక్క హస్తము అవగతం అవు తుంది. కాబట్టి "చంద్రునికి ఇథషాల శనితో కల్గుట" ఆరవ యింటి ప్రమేయము వ్యాధి మూలం మూత్రబంధనం అనటం హేతుబద్ధం అవు తుంది.

54వ శ్లోకం అందలి రెండవభాగం : ప్రశ్న తేదికి నాల్గవ లేక ఏడవ ముందు దినము రవి చంద్రులకు శుభ దృష్టులు అనునది పూర్తిగా అవగతం అగుటలేదు. కానీ నాకు అనిపిస్తున్నది ప్రశ్న తేదీకి గల ముందు సమయంలో గల గ్రహాల కొన్ని నిర్దేశిత దృష్టులు అనారోగ్యం కలిగించటం కానీ ఉదృతం చెయ్యటం కాని కల్గి వుంటాయి. జ్యోతిష విద్యార్థులందరూ ఈ సిద్ధాంతంపై ప్రముఖంగా దృష్టి సారించవలసి వుంది.

నా అనుభవం ఆధారంగా నేను కొన్ని సాధారణ కనుగొనుట విషయమై చెప్పటానికి యిష్టపడుతున్నాను. అనారోగ్యము, వ్యాధి మొదలగు వాటికి సంబంధించిన అన్ని ప్రశ్నలు

ముఖ్యంగా ఆరవయింటి ద్వారా తెలియచేయ బడతాయి. అయితే కొంతవరకు ఎనిమిదవ యిల్లు కూడా పరిగణింపబడ వలసి వుంటుంది.

45వ శ్లోకము పదవ యిల్లు రోగిని సూచించునని చెబుతున్నది. లగ్నము, దాని అధిపతి, చంద్రుడు వీటిని బలహీనపరచు గ్రహాలు (తాజక సూత్రముల ప్రకారము బలహీనపరుచుట) రోగిని సూచించు ప్రముఖమైన విగా నేను భావిస్తున్నాను. (రోగమునకు) గురి చేయబడిన శరీర అంగము 1. లగ్నాధిపతి ఉన్నరాశి సూచించు శరీర అంగము, లేక 2. చంద్రుడు వున్న రాశి సూచించు శరీర అంగము లేక 3. పదవయింటి అధిపతి వున్న రాశి సూచించు శరీర అంగము కాని అవుతుంది.

ఆరవయింటిలోగల శుభులు త్వరితగతిని కోలుకొనుట సూచిం చును. ఆరవ యిల్లుగానీ దాని అధిపతిగానీ 8/12 ఇండ్లతోగానీ వాటి అధిపతులతోగానీ ఏవిధమైన యోగమును కల్గియుండినా చిక్కైన వ్యాధిగా గుర్తించవలసి వుంది.

లగ్నము బలముగా వుంటే వ్యాధి తాత్కాలికమైనది. లగ్నాధిపతికి, అష్టమాధిపతికి మధ్యగల ప్రతికూలమైన దృష్టులు మరణమును సూచిస్తాయి. దీర్ఘకాలపు వ్యాధులకు సంబంధించిన చాలా సందర్భాలలో లగ్నాధిపతి ఆరవయింటినందు, ఆరవ యింటి అధిపతి లగ్నమునందు వుండుట గుర్తింపబడినది. లగ్నాధిపతి ఆరవ యింటి అధిపతితో రాబోవు (భవిష్య) యిధషాల కల్గివుంటే వ్యాధి యిధషాల యోగము తొలగింపబడు సమ యము వరకు పీడించును. లగ్నాధిపతి, ఆరవయింటి అధిపతి పరస్పర వీక్షణములు కల్గియుండినా లేక కల్గియుండినా లేక కలసివున్నా వ్యాధి నయము చేయబడదు. లగ్నాధిపతి కుజునితో కలసి ఎనిమిదవ యింటిలో వుండినా లేక లగ్నాధిపతి ఎనిమిదవ యింటి అధిపతుల మధ్య పరస్పర వీక్షనముతో కుజుడు "గైరకంబూల" (దీనినే గౌరి కంబాల అని కూడా అంటారు) యోగము కల్గి వుంటే వ్యాధి మరణముతో అంతము కావచ్చును.

రోగికి తన ఆరోగ్యము ఎంత ఇబ్బంది కరముగా నున్నదో తెలుసును కావున అతని ఆరోగ్యము తీవ్రమైనదా కాదా అను విషయంలోను, అతను ఎప్పుడు కోలుకుంటాడు అను విషయమును తెలియజేయుట అతనికి సేవ చెయ్యటమే అవుతుంది.

వివిధ యిళ్ళు వివిధ అంగములను, అక్కడ కలగబోవు వ్యాధులను సూచిస్తాయి. వివరములకై మా పుస్తకము "హిందూ ప్రిడిక్టివ్ ఎస్ట్రాలజీ" నందలి "మెడికల్ ఎస్ట్రాలజీ" అను అధ్యాయమును అన్వయము చేసుకొన వచ్చును. తక్షణ అన్వయింపు కొరకు ఇండ్లు, కారకత్వములకు సంబంధించు వివరములు ఈ దిగువ నీయబడినవి.

1వయిల్లు తల, మెదడు, నరముల కేంద్రములు; రెండవ యిల్లు, ముఖము, గొంతు, మెడ, అన్నవాహిక; మూడవ యిల్లు భుజములు, మోచేతులు, వక్షస్థలము, ఊపిరితిత్తులు, నరములు; నాల్గవ యిల్లు–వక్షములు, ఉదరము, అయిదవ యిల్లు; వెనుకభాగము, గుండె, కాలేయము, రక్తము, ఆరవయిల్లు, ప్రేగులు, నడము (కటిప్రదేశము), అంత్రములు, కాలేయము; ఏడవ యిల్లు మూత్రపిండములు; ఎనిమిదవ యిల్లు గుదము; మర్మాంగ ములు, వెన్నుపూస, విసర్జకావయవములు, మూత్రాశయము; తొమ్మిదవ యిల్లు ధమనులు, సిరలు కల రక్తప్రసరన విభాగము, తొడలు, పిఱ్ఱలు, పదవ యిల్లు; మోకాళ్ళు, ఎముకలు, కండరములు; పదకొండవ యిల్లు, చీలమండలము, ఊపిరి; పన్నెండవ యిల్లు, పాదములు, శోష వాహిక, కళ్ళు.

శరీర అవయవముల విభాగములో వివిధ రచయితల మధ్య కొంచము తేడాలు గలవు. ఉదాహరణకు మేము కండ్లకు రెండవ యిల్లు పన్నెండవ ఇళ్ళకు కేటాయించినాము.

ప్రసిద్ధి చెందిన ప్రాచీన గ్రంధము క్రిష్ణీయము రీత్యా ఆరవ యిల్లు మరియు ఎనిమిదవ యిండ్ల యందు పాపులువున్నా లేక పాపులు వాటిని వీక్షించినా రోగి తన రోగము నుండి విముక్తుడు కాజాలడు. పాపులు శుభులు కూడా ఈ ఇండ్లకు సంబంధము కలిగియుంటే కోలుకొనుట మందకోడిగానూ, ఆలస్యముగానూ జరుగును. లగ్నాధిపతి కోణము నందుండగా తొమ్మిదవ యింటిని శుభుడు వీక్షించినచో చికిత్స అనంత రమురోగి కోలుకొనును. తొమ్మిదవ ఇంటినందు పాపి వున్నచో కోలుకొనుట జరుగదు. ఆరు, ఎనిమిది ఇండ్లలో శుభులు వుండినా లేక ఆ యిండ్లను శుభులు చూచినా పృచ్ఛకునికి వ్యాధి ఉండదు.

<table>
<tr><td></td><td></td><td>శుక్ర<br>23</td><td>బుధ<br>16</td></tr>
<tr><td></td><td colspan="2" rowspan="2">తే.21-7-1961<br>ఉదయం 8-23<br>ని॥లకు I.S.T.<br>బెంగుళూరులో</td><td>రవి<br>6</td></tr>
<tr><td>గురు10<br>శని4-30</td><td>లగ్నం10<br>కుజ21</td></tr>
<tr><td></td><td></td><td>చంద్ర<br>8</td><td></td></tr>
</table>

"రోగి కోలుకొనునా ?" అన్నది ప్రశ్న. లగ్నాధిపతి పన్నెండవ యింటిలో వ్యాధిని సూచించు ఆరవ యింటి అధిపతి మారకుడైన ఏడవ యింటి అధిపతియగు శనితోనూ మరియు మరణము సూచించు ఎనిమిదవ యింటి అధిపతియగు గురునితోను, "ఈసరఫ యోగము" (దీనినే హేసరాఫ లేక మూసరిఫః" యోగము అని కూడా అంటారు.) ఈ పాపత్వము ఆరవ యింటి నందు కల్గినది. కాలేయము తీవ్రముగా గురిచేయ బడినది. రోగి మూత్రమార్గము బంధింపబడి నది. అతడు (రోగి) బ్రతకజాలడు అని జోస్యము చెప్పబడినది. రోగికి శస్త్ర చికిత్స జరిగినది. ఆ తక్షణమే అతను మరణించుట జరిగింది.

## యజమాని - ఉద్యోగుల సంబంధములు

**ఈశాఽన్యో మమ భవితా నవేతి లగ్నేశ్వయది కేంద్రే ॥ 56**
**నో భవతి ముధశిలం షష్టాంత్య పతిభ్యాం తదానాన్యః।**
**వక్రీ వా న్యేన సమం లగ్నపతిః సహజ నవ మనంస్థేన॥ 57**
**కురుతే యదీత్థాశాలం తద్యానాఽధో భవేత్ప్రష్టుః।**
**లగ్న పతౌ కేంద్రస్థే రిపు దృష్ట్యా కూర వీక్షతే పుణ్యే ॥ 58**
**రవిరశ్మిగతేఽధ భవేద్యావ జ్జీవం చ నాన్యపతిః॥ 58 1/2**

శ్లోకం 56 నుండి 58 1/2 : "నేను యింకొక యజమానికి సేవ చేయుదునా ?" అన్న ప్రశ్న ఈ విధముగా సమాధానము కల్గి వుంటుంది. లగ్నాధిపతి కేంద్రము నందుండగా ఆరు పన్నెండు అధిపతులతో ముధషిల లేకుండా యున్నచో ఉద్యోగ మార్పు వుండదు. లగ్నాధిపతి వక్రించి యుండగా మూడవ యింటి నందుగానీ, తొమ్మిదవ యింటి నందుగానీవున్న గ్రహముతో ఇధషాలను కల్గి వున్నచో పృచ్ఛకుడు కొత్త యజమాని వద్దకు మారును. లగ్నాధిపతి ఒక కేంద్రము నందుండగా పాపిచే ప్రతికూలముగా వీక్షింపబడి యుండి పుణ్యసాహం అస్తంగత్వము చెందియున్నచో పృచ్ఛకుని జీవితాంతము వరకును యజమాని మార్పు వుండబోదు.

**వివరణ :** పై శ్లోకముల యందు యజమాని మార్పుదల గురించి జోస్యము చెప్పుటకు సమ్మేళనములు ఈయబడినవి. యజమానిసేవకుడు సంబంధములు ఈఆధునిక కాలము నకు బాగుగా వర్తిల్లవు. ఎందుకంటే యిప్పుడు సేవకుడు తన హక్కులు స్థిరముగా చెప్పి నిరంకుశ విధానములుగా అమలు పరుచగల్గుతున్నాడు. "ఉద్యోగమార్పు వుండునా?" వంటి ప్రశ్నను పైన తెల్పిన శ్లోకముల ప్రాతిపదికగా జవాబు చెప్పవచ్చును.

ఈ క్రింది తెలియచేయబడిన సమ్మేళనముల వలన వ్యక్తి తన ఉద్యోగ మార్పుపొం దుట. అనగా కొత్త యజమాని లేక సంస్థ యందు ఉద్యోగమును పొందుట కల్గియుండును. 1.లగ్నాధిపతి 1,4,7,10 యిండ్ల యందుండగా 6/12 అధిపతులతో ఇధషాలను కల్గి యుండవలెను.

2. లగ్నాధిపతి 1,4,7,10 యిండ్ల యందుండగా ప్రతికూలముగా పాపిచే వీక్షింపబడి (90 డిగ్రీలు లేక 180 డిగ్రీల దూరములో నుండుట) యుండగా పుణ్యసాహము అస్తంగత్వము చెందుట.

లగ్నాధిపతి వక్రించి యుండి 3/9 అధిపతితో ఇధషాల కల్గివున్నచో ఉద్యోగము నందు మార్పు జోస్యము చెప్పవచ్చును.

తాజక రచయితల (అభిప్రాయము) ప్రకారము మూడు, తొమ్మిది ఇండ్లు మార్పును అంటే వుద్యోగములో మార్పు, స్థలమార్పు మొదలగు మార్పులను సూచించును.

**అయమీశో భద్రోయే పృచ్ఛాయాం లగ్నపస్య కంబూలే ॥ 59**
**స్వామీ స ఏవ భవ్యో ద్యూనేశ చ శుభో న్యేశః।**
**గృహ భూమి స్థానా నాం లగ్నపశ్నే పురోక్త ఏవ విధిః ।**
**సమగ్విచార్య వాచ్యం శుభమశుభం పృచ్ఛతః స్వధియా॥ 601/2**

శ్లోకం 59 నుండి 60 1/2 : "ప్రస్తుత యజమాని క్రింద నాస్వప్రయోజనమునకు భద్రత కల్గునా?" అనుప్రశ్నకు ఈవిధముగా సమాధానము వుండును. లగ్నాధిపతికి చంద్రునితో కంబూల యోగము కల్గినచో అప్పుడు పృచ్ఛకుడు తన స్వప్రయోజనములను ప్రస్తుత యజమాని దగ్గర భద్రతతో కల్గియుండడును. ఏడవయింటి అధిపతికి, చంద్రునికి మధ్య కంబూలయోగము కల్గినచో కొత్తయజమానిని సేవించుట శ్రేయస్కర మగును. ఇదేవిధానములో భూములకు,ఇండ్లకు,బాడుగులకు మొదలైనవాటికిసంబంధించు ప్రశ్నలకు అనుకూల, ప్రతికూల పరిస్థితులను అంచనా వేసుకుంటూ సమాధానము చెప్పవలెను.

**భృత్య చతుష్పాద లాభ ప్రశ్నే లగ్నేశ శీత గూషష్ఠే ।**
**షష్ఠేశ ముధశితౌవా లగ్నే షష్ఠేశ్వరోஉధతల్లాభః॥ 61**

శ్లోకం61: "సేవకులనుగానీ గోవులను గానీ వ్యక్తి కల్గియుండునా" వంటి ప్రశ్నలకు సమాధానము ఈ విధముగా వుండును. లగ్నాధిపతి మరియు చంద్రుడు ఆరవ యింటిలో వుండినా, లేక లగ్నాధిపతి ఆరవ యింటి అధిపతి ఇధషాలను కల్గియుండినా లేక ఆరవ ఇంటి అధిపతి లగ్నము నందుండినా పృచ్ఛకుడు సేవకులను, గోవులను కల్గియుండును.

## ఏడవ ఇంటి ప్రశ్నలు

**స్త్రీలాభస్య ప్రశ్నే స్మరాధిపే లగ్నపేన శశినా వా ॥ 62**
**కృత ముధశిలే యువత్యా అయాచితౌయా భవేల్లాభః।**
**యది లగ్నేపో విధుర్వాద్యూనే తద్యాచితాం స్త్రియం లభతే॥ 63**

శ్లోకం 62, 63 : వివాహమునకు సంబంధించి ప్రశ్న విషయంలో ఏడవ యింటి అధిపతి లగ్నాధిపతితోగానీ లేక చంద్రునితో గానీ ఇథశాలను కల్గియున్నచో పృచ్ఛకుడు తాను వెదకకుండానే వధువును పొందును. లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ ఏడవ ఇంటిలో వున్నచో ప్రయత్నము చేసిన అనంతరము వధువు లభించును.

**లగ్నేశాన్మూసరిఫే చద్ర్య స్తప ముధశిలే స్వయంలాభః।**
**యేన సమంతు మధుశిలస్తత్ర వినష్టే చ పాపయుత దృష్టే॥ 64**
**నికటీ భూయ తదా కిల వినశ్యతి స్త్రీగతం కార్యమ్ ।**
**పాప్యోఽ త్ర రంధ్రనాధే స్త్రీజాతే రేవ విఘటతే కార్యమ్ ॥ 65**
**సహజపతౌ భ్రాతృభ్య స్తుర్యేశో పితృత ఏవ నాన్యేభ్యః।**
**సౌమ్య కృతయుతి దృగ్భ్యాం పూర్వోక్త స్థానతః శుభంవాచ్యమ్॥66**

శ్లోకం 64,65 : లగ్నాధిపతి చంద్రునితో మూసరిఫః కల్గియుండినా లేక ఏడవ యింటి అధిపతితో ఇథశాలను కల్గియుండినా ఎట్టిప్రయత్నము లేకనే పృచ్ఛకుడు వధువును పొందును. ఇథశాలకల్గిన గ్రహము అస్తంగత్వము చెందినా లేక పాప సంబంధముచే బలహీనపడినా పృచ్ఛకుడు వధువును పొందుటలో కృతార్ధుడు కాజాలడు. ఎనిమిదవ యింటి అధిపతి పాపి అయితే వధువును పొందుట అనుధ్యేయము నెరవేరదు. 3 లేక 4యిండ్ల అధిపతి పాపిఅయితే అట్టి అపజయము (వధువును పొందలేక పోవుట) క్రమముగా అన్నదమ్ముల వలన, తండ్రివలన కల్గును. చక్రము నందు అట్టి సమ్మేళనములు శుభుల వలన కల్గితే క్రమముగా పైన చెప్పిన వారి వల్లనే ధ్యేయం నెరవేరుతుంది.

**వివరణ :** పైన చెప్పిన అయిదు శ్లోకములలో పృచ్ఛకుడు వధువును పొందుటలో కల్గు జయాపజయములు పొందు పరచబడియున్నవి.

లగ్నాధిపతిగాని చంద్రుడుగాని ఏడవ యింటి అధిపతితో ఇథశాలను కలిగియున్నా, లేక లగ్నాధిపతి చంద్రునితో మూసరిఫః కలిగియున్నా పృచ్ఛ కుడు తన ప్రయత్నమేమి యును లేకుండగనే వధువును పొందగలడు.

లగ్నాధిపతిగానీ చంద్రుడుగానీ చంద్రుడుగానీ ఏడవ యింటి నందున్నచో వధువును పొందుటకు అతను చేయు ప్రయత్నములు ఫలిం చును. లగ్నాధిపతి ఏడ వయింటి అధిపతితో ఇథశాల కల్గియుండగా ఏడవయింటి అధిపతి అస్తంగత్వ చెందిగానీ లేక పాపులతో కూడి యుండినా పృచ్ఛకునకు అపజయము ఎదురగును. ఎనిమిదవ యింటి అధిపతి పాపి అయినా కూడా ఇదే విధముగా అపజయము కల్గును. అట్టి అపజయము మూడవ ఇంటి అధిపతి పాపి అయినచో అన్నదమ్ముల వలన నాల్గవయింటి అధిపతి పాపి అయినచో తండ్రి వలన కల్గును. అదే అధిపతి పాపి కాకుండా శుభుడైనచో పృచ్ఛకుడు వధువును గుర్తించుటలో సఫలీకృతుడగును.

మూసరిఫ, ఇథశాల మొదలగు యోగములు నా పుస్తకము “వార్ష వల్” నందు సంపూర్ణముగా వివరించబడినవి. ఈ పుస్తకము చివరి అధ్యా యములో కూడా సంక్షిప్తముగా వివరించబడినవి. 66వ శ్లోకమురీత్యా నాల్గవ యిల్లు తండ్రిని సూచిస్తున్నది. కానీ మా అభిప్రాయం ప్రకారము తొమ్మిదవ యిల్లు (తండ్రికి) పరిగణింపవలసి వుంది.

**ప్రీతి స్థాన ప్రశ్నే స్మరపతి లగ్నేశ ముధశిలే స్నేహః।**
**ఝకటక దృశా ఝకటకః శశి కంబూలే తుసా పిశుభా॥ 67**

శ్లోకం 67 : ప్రేమ వ్యవహారములకు సంబంధించు ప్రశ్న విషయంలో లగ్నాధిపతి ఏడవ యింటి అధిపతితో ముధశిలను కల్గివుంటే స్నేహము మరియు ప్రేమ కలుగునని చెప్పవలెను. ఈ యిద్దరు అధిపతులు పరస్పర ప్రతికూల దృష్టులు కలిగివుంటే దంపతులు ఎప్పుడూ తగవులాడు కొను చుందురు. పైన తెల్పిన ఏ ఒక్క అధిపతి అయినా చంద్రునితో కంబూల యోగము కల్గివున్నచో వధువు సత్ప్రవర్తనము కలది అగును.

**యది మందో లగ్నేశః కేంద్రే చ స్యాత్తదా బలీ పృష్టా ।**
**అస్తేశ్వరే చ మందే కేంద్రే ప్రతివాది నోఽస్తి బలమ్ ॥ 68**

శ్లోకం 68 : శని కేంద్రములో నుండగా లగ్నాధిపతిగానీ లేక ఏడవ యింటి అధిపతిగానీ అయినచో పృచ్ఛకుడు గానీ లేక వధువుగానీ పై చెయ్యి కల్గియుండును.

**ఉభయో రేక స్థిత యోర్జాతవ్యారుఖకటంక తయోః ప్రీతిః।**
**సూర్యే న శుభం విబలే నరస్య శుక్రే స్త్రియో ద్వయోర్ద్వితయౌ॥ 69**

శ్లోకం 69 : రెండు గ్రహములూ ఒకేరాశిలో వున్నచో దంపతులు తగవులాడుకున్నా సర్దుకుపోవుదురని భావించవలెను. రవిగానీ లేక శుక్రుడు గానీ లేక రవి శుక్రులు ఇద్దరూ గానీ బలహీనులైనచో వధువుగానీ లేక వరుడు గాని లేక దంపతులిద్దరకూగానీ సంతోషం వుండడు.

**వివరణ :** 67 నుండి 69 వరకు గల శ్లోకములలో ఈయబడిన సమ్మేళనములు విరోధమునకు, కలసివుండుటకు, స్నేహమునకు మొదలగు వాటికి సంబంధించు ప్రశ్నలకు సమాధాన మిచ్చుటకు బాగుగా ఉప యోగింపవచ్చును. వాదిని, ఫిర్యాది లేక పృచ్ఛకుడిని లగ్నము సూచించు చుండగా ఏడవ యిల్లు ప్రతివాదిని లేక భాగస్వామిని లేక విరోధిని సూచించును.

67వ శ్లోకము పరస్పర శతృత్వమును సరిపుచ్చుటగానీ లేక కొనసాగిం చుట గానీ జోస్యము చెప్పుటకు వినియోగించ వచ్చును. 68వ శ్లోకము వాది ప్రతివాదులలో ఎవరిది పై చేయి అగునో జోస్యము చెప్పుటకు ఉపయోగింపవచ్చును.

పృచ్ఛకుడు ఒక వాజ్యము గెలువ వలెనన్నచో ఏడవ యింటి అధిపతి తన యింటిలో బలహీనముగా నుండవలెను. మరియు లగ్నాధిపతి శుభప్రద మైన స్థితిని పొంది బలము కల్గియుండవలెను.

**మమ గృహిణీ రుష్టాపురేష్యతి నోవాఽధ భూమధ్యః స్థరవౌ ।**
**భూపరిగతే చ శక్రే నైతి పునర్వక్రితే ఖ్యేతి ॥ 70**
**సూర్యాన్నిర్గత శుక్రే వక్రేఽపి సయేతి చాన్యధారుష్టా ।**
**క్షీణేందౌ బహుదివసైః పూర్ణవిధౌ చదత్రముపైతి ॥ 71**

శ్లోకం 70-71 : "కోపముగానున్న నా భార్య యింటికి తిరిగి వచ్చునా?" అను ప్రశ్న వేయబడితే సమాధానము ఈవిధముగా నుండ వలెను. రవి 1-2-3ల యందుండగా శుక్రుడు 5,6,7,లలో నున్నచో ఆమె తిరిగిరాదు అని చెప్పవలెను. శుక్రుడు వక్రించి యున్ననూ, లేక అస్తంగత్వము చెందిననూ భార్య తిరిగి వచ్చును. శుక్రుడు యుండక పోయిననూ, లేక అస్తంగత్వము చెందక పోయిననూ భార్య తిరిగిరాదు. చంద్రుడు క్షీనదశలో నున్న ఆమె కొంత ఆలస్యముగా వచ్చును. వృద్ధి చంద్రుడైనచో ఆమె త్వరగా వచ్చును.

**వివరణ :** దంపతులు కలహమాడగా భార్య భర్తను విడిచి వెళ్ళిపోవును. భర్త (పృచ్ఛకుడు) ఆమె తిరిగి వచ్చునో లేదో తెలుసుకోగోరును. రవి నాల్గవ యింటికన్నా ముందు యిండ్లలో నుండగా శుక్రుడు 5-6-7 యిండ్లలో నుండుట, లేక శుక్రుడు వక్రించినా లేక అస్తంగత్వము చెందినా ఆమె తిరిగి వచ్చును. చంద్రుడు క్షీణించుచున్నచో కొంతకాలము తర్వాత తిరిగివచ్చును. లేదా చంద్రుడు వృద్ధి చంద్రుడైనచో ఆమె త్వరగా తిరిగి వచ్చును.

నా అనుభవంలో గమనించిన ఈ క్రింది విషయాలు పాఠకులకు మార్గదర్శక మగుటకొరకు ఇస్తున్నాను. ప్రశ్న వేసినది భర్త అయిన లేక భార్య అయినా 1వ యిల్లు పృచ్ఛకుని (ప్రశ్నవేసిన వారిని), ఏడవ యిల్లు భాగస్వామిని సూచించును. లగ్నాధిపతి ఏడవయింటి అధిపతులు పరస్ప రము అనుకూల దృష్టులు కల్గివుండినా, పెండ్లి చేసుకుని ప్రశ్న సమయము నకు విడివిడిగా బ్రతుకుతున్న దంపతులు తిరిగి కలసి జీవిస్తారని మనం సులభంగా జోస్యం చెప్పవచ్చును. లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతి ఇద్దరూ వక్రించి యున్నచో పునంః కలయిక సూచించవు. దానికి బదులు ఒక గ్రహము వక్రించి యున్నచో అట్టి గ్రహము సూచించువ్యక్తి పునః కలయికకు నిరాకరించును. అయితే గ్రహముల మధ్య అనుకూలమైనదృష్టి వున్నట్లయితే వారిద్దరూ దగ్గరగా వస్తారు.

పైన తెల్పిన సమ్మేళనములతో "విడాకులు"కు సంబంధించు ప్రశ్నలకు కూడా సమాధానము చెప్పవచ్చును. లగ్నాధిపతి ఏడవ యింటి అధిపతుల మధ్య సానుకూలము కాని చెడు దృష్టివుండి వారు రాహు లేక కుజలుచే బాధింపబడినచో అది జరగబోవు విడాకులను సూచించును. ఆ రెండు గ్రహములు పరస్పరము వ్యతిరిక్త దృష్టి కల్గివున్నా గురుడు లేక శుక్రునితో కలసివుంటే విడిపోవాలనుకున్నకోరిక మరల రాజీపడుటను కోరికగా మారుతుంది. లగ్నాధిపతి కుజునిచే గానీ రాహువుచే గానీ బాధింపబడితే పృచ్ఛకుడు విడాకులు కోరుకొనును. అదే సప్తమాధిపతి (పాపులచే) బాధింప బడితే జీవిత భాగస్వామి విడాకులకై ప్రయత్నించును. లగ్నాధిపతి వక్రించి యుండినా గురు శుక్రులలో ఎవరిచేనైన వీక్షింపబడితే చట్టబద్ధమైన చర్యలు నడుస్తున్నా దంపతులు విడాకుల అభిప్రాయము విరమించు కుంటారు.

**ఏషా కుమారికా కిల నిర్దోషా కిన్నవేతి పృచ్ఛాయామ్ ।**
**లగ్నే స్థిరే స్థిరరేక్ష లగ్న ప శశినోశ్చ నిర్దోషా ॥ 72**

శ్లోకం 72 : "వధువు తన శీలము స్వచ్ఛత కలిగివుందా?"అను ప్రశ్న వేయబడితే లగ్నము స్థిరరాశి అగుచూ లగ్నాధిపతి, చంద్రుడులో ఇరువురు కూడా స్థిరరాశులందే వున్నచో ఆమె శీలము స్వచ్ఛమైనదని చెప్పవలెను.

**చరరాశిగతై రేతైరియం కుమార్యపిచ జాతదోషాస్యాత్ ।**
**ద్విశరీరస్థే చంద్రే చరలగ్నే స్వల్పదోషాస్యాత్ ॥ 73**

శ్లోకం 73 : లగ్నము, లగ్నాధిపతి, చంద్రుడు చరరాశులందున్నచో అట్టి స్త్రీ శీలము స్వచ్ఛమైనది కానేరదు. చంద్రుడు ద్విస్వభావ రాశిలో నుండగా లగ్నము చరరాశిలో నున్నచో అట్టి స్త్రీ శీలము అనుమానస్పదము అగును.

**వివరణ :** ఒకస్త్రీయొక్క శీలము స్వచ్ఛమైనదా? కాదా? వంటిప్రశ్నలకు సమాధానము ఇచ్చు సందర్భములలో గొప్ప జాగ్రత్త తీసుకోవలసి వుంది. ముఖ్యంగా భారతదేశంలో సహవాస స్వేచ్ఛ, బుద్ధిగల కొందరు స్త్రీల అరుపులు తప్పించి మిగిలిన అన్ని విషయముల

కంటే అమ్మాయి కన్యాత్వమే అత్యంత ప్రధానమైనదిగా భావింపబడుతున్నది. నిబిడీకృతమై యున్న అన్ని జ్యోతిష విషయాలయొక్క అసంపూర్ణ పరిగణనపై తరచు ఆధారపడు అతి చిన్న జ్యోతిషపరమైన సూచన అయినాసరే అమ్మాయి యొక్క, ఆమె కుటుంబము యొక్క భవిష్యత్తు మీద అతి తీవ్రమైన ప్రభా వాన్ని తరుచు కలిగి వుంటుంది. ఉదయిస్తున్నరాశి, లగ్నాధిపతి వున్నరాశి, చంద్రుడు వున్న రాశులు యొక్క చర స్థిర, ద్విస్వభావత అను విషయంపై మాత్రం ఆధారపడిన పైన తెల్పిన రెండు సమ్మేళనములు మాత్రమే సరియైన తీర్పు ఇవ్వటానికి ప్రత్యేకమైన వివరాలు కానేరవు.

నేను నిర్వహించిన చాలా ప్రశ్నలలో కుజశుక్రులు ఏడవ యింటితో గానీ లేక లగ్నాధిపతితోగాని పాపదృష్టితో నుండుట గమనించితిమి. కుజు నికి బదులు శుక్రునితో రాహువు కలసినచో వధువు చెడుపనికి ప్రేరేపించ బడి వుండేదదికానీ ఆమె అపవిత్రత చెంది వుండేదికాదు. ఏది ఏమైనా స్త్రీయొక్క శీలమునకు సంబంధించినంతవరకు స్పష్టమైన జోస్యం చెప్పటం అంత వాంఛనీయంకాదు. గురుదృష్టి అన్నివేళలా అపవిత్రను (చెడును) పోగొట్టుతుంది.

**శశిభౌమా వేకరేక్ష స్థిరవర్జే తత్పరేణ గుప్తమియమ్ ।**
**రమితా శని చంద్ర మసోర్లగ్న గయోః ప్రకటముప భుక్తా॥ 74**

శ్లోకం 74 : చంద్ర, కుజులు చరలేక ద్వి స్వభావ రాశిలో నున్నచో అమ్మాయి రహస్యంగా వ్యభిచరించియుండును. చంద్ర శనిలు లగ్నము నందున్నచో ఆమె వ్యభిచారము సర్వులకు తెలిసినది అగును.

**యది భౌమ శనీ కేంద్రే విధు దృష్టో వృశ్చికేఽ ధ శుక్రం స్యాత్ ।**
**తద్ద్రేక్కాణ్యేఽ ధ తదా నిర్భ్రాంతం జాతదోషై షా ॥ 75**

శ్లోకం 75 : కుజ శనులు కేంద్రము నందుండగా చంద్రునిచే వీక్షింప బడుచుండి చంద్రునియొక్క ద్రేక్కాణములో శుక్రుడు వుండినచో అమ్మాయి వ్యభిచార నేరస్థురాలు అవుతుంది.

**వివరణ :** ఈ శ్లోకములు ఏవిధమైన వివరణ అవసరములేని సులభ రీతిలో గలవు. 72,73 శ్లోకములకు చెందు వివరణలో మేము చెప్పిన విధంగా వధువు యొక్కగానీ వరునియొక్కగానీ శీలము గురించి స్పష్టమైన తీర్పుయివ్వరాదు. పాశ్చాత్యదేశాలలో పెండ్లికి ముందు శీలానికి అనుసంధించు పవిత్రత త్వరగా కనుమరుగవుతున్నప్పుడు వధువుగానీ లేక వరుడైనా సరే పెద్దగా తొందరపడుట లేదు (పట్టించుకోవటంలేదు) కానీ పాశ్చాత్య దేశాలలో కూడా ఇంకా కొన్ని కుటుంబాలు అలాంటి విషయాలలో సాంప్రదాయ బద్ధమైన ఆలోచనలను ఇంకా అనుసరిస్తూ కన్యాత్వము గల వధువులకే ప్రాధాన్యత యిస్తున్నాయి.

**ఏషాకిల ప్రసూతా సితే ఘటేజ్ఞేహరై చనో సుతా ।**
**అనయో రవి వృష గతయోః సూతా నారీ పరిజ్ఞేయా॥ 76**

శ్లోకం 76 : శుక్రుడు కుంభమునందు, బుధుడు సింహమునందు వున్నచో ఆ స్త్రీ యింకా ప్రసవించి వుండదు. బుధ శుక్రులు వృశ్చికము నందు మరియు వృషభము నందు వున్నచో ప్రసవము జరిగిపోయి వుండును.

**వివరణ :** బుధుడు మరియు శుక్రుడు ఒకరికి ఒకరు ఏడవ యింటిలో (180 డిగ్రీల సుమారు దూరంలో) పై సమ్మేళనలకు వుండవలసి వచ్చును. ఇది అసాధ్యమైనది. అందువలన పైన చెప్పిన నాలుగు రాశులలో బుధ, శుక్రులిద్దరూ కలసి వుండుటను

పరిగణించవలసి వుంది.

**భోమ బుధ శుక్ర చంద్రా ద్విశరీరే చాప వర్జితే చేత్ఘ్యుః।**
**అగ్రేఽ స్తి తత్ప్రసూతి శ్చాపే నాగ్రేవ పృష్టతః సుతా॥** **77**

శ్లోకం 77 : కుజ, బుధ, శుక్ర చంద్రులు ద్విస్వభావ రాశులలో (ధనస్సు కాకుండా) వున్నచో ఆ స్త్రీ త్వరగా ప్రసవించును.

**క్రూరశ్చే చ్చర రాశౌ పరతః సూతా స్థిరే తు నిజపత్యుః।**
**మిశ్రేతు మిశ్రమూహ్యం జాతక సందేహ వృచ్ఛాయాం॥** **78**

శ్లోకం 78 : చర రాశులలో పాపులు వున్నచో గర్భము తండ్రి కాని మరియొక వ్యక్తి వలన కల్గును. పాపులు స్థిరరావులలో వున్నచో బిడ్డ(తన) తండ్రి కల్గును. మిశ్రమ ప్రభావము వున్నచో తండ్రి (ఎవరు అన్నది) విషయము ప్రశ్నార్థక మగును.

**వివరణ :** "గర్భము ధర్మబద్ధముగా కల్గినదా లేక అధర్మబద్ధమైనదా? అనగా భర్త వలననే కలిగిందా లేక ప్రేమికుని వలనగానీ లేక పై వ్యక్తి వలన గానీ కలిగిందా?" అను ప్రశ్న వేయబడింది. అప్పుడు మనం పైన యివ్వబడిన మూడు శ్లోకముల ఆధారముగా ధర్మబద్ధమో కాదో జోస్యము చెప్పాలి. ఇక్కడ కూడా దంపతుల (వైవాహిక)జీవితం పై వ్యతిరిక్తమైన ప్రతిఘాతము కలిగేటట్లుగా ఏవిధమైన (జోస్యము) తీర్పు చెప్పకుండా వుండుటకు పాఠకులు హెచ్చరికచేయబడుతున్నాను.

లగ్నాధిపతిగానీ (లేక చంద్రుడుగానీ) పదకొండవ యింటి అధిపతితో అనుకూల దృష్టికలిగివుంటే గర్భము నందు వున్న శిశువు ధర్మబద్ధమైనది అగును. అది ప్రతికూలపు దృష్టి అయి పైగా శనివలనగానీ కుజుని వలన గానీ ఇంకా బాధింపడితే బిడ్డ అధర్మ బద్ధమైనది అగును. అయిదవయింటి అధిపతికి చెందు దృష్టులు కూడా కిటుకు చెపుతాయని చెప్పవచ్చును.

| | | | |
|---|---|---|---|
| | | లగ్నం | |
| | | | రవి శుక్ర |
| | | | |
| శని | గురు | | |

ఈ గ్రంధకర్తకు గర్భము యొక్క ధర్మబద్ధ తికి సంబంధించి వేయబడిన ప్రశ్నకు సంబం ధించిన చక్రము పైన ఈయబడింది. లగ్నాధి పతి పదకొండవ యింటి అధిపతులగు శుక్రుడు మరియు గురుడు పరస్పర కోణము లలో పాపులచే బాధింపబడకుండా గలరు. ఇది ధర్మబద్ధమైనదని (తీర్పు) చెప్పబడినది.

**గుర్విణ్యేషా పత్యుః పరపురుషాద్దేతి లగ్నసుత యోః।**
**శుభయుతి దృగ్భ్యాం స్వపతేః శని భౌమ దృశాఽన్యతో గుర్వీ॥** **79**

శ్లోకం 79 : "ఈ స్త్రీ యొక్క గర్భము ఆమె భర్తవలన కలిగినదా లేక మరియొక వ్యక్తివలన కలిగినదా?" అను ప్రశ్నకు ఈ విధముగా సమా ధానము ఈయవలెను. లగ్నాధిపతి, అయిదవయింటి అధిపతి శుభులతోకలసిగానీ లేదా వీక్షింపబడిగాని యున్నచో గర్భము ఆమెభర్తవలన కలిగినది. శని,కుజులచే వీక్షింపబడినచో మరియొక వ్యక్తి వలన కలిగిన దని చెప్పవలెను.

**కులటా సతీయ మధవా లగ్నపతిశ్చంద్రమాశ్చబౌయేన ।**
**ఏకాంశే ముధశిల కృత్థదైవ భవనే భజత్యన్యమ్ ॥** **80**

శ్లోకం 80 : "ఈ స్త్రీ సాధ్వీమణా? లేక కులటా?" అను ప్రశ్నకు సమాధానము. లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ కుజునితో ఒక్క భాగ దూరముతో యుతి చెందినచో ఆమె తన స్వంత యింటినందే వ్యభిచరించిన దని చెప్పవలెను.

**యదివిజ గృహగో బౌమస్తదాఽ న్యదేశం క్రయాతి జారకృతే ।**
**రవిణేతి ముథశిలే సత్యుప భుక్తా సాతు రాజపురుషేణ ॥ 81**

శ్లోకం 81 : కుజుడు తన స్వక్షేత్రమందున్నచో ఆమె వేరొకరి యింటి నందు వ్యభిచరించినదని చెప్పవలెను. రవి కుజునితో ముథషిల కల్గి యున్నచో ఆమె సాంగత్యము ఉన్నత వ్యక్తితో నుండును.

**సౌమ్యేన లేఖకవణిక్ నిజభే శుక్రేణ యోషయేవ స్త్రీ ।**
**ఏతైర్యోగైరసతీ విపరీతే సుచరితేతి విజ్ఞేయమ్ ॥ 82**

శ్లోకం 82 : కుజుడు బుధునితో ముథషిల కల్గియున్నచో ఆమె విటుడు ఒకవ్యాపారి లేక రచయిత అగును. కుజుడు శుక్రునితో ముథషిల కల్గియున్నచో ఆమె స్వలింగ సంపర్క నేరము చేయును. వ్యతిరేక సమ్మేళన ములు యున్నచో ఆమె శీలము స్వచ్ఛమైనది అగును.

**లగ్నపతి నా ధ శశినా ముసరిఫే భూసుతే భవేజ్జారః।**
**యుక్తః పుర్గురు దృశా పుత్రభయా ద్రవి దృశాచ రాజభయాత్॥ 83**
**సిత దృష్ట్యా పరనారీ భయాత్సిత జ్ఞైకరాశిగత దృష్ట్యా ।**
**జారస్య స్థవిరత్వాల్లజ్జితాత్పతి జూరం సా ॥ 84**

శ్లోకం 83–84 : పైన తెల్పిన సమ్మేళనములలో కుజుడు లగ్నాధిపతితో గానీ లేక చంద్రునితోగానీ మూసరిఫ యోగము కల్గియున్నచో ఆమె ప్రియుడు ఆమె ఇష్టతకు తగినట్టుగా నుండును. కుజుడు గురునిచే గానీ, రవిచేగానీ లేక శుక్రునిచేగానీ వీక్షింపబడినచో ఆమె క్రమముగా తన కుమారుని భయము వలనగానీ లేక చట్టము భయము వలనగానీ లేక ఇతర స్త్రీ భయముగానీ అదుపులో నుంచబడును. కుజుని ఉధ శుక్రులిద్దరూ కలిసి వీక్షించినచో ఆమె ప్రియుడు ముసలివాడు అను అపవాదుకు భయ పడును.

**వివరణ :** లైంగిక పరమైన నీతి నియమాలకు సంబంధించినంత వరకు సాధారణంగా కుజగ్రహము సంబంధము కలిగి వుంటుంది. శీలంకి సంబంధించిన ప్రశ్నలకు నిశ్చయమైనట్లుగా (రూఢిగా) సమాధానము చెప్పరాదు. ఎందుకంటే సమ్మేళనములను అంచనా వేయటంలో ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాద భరితమైన ప్రతిఘాతము కల్గుట జరుగ వచ్చును.

80 నుండి 84 శ్లోకములు స్త్రీ శీలవతియూ లేక పరపురుష సంబంధాలు కలిగియున్నదా అనునది అంచనా వేయుటకు ఉద్దేశింపబడి నవి. 79వ శ్లోకం గర్భధారణ న్యాయబద్ధమైనదా లేక పరపురుష సాంగ త్యము వలన కలిగినదా అనువిషయమును అంచనావేయుటకు సమ్మేళనము నిస్తుంది.

ఈ క్రింద వివరింపబడిన సమ్మేళనములున్నచో స్త్రీ వ్యభిచరించును.

1. లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ కుజునితో 1భాగ దూరములో యుతిని కల్గియుండుట.

2. కుజుడు తన స్వక్షేత్రమునందు బుధునితో ముధషిల కల్గియుండుట. ప్రియుడు, రచయిత, పత్రికా వ్యాసంగము కలవాడు, నవలా రచయిత, వ్యాపారస్థుడు అగును.

3. కుజుడు తన స్వక్షేత్రము నందు రవితో ముధషిల కల్గియుండుట ప్రియుడు ఉన్నతశ్రేణి (రాజకీయ) వ్యక్తి అగును.

4. కుజుడు తన స్వక్షేత్రము నందు శుక్రునితో ముధషిల కల్గియుండుట స్వలింగ సంపర్కమునకు అన్వయింపబడును.

5. కుజుడు తన స్వక్షేత్రములో చంద్రునితోగానీ లగ్నాధిపతితోగానీ ముసరిప కల్గియుండుట, ఆమెకు నచ్చిన వ్యక్తి ప్రియుడు అగును.

6. కుజుడు తన స్వక్షేత్రమందు రవిచే వీక్షింపబడుట, ఆమె ప్రేమ కలాప సాహసకృత్యములు ఆమె కుమారుని భయము వలన నియంత్రింప బడతాయి.

7. కుజుడు తన స్వక్షేత్రమందు గురునిచే వీక్షింపబడుట ఆమె వ్యభిచారమునకు లాగబడుట ఆమె చట్టమునకు భయపడుతుంది.

8. కుజుడు తన స్వక్షేత్రమందు శుక్రునిచే వీక్షింపబడుట, ఇతర స్త్రీలు వేయు అపనిందలకు భయపడుతుంది.

9. కుజుడు తన స్వక్షేత్రము నందుండగా స్వక్షేత్రములోగల బుధ శుక్రుడు వీక్షింపబడుట, ఆమె విటుడు ముసలి వ్యక్తి అని ఆమె గుట్టు రట్టు అవుతుంది.

వివిధ సమ్మేళనములు సరిగ్గా అంచనా వేయబడి ఒక నిర్ణయానికి వచ్చేముందు సమతూకం వెయ్యాలి. లైంగిక అవినీతి పాశ్చాత్య దేశాల యొక్క విషపూరితమైన ప్రవృత్తిగా భావిస్తే ఈ విషయంలో సనాతన విలువ లను వదలుకోవడమే కాకుండా సంఘ సంస్కర్తల అభినివేశానికి ఏ మాత్రమూ ప్రాముఖ్యత ఈయబడలేదు. సీత, సావిత్రి లాంటి పతివ్రతా స్త్రీలను ఆదర్శవంతముగా తీసుకునే భారత (హైందవ) స్త్రీలను చాలావరకు ఖచ్చితమైన శీలవంతులుగా పరిగణించాలి.

## ఎనిమిదవ ఇంటి (భావ) ప్రశ్నలు

**నృప సంగ్రామ ప్రశ్నే విలగ్న లగ్నేశ సంస్థితా త్ఖేటాత్ ।**
**శశి మూసరిఫాత్ ప్రష్ట్యా స్తాస్తప సంస్థేందు ముధశిలాచ్ఛతృః॥ 85**

శ్లోకం 85 : యుద్ధమునకు సంబంధించిన ప్రశ్నకు ఈవిధముగా జవాబు యివ్వాలి. లగ్నమునందున్న గ్రహముకానీ, లేక లగ్నాధిపతి వున్న రాశి నందుండెడు గ్రహము కానీ చంద్రునితో మూసరిఫ కల్గివున్నచో పృచ్ఛకుడైన రాజు జయించును. చంద్రుడు ఏడవ యింటి నందుండెడి గ్రహముతో గాని లేక ఏడవ యింటి అధిపతి వున్నరాశి నందుడెడు గ్రహముతో గాని ముధషిల కల్గి యున్నచో శత్రువు (రాజు) జయించును.

**అధవా శని కుజ జీవాః శీఘ్రేభ్యో బలయుతా ఉపరిచరాః।**
**బుధసిత చంద్రాస్తేభ్యాశ్చ దుర్బలాధశ్చరాశ్చ సంచింత్యాః॥ 86**

శ్లోకం 86 : ఉన్నతశ్రేణి గ్రహములు బలముగా వుండి అల్పశ్రేణి గ్రహములకు ముందు భాగంలో వుండినా; లేక అల్పశ్రేణి గ్రహములు బలహీనముగా వుండి ఉన్నతశ్రేణి గ్రహముల వెనుక భాగములో వుండినా పృచ్ఛకునికి విజయం కలుగుతుంది.

**వివరణ :** ఉన్నతశ్రేణి (బహిర్గ్రహములు, సుపీరియల్ గ్రహములు లేక మందగ్రహములు) గ్రహములుగా కుజ, గురు, శని గ్రహములు పరి గణింపబడతాయి.

అల్పశ్రేణి (అంతర్గ్రహములు, ఇన్‌ఫీరియర్ గ్రహములు లేక శీఘ్ర గ్రహములుగా బుధ, శుక్ర గ్రహములే చలామణి అవుతున్నా జ్యోతిష సంబంధరీత్యా చంద్రుడు కూడా అల్పశ్రేణి గ్రహమే అగును. 86వ శ్లోకమునకు 1. బలమైన కుజ, గురు, శని గ్రహములు ఎలా వుంచబడాలంటే అవి చంద్ర, బుధ, శుక్రులకు ముందు భాగంలో కల రాశులలో వుండాలి. 2. బలహీనమైన చంద్ర బుధ, శుక్రులు ఉన్నతశ్రేణి గ్రహాలకు వెనకభాగంలో వుండాలి.

**లగ్న పతావస్త పతేః షట్ త్రి దశాయ ముథశిలే ద్వయోః స్నేహః।**
**వర్గ ద్వయా మధ్యేऽనథః పతితః సోऽన్యేన వధ్యః స్యాత్ ॥ 87**

శ్లోకం 87 : లగ్నాధిపతి ఏడవ యింటి అధిపతితో 3/6/10/11 ఇండ్లలో ముథషిల కలిగి యున్నచో యుద్ధము చేయుచున్న రాజులు పరస్ప రము రాజీపడి యుద్ధము విరమించెదరు. లగ్నాధిపతి లగ్నమునకు, సప్తమ మునకు మధ్యవున్నచో పృచ్ఛకుడైన రాజు యుద్ధభూమిలో మరణించుట.

**వర్గద్వయాధి పానాం మూసరిఫేऽ స్తంగతేన రనదైరర్ఘ్యం ।**
**లగ్నస్వామిని మందే కంబూలే ఉపరిగే జయఃప్రష్టః॥ 88**

శ్లోకం 88 : లగ్నాధిపతి, ఏడవయింటి అధిపతులు మైపరిఫ కల్గి యుండగా వారిలో ఒకరు అస్తంగత్వము చెంది వున్నచో యుద్ధము చాలా కాలము వరకు కొనసాగును. లగ్నాధిపతి మంద గ్రహము(శని) అగుచూ; చంద్రునితో కంబూల యోగము కల్గియుండి ఒక శీఘ్ర గ్రహమునకు ముందు భాగములో వున్నచో పృచ్ఛకుడు విజయమును పొందును.

**వివరణ :** శ్లోకము నందలి రెండవభాగమును ఈవిధముగా కూడా అనువదించవచ్చును. "లగ్నాధిపతి శనితో కంబూల యోగము కల్గి యున్నచో"

**ఏవం గుణేతు తస్మిన్వి ప్రవినష్టేऽస్తపతి నీ చస్థే ।**
**కేంద్రేऽ స్తేవా స్తపతౌ ప్రస్తుర్హానిః ప్రవక్తవ్యా॥ 89**

శ్లోకం 89 : లగ్నాధిపతి (88వ శ్లోకము నందు మాదిరిగా) అస్తంగత్వ మును చెందియుండి, లేక ఏడవ యింటి అధిపతియొక్క నీచరాశి యందుండి లేక ఏడవ యింటి అధిపతికి కేంద్రస్థానములలో వుండి, లేక ఏడవ యింటి నందున్నచో పృచ్ఛకునకు (ప్రశ్న వేసిన రాజునకు) ప్రమా దము కానీ మరణము గానీ కల్గును.

**వివరణ :** మూసరిఫ యోగము కలుగజేసిన లగ్నాధిపతి అస్తంగత్వం చెంది ఏడవ యింటి అధిపతికి చెందు నీచరాశి నందుండినా లేక ఏడవ ఇంటి అధిపతికి కేంద్రము నందుండినా ప్రశ్నవేసిన (పృచ్ఛకుడు) రాజు అపజయము పాలగును. అసలు శ్లోకము ప్రకారము "ఏడవ యింటి అధిపతి నీచలో నుండవలెను." అని యుండగా వ్యాఖ్యాత శ్లోకము నందలి ఈ భాగమును "ఏడవ యింటి అధిపతి నీచచెందురాశి యందు లగ్నాధిపతి యుండగా" అని అనువదించెను. పృచ్ఛకునకు అపజయము, శత్రురాజుకు విజయము అన్నది ఫలితము కాబట్టి ఏడవ యింటి అధిపతి బలము కల్గి యుండగా లగ్నాధిపతి బలహీనుడు కావలెను.

**లగ్నాదఘః శుభే సతి ఉపరిచ మందే శుభః సహాయఃస్యాత్ ।**
**లగ్నపతౌ రుద్రస్థే రంధ్రపతి ముథశిలే మృతిః ప్రష్టః॥ 90**

శ్లోకం 90 : లగ్నమునకు వెనుకభాగమందు శుభులు వుండగా, లగ్నమునకు ముందు భాగములో మంద గ్రహములు వుండినచో ప్రశ్న వేసిన రాజు వున్నత శ్రేణికి చెందినవ్యక్తి యొక్క సహాయము పొందును. లగ్నాధిపతి ఎనిమిదవ ఇంటి నందుండగా

ఎనిమిదవ యింటి అధిపతితో ముథషిల యోగముకల్గి యున్నచో పృచ్ఛకుడు యుద్ధభూమిలో మరణిం చును.

**సప్తేశే ధన సంస్థే ధనేశ కృత ముథశిలే రిపోర్నాశః।**
**లగ్నేశ దశమ పత్యో ర్ముథశిలతః పృచ్ఛకస్య జయవీర్యే ॥ 91**

శ్లోకం 91 : ఏడవ యింటి అధిపతి రెండవ యింటి నందుండగా రెండవ యింటి అధిపతితో ముథషిల యోగము కల్గియున్నచో శత్రురాజు తుడిచివేయబడును (ఓడిపోవును) లగ్నాధిపతి పదవ యింటి అధిపతితో ముథషిల కల్గివున్నచో పృచ్ఛకునకు విజయము కల్గును.

**తుర్యాస్తప యోరేవం శత్రోర్యోగే జయోజ్ఞేయః।**
**ఉభయ వర్గేఽపి కేంద్రే తత్ప్రతికృత ముథశిలే బలంజ్ఞేయమ్॥ 92**

శ్లోకం 92 : నాల్గవ యింటి అధిపతి, ఏడవ యింటి అధిపతుల కలయిక శత్రురాజునకు విజయము సూచించును. లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతులు కేంద్రముల యందు వుండగా పరస్పరము ఇథషాలను కలిగి యున్నచో ఆరెండు అధిపతులలో బలమైన గ్రహము సూచించు వ్యక్తికి విజయమును జోస్యము చెప్పవలెను.

**చరరాశౌ సబలత్వం జిత్వా ప్రాంతే వినాశస్తు ।**
**లగ్నపతా దంత్యస్థే ప్రష్టా నశ్యతి పరోఽస్తపే షష్ఠే ॥ 93**

శ్లోకం 93 : 92వ శ్లోకమునందు సూచింపబడిన బలమైన అధిపతి చరరాశియందున్నచో అట్టి అధిపతి సూచించు వ్యక్తికి మొదట్లో జయము పొంది చివరకు ఘోరపరాజయము పొందును. లగ్నాధిపతి 12వ యింటి నందున్నచో పృచ్ఛకుని సైన్యము నష్టములను పొందును. ఏడవ ఇంటి అధిపతి ఆరవ యింటి నందున్నచో శత్రురాజుయొక్క సైన్యము నష్టములను పొందును.

**స్వపతౌలగ్నే ప్రష్టుస్తురేఽశేస్తే రిపోః మహాయ బలమ్ ।**
**యన్ముథశిలౌ రవీందూ తస్య బలం ముసరిఫే హానిః॥ 94**

శ్లోకం 94 : పదవ యింటి అధిపతి లగ్నమునందుండిననూ, లేక నాల్గవ యింటి అధిపతి ఏడవ యింటి నందున్ననూ పృచ్ఛకునియొక్కగానీ లేక శత్రురాజుయొక్కగానీ సైన్యములు సహాయము పొందును. రవితోగానీ లేక చంద్రునితోగాని మథషిల చెందు గ్రహమునసరించి (సూచించు) చేయబడిన సహాయము వుండును. ఈ సందర్భములో మూసరిఫ యోగము కల్గినచో హాని మాత్రమే కలుగును.

**వివరణ :** ఏవిధమైన వివరణ అవసరము లేనంత స్పష్టముగా శ్లోక పాదములు వున్నాయి. ఇద్దరు అధిపతులలో (లగ్న, ఏడవ ఇంటి అధి పతులు) బలముగా వున్న గ్రహము సూచించు రాజునకు విజయము కల్గును. లగ్నాధిపతి పృచ్ఛకుని సూచింపగా ఏడవ యింటి అధిపతి శత్రు రాజును సూచించును.

ఏడవ యిల్లు "వ్యతిరిక్తత"ను సూచించును. కావున అది యుద్ధము, ఇద్దరికి చెందు వివాదములయొక్క జయాపజయములను సూచించును. నీలకంఠుడు ఈ సంఘటనలను ఎనిమిదవ యింటికి ఎందుకు వర్తింప జేసెనో స్పష్టపడుటలేదు. ఎనిమిదవ యిల్లు విధ్వంసతను సూచించును. కాబట్టి బహుశా ఆ యుద్ధ విషయములు మొదలైనవి ఎనిమిదవ యింటికి అన్వయించటం ఎక్కువ సబబుగా వుంటుందని అతడు భావించి వుండ వచ్చును.

# తొమ్మిదవ ఇంటి ప్రశ్నలు

**మమ గమనం భవితా కిం నకేతి లగ్నేశ్వరీ న వా కేంద్రే ।**
**నవమేశ ముథశిలే సతి నవమేశే వా భవేద్గమనమ్ ॥ 95**

శ్లోకం 95 : "నేను ప్రయాణం చేబడతానా?" అను ప్రశ్న వేయబడితే సమాధానం ఈవిధంగా ఈయవలెను. లగ్నాధిపతి ఒక కేంద్రము నందుం డగా తొమ్మిదవ యింటి అధిపతితో ముథషిలను కల్గియుండినా లేక తొమ్మిదవ ఇంటి అధిపతి ఒక కేంద్రము నందుండగా లగ్నాధిపతితో ముథషిల కలిగియుండినా పృచ్ఛకుడు ప్రయాణము చేపట్టును.

**వివరణ :** ఈ క్రింద తెలియజేయబడిన రెండు సమ్మేళనములలో ఏ ఒక్కటి వున్ననూ ఆశించిన ప్రయాణము చేపట్టబడును.

1. లగ్నాధిపతి కేంద్రము నందుండగా తొమ్మిదవ యింటి అధిపతితో ముథషిలను కల్గియుండుట.

2. తొమ్మిదవ యింటి అధిపతి కేంద్రము నందుండగా లగ్నాధిపతితో ముథషిలను కల్గియుండుట.

తొమ్మిదవ యిల్లు సాధారణంగా దూర ప్రాంతమునకు చెందు ప్రయాణ ములను, తీర్థయాత్రలను సూచించును. లగ్నము తొమ్మిదవ యిండ్ల అధిపతుల పరస్పర సానుకూల స్థితి వీటిని సూచించును.

**లగ్నస్థే నవమపతౌ లగ్నాధిప ముథశిలే చ సంచారాత్ ।**
**రహితో యాతి పునర్నానవమ దృశా వర్జితే యోగే ॥ 96**

శ్లోకం 96 : తొమ్మిదవ యింటి అధిపతి లగ్నము నందుండి, లగ్నాధి పతితో ముథషిలను కలిగివుంటే ప్రయాణము కలుగదు. పైన సమ్మేళన ములో కోణగత దృష్టి లేనిచో ప్రయాణము కలుగదు.

**వివరణ :** ఎప్పుడైతే తొమ్మిదవ యింటి అధిపతి లగ్నములో నుండగా లగ్నాధిపతితో ముథషిల కలిగి యుండునో అప్పుడు ప్రయాణము కలుగదు. కోణగతమైన దృష్టి వున్నచో పృచ్ఛకుడు ప్రయాణము చేపట్టుట జరుగును. ఉదాహరణకు లగ్నము ధనస్సు అగుచుండగా తొమ్మిదవ యింటి అధిపతి అగు రవి లగ్నములో 2 డిగ్రీల (భాగల)లో వుండగా, లగ్నాధిపతియైన గురుడు సింహములో 9 డిగ్రీలలో వున్నాడనుకొందాం. అప్పుడు ముథషిల వున్నది, కోణగత దృష్టికూడా వుంటుంది. ఫలితంగా ఒక ప్రయాణం చేపట్టటం జరుగుతుంది.

**లగ్నపతౌ కేంద్రస్థే సహజ గ్రహ ముథశిలేచ విక్రూరే ।**
**గమనం స్యాదస్మిన్వా కేంద్రే క్రూరేచ నాస్తి గతః॥ 97**

శ్లోకం 97 : లగ్నాధిపతి ఒక కేంద్రము నందుండగా మూడవ యింటిలో వున్న గ్రహముతో ముథషిలను కలిగియుండి పాపులయొక్క దృష్టులులేనిచో ప్రయాణము కల్గును. కేంద్రముల యందు పాపులున్నచో ప్రయాణము కలుగదు.

**అస్తే క్రూరేపిచ యత్కార్యే నిర్యాతి కిష్ను మత యేవ ।**
**ఆకాశస్థే పాపే రాజకులా జ్జ్యేష్టతో నిజాద్వాకఽపి ॥ 98**

శ్లోకం 98 : ఏడవ యింటిలో పాపులు వుండుట ప్రయాణము యొక్క పని (ధ్యేయము) నెరవేరకపోవుట సూచించును. పదవ యింటినందు పాపులుండుట

ప్రభుత్వముచేగానీ పెద్దలచేగానీ ప్రయాణ ధ్యేయము నెరవేరక పోవుట సూచించును.

**నవమేశే ముథశిలగే లగ్నాధీశేన పాపరిపు దృష్టే ।**
**గమనేఽ వ స్వాతః స్వాత్రృష్టం కష్టం క్షయోఽ ర్థస్య ॥ 99**

శ్లోకం 99 : లగ్నాధిపతికి, తొమ్మిదవ యింటి అధిపతికి మధ్య ముథషిల కల్గుచుండగా పాపులచే (వారు) చూచబడినచో పృచ్ఛకునకు శారీరపు ఇబ్బందులు, ధననష్టము ప్రయాణము నందు కల్గును.

**లగ్నేశే నవమేశే ముథశిల కృతి రంధ్ర సప్తమే కష్టమ్ ।**
**ఉదయే యస్మి న్యాయాద్విని: సృతి: స్యాత్మ ఖకర: పంథా:॥ 100**

శ్లోకం 100 : లగ్నాధిపతికి, తొమ్మిదవ యింటి అధిపతికి మధ్య కల్గిన ముథషిల యోగము ఏడు మరియు ఎనిమిది యిండ్లకు సంబంధించినదైనచో ప్రయాణమందు వ్యాధివచ్చును. ఇట్టి యోగము లగ్నమునందు జరిగినచో పృచ్ఛకునకు సదుపాయకరమగు ప్రయాణము కల్గును.

**లగ్నాన్మార్గానుభవో వ్యోమ్న: కార్యేస్మర్గాతి స్థానమ్ ।**
**భూమేః కార్యం పరిణతి రేవం లగ్నే శరీర ముఖమ్ ॥ 101**

శ్లోకం 101 : ప్రయాణము సదుపాయకరముగా నుండుగా లేదా అను విషయము లగ్నమునుబట్టి, ధ్యేయమును పదవ యింటిని బట్టి, దర్శించబోవు స్థలపురీతిని ఏడవ యింటిననుసరించి, ప్రయాణము వలన కలుగబోవు ఫలమును నాల్గవ యింటిననుసరించి జోస్యము చెప్పవలెను. లగ్నము ననుసరించి శరీర సౌఖ్యమును కూడా గ్రహించవచ్చును.

**వివరణ :** ఒకటవ యిల్లు, అయిదవ యిండ్ల అధిపతుల మధ్య ముథషిల లగ్నమునందు కల్గినా కూడా ప్రయాణము సౌఖ్యవంతముగా జరుగునని, పదవ యింటినందయితే ధ్యేయము నెరవేరునని, ఏడవ యింటి నందయితే గమ్యము క్షేమంగా చేరునని నాల్గవ యింటిలోనయితే ప్రయా ణము యొక్క ధ్యేయము నెరవేరునని కూడా ఒక వివరణ ఉన్నది.

కానీ వ్యాఖ్యాత 101వ శ్లోకము నందుదహరించిన ఇండ్ల నుండి వాటికి అన్వయింపబడిన సంఘటనలను పరిశీలించవలెనని మాత్రమే చెప్పుచున్నాడు. (లగ్నరాశి వసత్ మార్గో సుఖదుఃఖాను భవే చింత్యమ్)

**దశమే శుభేచ సిద్ధిః కార్యస్యాస్తే ప్రయాతియుత్ స్థానే ।**
**తత్ర శుభంచ చతుర్థే పరిణామః సుందరః కార్యే ॥ 102**

శ్లోకం 102 : పదవ యింటినందు శుభులు వుంటే జయము, ఏడవ యింటినందు అయితే దర్శించబోవు స్థలములో కల్గు మంచి, నాల్గవ యింటిలో (శుభులు వుండినచో) సాఫల్యత వలన కల్గు పూర్తి సంతృప్తి సూచింపబడును.

**లగ్నేశం శశిమం వాయః క్రూరస్తుదతి తత్ర మనుజరే।**
**మనుజత్రి రాశికే వా తదా భయం ద్విపదతో గంతుః॥ 103**
**జలరాశౌ వారిభయం చతుష్పదర్శే తథా శ్వాదేః।**
**ఘట చాపే ధృమ కంటక భయం హరౌ వ్యాఘ్రు సింహదేః॥ 104**

శ్లోకం 103, 104 : రాశి చక్రములో లగ్నాధిపతి లేక చంద్రుడు నరరాశులందు గానీ, లేక చతుష్పాద రాశులందుగానీ, లేక జలరాశులందు గానీ(పాపులచే) బలహీనపడి నచో ప్రయాణమునందు యిబ్బంది క్రమముగా నరులచేత, నాలుగు పాదములుగల

జంతువులచేత, జలవాసము చేయు జంతువులచేత కల్గును. అట్టిది ధనురాశి, కుంభరాశుల యందుండినచో మొక్కలు, చెట్లవలన సింహరాశినందైన సింహ జాతికి చెందు మృగముల చేత కల్గును.

**వివరణ :** ప్రయాణము యొక్క ధ్యేయము నెరవేరుటకు 102వ శ్లోకమునందు సమ్మేళనములు ఈయబడినవి.

ప్రయాణీకులు (పూర్వంరోజుల్లో) దొంగలవలన, బందిపోటుల వలన, కదలికలేని నీటి మడుగుల వలన, క్రూర జంతువుల వలన, మొదలైన వానిచే ప్రమాదపు గండములను ఎదుర్కొనేవారు. ఈ రకమైన యిబ్బందుల ప్రవృత్తిని 103వ శ్లోకము వివరిస్తుంది.

లగ్నాధిపతిగానీ, లేక చంద్రుడుగానీ (పాపులచే) బలహీనపడవలెను. ఆ బలహీనపడుట మనుజ లేక ద్విపాద రాశులయందు జరిగితే ప్రయాణీ కులు, బందిపోటులు లేక సంఘ వ్యతిరేక శక్తుల దాడుల నుండి యిబ్బం దులు ఎదుర్కొనును. మిధునము, కన్య, తులారాశులు ద్విపాద రాశులు. ఇట్టి రాశులుగానీ, జలరాశులైనచో అనగా కర్కాటకము, వృశ్చికము, మీన రాశులైతే పెద్ద చేపలు, తాబేళ్ళు, మొసళ్ళు మొదలైన వాటివలన లేక సముద్రపు దొంగలవలన యిబ్బందులుకల్గును. చతుష్పాద రాశులైన మేషము, వృషభములందయితే పశువులు, గుఱ్ఱములు, గొఱ్ఱెలు వంటి నాలుగు కాళ్ళ జంతువుల వలన కుంభ, ధనూరాశుల వలన అయితే మొక్కలు లేక చెట్లవలన, సింహరాశినందైన క్రూరజంతువుల వలన కల్గును.

ఈనాడు కూడా ప్రమాదములు, బందిపోటు తనములువంటి వాటి వలన ప్రయాణం హెచ్చుగానే ప్రమాదభరితంగా ఉంటున్నది. అందువలన ఈ సమ్మేళనములను ఈ కాల పరిస్థితులకు అనుగుణమైన వాటిగా అన్వ యించుకోవాలి. విధేయత గల మా అనుభవరీత్యా మేం సూచింపదలచినది ఏమిటంటే రాశులకుగల జల అగ్ని, భూ మొదలగు తత్వములను ఈ సూత్రములను వర్తింప చేసేటప్పుడు పరిగణించాలి. ఆ విధంగా మిధున రాశిలో కుజునితోగల లగ్నాధిపతి విమాన ప్రయాణంలో కలుగబోవు ప్రమాదమును సూచించును. లగ్నాధిపతివున్న రాశి మేషరాశి అవుతూ అక్కడ కుజుడు వున్నట్లయితే వాహనానికి నిప్పు అంటుకునే ప్రమాదం కల్గుట మొదలైనవి. ఈ ప్రశ్న శాస్త్ర విభాగములో నూతనాంశములను కనుగొనుటకు (రీసెర్చ్ చేయుటకు) ఎంతో అవకాశం వుంది.

**నగర ప్రవేశతోఽస్మాత్ ఫల మస్తి న వా ప్రవేశలగ్న మిహ ।**
**తస్మిన్ ధనపే వక్రేనో హరణం కార్య సిద్ధి ర్వా ॥ 105**

శ్లోకం 105 : “నగరానికి గానీ లేదా (ఏదైనా) స్థలంకి గానీ నేను చేయబోవు ప్రయాణం లాభదాయకముగా వుండునా?” అన్న ప్రశ్న వేయ బడితే సమాధానం రెండవ యింటి అధిపతి వక్రించి లగ్నములో వుంటే పృచ్ఛకుడు నగర పర్యటనలో ఆశించిన ఫలితము నెరవేరదు.

**అతిచరితే బహుదివసం హరణంనో కార్యసిద్ధి రీష దపి ।**
**నవమ తృతీయ గతేఽస్మిన్ కార్య కృత్వోఽఽశు నిజపురం యాతి॥ 106**

శ్లోకం 106 : రెండవ యింటి అధిపతిక శీఘ్రగమనము కల్గితే అతను హెచ్చుకాలము నివాసము ఉండడు. పైగా ఎక్కువ ఫలవంతము కూడా కాదు. రెండవ యింటి అధిపతి తొమ్మిదవ యింటినందుగానీ లేక మూడవ యింటినందుగానీ వుండినచో పృచ్ఛకుడు తన పనిని త్వరగా ముగించుకొని తన స్వస్థలానికి వెళ్ళును.

**లగ్నే కర్మణ్యయే ధనపయుతే శోభనం జ్ఞేయమ్ ।**
**సక్రూర సప్తమస్థే పతి విధూనాం ఝుకటకం చతుర్థస్థే॥ 107**

శ్లోకం 107 : రెండవ యింటి అధిపతి 7/10/11 యిండ్లలోనున్నచో పర్యటన ధ్యేయము సున్నితముగా నెరవేరుట సూచించును. రెండవ యింటి అధిపతి ఏడవ యింటినందుగానీ లేక నాల్గవ యింటినందుగానీ (పాపులచే సంబంధముచే) బలహీనుడైనచో ప్రయాణము సానుకూలత కాకపోవుటకు కారణము మార్గమధ్యములో అనేక చిక్కులు, తగవులు కల్గుట అగును.

**వివరణ :** జనపద స్థలములకై ఉద్దేశింపబడిన ప్రయాణములయొక్క సాఫల్యతగానీ విఫలతగానీ తెలిసికొనుటకు ఉద్దేశింపబడిన ప్రముఖమైన విషయము రెండవ యింటి ఆధిపత్యము. రెండవ యింటి అధిపతియొక్క స్థితి ప్రయాణము యొక్క జయాపజయములను సూచించును.

వివిధ సమ్మేళనములను మేళవించగా మనము ఈ విధముగా చెప్ప వచ్చును. రెండవ యింటి అధిపతి లగ్నము నందున్నచో సాధారణముగా ప్రయాణ ఉద్దేశ్యముయొక్క సాఫల్యత సూచించును. పదవయింటియందు న్నచో పృచ్ఛకుడు ప్రయాణమునందు జయము పొందును. ఏడవయింటి నందు ఒక శుభుడువున్నచో అతడు గమ్యము నందు విజయము పొందును. నాల్గవ యింటినందున్నచో ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత అతడు విజయము పొందును. ఈ అన్ని సందర్భాలలోను లగ్నాధిపతి మరియు రెండవ యింటి అధిపతి (పాపులచే) బలహీనపడరాదు.

తొమ్మిదవ యింటి అధిపతి చరరాశిలో నుండుట శీఘ్రమైన ప్రయా ణము మరియు ఇంటికి తిరిగివచ్చుట సూచించును. స్థిరలో వుండుట హెచ్చుకాల ప్రయాణమును సూచించును. ద్విస్వభావరాశిలో వుండుట మార్గమునందు మార్పుదల, ఇతర స్థలముల సందర్శన మొదలగునవి సూచించును. ఆరు, ఎనిమిదవ యిండ్ల అధిపతులయొక్క పాపత్వముచే రెండవ యింటి అధిపతికి వచ్చిన బలహీనత గుర్తించుట ద్వారా పృచ్ఛకుడు అనారోగ్యము పాలగునా? లేక ప్రమాదములకు లోనగునా అన్నది కూడా మనము ఊహించవచ్చును. నాల్గవ యింటి స్థితినిబట్టి తుది ఫలితము ఆధారపడి వుండును.

## పదవ ఇంటి ప్రశ్నలు

**రాజ్యప్తి ప్రశ్నలగ్నే లగ్నేశే శశిని వా నభః పతి నా ।**
**కృత ముథశిలేంఽ బదృశా రాజ్యం రూపక్రమాద్భవతి ॥ 108**

శ్లోకం 108 : లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ లేక లగ్నము నందుండి పదవ యింటి అధిపతితో ముథషిల కల్గియుండి, పదవ యిల్లు అనుకూల దృష్టులు కల్గివున్నచో పృచ్ఛకుడు తాను వారసుడైన రాజ్యమును వారసత్వంగానే పొందును.

**వివరణ :** ఈ శ్లోకముయొక్క ప్రత్యక్ష తాత్పర్యము రాజ్య వారసత్వము నకు చెందు ప్రశ్నకు సమాధానమని తెలిసినప్పటికీ,ఈ సమ్మేళనము వృత్తి, ఉద్యోగము వ్యాపారము మొదలగు అన్ని విషయములకున్నూ అన్వయింప చేయవచ్చును. లగ్నాధిపతిగానీ, లేక చంద్రుడుగానీ తప్పనిసరిగా లగ్నము నందుండి పదవ యింటి అధిపతితో ముథషిల యోగమును కల్గియుండగా పదవ యింటికి శుభని వీక్షణము కలుగవలెను. పృచ్ఛకుడు ఉద్యోగమును పొందును. ఆస్తిని వారసత్వముగా పొందును, బిరుదులు పొందును లేక

వృత్తిలో బాగుగా రాణించును.

**అన్యోన్య భవన గమనాత్ క్రూరా భావేఽథ చింతిత ప్రాప్తిః।**
**లగ్నస్థే వాఽన్యేన చ సౌమ్యే నాంబరస్య ముథశిలేఽ ప్యేవమ్ ॥**
**పాపర్ధితే తు మందే నికటీ భూయోత్తర త్యథో రాజ్యమ్ ॥ 109**

శ్లోకం 109 : లగ్నాధిపతి, పదవ యింటి అధిపతులు, పాపుల సంబంధము కలుగకుండా యుండగా, పరస్పరము పరివర్తనము చెందినచో ఏవిధమైన శ్రమలేకుండా (రాజ్య) లబ్ధిపొందును. పదవ యింటి అధిపతి లగ్నమునందుండి ఒక శుభునితో మథషిలను కల్గియున్నచో కూడా యిటు వంటి ఫలితమే (రాజ్యలబ్ధి) కలుగ్గను. పై సమ్మేళనముతో మందగ్రహము (పాపులచే) బలహీనపడినచో పృచ్ఛకునకు విజయము లభించు అవకాశము లేదు.

**వివరణ :** 109వ శ్లోకము ప్రకారము ఉద్యోగ ప్రాప్తిగానీ, ఉద్యోగ అభివృద్ధిగానీ ఈ క్రింద తెలియజేయబడిన సందర్భములలో కల్గును.

1. లగ్నాధిపతి పదవ యింటిలో నుండగా పదవ యింటి అధిపతి లగ్నము నందుండవలెను. ఇరువురూ (పాపులచే) బలహీనపడరాదు.

2. పదవ యింటి అధిపతి ఒక శుభునితో ముథషిల కల్గియుండ వలెను. రెండవ సమ్మేళనములో పాపుల దృష్టిగానీ పాపుల కలయికగానీ మంద గ్రహమునకు కల్గుచుండగా అట్టి గ్రహముతో ముథషిల కల్గినచో ఫలితము అనుకూలము కానిది అగును.

ఉదాహరణకు కుజుడు పదవ యింటి అధిపతి అవుచుండగా బుధునితో ముథషిల కల్గియుండుట జరిగినదనుకొందాము. ఇందులో కుజుడు మందగ్రహము. రవి, శని, రాహువుల (లలో ఎవరితోనైనా)తో కలిసియున్నచో యోగమువలన కలుగు శుభఫలము నిరర్ధకమై పృచ్ఛకునకు అభివృద్ధిగానీ, ఉద్యోగ పొడిగింపుగానీ, ఏవిధమైన సంపాదనగానీ కలుగదు.

**భూవిస్థే క్రూర దృశాత్వప వాదః శుభ దృశా కీర్తిః।**
**మందగ్రహే బలవతి క్రూర వియుంక్తే యదాశశీ విబలః॥ 110**
**మందే బలేన భ్రమణాత్ రాజ్యప్రాప్తి ర్భవేత్ ప్రష్టుః।**
**లగ్నాధిపతౌ స్వగృహే లాభే రాజ్యస్య తుంగగే భౌమే ॥ 111**

శ్లోకం 110-111 : మందగ్రహము నాల్గవ యింటిలో బలవత్తర ముగా నుండగా అనుకూలముకాని ముథషిల (90డిగ్రీలదృష్టి) కల్గియున్నచో పృచ్ఛకుని పరువునకు అపాయము (చెడ్డపేరు) కలుగును. అదే అనుకూల మైన ముథషిల (120డిగ్రీలు) పాపుల సంబంధము లేకుండా కల్గినచో అతనికి కీర్తి కలుగును. చంద్రుడు బలహీనముగా నుండగా మందగ్రహము బలము కోల్పోవకుండా వున్నచో పృచ్ఛకుడు అనేక స్థలములను సందర్శిం చిన అనంతరము రాజ్యము పొందును. లగ్నాధిపతి లగ్నములో వుండగా కుజుడు ఉచ్ఛలో వున్నచో ఆస్థి పొందగల్గును.

**వివరణ :** ఒక పండితునివద్ద నేను సంపాదించిన వ్రాతప్రతిలో వివరణ కూడా వుంది. నాల్గవ యిల్లు పాపులచే చూడబడితే అది కీర్తి ప్రతిష్టలకు భంగము కల్గించును. శుభులచే చూడబడితే పృచ్ఛకునకు పేరు (కీర్తి) వచ్చును. కానీ తాజక సిద్ధాంత వ్యాఖ్యాతలు ఈవిధమైన వివరణను సమ్మతించలేదు. మందగ్రహము బలముగా నాల్గవ యింటి నందుండగా మరియొక గ్రహము 1-7-10లలో వుండగా అట్టి రెండవ గ్రహముతో

మందగ్రహము ముథషిల కల్గియున్నచో ప్రతికూల ఫలితములు కల్గును. అటువంటి నాల్గవ యింటినందున్న గ్రహము 8,11 యిండ్లయందున్న గ్రహముతో ముథషీల కల్గి యున్నచో అనుకూల ఫలములు కల్గును.

**లగ్నాంబరాధిపౌ యది కంబూలౌ కేంద్ర గేందు ముథశిలతః।**
**ఉత్తమ రాజ్యా వ్యాప్తిః సర్షస్థే చేందుతో ర్విపులా ॥** **112**

శ్లోకం112 : లగ్నాధిపతి, పదవ యింటి అధిపతులచే కంబూల యోగము కల్గుచుండగా, పదవయిల్లు ముథషిలను ఒక కేంద్రమునందు గల చంద్రునితో కల్గియున్నచో పృచ్ఛకుడు మంచిరాజ్యమును పొందును. చంద్రుడు తన స్వక్షేత్రము నందున్నచో పృచ్ఛకుడు పెద్దఅయిన (విస్తరింప బడియున్న) రాజ్యమును పొందును.

**వివరణ :** లగ్నాధిపతి ఎప్పుడైతే కారకునితో (ఇక్కడ కారకుడు పదవ యింటి అధిపతి అగుచున్నాడు) ముథషిలను కల్గియుండగా ఏకకాలంలో చంద్రుడుపై ఇద్దరి అధిపతులలో ఒకనితో ముథషిలను కల్గియుండినచో కంబూల యోగము కల్గును.

| | | | |
|---|---|---|---|
| చంద్ర 12 | | | లగ్నం |
| | | | బుధ 10 |
| | | | |
| | | | గురు 14 |

ఇక్కడ యివ్వబడిన ప్రశ్న చక్రమునందు బుధుడు లగ్నాధిపతి అగుచున్నాడు. కారకుడు (పదవ యింటి అధిపతి) గురుడు అగుచున్నాడు. బుధ, గురులు ముథషిల (60డిగ్రీలు) కల్గి యున్నారు. లగ్నము నుండి చంద్రుడు కేంద్ర ములో నుండగా యిద్దరు అధిపతులతో ముథషిలను కల్గియుండగా వారికి కంబూల యోగము కల్గుచున్నది. పృచ్ఛ కుడు (పై ప్రశ్న చక్రము ననుస రించి) తప్పని సరిగా (నీలకంఠుని సిద్ధాంతరీత్యా) రాజ్యము పొందును. ఆధునిక కాలరీత్యా పృచ్ఛకుడు ఉద్యోగము, ఉద్యోగాభివృద్ధి మొదలగు కంబూల యోగము కారణంగా పొందగల్గును.

## అభిప్రాయము (ఉద్దేశ్యము) నెరవేరుట

**యాత్రర్షే లగ్నేశస్తత్పతి రశుభే గృహే తదా కార్యమ్ ।**
**సస్యాదస్తే కష్టాద్దశ మదృశా కటకతా కార్యే ॥** **113**

శ్లోకం 113 : లగ్నాధిపతి వున్న రాశ్యాధిపతి అనుకూలముకాని ఇండ్లలో వున్నచో విజయముగానీ, అభిప్రాయము (ఉద్దేశ్యము) నెరవేరుట గానీ జరుగదు. లగ్నాధిపతి అస్తంగత్వము చెందియున్నచో అంతులేని కష్టములు ఎదుర్కొనవలసి వచ్చును. 90 డిగ్రీల దృష్టి కల్గియున్నచో తగవులు, పోరాటములు జరుగును.

**వివరణ :** కార్యసిద్ధి లేక జయమును ఈ శ్లోకము వివరించును. సాధారణంగా జయాపజయాలకు సంబంధించు ప్రశ్నలకు జవాబు యిచ్చు టకు ఈ శ్లోకము అన్వయింపజేయవచ్చును.

ఆరు, ఎనిమిది, పన్నెండు ఇండ్లు అనుకూలము కాని యిండ్లు (దుస్థాన ములు)గా పరిగణింపబడుచున్నవి. సంబంధిత గ్రహము (అనగా లగ్నాధి పతి వున్న రాశ్యాధిపతి) 6,8,12లలో వుండగా ఇంకొక గ్రహముతో కేంద్ర దృష్టి (90 డిగ్రీలదృష్టి) ఈ సందర్భముగా గ్రహము 6/8/12 ఇండ్లనుండి పదవ యింటి నందుండవలెను. జయము కలుగదు. దీనికి బదులుగా అపార్థములు, తగవులు కల్గును.

ప్రక్కన యివ్వడిన ప్రశ్న చక్రమునందు లగ్నాధిపతి మీనమునందు గలదు. మీనరాశి అధిపతియగు గురుడు లగ్నము నుండి పన్నెండవ ఇంటి నందు గలదు. గురుడు నుండి చంద్రుడు పదవయింటినందుండుటచే 90 డిగ్రీల దృష్టి కలుగజేయుచున్నాడు. పృచ్ఛకుడు మంచి ఉద్యోగ అన్వేష ణకై వెంటనే చేయుటకై వెళ్ళబోవు ఒక భేటీ (ఇంటర్వ్యూ) యొక్క జయాప జయాలకు సంబంధిం చిన ప్రశ్న యిది. సమాధానము "అపజయము"గా చెప్పబడినది. ఆ విధముగానే ఆ వ్యక్తి ఉద్యోగమును పొందలేకపోవుట జరిగినది.

| | | | |
|---|---|---|---|
| రాహు11 శని28 శుక్ర7 | | | చంద్ర 29-53 |
| | తే.31-1-1969 గం 1150ని॥లకు ఉదయం I.S.T. బెంగుళూరులో | | |
| బుధ14 రవి 20 | | | |
| | | లగ్నం11 కుజ26 | గురు14 కేతు 11 |

**రాజ్యప్రాప్తౌ సత్యాం యది చేచ్ఛతి కోఽపి పరిణతించ తదా ।**
**లగ్నం శరీర కార్యమ్ గృహ కర్మాస్తం నభశ్చ రాజ్యార్థమ్ ॥ 114**
**లాభో మిత్ర స్యార్థే చతుర్థకం కర్మణోఽవసిత మేచ ।**
**ద్రవ్యం ధనాయ సహజం భృత్యేభ్యో రిపు కృతేశ్చవైరిభ్యః॥ 115**
**ఏతైః శుభౌః శుభం స్యాదశుభే వామం చ సర్వకార్యాణామ్ ।**
**విత్త స్వామిని భౌమే నీచస్థే పార దారికే వ్యయకృత్ ॥ 116**

శ్లోకం 114-116 : "నేను రాజ్యమును పొందు అవకాశము ఏవిధ ముగానైనా వున్నదా?" అనునది ప్రశ్న. లగ్నము శారీరక శ్రమ (కృషి)ని సూచించును. ఏడవ యిల్లు యింటివద్ద చేయు ప్రయత్నములను సూచిం చును. పదవ యిల్లు స్నేహితుల నుండి కల్గు సహాయమును సూచించును. రెండవ యిల్లు ధనరీత్యా సహాయము, మూడవ యిల్లు సేవకుల వలన కలుగు సాయమును, ఆరవ యిల్లు శత్రువులయొక్క మనసు (ఆలోచన)లను సూచించును. పైన తెల్పిన యిండ్లయందు శుభులు వుండుటగానీ లేదా శుభులు ఆ యిండ్లను చూచుటగానీ జరిగినచో ఆయా యిండ్లు సూచించు కారకత్వముల వలన శుభఫలితములు కల్గును. ఆయా భావములకు పాపుల సంబంధము కల్గినచో వ్యతిరేక ఫలితములు కల్గును. రెండవ యింటి అధిపతి కుజుడు అగుచుండగా అట్టి కుజుడు నీచ యందున్నచో ఇతరుల యొక్క భార్యల నిమిత్తము డబ్బు ఖర్చుపెట్టబడును.

**వివరణ :** పూర్వకాలంలో రాజ్యం పొందటం అంటే అనేక రీతులుగా సహాయము, వ్యతిరిక్తత పొందటం, అనగా తమ స్వయంగా చేసుకొను ఏర్పాట్లు, రాజ్యమును పొందుట కొరకు కల్గు లాభనష్టములు, స్నేహితుల సహాయము, ఆర్థికముగా లబ్ధి, తనవద్ద ఉద్యోగముచేయువారి వలన కల్గు సహాయము, పృచ్ఛకుని కోరికను భంగపరచుటకై శత్రువు చేయు ప్రయత్న ములు మొదలగునవి. ఆయా భావములందు శుభులున్నచో (వీక్షణకల్గి ననూ) ఆయా భావముల శుభఫలములు కల్గుట, పాపుల సంబంధమైనచో ఆయా భావముల అశుభఫలములు కల్గును.

ముఖ్యమైన ఉద్యోగములను పొందుట, ఉద్యోగాభివృద్ధి మొదలగు విషయములకు సంబంధించు ప్రశ్నలకు సమాధానం యిచ్చుట కోసం కూడా పైన తెల్పిన సమ్మేళనములును ఉపయోగించుకొనవచ్చును. అప్పుడు కృషి వివిధ పద్ధతులద్వారా చేయవలసి వుంటుంది. 116వ శ్లోకములో రెండవ పాదములో రెండవ అధిపతియైన కుజుడు నీచలో వున్నచో ఇతరుల భార్యలకై వెచ్చించు ధనమును గురించి చెప్పబడింది. బహుశా యిది పృచ్ఛకుడు

తాను రాజ్యము సంపాదించుటకొరకు చేయు ప్రయత్నములలో సహాయము చేయుటకై ఇతరుల భార్యలకు లంచము యిచ్చుట కావచ్చును.

**జీవే ధర్మాయ రిపౌ గురు పూజాయై సితే విలాసాయ ।**
**వాణిజ్యాయ జ్ఞే పునరిందౌ ముథశిలని చాన్యథాఽన్యార్థమ్॥ 117**

శ్లోకం 117 : రెండవ యింటి అధిపతి గురుడగుచూ తొమ్మిదవ యింటిలో వున్నచో గురవులకు సహాయము చేయుటకు ధనము వినియో గింపబడును. రెండవ యింటి అధిపతి శుక్రుడు అగుచూ పదకొండవ యింటిలో వున్నచో కామ సంబంధ సుఖములకై ధనము వెచ్చింపబడును. రెండవ యింటి అధిపతి బుధుడు అగుచూ ఆరవ యింటినందున్నచో వ్యాపారము కొరకు ధనము ఖర్చు చేయబడును. చంద్రునకు ఇథశాల కల్గినచో ఔదార్యముతో కూడుకున్న ఖర్చు అగును.

**లగ్నపతౌ పతితస్థే విబలే రాజ్యత్యయస్తు కంబూలే ।**
**కౌ అపి గుణః స్యాత్ పాపాక్రాంతైర శుభం చ్యు తౌభవతి॥ 118**

శ్లోకం 118 : లగ్నాధిపతికి పాపుల సంబంధముకల్గి బలహీనముగా నున్నచో రాజ్యము విధ్వంసమగును. కంబూల యోగముకల్గి, యోగమును కలిగించుచున్న గ్రహమునకు పాపుల సంబంధము కల్గినచో పృచ్ఛకుడు అధికారము నుండి పడిపోవును. (పతనమగును)

**నరపతి సచివ స్నేహప్రశ్నే కంబూల లగ్న సప్తమయోః॥**
**ముథశిల యోః శుభదృష్ట్యా శుభతే రాజ్యేమిథః స్నేహః॥ 119**

శ్లోకం 119 : లగ్నమునకు, ఏడవ యింటికి కంబూల యోగము కల్గి రెండు యింఢ్లలో శుభులు ఇథశాల కల్గియున్నచో రాజునకు, మంత్రికి మధ్య సఖ్యత (స్నేహము) నెలకొని వుండును.

**వివరణ :** ఈ శ్లోకము ప్రకారము లగ్నము ప్రభువును, రాజు, ప్రెసిడెంటు లేక రాష్ట్రాధిపతి, సూచించును. ఏడవ యిల్లు మంత్రిని సూచిం చును. రాజుగార్కి, మంత్రికి మధ్య పరస్పర అవగాహన, సఖ్యత వుంటుందా అనే ప్రశ్న వేయబడితే సమాధానము లగ్నము, ఏడవ యిల్లునకు కంబూల యోగము కల్గి, ఈ యిండ్లలో శుభులు ముథషిల కల్గియున్నచో వారిద్దరకూ సఖ్యత కల్గి వుండునని చెప్పవలెను. నా ఉద్దేశ్యంలో పైన తెల్పిన కంబూల ముథషిల యోగములు ఇండ్లకు కాకుండా ఆ యిండ్ల అధిపతులకు కలుగ వలెను. లగ్నములో ఎప్పుడైనా ఒకగ్రహము ముథషిల కల్గివుంటే అప్పుడు ఏడవ యింటితో కూడా తప్పకుండా అదే గ్రహము ముథషిలను కలిగి వుండవలసి వుంటుంది.

| | | | |
|---|---|---|---|
| | కుజ 22 | | |
| చంద్ర 21 | | | |
| | | | |
| | | లగ్నం శుక్ర18 | |

ఉదాహరణకు ప్రక్కచక్రమును తీసు కొందాం. లగ్నం(రాజు) తుల అగుచుండగా లగ్నాధిపతి యగు శుక్రుడు తులలో 18 భాగ లలో కలదు. ఏడవయింటి అధిపతి (మంత్రి) అగు కుజుడు ఏడవ యిల్లు అగుమేషము నందు 22 భాగలలో కలదు. చంద్రుడు కుంభరాశిలో 21 భాగలలో గలడు. లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతుల మధ్య ఇథశాల గలదు. చంద్రుడు యిద్దరు అధిపతులతో ఇథశాల కల్గియుండుటచే

కంబూల యోగము కల్గినది. కాబట్టి సమాధానము "రాజు, మంత్రుల నడుమ సఖ్యత ఉండును" అగును.

**రాజ్యం చరం వా లగ్న పగ గనే శయోః సహయోః।**
**యద్యేకో మందః స్యాత్కేంద్రే తత్ స్థిత మతో న్యధావాచ్యమ్ ॥ 120**
**యదివాస వామ మార్గే భూమ్ వా ప్రచ్యుతి ర్భవేత్ పూర్వమ్ ।**
**కంబూలే సతి లభతే శీఘ్రం త్వథ ముసరిఫేన పునః॥ 121**

శ్లోకం 120-121 : "రాజ్యమును శాశ్వతముగా రాజు కలిగి వుండునా?" అను ప్రశ్నకు సమాధానము. లగ్నాధిపతి, పదవ యింటి అధిపతులలో మంద గ్రహము కేంద్రము నందున్నచో శాశ్వతముగ పాలించును. లేకపోయినచో అధికారము తాత్కా లికమగును.

మందగ్రహము వక్రించి నాల్గవ యింటినందుండగా, కంబూల యోగము కల్గినచో రాజు అధీనము నుండి రాజ్యము కొంత కాలము స్వాధీనత తప్పిపోగా తిరిగి త్వరగా రాజు దానిని పొందును. మూసరిఫ యోగము కల్గినచో రాజ్యము తిరిగి పొందుట అసంభవము అగును.

**వివరణ :** రాజు శాశ్వతముగా రాజ్యాధిపత్యముకల్గి వుండవలెనన్న 120వ శ్లోకము ప్రకారము లగ్నాధిపతులలో మందగ్రహము కేంద్రము నందుండవలెను. ఈ శ్లోకములో చెప్పిన మందగ్రహము వక్రించి నాలుగవ యింటి నందుండగా కంబూల యోగము కల్గినచో 121 శ్లోకము ప్రకారము రాజుచేతినుండి రాజ్యము స్వల్పకాలము తప్పిపోయి (అన్యాధీనమై) తిరిగి త్వరలోనే రాజు రాజ్యమును పొందును. అక్కడ మూసరిఫ యోగము కల్గి వుంటే రాజు రాజ్యమును శాశ్వతముగా కోల్పోవును.

## పదకొండవ యింటి ప్రశ్నలు

**నృపతే గౌరవ లాభాశాది మమ స్యాన్న వేతిచ ప్రశ్నే ।**
**ఆయేశ లగ్నపత్యోః స్నేహ దృశా ముథశిలే దృతం భవతి॥ 122**

శ్లోకం 122 : "నన్నురాజుసన్మానించునా?" అను ప్రశ్నకు సమా ధానము. లగ్నాధి పతి, పదకొండవ ఇంటి అధిపతి ఇరువురూ స్నేహపరమైన ముథషిలను కల్గియున్నచో పృచ్ఛకుడు సన్మానింపబడును.

**రిపు దృష్ట్యా బహుదివసైః కేంద్రే చాయేశ చంద్ర కంబూలే ।**
**వాచ్యా పూర్ణోవాశా చరస్థిర ద్విస్వభావగే స్వనామ ఫలమ్ ॥ 123**

శ్లోకం 123 : దృష్టి స్నేహపరమైనది కానిచో సన్మానము ఆలస్య మగును. పదకొం డవ యింటి అధిపతి చంద్రునితో కేంద్రమునందు కంబూల యోగమును కల్గియున్నచో సన్మానము త్వరగా జరుగును. రాశి యొక్క ప్రవృత్తిననుసరించి ఫలితము వుండును. చరస్థిర ద్విస్వభావములలో దేనికి కంబూల యోగము చెందునన్న దానిపై ఫలితము ఆధారపడి వుండును.

**వివరణ :** 122,123 శ్లోకముల యందు నిజానికి రాజసన్మానం గురించి చెప్పబడినా "ఆశించిన గమ్యం అందుకుంటావా?" ఇతరుల స్నేహం పొందటం మొదలగు ప్రశ్నలకు జోస్యము చెప్పటానికి కూడా ఈ శ్లోకములను ఉపయోగించవచ్చును.

రెండు గ్రహములు పరస్పరము యతి, 120 భాగల దూరము, 180 భాగల దూరము, 60 భాగల దూరము, 90 భాగల దూరంలోనున్నప్పుడు ఇథషాల, ముథషిల

యోగములు కలుగును. (నాల్గవ అధ్యాయములో యోగములు వివరణ ఈయబడింది) 180 భాగలు, 90 భాగలు, యుతి (సున్నాభాగలు) దూరములో వ్యతిరేక దృష్టులుగాను 120 భాగల (60 భాగలుకూడా) దృష్టి అనుకూల దృష్టిగానూ పరిగనింపబడును. మంద గ్రహము వెనుకభాగములో శీఘ్రగ్రహము వుండుట అను దానిని సంబంధము కల్గించు దృష్టి (ఎప్లైయింగ్ ఎస్‌పెక్ట్) అందురు. అటువంటి దృష్టి కల్గినపుడు ప్రవృత్తిననుసరించి ఫలితము భవిష్యత్తు అనుకూలముగా వుండునో, వుండదో తెలియును. 122వ శ్లోకము ప్రకారము పృచ్ఛకుడు రాజుచే సన్మానము పొందవలెనన్నచో పదకొండవ యింటి అధిపతి, లగ్నాధి పతి పరస్పరము కోణగత దృష్టి (120 భాగల దూరము) కల్గియుండవలెను. దృష్టి అనుకూలమైనది కానిచో సన్మానము జాప్యమగును.

పదకొండవ యింటి అధిపతి కేంద్రములో గల చంద్రునితో కంబూల యోగము కల్గియున్నచో సన్మానము జరుగును లేదా ఆశించిన ధ్యేయము నెరవేరును. లేదా ఆశించిన స్నేహము పొందగల్గును. లేదా కోరిన వస్తువు దొరుకును. అట్టిది చరరాశి అయితే జరిగిన సన్మానము పొందిన స్నేహము తాత్కాలికమగును. అట్టిది స్థిరరాశి అయినచో ఫలితము సంతోషకరమైనది స్థిరమైనదిఅగును. ద్విస్వభావరాశి అయినచో సన్మానము యొక్క సమయము గానీ ప్రవృత్తిగానీ సందిగ్ధమైనది అగును.

| | | | |
|---|---|---|---|
| | | శని 14 | |
| | | | చంద్ర 8 |
| లగ్నం 15 | | | |
| | | | కుజ 12 |

ఇచ్చిన ఉదాహరణలో లగ్నాధిపతి యైన శని వృషభరాశిలో 14 భాగలయందు గలడు. పదకొండవ యింటి అధిపతియగు కుజుడు కన్యారాశిలో 12 భాగలలో కలడు. వీరిద్దరి నడుమ అనుకూలమైన ముథషిల వర్తిల్లినది. కానీ చంద్రుడు పదకొండవ యింటి అధిపతి యగు కుజునితో ఇథషాల కల్గి యున్నాడు. చంద్రుడు చరరాశినందు గలడు. అందు వలన పొందిన సన్మానము స్థిరమైనది కానేరదు.

కొంతమంది వ్యాఖ్యాతల ఉద్దేశ్యము ప్రకారము చంద్రునికి కాకుండా పదకొండవ ఇంటి అధిపతికే చర, స్థిర, ద్విస్వభావ రాశులు వర్తిల్లుతాయి.

దీని ప్రకారం పదకొండవ యింటి అధిపతియగు కుజుడు పై ఉదాహరణలో ద్విస్వభావ రాశియగు కన్యారాశి యందుగలడు. ఫలితము సందిగ్ధతను సూచించును. రెండవ పర్యాయము చెప్పిన వివరణ హెచ్చుగా నకారణమైనదని మా అభిప్రాయము.

పైన తెల్పిన సమ్మేళనములను మేము ఈవిధంగా విభజించాలని ఆశిస్తున్నాము.

1. చంద్రునికి, పదకొండవ యింటి అధిపతికి మధ్య కంబూల యోగము వుండవలెను.

2. నాల్గవ యింటి అధిపతి కేంద్రములో నుండవలెను.

3. రాశియొక్క ప్రవృత్తి (చర / స్థిర / ద్విస్వభావ) పరిశీలించవలెను.

ఈ క్రింది ఉదాహరణపైన తెల్పిన మూడు అంశములను స్పష్ట పరచును.

1. పదకొండవ ఇంటి అధిపతి అయిన గురునితో చంద్రునికి కంబూల యోగము కలదు.

| | | | |
|---|---|---|---|
| | | లగ్నం 6 | చంద్ర 5 |
| రవి 9 | | | |
| | | | గురు 12 |
| శుక్ర 14 | | | |

2. రవి కేంద్రములో గలడు.

3. గురుడు స్థిర రాశిలో గలడు. కావున ఈ రాశియొక్క లక్షణముల ననుసరించి ఫలితములు వుండును.

లగ్నాధిపతికి, కారకునికి మధ్య ఇథషాల కల్గు చుండగా ఈ ఇద్దరిలో ఒకనితో చంద్రునికి ఇథషాల కల్గినప్పుడు మాత్రమే కంబూల యోగము కల్గుట గమనించవచ్చును.

**మందే క్రూరప హతే భూత్వాఽఽ శాఽఽశు ప్రణాశ ముపయాతి ।**
**క్రూరాయుక్తే చ శుభయజ్యధి కారవశేన లబ్ధ్యాశా॥ 124**

శ్లోకం 124 : మంద గ్రహమునకు పాపుల సంబంధము కల్గితే పృచ్ఛకుని ఆశ త్వరగా నెరవేరును కాని నిజానికి అతను నిరాశ చెందును. అటువంటి గ్రహము (మందగ్రహము) నకు పాపుల సంబంధము కలుగ నిచో గౌరవమును పొందుట అను ఆశ రూఢి చేయబడుతుంది.

**వివరణ :** లగ్నాధిపతి, కారకుడు అను రెండు గ్రహములలో తక్కువ వేగము కల్గిన గ్రహమును 124 శ్లోకమునందలి సమ్మేళనమును వర్తింప జేయుటకు పరిగణించవలెను.

**మిత్రేణ సహ ప్రీతిర్భవితా లగ్నేశ్వరాయ పత్యోశ్చ ।**
**ప్రియ దృష్ట్యా ముథశిలతః ప్రీతార్వా న్యోఽన్య గృహయానాత్ ॥125**

శ్లోకం 125 : లగ్నాధిపతి, పదకొండవ యింటి అధిపతులు పరస్ప రము స్నేహపరమగు ముథషిలను కలిగివుంటే పృచ్ఛకునకు అతనికి మధ్య నిజమైన స్నేహము వుండును.

**కేంద్రే స్థితయో రసయోర్మైత్రీ కిల పూర్వ జాతైవ ।**
**ఫణ ఫరగతౌ పురస్తాదాపో క్లిమతో మహాప్రీతిః॥ 126**

శ్లోకం 126 : లగ్నాధిపతి, పదకొండవ ఇంటి అధిపతి పరస్పరము కేంద్రములలో వుంటే స్నేహము కల్గుతుంది. పణపరములలో వుంటే అన్యో న్యత కలుగుతుంది. ఆపోక్లీమములలోవుంటే గాఢస్నేహం ఏర్పడుతుంది.

**వివరణ :** లగ్నము ప్రశ్నయువానిని, పదకొండవ యింటి అధిపతి స్నేహితులను సూచించును. “ప్రశ్నకు సంబంధించు ఫలానా వ్యక్తి నాతో స్నేహంగా వుంటాడా?” అనే పృచ్ఛకుని ప్రశ్నకు సమాధానం లగ్నాధిపతి, పదకొండవ యింటి అధిపతి అనుకూలమైన ముథషిలను కలిగివుంటే, అనగా ఒకరి నుంచి ఒకరు 3/5/8/11 లలో వుంటే అట్టి వ్యక్తి ప్రశ్నవేయు వానితో సన్నిహిత మైత్రికలిగి వుంటాడనీ, పృచ్ఛకుని యింటికి వస్తూ వుంటాడని చెప్పవలెను. ఉదాహరణకి ఈ యిద్దరు అధిపతులలో ఒకరు (చంద్రుడు) కర్కాటకము పది భాగలయందుండగా, రెండవ గ్రహము (శుక్రుడు) వృషభం 15 భాగలలో వున్నప్పుడు స్నేహపరమైన ముథషిల కల్గి వారిద్దరూ ఒకరి యింటికి ఒకరు వస్తూ పోతూ బాగా స్నేహంగా వుండటం జరుగుతుంది. అట్టి అధిపతులు పరస్పరం కేంద్రాలలో వున్నా ఇలాంటి ఫలితాలే కలుగుతాయి. ఆపోక్లీమములలో వుంటే ఇంకా గాఢమైన స్నేహం వుంటుంది.

ఈ పుస్తకం సులభంగా అర్థం అవటం కోసం పాఠకులు నేను వ్రాసిన "వార్షఫల్" పుస్తకంలో వివరించబడిన ఇథషాల యోగములు అను అధ్యాయము జాగ్రత్తగా చదవటం మంచిది.

**గుప్తం కార్యమిదం మే సిధ్యతి లగ్నేశ్వరేఽ థ చంద్రమసి ।**
**శుభముథశిల గే కేంద్రే తన్నికటే వ్యాఽథ సిద్ధిః స్యాత్ ॥ 127**

శ్లోకం 127 : లగ్నాధిపతి, చంద్రుడు అనుకూలమైన ముథషిల కేంద్రమునందుగానీ లేక పణఫరము నందుగానీ కలిగివుంటే ప్రశ్న వేసిన వాని ఉద్దేశ్యం నెరవేరుతుంది.

**వివరణ :** ప్రశ్న వేసేవాని మనస్సులో రహస్యమైన ఉద్దేశ్యంగానీ, ఒక పథకంగానీ వుండి ప్రశ్న "నా పథకంలో నేను విజయం పొందుతానా లేదా అనివేస్తే సమాధానం 127 శ్లోకం అనుసరించి చెప్పవలసి వుంది. ముథషిల, ఆపోక్లీమము (3,9,12 యిండ్లు) నకు సంబంధించితే ఆ ఆలోచన గానీ పథకంగానీ ఫలవంతం అవదు.

మేం యిదివరకు చెప్పినట్లే 122 నుండి 127 శ్లోకములలో వున్న సమ్మేళనములను వస్తువులను తిరిగి పొందుట; ఆశించిన గుర్తింపు లేక గౌరవమునుగానీ స్నేహమునుగానీ పొందుట వంటి వాటికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానము చెప్పుటకు ఉపయోగించ వచ్చును.

మా అనుభవములో లగ్నాధిపతి పదకొండవ యింటిలో వుండటం, లేదా పదకొండవ యింటి అధిపతి లగ్నంలో వుండటం, పదకొండవ యింటి అధిపతి చంద్రులకు అనుకూలమైన పరస్పర దృష్టులు కల్గటం, పదకొండవ యింటి అధిపతి ఒక కేంద్రములో వుండటం లేదా పణపర ములో కంబూలయోగము కల్గివుండటం వంటివి అన్నీ జయం సూచిస్తాయి. పైన చెప్పిన విధంగా పదకొండవ యింటి అధిపతి చరరాశిలో అనుకూల మైన స్థితి చెందివుంటే ఆశించడం, ఆశాభంగం చెందటం జరుగుతుంది. స్థిరరాశిలో అయితే పూర్తిగా విజయం కలుగుతుంది. ద్విస్వభావ రాశి అయితే అంత ఎక్కువగా (మంచి) ఆశించరాదు.

లగ్నాధిపతి, పదకొండవ యింటి అధిపతి పరస్పరం అనుకూల దృష్టులు కలిగివుంటే పృచ్ఛకుడు మంచిగాఢ స్నేహం కలిగి వుంటాడు. పన్నెండవ యింటి అధిపతి 11వ యింటిలో వుండటం జరిగినా లేక పదకొండవ యింటి అధిపతితో అనుకూలము కాని దృష్టి కలిగివుంటే స్నేహితుని రూపంలో ఒక రహస్య శత్రువుని సూచిస్తుంది.

## పన్నెండవ యిల్లు (భావం) ప్రశ్నలు

**రిపు విగ్రహ పృచ్ఛాయాం బలవతి షష్ఠే రిపుః సబలః।**
**ద్వాదశ పే శుభదృష్టే బలవతి వాచ్యం బలం ప్రష్టుః॥ 128**

శ్లోకం128 : విరోధులతో గొడవలు వచ్చే సందర్భాలలో ఆరవ యింటి అధిపతి బలంగా వుంటే శత్రువు బలమైనవాడిగా భావించాలి. పన్నెండవ యింటి అధిపతి బలవంతుడైతే పృచ్ఛకుడు బలమైనవాడుగా భావించాలి.

**రిపు విగ్రహ పృచ్ఛాయాం నామోచ్చారే రిపోర్బలి న్యస్తే ।**
**గుప్తే చ ద్వాదశపే బలవతి వాచ్యం బలం ప్రష్టు ॥ 129**

శ్లోకం 129 : శత్రువుతో యుద్ధమునకు సంబంధించిన ప్రశ్న అయితే ఏడవ యింటి అధిపతి బలముగా వుంటే శత్రువు శక్తిమంతుడని చెప్పాలి. పన్నెండవ యింటి

అధిపతి బలముగా వుంటే ప్రశ్న ఎవరి గురించి వేయబడిందో ఆ వ్యక్తి బలవంతుడని భావించాలి.

**వివరణ :** ప్రశ్న శాస్త్రంలో ఆరవ యిల్లుని రహస్య శత్రువులుగా భావించాలి. ఏడవ యిల్లుని బాహ్యముగా కన్పించే శతృవులుగా భావించాలి. ఎన్నికలలో ప్రత్యర్థులు; పురజనుల సంబంధ వ్యాజ్యములలో వాది లేక ప్రతివాదిగానూ, నేర సంబంధ వ్యాజ్యము లలో ఫిర్యాది మొదలైనవి. లగ్నం ఎప్పుడూ పృచ్ఛకుడిని సూచిస్తుంది. ఏడవ యింటి అధిపతికి పాపుల సంబంధం కలిగితే అది ప్రత్యర్థిపై చెడు ప్రభావం సూచిస్తుంది. ఆరవయింటి అధిపతికి పాపుల సంబంధం కలిగితే రహస్య శత్రువు (ముఖ్యంగా బంధు వులు) బాధపడడం జరుగుతుంది. లగ్నాధిపతి మంచి స్థానంలో బలంగా వుంటే ప్రశ్న వేసినవాడు (పృచ్ఛకుడు) విజయం పొందటం జరుగుతుంది.

**శుభయుత దృష్టే సద్వయ మశుభే క్షణయోగతో వ్యయమనర్థాత్।**
**ఏవం భావే స్వఖిలే ఘూహ్య సద సత్ఫలం సుధియా॥ 130**

శ్లోకం 130 : పన్నెండవ యిల్లు శుభులతో కూడుకొని (శుభులచే) వీక్షింపబడితే ప్రశ్నవేయు వ్యక్తి తగు విషయములకై ధనము ఖర్చుచేయును. లేనిచో దుర్వ్యయము జరుగును. ఈ విధంగా ప్రతిభావం పరిశీలించాలి.

**వివరణ :** చివరి మదింపుగా ఏభావం ఆ భావాధిపతి బలంగా వుండి, శుభులతో కలిసిగానీ, చూడబడిగానీ వుండునో ఆ భావంయొక్క శుభ ఫలితాలు అభివృద్ధి చెందుతాయి. భాషం, ఆ భావాధిపతులకు పాపుల సంబంధం కల్గితే ఆ భావం సూచించు ఫలితాలు బాధింపబడతాయి.

## అధ్యాయం - 3

## ప్రత్యేక ప్రశ్నలు

# ఇల్లు వదలివెళ్ళిన వ్యక్తి తిరిగి వచ్చుట

**ఆగమనే పృచ్ఛాయాం లగ్నేశే లగ్న మధ్య సంస్థేన ।**
**కృత ముథశిలే సమేతి హి సుఖమస్తతురీ యాగే కష్టేత్ ॥ 1**

శ్లోకం 1 : లగ్నములో నున్న గ్రహముతో గానీ లేక పదవ యింటి నందున్న గ్రహముతోగానీ లగ్నాధిపతి ముథషిలను కలిగివుంటే వెళ్ళిపోయిన వ్యక్తి క్షేమంగా యింటికి తిరిగి చేరును. లగ్నాధిపతి ఏడవ యింటినందు గానీ, లేక నాల్గవ యింటి నందుగానీ వుండినా; లేక ఏడవ యింటి అధిపతితో (లగ్నాధిపతి) ముథషిల కలిగి వుండినా; అతను అతి కష్టం మీద యిల్లు చేరతాడు.

**వివరణ :** ప్రయాణీకుడిని లేక తప్పిపోయిన వ్యక్తిని లగ్నం సూచి స్తుంది. ఏడవ యిల్లు మార్గంని, నాల్గవ యిల్లు ప్రయాణీకుని (లేక తప్పి పోయిన వ్యక్తియొక్క) సౌఖ్యం సూచించును. లగ్నమునందుగానీ పదవ యింటి నందున్న గ్రహముతోగానీ లగ్నాధిపతికి ఇథషాల వున్నచో క్షేమంగా తిరిగి రావటం సూచింపబడుతుంది. లగ్నాధిపతి 4/7లలో వుండినా లేక ఏడవ యింటి అధిపతితో ఇథషాల కల్గియున్న అతికష్టంమీద తిరిగి రావటం సూచింపబడుతుంది.

కారకుడి యొక్క యిల్లు (అనగా అయిదవ యిల్లు కుమారుని, ఏడవ యిల్లు భార్య లేక భర్త మొదలుగా) ప్రయాణము చేయువాడు లేక యిల్లు వదిలి వెళ్ళిపోయిన వ్యక్తిగానూ, అక్కడి నుండి ఏడవ యిల్లు మార్గంగానూ, నాల్గవయిల్లు ఆ వ్యక్తి సౌఖ్యంగానూ ప్రత్యామ్నాయంగా వుంచటానికి మేం యిష్టపడుతున్నాము.

"తాజకాసార ప్రకారం ఏడవ యింటి అధిపతి లగ్నంలో వుంటే పోయిన వ్యక్తి అతని యిష్ట ప్రకారమే తిరిగి వచ్చును."

**స్థానాచ్చలితః ప్రశ్నే లగ్నపతౌ సహజనవమగృహ సంస్థే ।**
**లగ్నస్థేన ముధశిలే పంధానం వహిత పథికోఽయమ్ ॥** 2

శ్లోకం 2 : లగ్నాధిపతి మూడవ యింటినందుగానీ లేక తొమ్మిదవ ఇంటినందుగానీ వుండగానీ వుండగా లగ్నమునందుగల గ్రహముతో ముధ షిల కలిగివుంటే ప్రయాణీకుడు అపుడే తన మార్గంలో తిరుగు ముఖంపట్టి వుండును. (తిరిగి వచ్చుచుండును.)

**వివరణ :** "తప్పిపోయిన వ్యక్తిగానీ, లేక ప్రయాణీకుడు గానీ అతను వెళ్ళిపోయిన చోటునందే వున్నాడా ?" అనే ప్రశ్నకు సమాధానం.

లగ్నాధిపతి 3/9 లలో వుండి లగ్నమందలి గ్రహముతో ముధషిల కలిగి వుంటే అతను తిరుగు ప్రయాణంలో వున్నట్లు చెప్పవచ్చును. మా వుద్దేశ్యంలో అయిదవ ఇంటి స్థితి కూడా అనుకూల ఫలితమే యిస్తుంది.

**రంధ్రేఽథ ధనే తస్మిన్నాకాశ స్థేన ముధశిలేఽ ప్యేయమ్ ।**
**కేంద్రస్థితే త్థశాలే లగ్నేక్షణ వర్జ్యమేతి న కదాపి ॥** 3

శ్లోకం 3 : లగ్నాధిపతి రెండవ యింటిలోగానీ లేక ఎనిమిదవ యింటిలో గానీ నుండగా పదవయింటి నందుగల గ్రహముతో ఇధషాల కలిగి వుంటే ప్రయాణీకుడు తిరుగు ప్రయాణములో నుండును. లగ్నాధిపతి కేంద్రము నందుగల గ్రహముతో ముధషిల కల్గియుండగా లగ్నము ఏ గ్రహముచే కూడా వీక్షింపబడకుండా వుంటే ప్రయాణికుడు ఇంక ఎప్పటికీ తిరిగిరాడు.

**వివరణ :** తప్పిపోయిన వ్యక్తి తిరిగి ఎప్పటికీ రాకపోవటం జోస్యం చెప్పాలంటే లగ్నాధిపతి 2–8 యిండ్లలో ఎక్కడైనా వుండి 6–7 ఇండ్లలో ఎక్కడైనా వున్న గ్రహముతో ముధషిల కల్గివుండగా లగ్నమునకు ఎవరి దృష్టి కలుగకుండా వుండాలి.

పదవయింటినందుగల గ్రహములో ముధషిల కల్గి వుండటం అను కూలం అగును. కానీ 4–7 యిండ్లలోని గ్రహముతో ముధషిల కలిగి వుండటం అనుకూలం అవదు.

**లగ్నాధిపతౌ వక్రే లగ్నం పశ్యత్ర ముత్ర చంద్రే వా ।**

**వక్రగ ముధశిలే సతి సమేతి పథికః సుఖం శీఘ్రమ్ ॥** 4

శ్లోకం 4 :లగ్నాధిపతి వక్రించి యుండగా లగ్నమునందు చంద్రుడు వుండి వక్రించిన (మరియక) గ్రహముతో ముధషిల కలిగివుంటే ఆ వ్యక్తి త్వరలో క్షేమంగా యింటికి తిరిగివచ్చును.

**అంత్యస్థిత లగ్నపతౌ శశినా కృత ముధశిలే దృతము పైతి ।**
**లగ్నాద్వాఽపి చతుర్థాచ్ఛుభాద్ ద్వితీయ తృతీయగా వ్యాఽపి॥** 5

శ్లోకం 5 : చంద్రుడు లగ్నాధిపతితో ముధషిల కల్గియుండగా లగ్నాధి పతి పన్నెండవ యింటి నందున్నచో ప్రయాణికుడు త్వరలో తిరిగివచ్చును. శుభులు లగ్నము నుండి

రెండు లేక మూడుయిండ్లనందు వుండినా లేక నాల్గవ యింటినందు గానీ లేక శుభులకు చెందు రాశుల యందుగానీ వుంటే ప్రయాణికుడు త్వరలో తిరిగి వచ్చును.

**వివరణ :** తప్పిపోయిన లేక పారిపోయిన వ్యక్తి త్వరగా తిరిగి వచ్చు టను ఈ క్రింది సమ్మేళనములు సూచించును.

1. లగ్నాధిపతి వక్రించి వుండగా, చంద్రుడు లగ్నము నందుండి వక్రించిన యింకొక గ్రహముతో ఇథశాల కలిగియుండుట.

2. లగ్నాధిపతి పన్నెండవయింటి నందుండగా చంద్రునితో ముథషిల కలిగివుండుట.

3. లగ్నం నుండి రెండు లేక మూడు ఇండ్లలో శుభులు వుండుట, లేక నాలుగు నుండి శుభులు వుండుట; లేక ప్రశ్న చక్రము నందలి ఇతర శుభుల నుండి వుండుట జరుగువలెను.

మూడవ సమ్మేళనమును పోయిన సొమ్మును దొరుకుటకు కూడా వర్తింప చేయవచ్చును.

ఈ క్రిందివిషయములు "ప్రశ్నచింతామణి" గ్రంధ రచయిత చేత ఉదహరింపబడినవి.

## తప్పిపోయిన వ్యక్తి జీవించియున్నాడా ? మరణించెనా ?

**గ్రహః షష్ఠేఽథ జామిత్రే వాప పతిః కంటకే స్థితః।**
**పథికాగమనం బ్రూతేసితే జ్ఞేవా త్రికోణ గే ॥ 6**

శ్లోకం 6 : గురుడు కేంద్రము నందు, బుధ, శుక్రులు కోణముల యందు వుండగా ఆరు లేక ఏడు యిండ్లలో ఏదైనా గ్రహము వుంటే తప్పి పోయిన వ్యక్తి తిరిగి వచ్చును.

**పృష్ఠోదయే పాపదృష్టే శుభదృగ్వర్జితే బుధః।**
**లగ్నాత్ షష్ఠే యదా పాపా యాతుశ్చ నిధనం వదేత్ ॥ 7**

శ్లోకం 7 : పృష్టోదయరాశి లగ్నమగుచుండగా పాపులచే చూడ బడుచూ, శుభులదృష్టి లేకుండా వుండి, ఆరవ యింటినందు బుధుడువుండి పాపుల సంబంధము కలిగివుండే నేని ప్రయాణీకుడు మరణించి యుండును.

**యదాక్రూరః తృతీయస్థా దేశాద్దేశాంతరం గతః।**
**చౌరేణైవ హృతస్వశ్చ పథికః కేంద్రగా యది ॥ 8**

శ్లోకం 8 : మూడవ యింటినందు పాపుల వున్నచో అట్టివ్యక్తి ఒక స్థలము నుండి వేరొక స్థలమునకు వెళ్ళిపోవును. కేంద్రములలో పాపులు వుంటే అతని ధనము అపహరింప బడును.

**పాపైః షష్ఠత్రి లాభస్తైః కంటకస్థైః శుభగ్రహైః।**
**ప్రవాసీ సుఖమాయాతి దూరస్థోఽపి సునిశ్చితమ్ ॥ 9**

శ్లోకం 9 : మూడు, ఆరు, పదకొండు యిండ్లలో పాపులు వుండి కేంద్రములలో శుభులు వుంటే తప్పిపోయిన వ్యక్తి, ఎంత దూరంలో వుండినా, క్షేమంగా తిరిగి వచ్చును.

**చతుర స్త్రీ త్రికోణే వా పాప గేహ స్థితః శనిః।**
**పాప దృష్టశ్చ నియతం బంధనం యాతురాదిశేత్॥ 10**

శ్లోకం 10 : కేంద్రకోణములలో ఏదైనా అగు ఒక పాపరాశి యందు శని వుండి పాపులచే చూడబడితే ప్రయాణీకుడు చెరసాల పాలగును.

**శుభయుక్తే స్థిరే లగ్నే స్థిరో బంధశ్చరేఽన్యథా ।**
**ద్వితనౌ సౌమ్య సంయుక్తే, బంధమోక్షౌక్రమేణతు ॥ 11**

శ్లోకం 11 : లగ్నమునందు శుభులు వుండగా అది స్థిరరాశి. చరరాశి లేక ద్విస్వభావరాశి అయితే ఫలితము క్రమంగా ప్రయాణీకుడు శాశ్వత బంధిఖానా పాలగుట, కొంతకాలము బందీఅగుట, బందీ అయి విడుదల చేయబడుట జరుగును.

**పాపాస్త్రి కోణ జామిత్రే విలగ్నే పృష్టకోదయే ।**
**శతృభిర్వీక్ష్య మాణాశ్చ యాతుః కష్టం వదేత్సుధీః॥ 12**

శ్లోకం 12 : ఏడవ యింటినందుగానీ లేక కోణములలో పాపులు వుండగా లగ్నము పృష్ఠోదయ రాశి అవుతూ పాపులచే చూడబడితే ప్రయా ణీకుడు అనేక విధములైన చిక్కులు, కష్టములకు గురిచేయబడును.

**మార్గస్థాన గతైః సౌమ్యైర్మార్గం తస్య శుభం భవేత్ ।**
**క్రూరైః దుఃఖం విలగ్నస్థైః పాపైః క్లేశ మవాప్నుయాత్ ॥ 13**

శ్లోకం 13 : ఏడవ యింటినందుగల శుభులు ప్రయాణీకుని భద్రత సూచించును. లగ్నమునందుగల పాపులు అతని చిక్కులు సూచించును.

**చరలగ్నే చరాంశే వా చతుర్థే చంద్రమాః స్థితః॥**
**ప్రవాసీ సుఖమాయాతి కృత కార్యశ్చవేశ్మని ॥ 14**

శ్లోకం 14 : లగ్నముగానీ లేక నవాంశ లగ్నముగానీ చరరాశి అగు చుండగా చంద్రుడు నాల్గవ యింటినందుండినచో అట్టివ్యక్తి తన పని ముగించుకొని క్షేమముగా యింటికి తిరిగి వచ్చును.

**కంటకైః సౌమ్య సంయుకైః పాపగ్రహవివర్జితః॥**
**ప్రవాసీ సుఖమాయాతి నిధనస్థే సుధాకరే ॥ 15**

శ్లోకం 15 : శుభులు కేంద్రము నందుండి పాప సంబంధము లేకుండా వుండగా లేక చంద్రుడు ఎనిమిదవ యింటి నందుండినా ప్రయాణీకుడు క్షేమంగా యింటికి తిరిగి వచ్చును.

**గమాగమౌ తుల_స్యాతాం యోగే దుర్ ధురాకృతే ।**
**శుభైః శుభకృతో రోఘః పాప స్తైస్కరతో భయమ్॥ 16**

శ్లోకం 16 : దుర్ధరా యోగము కల్గినచో ప్రయాణీకుడు ఎక్కడ వున్నవాడు అక్కడే వుండును. శుభులు దుర్ధరా యోగము కల్గించినచో అది ప్రయాణీకునకు మంచి (శుభము) సూచించును. అట్టి యోగమును పాపులు కలుగజేసినచో అతడు శతృవుల వలన చోరుల వలన బాధింప బడును.

**వివరణ :** ఆరు నుండి పదహారు వరకుగల శ్లోకములు స్పష్టముగ నుండుటచే ఏ విధమైన వివరణ అవసరములేదు. పదహారవ శ్లోకము నందు చెప్పబడిన దుర్ధరా యోగము చంద్రునకు యిరువైపులా గ్రహము లున్నచో కల్గును. చంద్రునకు యిరువైపులా శుభులచే దుర్ధరా యోగము కల్గినచో శుభ ఫలితములు, చంద్రునకు యిరువైపులా పాపులచే దుర్ధరా యోగము కల్గినచో అశుభఫలితములు కలుగును.

**గమాగమౌ హిన స్యాతాం స్థిరరాశౌ విలగ్నేగే ।**
**నరోగోపశమో నాశో ద్రవ్యాణాంచ పరాభవః॥ 17**

శ్లోకం 17 : లగ్నము స్థిరరాశి అయితే ప్రయాణీకుడు ఎక్కడ వున్నవాడు అక్కడే వుండి పోవును. వ్యాధి నయము అవదు. పోయిన సొమ్ము దొరకదు. అపజయమే ఫలితముగా కల్గును.

**వివరణ :** శ్లోకము నందలి మొదటి పాదము ప్రశ్నవేయబడిన వారిని ఉద్దేశించి చెప్పబడినది అనగా ప్రయాణీకుడు ఉండెడి తావును తెల్పును. వ్యాధికిగానీ, దొంగతనమునకు గానీ జయమునకుగానీ ప్రశ్న సంబంధించి నదైె ఇదే సమ్మేళనము వుంటే ఫలితము అనుకూలమైనది అవదు.

**విపరీతం చరే వాచ్యం ఫలం మిశ్రం ద్విమూర్తిషు ।**
**ప్రథమే స్థిరవత్ ఖండే పరార్ధే చరరాశి వత్ ॥** **18**

శ్లోకం 18 : లగ్నము చరరాశి అయితే వ్యతిరిక్తఫలము కలుగును. లగ్నము ద్విస్వభావ రాశి అయితే మొదటి సగభాగము స్థిరరాశికి చెందు ఫలితములు, రెండవసగభాగం చరరాశికి చెందు ఫలితములను సూచిం చును.

**వివరణ :** లగ్నము చరరాశి యందుండినచో తప్పిపోయిన వ్యక్తితిరిగి వచ్చును. పోయిన సొమ్ము (వస్తువు) దొరుకును. అనారోగ్యము నయ మగును. పృచ్ఛకునికి విజయము కలుగును. లగ్నము ద్విస్వభావ రాశిలో మొదటి సగభాగమునందు ఉదయించుట జరిగినచో స్థిరరాశి లగ్నమైనచో కలుగు ఫలితములు కలుగును. లగ్నము ద్విస్వభావరాశిలో రెండవ సగ భాగము నందు ఉదయించుట జరిగినచో ఫలితములు లగ్నము చరరాశిలో నుండగా కలుగు ఫలితములో అగును.

**ప్రవాసీ శీఘ్ర మాయాతి గురుశుక్రౌ త్రివిత్తగౌ ।**
**చతుర్థ స్థాన గావేతౌ శీఘ్ర మాయాతి కార్యకృత్ ॥** **19**

శ్లోకం 19 : మూడవ యింటినందుగానీ లేక రెండవ యింటినందు గానీ గురు శుక్రులు వున్నచో ప్రయాణీకుడు త్వరగా వచ్చును. అట్టి గురు శుక్రులు నాల్గవ యింటి నందున్నచో అతను తన పని ముగించుకుని వెంటనే తిరిగి యింటికి చేరును.

**ఇందుః సప్తమగో లగ్నాత్ పథికం వక్తిమార్గగమ్ ।**
**మార్గాధి పశ్చరాశ్య ర్ధాత్పర భాగే వ్యవస్థితః॥** **20**

శ్లోకం 20 : చంద్రుడు ఏడవయింటి నందుండినా లేక ఏడవ ఇంటి అధిపతి రాశినందలి రెండవ హోర నందుండినా ప్రయాణీకుడు తిరిగి వచ్చుచుండును.

**వివరణ :** రెండు, మూడు, నాలుగు యిండ్లలో గురుశుక్రులు వుండటం తప్పిపోయిన వ్యక్తి తొందరగా తిరిగి వచ్చుటకు గల అనుకూలతను సూచిం చును. చంద్రుడు ఏడవ యింటిలో వున్న లేక ఏడవ యింటి అధిపతిరాశి నందలి రెండవ హోర నందుండినా ప్రయాణీకుడు తిరిగి వచ్చుచుండును. హోర అనగా రాశినందలి 15 నుండి 30 భాగల ప్రాంతము అగును.

**శుక్రార్క జీవ సౌమ్యానా మేకోఽపి స్యాద్వరాయగః।**
**తదాఽఽశు గమనం బ్రూయాత్రృష్టుర్నగమనం వ్యయే॥** **21**

శ్లోకం 21 : శుక్రుడు, రవి, గురుడు లేక బుధుడు నాల్గవ యింటి నందుగానీ లేక పదకొండవ యింటినందుగానీ వుంటే తప్పిపోయిన వ్యక్తి తిరిగి వచ్చుట తొందరలో జరుగునని ఆశించవలెను. ఈ గ్రహములలో ఏదైనా పన్నెండవ యింటిలోగానీ వుంటే వ్యక్తి తిరిగివచ్చుట జరుగదు.

**వివరణ :** తిరిగి రావాలంటే రవి, బుధ, గురు, శుక్రులలో ఎవరైనా ఒకరు నాల్గవ యింటిలో గానీ లేక పదకొండవ యింటిలోగానీ వుండాలి. పన్నెండవ యింటిలో అయితే తిరిగి రావటం జరుగదు.

**లగ్నాద్యా వతిథే స్థానే బలీఖేటో వ్యవస్థితః।**
**బ్రూయాత్తా వత్తిథే మాసే పథికస్య వివర్తనమ్ ॥ 22**

శ్లోకం 22 : లగ్నము నుండి బలమైన గ్రహము మధ్యగల రాశుల సంఖ్య గల మాసములలో పారిపోయిన వ్యక్తి విదేశముల నుండి తిరిగి వచ్చును.

**వివరణ :** ఉదాహరణకు ప్రయాణీకుడు తిరిగి వచ్చుటకు సంబంధించుప్రశ్న చక్రములో లగ్నము ధనుస్సు అవుతూ, బలమైన గ్రహము చంద్రుడు అగుచూ చంద్రుడు కర్కాటకరాశి యందున్నాడని అనుకుం దాము. లగ్నము నుండి కర్కాటకమునకు మధ్యగల రాశులసంఖ్య ఏడుకాబట్టి పారిపోయిన వ్యక్తి ఏడు మాసముల కాలములో తిరిగి వచ్చును.

**ఏవం కాలం చరాంశస్థే ద్విగుణంచ స్థిరాంశకే ।**
**ద్విస్వభావాంశగే ఖేటే త్రిగుణం చింతయే త్సుధీః॥ 23**

శ్లోకం 23 : పైన చెప్పిన తిరిగి వచ్చుటకు గల సమయం చరరాశు లకు వర్తిల్లును. బలమైన గ్రహము స్థిరరాశిలో గానీ లేక ద్విస్వభావ రాశిలో గానీ వుంటే ఆ సంఖ్యను రెండు రెట్లు లేక మూడు రెట్లు చెయ్యాలి.

**వివరణ :** ఉదాహరణకు లగ్నమునకు, బలమైన గ్రహమునకు మధ్య గల రాశుల సంఖ్య ఆరు అవుతూ బలమైన గ్రహం స్థిరరాశిలో వుంటే అప్పుడు తిరిగి రావటం 12 మాసాలలో జరుగుతుంది. బలమైన గ్రహం ద్విస్వభావ రాశిలో వుంటే తిరిగి వచ్చే సమయం 18 నెలలు పడుతుంది.

**యాతుర్విలగ్నా జ్జామిత్ర భవనాధి పతిర్యదా ।**
**కరోతి వక్రమా వృత్తేః కాలం తుబ్రువతే పరే ॥ 24**

శ్లోకం 24 : ఏడవ ఇంటి అధిపతి వక్రించబోవుటకు పట్టుకాలము తిరిగి వచ్చు సమయము కూడా అవవచ్చును.

**వివరణ :** ఉదాహరణకు ఏడవ యింటి అధిపతి కుజుడు అవుతూ అట్టి కుజుడు ప్రశ్నవేసిన 30 రోజుల తర్వాత వక్రించటం జరిగితే తప్పి పోయిన వ్యక్తి కూడా 30 రోజుల తర్వాతే తిరిగి వచ్చును అయితే ఈ సందర్భంలో ఏడవ యింటి అధిపతి చరరాశిలో వుండాలి. ఏడవ యింటి అధిపతి స్థిరరాశిలో వుంటే రెట్టింపు సమయంగానూ, ద్విస్వభావరాశిలో వుంటే మూడు రెట్ల సమయంగానూ భావించాలి.

**చతుర్థే దశమే వాఽపి యది సౌమ్య గ్రహో వేభేత్ ।**
**తదా న గమనం క్రూరై స్తత్ర స్థైర్గమనం భవేత్ ॥ 25**

శ్లోకం 25 : నాల్గవ యింటినందు, పదవ యింటి నందు శుభులు వున్నట్లయితే ప్రయాణీకుడు తిరిగి రావటం జరగదు. పైన చెప్పిన స్థలాలలో పాపులు వున్నట్లయితే ఆ వ్యక్తి తిరిగి రావటం జరుగుతుంది.

**లగ్నాద్వా లగ్ననాథాద్వా యత్సం ఖ్యాః క్రూరఖేచరాః।**
**నవమే ద్వాదశే వాఽపి తత్సం ఖ్యాః స్యురుప ద్రువాః॥ 26**

శ్లోకం 26 : లగ్నమునుండిగానీ, లగ్నాధిపతి నుండిగానీ తొమ్మిదవ యింటినందు గానీ లేక పన్నెండవ యింటినందుగానీ ఎందరు పాపులు వుంటే అన్ని చిక్కులను ఆ వ్యక్తి ఎదుర్కొనటం జరుగును.

**లగ్నాద్వా లగ్ననాథాద్వా యావంతః సౌమ్య ఖేచరాః।**
**మార్గే తత్రోదయా వాచ్యాః స్థానే స్థానే విచక్షణైః॥ 27**

శ్లోకం 27 : లగ్నము నుండిగానీ, లగ్నాధిపతినుండి గానీ తొమ్మిదవ యింటి నందుగానీ లేక పన్నెండవ యింటినందుగానీ ఎన్ని శుభగ్రహములు వుండునో ప్రయాణీకునకు అన్ని లాభములు చేకూరును.

**వివరణ :** జ్యోతిష్కునికి అతని "ఊహాశక్తి సహాయపడకపోతే ఈ సమ్మేళనము వర్తింప జేయడానికి వీలుకాని విధంగా వివరింపబడినది. ఉదాహరణకు లగ్నాధిపతినుండి తొమ్మిదవ యింటిలో మూడు పాపగ్రహాలు లేక మూడు శుభగ్రహాలు వున్నాయనుకుందాం. అప్పుడు ప్రయాణీకుడు మూడు యిబ్బందుల్నిగానీ లేక మూడు లాభాల్నిగానీ మార్గంలో పొందటం జరగాలి. అయితే ఏవిధమైన నష్టాలు కలుగుతాయి లేక ఏవిధమైన లాభాలు కలుగుతాయి అనే వాటిని నేటి కాలమాన పరిస్థితులో వూహించటం జ్యోతిష్కుడు తనంతట తాను నిర్ణయించు కోవలసిన విషయాలు అవుతాయి.

**క్రూరయుక్త క్షితో మందః శుభదృగ్యోగ వర్జితః।**
**ధర్మస్థస్తనుతే వ్యాధిం ప్రోషిత స్యాష్టగో మృతిమ్ ॥ 28**

శ్లోకం 28 : పాపుల సంబంధం గల శని శుభుల వీక్షణము లేకుండా తొమ్మిదవ యింటి నందుగానీ లేక ఎనిమిదవ యింటినందుగానీ వుంటే ప్రయాణీకుడు వ్యాధిచే బాధపడటంగానీ లేక విదేశ స్థలము నందు మరణించటం గానీ జరుగును.

**వివరణ :** ఇక్కడ పాపుల సంబంధం అంటే పాపులతో కలసి వుండటం గానీ లేక చూడబడటం అనిగానీ అర్థం. శని రవితోగానీ లేక కుజునితో గానీ కలసి వుండి, గురు లేక శుక్రుల యుతిగానీ లేక వీక్షణము గానీ లేకుండా వుంటే అట్టి శని తగినంతగా పాప సంబంధం కల్గి వున్నట్లుగా పరిగణించాలి. అట్టి శని తొమ్మిదలో వుంటే ప్రయాణీకుడు అనారోగ్యముతో బాధపడటం జరగుతుంది. అట్టి శని ఎనిమిదిలో గానీ వుంటే ప్రయాణీకుడు అతను వెళ్ళిన స్థలము నందు మరణించును.

**జామిత్రస్య శుభోత్థే యాతా నాయాతి దుర్ధరయోగే ।**
**మిత్ర స్వామి నిషేధాత్పాపోత్థే శత్రురుక్ చౌచాత్ ॥ 29**

శ్లోకం 29 : ఏడవ యింటినందుగల చంద్రునికి గల్గిన దుర్ధరా యోగము శుభులతో లేక పాపులతో కల్గినచో ప్రయాణీకుడు తిరిగి వచ్చు టకు క్రమముగా స్నేహితుల వలన అడ్డగింపబడటమో లేక పాపుల వలన గానీ వ్యాధుల వలనగానీ దొంగల వలనగానీ అడ్డగింపబడటమో జరుగును.

**వివరణ :** చంద్రుడు ఏడునందుండగా ఆరు నందు, ఎనిమిది నందు శుభులు వుండినచో శుభ దుర్ధరా యోగము కల్గును. అటువంటి దానివలన ప్రయాణీకుడు స్నేహితుల బలవంతము వలన, లేక యితర కారణముల వలన తిరిగి వచ్చుటకు ఆటంకము కలుగవచ్చును. దానికి బదులుగా ఆరు, ఎనిమిది యిండ్ల యందు పాపులు వున్నచో పాప దుర్ధరా యోగము కల్గి ఆ వ్యక్తి శత్రువుల వలన గానీ దొంగల వలన గానీ లేక అనారోగ్యము వలన గానీ తిరిగి రాలేక పోవుట సూచించును.

**చంద్రార్క యోశ్ఛిద్రగ యోర్యమేన సందృష్టయోః స్యాత్పరశస్త్రభీతిః।**
**రంధ్రే సితే జ్ఞేచ సుఖస్థిరారే మందే భయం పాపయుగీక్షితేఽ ధ్వని॥30**

శ్లోకం 30 : ఆరవ యింటి నందు రవి చంద్రులు వుండగా శనిచే వీక్షింపబడినచో ప్రయాణీకునకు శతృవుల యొక్క ఆయుధముల వలన భయము కల్గును. పదకొండవ యింటినందు బుధుడు లేక శుక్రుడు వుంటే అతను సంతోషముగా వుండును. కుజుడు

లేక శని ఎనిమిది నందుండగా పాపులతో సంబంధము కల్గినచో దారిలో అతను చిక్కులు పాలగును.

**వివరణ :** పదినుండి ముప్పై వరకు గల శ్లోకములు ప్రశ్న చింతామణి గ్రంధము నుండి గ్రహింపబడినవి.

# ప్రయాణీకుడు జీవించియున్నాడా లేక మరణించెనా?

**లగ్నేశ్వరే శీతకరేఽథ షష్ఠేతుర్యేఽష్టమే వాఽప్యతి నీచగే వా ।**
**అస్తంగతే ఛిద్రపతీ త్థశాల యుక్తం శుభైర్దూగతో మృతైస్యాత్॥31**

శ్లోకం 31 : చంద్రుడు గానీ లేక లగ్నాధిపతిగానీ 6-4-8ల యందు నీచనందుగానీ, అస్తంగత్వముగానీ చెంది యుండి ఎనిమిదవ యింటి అధిపతితో ఇథషాల కల్గివుండగా శుభులు దూరముగా నున్నచో ప్రయాణీ కుడు మరణించినట్లుగా భావించవలసి వుంటుంది.

**వివరణ :** పైన తెల్పిన సమ్మేళనములలో 4-6-8లలో గల చంద్రుడు లేక లగ్నాధిపతులను శుభులు చూడటంగానీ లేక వారితో శుభులు కలిసి వుండటంగానీ జరుగరాదు. ఎనిమిదవ యింటి అధిపతితో ఇథషాల విదేశ ములకు వెళ్ళిన, లేక తప్పిపోయిన వ్యక్తియొక్క మరణమును సూచించును.

**భూమే రథః స్థేన చ వక్రగేణ యదీత్థ శాలం కురుతే శశాంకః।**
**సౌమ్యై రదృష్టే మరణం ప్రకుర్యాద్దూరస్థిత స్యాపి విదేశగస్య॥ 32**

శ్లోకం 32 : శుభుల సంబంధము లేకుండా 1-2-3ల యందున్నటు వంటి వక్రించియున్న గ్రహముతో చంద్రుడు యిథషాల కల్గి వున్నచో దూర ప్రాంతాలకు వెళ్ళిన వ్యక్తి చనిపోయినట్లుగా భావించవలెను.

**సౌమ్యైః షష్టాస్త్య రంధ్ర స్థైర్వి బలైశ్చ శుభేక్షితైః।**
**పాప యుక్తౌ శశాంకాంకౌ తదా దూర స్థితో మృతః॥ 33**

శ్లోకం 33 : శుభులు 6-8-12ల యందు బలము లేకుండా యుండి పాపులచే చూబడినచో, లేక సూర్య చంద్రులు పాపుల సంబంధము కల్గి వుంటే ఆ వ్యక్తి మరణించినట్లుగా భావించాలి.

**పృష్టోదయే పాపయుతే త్రికోణ కేంద్రాష్ట షష్టోపగతశ్చపాపైః।**
**సౌమ్యే రదృష్టైః వా పరదేశ సంస్థితః సుఖీచ జీవేత్పధి సౌఖ్యమేతి॥34**

శ్లోకం 34 : లగ్నము పృష్టోదయరాశి అగుచూ అందు పాపులు వుండగా కేంద్ర, త్రికోణ ఎనిమిది లేక ఆరుల యందు శుభుల వీక్షనము లేని పాపులు వున్నచో ప్రయాణీకుడు మరణించును. తొమ్మిదవ యింటిలో రవి వుంటే అతను అనారోగ్యము వలన బాధపడుతూ వుంటాడు.

**తుర్యోపరిస్థేన ఖగేన చంద్రమా యదీత్థశాలం కురుతే శుభేక్షితః।**
**సౌమ్యైర్యుతో వా పరదేశ సంస్థితః సుఖీచ జీవేత్పది సౌఖ్యమేతి॥35**

శ్లోకం 35 : నాల్గవ యింటి తర్వాత వున్న గ్రహముతో చంద్రుడు ఇథషాలను కల్గియుండి శుభులతో కలసిగానీ లేక శుభులచే చూడబడిగాని యున్నచో విదేశములకు వెళ్ళిన ప్రయాణీకుడు సుఖముగా నుండును. మరియు క్షేమముగా తిరిగి వచ్చును.

**వివరణ :** వ్యాఖ్యాత ఉద్దేశ్యము ప్రకారం చంద్రుడు ఇథషాల పొందు గ్రహము 5-6-7-8-9-10 ల యందు పాపుల సంబంధము లేకుండా ఉండాలి. దూర ప్రాంతంలో

వున్న ప్రయాణీకుని క్షేమ సమాచారంతోపాటు తదనంతరం అతను క్షేమంగా తిరిగి రావటం ఇది ఈ సమ్మేళనం రూఢి చేస్తుంది.

**మార్గాన్ని వర్తతే శత్రుః పాపైః శత్రు గృహాశ్రితైః।**
**చతుర్థగైరపి ప్రాప్తతః శత్రుర్భగ్నో నివర్తతే ॥ 36**

శ్లోకం 36 : పాపులు శత్రుక్షేత్రాల్లో వుంటే శత్రువు మార్గ మధ్యంలోనే వెనుతిరుగును. అవి నాలుగు యందున్నచో శత్రువు యొక్క తిరోగమనంతో పాటు అపజయం కలుగుతుంది.

**ఝుపాలి కుంభ కర్కటా రసాతలే యదాస్థితాః।**
**రిపోః పరాజయస్తదా చతుష్పాదైః పలాయనమ్ ॥ 37**

శ్లోకం 37 : నాల్గవ యిల్లు కర్కాటక, వృశ్చిక, కుంభ, మీన రాశులలో ఏదైనా ఒక్కరాశి అయితే శత్రువు పరాజయము పొందును. ఇది చతుష్పాద రాశి నందున్నచో శత్రువు వెనుతిరిగి వెళ్ళును.

**మేష ధను సింహ వృషా యద్యుయస్థా భవంతి హబుకేవా ।**
**శత్రు నివర్తతేஉ త్రగ్రహ సహితావా వియుక్తావా॥ 38**

శ్లోకం 38 : లగ్నముగానీ, నాల్గవ యిల్లుగానీ మేష, ధను, వృషభ, సింహరాశులలో ఏదైనా రాశి అయితే, ఆ యిండ్లలో గ్రహాలు వున్న లేక పోయినా శత్రువు వెనుతిరిగి పోవును.

**నాగచ్ఛతి పరచక్రం యద్యార్క చంద్రౌ చతుర్థ భవనస్థౌ ।**
**గురు బుధ శుక్రా హిబుకే యదాతదా శీఘ్రమాయతి॥ 39**

శ్లోకం 39 : నాల్గవ యింటిలో రవి చంద్రులు వున్నచో శత్రువు తిరిగి చేరుకోడు. బుధ, గురు, శుక్రుల నాల్గవయింటి స్థితి శత్రువుల వలన త్వరలో కలుగు దాడిని సూచించును.

**స్థిరోదయే జీవశె నైశ్చరే స్థితే గమా గమౌనైన వదైత్తు పృచ్ఛతః।**
**త్రిపంచ షష్ఠా రిపుసంగ మాయ పాపా చతుర్థావినివర్తనాయ॥40**

శ్లోకం 40 : లగ్నమునందు శనిగాని గురుడుగాని వుండగా లగ్నము స్థిరరాశి అయినచో పృచ్ఛకునికి ఏవిధమైన ఫలితము చెప్పరాదు. 3-5-6 నందు పాపులు వున్నచో శత్రువు వలన కలుగబోవు పోరాటము సూచింప బడును. నాల్గవ యింటి నందు పాపులు వున్నతో శత్రువు పరాజితుడగును.

**దశమోదయ సప్తమగాః సౌమ్యానగరాధిపస్యవిజయకరాః।**
**అరార్కోజ్ఞగురు సితాః ప్రభంగదౌ విజయదా నవమే ॥ 41**

శ్లోకం 41 : శుభులు 1-7-10లలో వున్నచో ప్రభువు యము పొందును. తొమ్మిదినందు కుజశనులు వుంటే ప్రభువునకు (పృచ్ఛకునకు) అపజయము కల్గును. బుధ, గురు, శుక్రులు తొమ్మిది నందున్నచో జయము సూచించును.

**ఉదయ రాచ్చంద్రర్షే భవతి చ యావద్ది నైశ్చతావద్భిః।**
**ఆగమనం స్యాచ్ఛత్రోర్యది నహి మధ్యేగ్రహఃకశ్చిత్ ॥ 42**

శ్లోకం 42 : లగ్నమునకు చంద్రునకు మధ్య ఏ గ్రహము లేకున్నచో లగ్నమునకు చంద్రునకు మధ్యగల రాశుల సంఖ్య శతృవు యొక్క దాడి ఎన్నిరోజులలో జరుగునో సూచించును.

**వివరణ :** ప్రశ్న జ్యోతిష శాస్త్రమునకు చెందిన ఒక అపూర్వ గ్రంధ మైన పితృయాశు విరచితమగు "షట్పంచశిఖ" అను గ్రంథము నుండి పైన తెల్పిన 36 నుండి 42 వరకు గల శ్లోకములు నీలకంఠునికి పునరుద్ఘా టింపబడినవి. యుద్ధమునందు జయము, శత్రువు యొక్క అపజయము లేక శత్రువు వెనుదిరుగుట మొదలగున్నవి జోస్యము చెప్పటానికి అవి (ఆశ్లోకములు) ఉద్దేశించ బడ్డాయి. 36వ శ్లోకం ప్రకారం నాలుగునందు పాపులు వుంటే శత్రువు పరాజితుడై యుద్ధభూమి నుండి పారిపోవటం జరుగుతుంది. షట్పంచి శిఖయొక్క కొన్ని ప్రచురణలలో మొదటి పాదం (36వ శ్లోకం) ఈ విధంగా వుంది "సంత శతృగతైః పాపైః శతృర్మార్గానివర్తతే" అయిదు, ఆరుల యందు పాపులు వున్నచో శత్రువు ఎదుర్కొను సమయంలోనే వెనుదిరిగి పోవును అని అర్థం. అంతే కానీ ప్రశ్న తంత్రయందు చెప్పబడినట్లుగా కాదు. ఏది ఏమైనా నీలకంఠుని వ్యాఖ్యానంకి ప్రాముఖ్యత నివ్వాలి. 37వ శ్లోకం నాల్గవ యిల్లుగానీ, మీన, వృశ్చిక, కుంభ, కర్కాటకరాశులలో ఏదైనారాశి అయితే శతృవు జయింప బడతాడు. నాల్గవ యిల్లు చతుష్పాదరాశి అయితే శతృవు అణచివేయబడ తాడు. మేషం, వృషభం, సింహం, ధనుస్సు రాశులను చతుష్పాదరాశులు అంటారు. చతుష్పాదైహి పలాయనమ్ అనే పదాలను కొంతమంది రచయి తలు "నాలుగు పాద జంతువుల వలన పరాజయము" అని అనువదించారు. నీలకంఠుని వ్యాఖ్యేత "శత్రోః పలాయనమ్ భవేత్" అని స్పష్టంగా చెప్పటం జరిగింది. అంటే నాల్గవ యిల్లు చతుష్పాదరాశి అయితే శత్రువు వెనుతిరుగును. చతుర్ స్థానే చతుష్పాద రాశి గతైహిః"

గ్రహాలు లేకపోయినా ప్రశ్న చక్రంలో లగ్నంకానీ నాల్గవ యిల్లు కానీ మేష, సింహ, వృషభ, ధనుస్సు రాశులలో ఒకటి అయితే శతృవును అజపయం ఎదుర్కొంటుంది. స్పష్టంగా 38వ శ్లోకం దీని యందలి "రెండవ పాదం"ని తిరిగి చెప్పినట్లే అయింది. అయితే ఒక్క పదం "లగ్నం" అని కలుపబడింది.

నాలుగునందు శుభులు సిఫారసు చేయబడటంలేదు. ఎందుకంటే అది శత్రువుయొక్క దాడిని సూచిస్తుందిగనుక. దీనికి వ్యతిరిక్తముగా నాలుగు నందుగల రవిచంద్రులు దాడియొక్క మోసమునకు గురి అయిన వాని అనుకూలత సూచిస్తుంది. (39వ శ్లోకం)

గురువుగానీ శనిగానీ లగ్నము నందుండగా అది స్థిరరాశి అయితే మంచిగానీ, చెడుగానీ ఎటువంటిదైనా సరే జోస్యము చెప్పరాదని 40వ శ్లోకం హెచ్చరిస్తున్నది. కానీ పాపులు 3-5-6లలో వుంటే శత్రువుతో విరోధము సూచింపబడును. శ్లోకము నందలి మొదటి పాదము గురు, శనిల యొక్క స్థితిని వివరించినది. "వీక్షిత"(దృష్టి) అనే పదం షట్పంచశిఖల యొక్క వేరొక భాష్యము నందు ఉపయోగించబడినది.

41వ శ్లోకము స్పష్టముగా నుండుటచే వివరణ అవసరములేదు.

భయపెట్టిబడిన దాడి ఎప్పుడు జరుగుతుందో అనే సమయనిర్ధారణ అంశం విషయంలో 42వ శ్లోకంలో చెప్పిన మూల సిద్ధాంతం కనీసం ఈ రోజుల్లో అంతగా పని చెయ్యదని మనకి అనిపిస్తుంది. ప్రశ్నసమయానికి లగ్నం మేషం అవుతూ చంద్రుడు వృశ్చికంలో వున్నాడను కుంటే అప్పుడు లగ్నానికి చంద్రునికి మధ్యగల రాశుల సంఖ్య 8 అవుతుంది. కాబట్టి దాడి 8 రోజుల్లో జరుగుతంది అన్నమాట. లగ్నానికి చంద్రునికి మధ్యలో ఏదైనా గ్రహం వుంటే ఈ సూత్రం వర్తిల్లదు.

చిన్న చిన్న ప్రభువుల మధ్య పరస్పర దాడులు జరిగే కాలంలో ఈ సమ్మేళనలలో చాలాభాగం ఏర్పరచబడినవి. కానీ తగినంత పరిశోధన అనంతరం మాత్రమే ప్రస్తుత కాలానికి తగిన విధంగా వాటిని మనం పొందు పరచగలము.

**దైతేజ్య వాచస్పతి సోమపుత్రై రేకర్ష గైర్లాగ్న గతైర్బలాడ్యై ః।**
**ద్వాభ్యామధేజ్యే భృగజేऽ ధ లగ్నే హణ్యాద్రణేయాయి నృపం పురేశః॥43**

శ్లోకం 43 : బుధ, గురు, శుక్రులుకానీ కనీసం వీరిలో ఇద్దరైనా బలంగావున్నా, లేక గురుడుకానీ శుక్రుడు కానీ లగ్నంలో వుండినా యుద్ధ రంగంలో శత్రురాజు చంపబడతాడు.

**వివరణ :** ఈ శ్లోకం ఇప్పుడు చెప్పబోయే ఆరు శ్లోకాలు "ప్రశ్నప్రదీప" గ్రంథం లోనివి. వ్యాఖ్యాత ఉద్దేశ్యంలో బుధ, గురు, శుక్రులు ముగ్గురుకానీ కనీసం అందులో ఇద్దరు కాని ఒకరాశిలో వుండాలి. లేదా గురుశుక్రులలో ఒకగ్రహమైనా లగ్నంలో వుండాలి.

**సూర్యందు భౌమార్కజ సైంహికేయైః సర్వైశ్చతుర్భిస్త్రిభిరేవలగ్నగైః।**
**హన్యాత్తదా స్థాయిన మాశు యాయీద్యాన స్థితైర్యాయినృపపురేశః॥44**

శ్లోకం 44 : రవి, చంద్ర, కుజ, శని రాహువులుగానీ, వారిలో నలుగురు కానీ లేక కనీసం ముగ్గురైన లగ్నంలో వున్నట్లయితే ప్రశ్నవేసిన (పృచ్ఛక) రాజు త్వరలోనే మరణము పొందును. ఈ గ్రహములు ఏడవ యింటిలో వున్నట్లయితే శత్రురాజు వెంటనే మరణము పొందును.

**వివరణ :** అంటే తప్పనిసరిగా లగ్నం ప్రశ్నవేసే వానిని గానీ వాని యొక్క ప్రతినిధిని గానీ సూచించగా ఏడవ యిల్లు శత్రువును సూచించును.

**శుక్రేజ్యశీతాంశు బుధోమరేజ్యైః సర్వైస్రిభిద్యూసమతేర్బలాఢ్యైః।**
**హన్యాద్రణేస్థాయిన మాశు యాయీ సుఖాస్పద స్థైశ్చశుభైఃసుసంధిః45**

శ్లోకం 45 : చంద్ర, బుధ, గురు శుక్రులు లేక కనీసం వీరిలో ముగ్గురు బలంగావుండి ఏడవ యింటిలో వుంటే, శత్రురాజు త్వరలోనే ప్రశ్నవేసిన రాజును జయించును. శుభులు నాలుగులోగానీ పదిలోగానీ వుంటే ఇరుపక్షాలూ సంధి చేసుకుంటాయి.

**కుజేత్థశాలే హిమగౌ విలగ్నే బంధోऽధ మృత్యుర్యుధి నాగరస్య।**
**భోమేత్థశాలే చ విధౌ కళత్రే బంధం మృతినా లభతేऽత్రయాయీ॥46**

శ్లోకం 46 : చంద్రుడు లగ్నంలో వుండగా కుజునితో యిధషాల కలిగి వుంటే పృచ్ఛకుడు బంధింపబడటమో, చంపబడటమో జరుగును. చంద్రుడు ఏడవ యింటిలో వుండగా కుజునితో యిధషాల కలిగివుంటే శత్రురాజుకు యిదే గతి పడుతుంది.

**లగ్నేశ జామిత్ర పయోశ్చ మధ్యే భవేద్గ్రహోయః స్వగృహోచ్ఛసంస్థః**
**తద్వర్గమత్యా నృపయోశ్చ సంధిరేఞయో బుధైర్లేఖకపండితాభ్యామ్॥ 47**

శ్లోకం 47 : లగ్నాధిపతికి, ఏడవ యింటి అధిపతికి మధ్యలోగల ఉచ్ఛలేక స్వక్షేత్రములలో వున్న గ్రహములు సూచించు వ్యక్తులచే ఇరుపక్షాల మధ్య సంధి కుదర్చబడుతుంది. అటువంటి గ్రహం బుధుడు అయితే మధ్యవర్తి ఒక రచయితగానీ లేక ఒక విద్వాంసుడు గానీ అగును.

**వివరణ :** 45వ శ్లోకం స్పష్టంగా వుంది. 46వ శ్లోకం ప్రకారం చంద్రుడు లగ్నంలో గానీ ఏడవ యింటిలోగానీ (కుజునితో) ఇధషాల కలిగి వుంటే క్రమంగా పృచ్ఛకుని లేదా శత్రురాజు యొక్క బంధన మరణాలు కలుగుతాయి.

47వ శ్లోకం ప్రకారం, లగ్నాధిపతికి ఏడవ యింటి అధిపతికి మధ్యలో ఉచ్ఛలోగానీ లేక స్వక్షేత్రంలోగానీ ఏదైనాగ్రహం వుందేమో గమనించండి. అటువంటి గ్రహం రవి లేక చంద్రుడు అయితే చక్రవర్తి అంగీకారంతో రెండు పక్షాలూ యుద్ధం ముగించటానికి సమ్మతిస్తాయి. కుజుడు అయితే సైన్యాధ్యక్షుడు, బుధుడు అయితే పండితుల మేధావుల ప్రమేయంతో, గురు శుక్రులైతే మంత్రులూ, మంత్రులు లేక మత గురువుల జోక్యంతో, శని అయితే క్రింద ఉద్యోగస్థుల ప్రమేయంతో (సంధి) జరుగును.

**క్రూరే కళత్రే హృదయే శుభగ్రహోయచ్ఛేద్వనంయాయీనృపాయనాగరః**
**విపర్యయాద్యాఇ నృపః పురేశ్వరం దుర్గాద్వినిష్కాశ్య దదాతివాఽఽస్పదమ్॥48**

శ్లోకం 48 : లగ్నం నందు శుభులు, ఏడవ యింటిలో పాపులు వుంటే శత్రురాజుకు కప్పం కట్టబడుతుంది. అటుదిటుగా వుంటే అంటే లగ్నంలో పాపులు, ఏడవ యింటిలో శుభులు వుంటే పృచ్ఛక రాజునకు శతృరాజు కప్పం కట్టును.

**రవీత్థశాలే శశిజే సుగుప్తాశ్చరా భవేయుశ్చకుజే సరాఫత్ ।**
**గ్రహోచ్ఛశాంకేన యుతశ్చతస్మిన్ యేయేఽన్య వేషాశ్చభవంతిచారాః॥ 49**

శ్లోకం 49 : బుధుడు ఏడవ యింటిలో వుండి రవితో యిధషాల కలిగి వుంటే వేగులు (గూఢచారులు) మారువేషంలో వుంటారు. కుజుడు చంద్రునితో ఈ సరాఫయోగము కలిగివుంటే చారులు చంద్రునితో కలసి వున్న గ్రహము సూచించు దుస్తులను ధరింతురు.

**వివరణ :** ప్రతివాదికానీ శత్రువు కానీ కప్పం లేక లంచం యివ్వటమో తీసుకోవటమో ఏడవ యింటినందుగానీ లగ్నమునందుగానీ వున్న పాపుల యొక్క స్థితినిబట్టి యుండును.

ఏడవయింటిలోవున్న బుధుడు రవితో ఇధషాల కలిగివుంటే శత్రువు యొక్క గూఢ చారులు మారువేషాలలో వుందురు. చంద్రుడు కుజునితోనూ మరియొక గ్రహముతోనూ ఇధషాల కలిగివుంటే కుజుడు ఈసరఫాయోగము కలిగియుండును. చంద్రునితో కలసివున్న రెండవగ్రహము గూఢచారులయొక్క దుస్తులపద్ధతి (వివరణ) తెల్పును. అటువంటి గ్రహము శనిఅయితే వారు (గూఢచారులు) సేవకులవలె దుస్తులు ధరింతురు. బుధుడు అయితే విద్వాంసులులా మారువేషం వేసుకుంటారు. ఈవిధంగానే ఇతర గ్రహాలు వారి దుస్తులు సూచించును.

# కోట ముట్టడి

ఈ క్రింది శ్లోకములు ప్రశ్న చింతామణి నుండి గ్రహింపబడినవి.

**ప్రశ్నే విలగ్నే క్రూరేవా దుర్గ భంగో హి జాయతే ।**
**విశేషతో భూమి పుత్రో రాహౌ వా మూర్తిగే సతి॥ 50**

శ్లోకం 50 : ప్రశ్న సమయానికి లగ్నంలో పాపులువుంటే (శతృవులు) కోటను స్వాధీన పరచుకుంటారు. ముఖ్యంగా కుజుడుగాని రాహువుగాని అయితే ఇది తప్పకుండా జరుగుతుంది.

**వివరణ :** ఇక్కడ కోట అంటే ఎదిరింపబడిన రాజు యొక్క సేవలు అని అర్థం లగ్నంలోగాని పాపి వున్నట్లయితే శతృరాజు ఎదిరింపబడిన రాజుయొక్క సేనను భంగపరచ గల్గుతాడు. అటువంటి పాపి కుజరాహువులలో ఒకరు ఒకరు అయితే (ఎదిరింప బడిన)రాజుగారి కోట సులభంగా ఆక్రమించబడుతుంది.

**సప్తమే సింహికాసూనో దుర్గం శీఘ్రేణ లభ్యతే ।**
**జామిత్రో దయగే క్రూరే రిఃఫగే లగ్న నాయకే॥** 51
**ద్వితియే వాఽ ష్టమే షష్ఠే తదా దుర్గాన లభ్యతే ।**
**సక్రూరో లగ్నపో వక్రీ యుద్ధదః కేంద్ర సంస్థితః॥** 52

శ్లోకం 51,52 : రాహువు ఏడవ యింటిలో వుంటే కోట సులభంగా రక్షింపబడుతుంది. లగ్నంలోగానీ లేక ఏడవ యింటిలోగానీ వుండగా, లగ్నాధిపతి 12-2-8-6 లలో ఎక్కడైనా వుంటే కోట తిరిగి స్వాధీనపడ జాలదు. పాపులతో కూడిన లగ్నాధిపతిగానీ వక్రించి యుండి కేంద్రంలో వున్నట్లయితే యుద్ధము అనివార్యమగును.

**వివరణ :** పృచ్ఛకుని లేక అతని సేనను లగ్నము సూచించును. ఏడవ యిల్లు శతృవు.దండెత్తువాడు, లేదా విరోధిని సూచించును. లగ్నము నకు లగ్నాధిపతికి గల పాపుల సంబంధము బాధలు, అపజయములను సూచించును.

**షష్ఠాధిపే ద్యూనగతే పాపే వాయుద్ధ మాది శేత్ ।**
**పృచ్ఛాయాం కేంద్రగైః క్రూరేః కీటే దుర్టే వధోనృణామ్॥** 53

శ్లోకం 53 : ఏడవ ఇంటిలో పాపులుగానీ ఆరవ యింటి అధిపతిగానీ వుండుట యుద్ధమును సూచించును. కేంద్రములో పాపులువుంటే ముఖ్యంగా కర్కాటక వృశ్చికము లలో అయితే కోటయొక్క విధ్వంసమును సూచించును.

**భౌమాష్టమే శావే కత్ర తదాఽ తిని ధనం నృణామ్ ।**
**స్వాయ పుత్ర స్థితే జీవే కీటమధ్యే భయం నహి**
**శనౌ భౌమేచ కేంద్రస్థే బహూనాం వధ బంధనమ్ ॥** 54

శ్లోకం 54 : ఎనిమిదవ యింటి అధిపతి కుజుల కలయిక ఘోరమైన (అతిఎక్కువ) సంహారమును సూచించును. 2-5-11లలో ఎక్కడైనా గురుడు వుండగా అది కీటరాశి అయితే అటువంటి విధ్వంసత సూచింపబడదు. కుజ శనులు కేంద్రాలలో వుంటే శతృవు వలన హెచ్చు విధ్వంసము, సేనలు ఓటమి కల్గును.

**వివరణ :** పైన చెప్పిన శ్లోకాలలో గల సమ్మేళనలు, యుద్ధప్రకటన, సేన విధ్వంసత, బందీల స్వాధీనతలను వివరిస్తున్నాయి. పృచ్ఛకునికి లేక అతని సేనకు ఇవి స్పష్టంగా వర్తిల్లుతాయి.

**లగ్నగతో యది పాపః పాపేన యుతేక్షితే వాస్యాత్ ।**
**లగ్నత్పూర్వాపరగౌ పాపౌ యుద్ధం తదా ఘోరమ్ ॥** 55

శ్లోకం 55 : లగ్నంలో పాపులువున్నా లేక పాపులు లగ్నంని చూచినా, లేక లగ్నంకి ఇరువైపులా పాపులు వుండినా హెచ్చు విధ్వంసతతో కూడిన యుద్ధము ప్రకటింపబడును.

# రోగి స్వస్థత చెందుట

**విలగ్నే షష్ఠపః పాపో జన్మరరాశిం నీరీక్షతే ।**
**రోగిణస్తస్య మరణం నిశ్చయేన వదేద్బుధః॥** 56

శ్లోకం 56 : చంద్రుడు పాపులచే చూడబడుచుండగా, లగ్నము నందు ఆరవ యింటి అధిపతి వుంటే తిరిగి మరణము తప్పనిసరి అవుతుంది.

**వివరణ :** వేరొక పాఠాంతరము ప్రకారము లగ్నములో గల పాపులు గానీ లేక (లగ్నములోగల) పాపులుగానీ చంద్రుని వీక్షించినచో ప్రశ్నకు చెందు రోగి మరణించును.

**చతుర్థాష్టమగే చంద్రే పాప మధ్యగతేఽ పివా ।**
**మృతిః స్యాద్బల సంయుక్త సౌమ్యదృష్ట్యాఽ చిరాత్సుఖమ్॥ 57**

శ్లోకం 57 : నాల్గవ యింటిలోగానీ, ఎనిమిదవ యింటిలోగానీ చంద్రుడు వుండగా, అట్టి చంద్రునికి రెండువైపులా పాపులు వుంటే రోగి మరణము సూచించును. చంద్రుడు బలంగా వుండగా శుభులచే చూబడితే రోగి త్వరలో కోలుకొనును.

**విధౌలగ్నే స్మరే భానౌ రోగీ యాతి యమాలయమ్ ।**
**ప్రశ్నే క్రూరగ్రహే లగ్నే రోగ వృద్ధిశ్చిత్సకాత్ ॥ 58**

శ్లోకం 58 : చంద్రుడు లగ్నంలో వుండగా ఏడవ యింటిలో రవి వుండినచో రోగి యముని నివాసమునకు వెళ్ళును. లగ్నంలో పాపులు వుంటే వైద్యుని యొక్క వైద్యము వలన రోగము తీవ్రతరమగును.

**వివరణ :** చంద్రునికి పాపుల సంబంధము ముఖ్యంగా ఎనిమిదవ యింటిలో జరిగితే అదికోలుకునే సూచనకాదు. పాపకర్తరి యోగము అంటే చంద్రునిక రెండు వైపులా పాపులు వుంటే ఎప్పుడూ దుష్ఫలితాలనే కలుగ జేస్తుంది. లగ్నాధిపతి, చంద్రుడు కూడా కలిసి ఎనిమిదవ యింటిలో పాపులసంబంధం కలిగివుంటే రోగి కోలుకోవటం అనుమానమే అవుతుంది.

58వ శ్లోకం ప్రకారం, పౌర్ణమి రోజున సూర్యాస్తమయం సమయంలో రోగి కోలుకోవటం గురించి ప్రశ్నవేస్తే అప్పుడు "మరణం" జోస్యంచెప్పాలి.

లగ్నంలోగానీ పాపులు వున్నట్లయితే రోగ తీవ్రతకు వైద్యులే (వారి చికిత్స) కారణం అవుతుంది. ఈ రోజుల్లో సరియైన రోగనిర్ధారణ జరగక రోగిని అధ్వాన్నస్థితికి చేర్చటం లెక్కలేనన్ని సందర్భాలలో ఉదహరించ వచ్చును. బహుశా పూర్వం రోజుల్లో కూడా ఏ యిద్దరు వైద్యులూ ఒకే విధంగా వుండేవారు (చికిత్సచేసేవారు) కాదేమో!

**తథా లగ్నగతే సౌమ్యే వైద్యోక్త మమృత వచః।**
**లగ్నం వైద్యో ద్యునం వ్యాధిః స్వఃరోగీ తుర్య మౌషధమ్॥ 59**

శ్లోకం 59 : లగ్నంలో శుభులు వున్నట్లయితే రోగనిర్ధారణ సరిఅయి నదేఅగును. లగ్నం వైద్యుడిని సూచించును. ఏడవయిల్లు వ్యాధి తత్వమును పదవ యిల్లు రోగిని, నాల్గవ యిల్లు వైద్య విధానమును సూచించును.

**వివరణ :** 59వ శ్లోకం వైద్యుడు, రోగి, అనారోగ్యము చికిత్సలను కారకత్వములను సూచించు ఇండ్లయొక్క ఆసక్తికరమైన వివరములు తెలియ జేస్తుంది. ఏ యింటికి పాపుల సంబంధము కలుగుతుందో ఆ యింటికి సంబంధించు ఫలితమును ఊహింపవచ్చును. లగ్నం బలంగా వుంటే వైద్యుడు సరియైన రోగనిర్ధారణ చేస్తాడు. లగ్నంకి పాపుల సంబంధం కలిగితే వైద్యుడు తప్పుడు రోగనిర్ధారణ చేస్తాడు. ఏడవ యింటికి పాపుల సంబంధం వుంటే రోగం సులభతరతమైనది కాకుండా చిక్కుపడిన వ్యాధి అవుతుంది. నాల్గవ యింటికి పాపుల సంబంధం కల్గితే సరిఅయినవి కాని మందులు వాడబడుతాయి. వేరొక వ్యాఖ్యానం ప్రకారం అయితే ఆరవ యిల్లు వ్యాధిని సూచించును.

ప్రశ్నశాస్త్రంలోని ఈ భాగం వైద్యవృత్తికి సంబంధించు వ్యక్తులకు చాలా ఉపయోగంగా వుంటుంది. రోగులకు చికిత్స చేయటం యందు రోగ నిర్ధారణ విషయంలో తగు జాగ్రత్తలను తీసుకోవటం యందు సరియైన ఔషధములను వాడుటయందు వారికి ఈ భాగం ఉపయోగపడుతుంది.

**రోగిణో భిషజో మైత్రీ మైత్రీ భేషజ రోగయోః।**
**వ్యాధేరుపశమో వాచ్యః ప్రకోపః శాత్రవే తయోః॥ 60**

శ్లోకం 60 : ఒకటవ యింటి అధిపతికి పదవ యింటి అధిపతికి మిత్రత్వము వుంటే వ్యాధికి చికిత్స సరియైనదగుచూ వ్యాధి నయము అగును. లేనిచో వ్యాధి తీవ్రతరమగును.

**వివరణ :** ఒకటి పది యిండ్ల అధిపతులు మిత్రులైతే చికిత్ససరియైన దగును. కోలుకొనుటకు హామీ కల్గును. వీరు పరస్పర శతృవులైనచో వ్యాధికి సరిపోని మందులు వాడబడటం వలన చిక్కులు ఏర్పడుతాయి.

**లగ్ననాథే చ సబలే కేంద్ర సంస్థే శుభగ్రహే ।**
**ఉచ్ఛగేవా త్రికోణే వా రోగీ జీవతి నిశ్చయమ్ ॥ 61**

శ్లోకం 61 : లగ్నాధిపతి శుభుడు అవుతూ కేంద్రంలో బలంగా వుండినా, ఉచ్ఛలో కానీ లేక మూలత్రికోణంలో గానీ వుంటే రోగి తప్ప కుండా బ్రతుకుతాడు. (కోలుకుంటాడు)

**వివరణ :** రవి, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర శనులయొక్క మూల త్రికోణ రాశులు వరుసగా సింహం, వృషభం, మేషం, కన్య, ధనస్సు, తుల, కుంభములు అగును.

ఇతర వ్యాఖ్యాతలచే ఈ శ్లోకం వేరొక విధంగా కూడా వివరింప బడింది. "లగ్నాధిపతి బలంగా వుండగా శుభులు ఉచ్ఛ, లేక మూల త్రికోణ రాశి అగుచూ అది కేంద్రమగు చుండినచో (రోగి బ్రతుకును)

**ఏకః శుభోబలీ లగ్నే లాయతే రోగ పీడితమ్ ।**
**సౌమ్యా ధర్మారి లాభస్థాస్తృతీయ స్థాగ దాపహాః॥ 62**

శ్లోకం 62 : లగ్నంలో ఒక శుభుడు లగ్నంగా వుంటే రోగిని కాపాడును. శుభులు 9-6-11-3లలో వుండిననూ జబ్బునయమగును.

# దేవతల శాప ప్రభావము

**వహ్నోంక ద్వాదశే షష్ఠే లగ్నాధ్వాప గ్రహోయది ।**
**హుతో గదైర్జర్శ స్త్రైస్తస్య దోషః కులోద్భవః॥ 63**

శ్లోకం 63 : పాపుల ఆపోక్లీమములో వుంటే వ్యాధివంశ పారంపర్య మైనది అవుతూ నీటివలన గానీ పరికరముల వలనగానీ కల్గించబడును.

**వివరణ :** 3,6,9,12 ఇండల్లను ఆపోక్లీమములు అంటారు. ఈ యిండ్లలో పాపులు వుంటే పృచ్ఛకునికి గానీ, లేక ఎవరి గురించి ప్రశ్న వేయబడుతుందో వారికి గానీ వంశపారం పర్యకారణాలచే వ్యాధి కలుగుట సూచింపబడును. అయితే బాహ్యాపరమైన కారణం మాత్రం గురిచేబడిన అంగాలలో ద్రవాలు పేరుకు పోవటంవలనగానీ లేక పరికరములచే కల్గిన గాయములనుగానీ అనేవిధంగా కనబడుతుంది.

**ప్రేతౌశ్చరాహౌ, పీతరః సురేజ్యే చంద్రేఽఽంబుదే వ్యస్తపనేఽపి దేవ్యః।**
**స్వగోత్ర దేవ్యశ్చ శనౌ, బుధేచ భూతని వింద్యాద్వ్యయరంధ్రసంస్థే॥ 64**
**శాకిస్య ఆరే భృగుజేఽఽంబు దేవ్యో గృహ్ణాన్తి మర్త్యనిసుఖంముకుందాత్।**
**స్వరోక్ష చ్ఛగే వీర్యయుతేచ సాధ్యా శ్చంద్రేచ నీచే విబలే నసాధ్యాః॥ 65**
**కేంద్రే స్థర్బలిభిః పాపై రసాధ్యా దేవతా గణాః।**
**సౌమ్యగ్రహైశ్చ కేంద్ర స్థైః సాధ్యా మంత్ర స్తవార్చనైః॥ 66**

శ్లోకం 64-66 : ఎనిమిది లేక పన్నెండు యింట్లలో రాహు, గురు, చంద్ర, రవి, బుధ,శని,కుజ,శుక్రులు వున్నట్లయితే క్రమంగా ప్రేతముల వలన, తల్లి, తండ్రుల శాపముల వలన, తరచు నీటికి సంబంధించిన దేవతల వలన, స్త్రీ దేవతల వలన, కుటుంబదేవతల వలన, మరణించిన వారి ప్రేతాత్మల వలన, శాకిని వలన, జలదేవతల వలన కలుగును. ఈ దేవతలు నాస్తికులను స్వాధీనపరచుకుంటాయి. చంద్రుడు స్వక్షేత్రంలోగానీ, ఉచ్ఛలోగానీ బలంగా వుంటే వ్యాధి నయముకాగలదు. లేకపోతే వ్యాధి నయము చేయబడదు. బలమైన పాపులు కేంద్రాలలో వుంటే దేవతలకు శాంతి జరిపించినా స్వస్థత చేకూరుట కష్టము. కేంద్రాలలో శుభులు వుంటే జపాలు, మంత్రాలు సహాయకారులగును.

చంద్రుడు ఉపచయమునందు, శుభులు కేంద్రము లందుండుట, కోణములందు, ఎనిమిదవ యింటినందుండుట, లగ్నమునకు శుభుల వీక్షణము కల్గుట రోగము నుండి రోగి కోలుకొనుట సూచించును.

**వివరణ :** ప్రాణి సంబంధము కాని విషయముల వలన కలుగు వ్యాధుల యొక్క కారణములను తెలిసికొనుటకు 64నుండి66 శ్లోకములందలి సమ్మేళనములు ఉపయోగ పడును. మతిభ్రమణమువంటి మానసిక వ్యాధులను కల్గించటానికి ప్రేతాత్మలు, పురుష, స్త్రీదేవతలు మొదలైనవి కారణమనే నమ్మకం యింకా విస్తారంగా వుంది. అటువంటి విషయంలో గల నమ్మకంయొక్క హేతుబద్ధ గురించి నేను విస్తరించదలచు కోలేదు.

యూరప్, అమెరికా దేశాలలో భౌతిక వికారములకు సంబంధించిన పరిశోధనలుగట్టి నిర్ధారణకు దారితీసే సిద్ధాంతం ఈ విధంగా వుంది. మరణానంతరం భౌతికమైన మానవ శరీరాలు తమ తమ దగ్గరి వారికి, ఇష్టమైన వారికి అసహ్యమైనట్లుగా గానీ లేక యిష్టమైనట్లుగా గానీ వారు వీరితో (ఈ మానవాకృతులతో) భూమిపై జీవించివున్న కాలంలో కలిగి యుండిన (నెలకొల్పిన) మిత్రపరమైన లేక శత్రుపరమైన సంబంధాల ననుసరించి వివిధ రకములైన ఆకృతులు దాలుస్తాయి.

ప్రేతం అంటే శరీరాకృతిలేని మరణాంతర ఆత్మచనిపోయిన వ్యక్తియొక్క కుమారులు గానీ ఆశ్రితులుకానీ శ్రద్ధగా చేసేటటువంటి శ్రాద్ధకర్మల ననుసరించి ప్రేతాత్మ చేరుకునే ఉన్నత గతులు ఆధారపడి వుంటాయని చెప్పబడింది. ఎప్పుడైనా ఈవిధమైన శ్రాద్ధకర్మలు సవ్యంగా చేయబడకపోతే ప్రేతంకు సత్ప్రవర్తన తిరస్కరింపబడి ఫలితంగా ఆ విధంగా బాధ్యులైన వ్యక్తులకు శాపాలు యివ్వటం జరగుతుంది.

భూతాలు అనేవి వేరే విధమైన దెయ్యాలు, భూలోక జీవితంలో విఫలం చెందిన శరీరంలేని ఆత్మలు.

అంబదేవిలు జలప్రాంతంలో నివసించే స్త్రీ దేవతలు. 64వ శ్లోకంలో వ్యాఖ్యాతచే వివరింపబడిన దేవి అంటే స్త్రీ ప్రేతము లేక శరీరము లేని ఆత్మ స్వగోత్ర దేవి కుటుంబ దేవత.

శివ, దుర్గలకు చెందునట్టి తక్కువ రకపు సేవక స్త్రీ దేవత శాకిని అగు చున్నది. ఎనిమిది నందుగానీ, 12 నందుగానీ వున్న గ్రహము రాహువు అయితే వ్యాధి ప్రేతముల వలన కల్గును. గురుడు తల్లితండ్రుల వలన; చంద్రుడు-అంబుదేవి వలన; రవి-దేవి వలన; శని-కుటుంబ దేవతల వలన; బుధుడు - భూతలముల వలన; కుజుడు-శాకిని వలన; శుక్రుడు -అంబుదేవి వలన కలుగును.

దేవతలు వ్యాధులు కలుగజేయటం అనే అంశం ఆకర్షణవంతమైనది. దీనిని నేను నా "ప్రశ్నమార్గ" ఇంగ్లీషు అనువాదంలో సంపూర్ణంగా నిర్వ హించాను.

**కంట కాష్ట త్రికోణ స్థాః శుభా ఉపచయే శశీ ।**
**లగ్నే చ శుభ సందృష్టే రోగీ రోగా ద్విముచ్యతే ॥ 67**

శ్లోకం 67 : శుభులు కేంద్ర కోణముల యందు, ఎనిమిది నందు వుండుట, చంద్రుడు ఉపచయముల యందుండుట, లగ్నం శుభులచే చూడబడుట, జరిగినచో రోగి తన వ్యాధి నుండి కోలుకొనును.

**వివరణ :** ఈ శ్లోకం ప్రకారం శుభులు 1-4-7-10-8-5-9ల యందు, చంద్రుడు 3-6-10-11ల యందు వుండవలెను. లగ్నమును శుభులు చూచుచుండవలెను.

## యజమాని - సేవకుల సంబంధాలు

**శీర్షదయే సౌమ్యయుతే క్షితేవా సౌమ్యైర్ద్వితీ యాష్టమ సప్తమ స్థై।**
**తృతీయ లాభారిగతైశ్చ పాపైః సౌఖ్యార్థ లాభో నృప సేవకస్య ॥ 68**

శ్లోకం 68 : లగ్నము శీర్షోదయరాశి అవుతూ అందు శుభులు వుండుటగానీ లేక శుభులు ఆ రాశిని చూచుట; శుభులు 2-7-8లలో వుండుట; పాపులు 3-6-11 లలో వుండుట జరిగినచో యజమాని సేవ కుల సంబంధములు శుభప్రదముగానూ, మనః పూర్వకమైనవిగానూ వుండును.

**వివరణ :** ఈ శ్లోకముతోపాటు రాబోవు మూడు శ్లోకములు కూడా "త్రైలోక్యప్రకాష" అనే గ్రంథమునందలివి. యజమాని సేవకుడు, హక్కు దారుడు-పనివాడు; ఉద్యోగము నిచ్చువాడు-ఉద్యోగిల మధ్య సత్సంబం ధాలు వుండాలంటే శీర్షోదయరాశి (మిథునం-సింహం, కన్య, తుల, వృశ్చికం, కుంభరాశులు) లగ్నమనగా శుభులు అందు వుండుటగానీ లేక శుభులు లగ్నమును చూచుట, లేదా శుభులు 2-7-8 యిండ్ల యందుండుట, పాపుల 3-6-11ల యందుండుట జరుగవలెను.

**లగ్నాద్ ద్వితీయే మదనాష్టమర్కే విత్తౌక్షయం సంభ్రమమార్తిమృత్యమ్।**
**కుర్వన్తి పాపాః క్రమశో నరేంద్రా ద్భృత్యస్యతస్మాత్ పరివర్జయేత్తమ్॥**

శ్లోకం 69 : పాపులు లగ్నమందు, రెండునందు, ఏడు నందు లేదా ఎనిమిదినందు వుండినచో సేవకుడు క్రమముగా ధననష్టము, మానసిక వ్యథ, చిక్కులు, మరణములను యజమాని వలన (లేదా ఉద్యోగము నిచ్చిన వాని వలన) కల్గును. అటువంటి యజమానిని అతడు (సేవకుడు) తిరస్కరించవలెను.

**వివరణ :** సాధారణంగా వ్యక్తి ఉద్యోగంలో చేరకముందు ఇలాంటి ప్రశ్నవేస్తారు. కాబట్టి ప్రశ్న సమయానికి గ్రహములు 69వ శ్లోకంలో చెప్పినట్లు వుంటే అట్టి వ్యక్తి అట్టి ఉద్యోగమునిచ్చు వాని కొలువులో చేరటం క్షేమకరం కాజాలదు. ఎందుకంటే ఒకవేళ అలాంటి ఉద్యోగంలో చేరితే ఆర్థికపరంగా గానీ, మానసిక రీత్యాగానీ, చిక్కులు, మరణము వలన అతనికి హానికల్గును. అలాంటి ప్రశ్నలకు జవాబు చెప్పే సందర్భాలలో అక్షరం అక్షరం ఆచరించటం మంచిదికాదు.

ఒకవేళ ప్రశ్నవేసే సమయానికి వ్యక్తి పనిచేస్తూ వున్నట్లయి, వుద్యోగం యింకా చేస్తూ వుండటం మంచిదా లేక మానేయటం మంచిదా అనే విష యంలో కూడా ఈ విధంగానే పరిశీలించ వచ్చును.

**లగ్నాధ్ ద్వితీయాష్టమ సప్తమర్యాః పాపాః ప్రణాశం నృఫభృత్యయోర్ద్వయోః**
**కుర్వన్తి తేష్వేవ గతాశ్చ సౌమ్యాః కుర్యుర్ధనా రోగ్యసుఖనిచోభయాః॥70**

శ్లోకం 70 : పాపులుగానీ 1,2,7,8,ల యందున్నచో అధికారికి, సేవకునికి యిద్దరికీ హానికరమగును. అట్టి స్థలాల్లో శుభులువుంటే ఇరు పక్షాలకు మంచి జరుగుతుంది.

**శశాంక సౌమ్యైరుదయాస్త భావే దృష్టేయుతోవా సబరైర్నపాపైః॥**
**ప్రష్టుస్తదా స్యాద్ ధృది పార్థివస్య స్నేహ ప్రసాదాకృపాప్రతీపాత్॥71**

శ్లోకం 71 : బలమైన పాపుల సంబంధము లేకుండా లగ్నము ఏడవ యిండ్ల యందు శుభులు వుండటం గానీ లేక ఆ రెండు యిండ్లనూ శుభులు చూడటం గానీ జరిగితే యజమాని పృచ్ఛకుని దయతో స్నేహ పూర్వకంగా పరిగణించును.

# వేరొక యజమానితో భవిష్యత్తు

**షష్ఠేశ్వరేణ వ్యయపేన కేంద్రే య దీర్ఘశాలం కురుతే విలగ్నపః॥**
**ప్రష్టుస్తదాఽన్యః ప్రభుర్ధదః స్యాదతః ప్రతీపాన్నభవేత్పరః ప్రభుః॥72**

శ్లోకం 72 : లగ్నాధిపతి కేంద్రంలో వుండగా ఆరవ యింటి అధిపతితో గానీ లేక పన్నెండవ యింటి అధిపతితోగానీ ఇధషాల కలిగి వుంటే పృచ్ఛ కుడు వేరొక యజమాని నుండి లాభము పొందును. దీనికి వ్యతిరేకముగా స్థితి చెంది వుంటే ఎటువంటి లాభము చేకూరదు.

**వివరణ :** "ఇంకొక యజమాని వద్దగానీ, ఉద్యోగము నిచ్చువాని వద్దగానీ నాకు (మంచి) భవిష్యత్తు వుందా?" అనే ప్రశ్న వేస్తే ప్రస్తుత యజమాని మార్పుదలను ప్రశ్నవేసినట్లు భావించాలి. దీనికి సమాధానం ఈ విధంగా చెప్పాలి. పైన తెల్పిన సమ్మేళనం వుంటే పృచ్ఛకుడు కొత్త యజమాని దగ్గర ఆర్థికపరమైన లబ్ధిచేకూరుతుంది. దీని అర్థం ప్రస్తుత వుద్యోగాన్ని అతను (పృచ్ఛకుడు) వదిలి వేస్తాడని కూడా వస్తుంది.

కేంద్రంలోగల లగ్నాధిపతికి ఆరు ఎనిమిది యిండ్ల అధిపతులతో ఎవరితోనైనా ఇధషాల కల్గకపోతే ప్రస్తుత ఉద్యోగం మానివేయటం శ్రేయస్క రం కాదు.

విధేయత కల్గిన మాఅనుభవంలో ముఖ్యంగా ఈ సమ్మేళనము సరియైనదని గమనించడమైనదది. లగ్నాధిపతి చరరాశిలో వుంటే స్థలం మార్పు కూడా వుంటుంది. లేకపోతే ఒకయజమాని మార్పుదల మాత్రమే వుంటుంది.

**లగ్నేశ్వరే స్వర్ణగతే స్వతుంగ కేంద్రస్థితే శీత కరేత్థశాలే ।**
**శుభగ్రహైర్దుష్టయుతే బలాన్వితే ప్రష్టుర్నిజ స్వామ్యమితార్థలాభః॥73**

శ్లోకం 73 : లగ్నాధిపతి ఒక కేంద్రములో వుండగా అది ఉచ్ఛ స్వక్షేత్రములలో ఒకటి అవుతూ, చంద్రునితో ఇధషాల కల్గియుండగా బలంగా వుండి (లగ్నాధిపతికి) పాపుల సంబంధం లేకపోతే పృచ్ఛకుడు ప్రస్తుత ఉద్యోగమునందే అభివృద్ధి పొందును.

**వివరణ :** ముఖ్యమైన నిబంధన ఏమిటంటే లగ్నాధిపతి అమితమైన బలం కలిగి వుండగా చంద్రునితో ఇధషాల కల్గి వుండాలి. అప్పుడు ప్రస్తుత ఉద్యోగంనందే ఉత్తరోత్తరా అభివృద్ధి సూచింపబడుతుంది.

**జాయేశ్వరే స్వోచ్ఛనిజరక్ష సంస్థే కేంద్రస్థితే శీత కరేత్థశాలగే॥**
**శుభగ్రహైరుష్టయుతే బలాన్వితే ప్రష్టుర్జి స్వామ్యమితార్థలాభః॥ 74**

శ్లోకం 74 : ఏడవ యింటి అధిపతి ఒక కేంద్రములో వుండగా అది అతడి ఉచ్ఛ స్వక్షేత్రములలో ఒకటిఅవుతూవుండగా, చంద్రునితో ఇధషాలను కలిగివుండి, బలంగా

వుండి, అతడు (ఏడవ ఇంటి అధిపతి) శుభులు కలసి లేక వీక్షింపబడితే పృచ్ఛకుడు నూతన యజమాని దగ్గర అమితంగా లబ్ధిపొందును.

**వివరణ :** దీని అర్ధం ప్రస్తుత ఉద్యోగం మార్పు, ప్రస్తుత యజమానిని లగ్నం సూచిస్తే తదుపరి యజమానిని ఏడవ యిల్లు సూచిస్తుంది.

**ఇదం గృహం వా శుభమన్యదాలయం స్థానం త్విదం వా శుభమన్యదాలయమ్ ।**
**మమాత్ర భద్రం గమనాత్రు తత్రవా పృష్టోదయోత్థం విదినా విమృశ్య ॥ 75**

శ్లోకం 75 : "నేను యితని ఇంటిలోగానీ లేక ఈ స్థలంలోగానీ లేక మరెక్కడైనా అభివృద్ధిని పొందుతానా?" అనేది ప్రశ్న అయితే పృష్టోదయ రాశి ఉదయిస్తూ వుంటే అతడు అభివృద్ధి పొందుతాడు అని చెప్పాలి. మిగిలిన మంచి చెడ్డలు పరిగణించిన తర్వాత జోస్యం చెప్పాలి.

**వివరణ :** ఈశ్లోకం వివరంగావుంది.కాబట్టి యింకేవిధమైన వివరణఅవసరంలేదు.

## పోయిన ఆస్థి (సొమ్ము) తిరిగి పొందుట

**ప్రశ్నే చతురర్థాధిపతి స్త్రత్రతస్థే చంఽవ లోకితే ।**
**ఆవశ్యం వర్తతే తత్రధనం చంద్రేఽ థవా వదేత్ ॥ 76**

శ్లోకం 76 : నాల్గవ యింటి అధిపతి లగ్నంలో వుండినా లేదా చంద్రుదు లగ్నంలో వుండగా నాల్గవ యింటి అధిపతిచే చూబడినా పోయిన సొమ్ము ఊహించిన స్థలమనందే దొరుకును.

**వివరణ :** ఈ ప్రశ్నలు పోయిన సొమ్ము లేదా నిక్షిప్తమైన ధనంలకు సంబంధించినవి. పూర్వంరోజుల్లో, బ్యాంకులు లేని రోజుల్లో వ్యక్తి డబ్బు (నేల అడుగున) పాతబడి వుంచబడేది. ఆ వ్యక్తి మరణం తర్వాత ఆ సొమ్ము ఎక్కడ దాచబడిందో తెలిసేది కాదు. అలాంటి ప్రశ్నలకోసం ఈ జ్యోతిష సమ్మేళనాల బహుశా ఏర్పరచబడి వుంటాయి. అవి ఆ సమ్మేళనాలు పోయిన ధనంని సూచిస్తాయి.

**విత్తపే ధనగే బంధౌ వ్యాఽస్థి తత్ర ధనం బహు ।**
**పాపే తుర్యగతే ద్రవ్యం స్థితం తూర్ణేన లభ్యతే ॥ 77**

శ్లోకం 77 : రెండవ ఇంటి అధిపతి రెండవ యింటినందుగానీ నాల్గవ యింటినందుగానీ వుంటే అతనికి హెచ్చుదనం అందుబాటులోకి వస్తుంది. నాల్గవ యింటిలో పాపులు వుంటే అతనికి ధనం లభించదు.

**వివరణ :** పైన చెప్పిన శ్లోకంలోని మొదటి అర్ధభాగంలోని సమ్మేళనం వుంటే పోయిన సొమ్ము తిరిగి రాబట్టుకొనవచ్చును. నాల్గవ యింటినందు పాపులు వుంటే ఎట్టి పరిస్థితులలో పోయిన సొమ్ము దొరకదు.

**భౌమే సప్తాష్ట రాశిస్థే ధన మన్యత్ర నాప్యతే ।**
**లగ్నే తమౌ రవిశ్చిద్రే తదా ద్రవ్యం న లభ్యతే ॥ 78**
**(సప్తాష్టదశ పాతాలేశో విధుర్ధనదో గురుః)**

శ్లోకం 78 : ఏడు, ఎనిమిది యిండ్లలో ఎక్కడైనా కుజుదు వుంటే ఇంకొక వ్యక్తి అధీనంలో సొమ్ము వుండడంవలన, సొమ్ము లభ్యం కాదు. లగ్నంలో రాహువు వుండగా ఎనిమిదవ యింటిలో రవి వుంటే సొమ్ముగానీ ఆస్థిగానీ పొందజాలదు. చంద్రుడుగానీ లేక గురుడుగానీ 4-7-8-10 ఇండ్లలో దేనికైనా అధిపతి అయితే సొమ్ము లభ్యం అవుతుంది.

**వివరణ :** చిన్న వయసువారి (మైనరుయొక్క) ఆస్తి ధర్మకర్తల (ట్రస్టీ)ల చేతుల్లో వుండిపోతే అటువంటి ఆస్తి తిరిగి వచ్చునో రాదో తెలుసుకోవటానికి కూడా ఈ సమ్మేళనాలను ఉపయోగించుకోవచ్చును. ఏడు, ఎనిమిది యిండ్లలో ఎక్కడైనా కుజుడు వుంటే ధర్మకర్త ఆ సొమ్మును బదలాయించడం జరిగి ఆ బాలుడు (మైనరు) పెరిగి పెద్దవాడయ్యాక (మేజరు) ఆ ఆస్థి పొందలేక పోవటం జరుగుతుంది. "తనఖా పెట్టిన సొమ్ము తిరిగి పొందుట" మొదలైన సారూప్యత కల్గిన ప్రశ్నలకు కూడా ఈ శ్లోకం నందలి సమ్మేళన లను వినియోగించి జయప్రదంగా సమాధానం చెప్పవచ్చును.

శ్లోకం నందలి చివరిభాగం చంద్రుడుగానీ గురుడుగానీ 4-10-8-7 యిండ్లలో దేనికైనా ఆధిపత్యము పొందుట, కొత్తగా ఊహించినదిగానీ లేక తదనంతర ఆలోచనగానీ అయివుండాలి. ఎందుకంటే శ్లోకభాగంలో యిది లేదు. ఇది శ్లోకమునకు మధ్య చేర్చబడిన అన్య ప్రసంగమువలె కనబడుతున్నది.

**లగ్నేశ్వర ద్యూనగతే విలగ్నే జాయేశ్వరీ నష్టధనస్యలాభః।**
**జాయేశ లగ్నాధిపతీ త్థశాలే ద్యూనే వినష్టం ధనమేతిమర్త్యః॥79**

శ్లోకం 79 : లగ్నాధిపతి ఏడవ యింటి అధిపతి క్రమంగా ఏడవ యిల్లు లగ్నములలో వుంటే పోయిన సొమ్ము దొరుకుతుంది. ఈ యిద్దరు అధిపతులూ ఏడవ యింటిలో ఇథషాలను కలిగివున్నా కూడా సొమ్ము దొరకును.

**లగ్నేష జాయాధిపతీత్థశాలే లగ్నేశ్వరం యచ్ఛతి తస్కరోఽర్థమ్।**
**సూర్యే విలగ్నేఽస్తమితే శశాంకే న లభ్యతే యద్రవిణం వినష్టమ్॥80**

శ్లోకం 80 : లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతులు ఇథషాలను కల్గివుంటే వీరిలో రెండవవారు తమ ప్రభావాన్ని మొదటివారికి బదలాయి స్తారు. అంటే సొమ్మును చోరుడే తిరిగి యిచ్చును. రవి లగ్నమునందు, చంద్రుడు ఏడవ యింటినందు వుంటే పోయిన సొమ్ము దొరకదు.

**వివరణ :** 9వ శ్లోకంలో, ఏడవ యింటిలో 1-7 యిండ్ల అధిపతుల మధ్య ఇథషాల వుంటే పోయిన సొమ్ము దొరుకుతుందని అర్థం వుంది. 80వ శ్లోకంలో మొదటి భాగంపై వాక్యాన్ని ధృవపరుస్తూ ఏడవ యింటి అధిపతి లగ్నాధిపతితో ఇథషాల కలిగివుంటే తన ప్రభావాన్ని బదలాయించి దొంగిలించబడిన సొమ్మును చోరుడే తీసుకువచ్చాడని చెబుతున్నది. ప్రశ్న గానీ పౌర్ణమిరోజున సూర్యోదయ సమయంలో వేయబడితే ఆస్థి తిరిగి లభ్యం కానేరదు.

**కర్మేశ లగ్నాధిపతీ త్థశాలే చౌరం స్వమాదాయ పురాత్పలాయతే।**
**చంద్రేఽస్తపే చర్క కరప్రవిష్టే తల్లభ్యతే నష్టధనం సతస్కరమ్ ॥81**

శ్లోకం 81 : లగ్నాధిపతికి పదవ యింటి అధిపతికి మధ్య ఇథషాల కలిగి వుంటే చోరుడు తనంతట తానే ఆస్థిని దొంగిలించి తన నివాసానికి పారిపోతాడు. చంద్రుడు ఏడవ యింటి అధిపతులు అస్తంగత్వము చెందితే చోరుడు ఆస్థితోసహా పట్టుపడతాడు.

**వివరణ :** ఒకటవ యింటి, పదవయింటి అధిపతుల మధ్య ఇథషాల సొమ్ము లభ్యం కాకపోవటం సూచించును. ఏడవ యింటి అధిపతి అస్తంగత్వమును పొందగా చంద్రుడు రవికి పన్నెండు భాగలలోపు దూరంలో వుంటే నేరస్థుడు నేరము చేస్తుండగానే పట్టుబడును.

**అస్తేశ్వరే కేంద్రగతేఽస్తి చౌరస్తత్రైవా, వాఽన్యత్రపురాద్వినిర్గతః।**
**ధర్మేశ దుశ్చిక్య పతీత్థశాలే జాయేశ్వరేఽ న్యత్రగతః స చౌర॥** **82**

శ్లోకం 82: ఏడవ యింటిఅధిపతి ఒక కేంద్రంలో వుంటే దొంగ దొంగతనము జరిగినస్థలం నందే వుండును. ఏడవ యింటి అధిపతి మరి యే యితర ఇండ్ల యందున్ననూ దొంగతనము జరిగిన స్థలము నుండి దొంగ పారిపోవును. ఏడవ యింటి అధిపతి 3-9 యిండ్ల అధిపతు లతో ఎవనితోనైనా ఇథషాల కలిగివుంటే దొంగపట్టణ పొలిమేరదాటి వెళ్ళి పోవును.

**కర్మేశ లగ్నాధిపతీత్థశాలే యల్లభ్యతే రాజకులాచ్చ చౌర్యమ్ ।**
**త్రిర్మపద్యూన పతీత్థశాలే త్వన్య ప్రదేశాద్గమనే తదాప్తిః॥** **83**

శ్లోకం 83 : పదవ యింటి అధిపతి లగ్నాధిపతితో ఇథషాలను కలిగి వుంటే దొంగిలించబడిన సొమ్ము పోలీసువారి ద్వారా స్వాధీనపరచ బడును. 3-9 యిండ్ల అధిపతులలో ఎవ్వరైనా ఏడవ యింటి అధిపతితో ఇథషాల కలిగివుంటే ఆస్తి వేరొక స్థలములో స్వాధీన పరచబడును.

**శుభేత్థశాలే హిమగౌ విలగ్నే స్వస్థే థవా నష్ట ధనస్యలాభః।**
**సుస్నేహ దృష్ట్యా రవిణా శుభేన దృష్టే విలగ్నే హిమగౌ చలాభః॥** **84**

శ్లోకం 84 : చంద్రుడు లగ్నంలోగానీ, లేదా పదవ యింటిలోగానీ వుండగా శుభ ఇథషాల కలిగివుంటే ఆస్తి తిరిగి స్వాధీనపరచబడును. అటువంటి చంద్రుడు రవినుండిగానీ ఒక శుభుని నుండిగానీ మిత్రదృష్టి (అనుకూలదృష్టి) కలిగివుంటే అప్పుడు కూడా సొమ్ము తిరిగి పొందగలడు.

**వివరణ :** పోయిన సొమ్ము ఏవిధంగా తిరిగి పొందబడినదీ, దొంగ పట్టణ పొలిమేరలలో వున్నాడా ? దొంగతనం ఎక్కడ జరిగినది? దొంగ ఆ స్థలం వదిలి వెళ్ళిపోయాడా? మొదలైన దొంగిలించబడిన సొమ్ముకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారము 82 నుండి 84 శ్లోకములలో తెలుపబడింది.

మూడు, తొమ్మిది యిండ్లు వూరుదాటి వెళ్ళిపోవుట, పదవ యిల్లు పోలీసుల ప్రమేయమును సూచించును. ఈ శ్లోకములు స్పష్టంగానూ, అర్థం అయ్యేటట్లు గానూ వుండడం వలన వీటికి సుదీర్ఘ వివరణ అవసరం అని మేము భావించటంలేదు. స్నేహ (అనుకూల) దృష్టి అంటే 120 భాగల, 60 భాగల దృష్టి లేక యుతి(యుతి చెందు గ్రహములు శుభులు అవవలెను.)

**స్థిరోదయే స్థిరాంశే వా వరర్గోత్తమ గతేఽపివా ।**
**స్థితం తత్రైవ తద్ద్రవ్యం స్వకీర్యైనైవ చోరితమ్ ॥** **85**

శ్లోకం 85 : స్థిరరాశిగానీ, స్థిర నవాంశగానీ లగ్నము అయినా లేక లగ్నము వర్గోత్తమాంశలో వుండినా దొంగ పృచ్ఛకుని యొక్క స్వంత మనిషి అగును. అతని వద్దనే ఆస్థి (పోయినసొమ్ము) వుండును.

**ఆది మధ్యావ సానేషు ద్రేక్కాణేషు విలగ్నతః।**
**ద్వారదేశే తథామధ్యే గృహాన్తే చ వదే ద్ధనం॥** **86**

శ్లోకం 86: ద్రేక్కాణము మొదటిది, రెండవది, మూడవది అయితే పోయిన సొమ్ము క్రమంగా తలుపుదగ్గర దాచబడి వుండును. ఇంటినందలి భాగములలో దాచబడి వుండును. లేదా యింటి వెనుక (పెరటి) భాగములో దాచబడి వుండును.

**వివరణ :** 85, 86 శ్లోకములు "షట్పంచశిఖ"నుండి పరిగ్రహింపబడి నవి. పూజ్యులు మా తాతగారైన స్వర్గీయ ప్రొఫెసర్ బి. సూర్యనారాయణ మూర్తిగారు ఇంగ్లీషులో అనువదించిన ఈ గొప్ప గ్రంథమును పాఠకులకు (చదువవలసివుండగా) నేను సూచిస్తున్నాను.

**పతిత ధనస్థ ప్రశ్నే మిథో గృహస్థౌ విలగ్న సప్తేశౌ ।**
**యది ముథశిల తమోః స్యాత్తదాఽఽశుతత్రైవ వదతి ధనమ్ ॥ 87**

శ్లోకం 87: సొమ్ము అజాగ్రత్తవల్ల పోయినపుడు వేయబడిన ప్రశ్న అయితే సమాధానం, లగ్నాధిపతి ఏడవ యింటినందుగానీ లేక ఏడవ యింటి అధిపతి లగ్నము నందుగానీ వున్ననూ లేక యిరు యిండ్ల అధిపతులూ ముథషిల కలిగివున్ననూ పోగొట్టుకున్న స్థలమునందే సొమ్ము వుండునని చెప్పవలెను.

**నష్టం క్వదిశి ప్రాప్త పృచ్ఛాయాం లగ్నగే విధో ప్రాచ్యమ్।**
**స్వస్థానే యామ్యాయా మసేవారుణ్యాం వాభువ్యుదీచ్ఛామ్॥ 88**

శ్లోకం 88: "పోయిన సొమ్ము ఏదిశ నుండి తిరిగి పొందవచ్చును?" అనే ప్రశ్నకు సమాధానం. చంద్రుడు 1-10-7-4 లలో వుంటే సమా ధానం క్రమంగా తూర్పు, దక్షిణ, పడమర, లేక ఉత్తరదిశలగును.

**యదినేందుః కేంద్రే తచ్చత్వేరింశాంశ కైశ్చ పంచయుతై।**
**భాగే దిక్రమ ఉక్తో, వహ్నాయవనీ వాయు వారి రాశౌవా॥ 89**

శ్లోకం 89: చంద్రుడు కేంద్రములో లేనిచో అతడు దగ్గరగా వున్న కేంద్రము సూచించు దిశ సూచింపబడును. లెక్కింపు లగ్నమును తూర్పు దిశగా ప్రారంభించి అక్కడినుండిగల 45 భాగలలోగల ప్రతి ముఖ్యమైన బిందువును క్రమంగా తూర్పు, ఆగ్నేయము దక్షిణ, నైఋతి పశ్చిమము, వాయువ్యము, ఉత్తరము, ఈశాన్యముగా గుర్తించవలెను. లేనిచో ఉదయించుచున్న రాశిననుసరించి దిశ సూచించబడును.

**వివరణ :** ఉదాహరణకు లగ్నం మేషం 12 డిగ్రీలలో వుండగా చంద్రుడు కన్య 8 డిగ్రీలలో వున్నాడనుకుందాం. ఇప్పుడు అతి దగ్గరగా వున్న కేంద్రం ఏడవది (తుల 12 డిగ్రీలలో) అవుతుండగా దానికి చంద్రుడు 34 డిగ్రీల వెనుకభాగంలో వున్నాడు. లగ్నం (మేషం $12^0$) తూర్పుదిశను సూచిస్తే ఏడవ యిల్లు (తుల 12 డిగ్రీలు) పడమర దిశను సూచిస్తుంది. నాల్గవ యిల్లు (కర్కాటకం 12 డిగ్రీలు) ఉత్తరదిశను సూచిస్తే ఏడవ యిల్లు (మకరం 12 డిగ్రీలు) దక్షిణ దిశను సూచిస్తుంది.

చంద్రుడు నాల్గవ యింటికి (ఉత్తర) ఏడవ యింటికి (పడమర) మధ్యలో గలడు. అయితే నాల్గవ యింటికి 45 డిగ్రీలకంటే హెచ్చుదూరంలో చంద్రుడు వున్నాడు. కాబట్టి దిశపడమర దిశ అవుతుంది. చంద్రుడు సరిగా నాల్గవ యింటి నుండి 45 డిగ్రీల దూరంలోనే (డిగ్రీలన్నా భాగలన్నా ఒకటే అర్థం) వున్నాడనుకుందాం. అప్పుడు దిశ వాయువ్యదిశ అవుతుంది.

లగ్నం కర్కాటకం 20 డిగ్రీలలో వుండగా చంద్రుడు కన్య 5 డిగ్రీలలో వున్నాడను కుందాం. లగ్నం తూర్పు సూచిస్తే నాల్గవ యిల్లు ఉత్తరదిశ సూచిస్తుంది. లగ్నం నుండి 45 డిగ్రీలు ఈశాన్య దివను సూచిస్తుంది. చంద్రుడు కన్య 10 డిగ్రీలలో వున్నాడను కుందాం. అంటే నాల్గవ యింటికి దగ్గరగా వున్నాడన్నమాట. అందువల్ల దిశ ఉత్తరదిశ అవుతుంది.

ఇంకొక పద్ధతి కూడా యివ్వబడిందది. ఉదయిస్తున్న రాశి అగ్నితత్వం అయితే దిశ ఆగ్నేయదిశ అవుతుంది. భూతత్వరాశి అయితే నైఋతిదిశ, వాయుతత్వరాశి అయితే వాయువ్య దిశ జలతత్వరాశి అయితే ఈశాన్య దిశ సూచింపబడతాయి. ఇంకా స్పష్టత చేకూర్చాలంటే కేంద్రంలో లేకపోతే ఈ సూత్రం వర్తింపచెయ్యాలి.

**నష్టవీత విత్తలబ్ధేః పృచ్ఛాయాం చౌర సప్తమం తతోలాభః।**
**హిబుకం ద్రవ్యస్థానం లగ్నం చంద్రశ్చ ధననాథః॥ 90**

శ్లోకం 90 : పోయినటువంటి లేదా దొంగిలించబడిని సొమ్ముకి సంబంధించు ప్రశ్నలలో ఏవడ యిల్లు దొంగను, నాల్గవ యిల్లు ఆస్థిని, లగ్నము, చంద్రులు దొంగిలించిన వ్యక్తిని సూచించును.

**లగ్నేశోఽస్తేఽ స్తపతినా చేన్ముథ శిలీ తతో లాభః।**
**యద్యష్టేశో లగ్నే తదా స్వయం తస్కరోఽర్పయతి॥ 91**

శ్లోకం 91: లగ్నాధిపతి ఏడవ యింటిలో ఏడవ యింటి అధిపతితో ఇథషాల కలిగివున్నచో పోయిన సొమ్ము తిరిగి స్వాధీనమగును. ఎనిమిదవ యింటి అధిపతి లగ్నంలో వుంటే దొంగ తనంతట తానుగా ఆస్థిని స్వాధీన పరచును.

**రవి రస్మిగతే ధనేశే వాఽ స్తమితే తస్కరస్యలాభః స్యాత్ ।**
**లగ్నేశ దశమ పత్యోర్ముధ శిలతః ప్రాప్యతే స్వవాన్ చౌరః॥ 92**

శ్లోకం 92 : రెండవ యింటి అధిపతి అస్తంగత్వము చెందితే దొంగ పట్టుబడును. లగ్నాధిపతి, పదవ యింటి అధిపతులు ఇథషాల కలిగివుంటే దొంగిలించిన సొమ్ముతో సహా దొంగ పట్టుబడును.

**లగ్నేశ దృష్ట్యభావే చౌరః సహ మాత్రయా యాతి ।**
**అస్తాధిపతౌ దగ్ధే రవి రశ్మిగతేఽథ లభ్యతే చౌరః॥ 93**

శ్లోకం 93: పైన చెప్పిన సమ్మేళనములో లగ్నాధిపతి దృష్టి లేనిచో దొంగతనము మాత్రమే చేయుటకు దొంగవచ్చును. ఏడవ యింటి అధిపతి అస్తంగత్వము చెందినచో దొంగ పట్టుబడును.

**లగ్న ప్రకృతే త్థశాలే రాజభయా ద్వస మిదం స్వయందత్తే।**
**లగ్నా స్తవ యోర్న స్యాద్యది దృష్టిర్లగ్న కస్తథా వికలః॥ 94**
**తత్తస్కరోఽ స్య హస్తాద్ధ దాతి చౌర్యేహి రాజకులే ।**
**లగ్నప మధ్యప యోగే రాజకులం ప్రాప్య లభ్యతే చౌర్యం॥ 95**

శ్లోకం 94-95: లగ్నాధిపతికి, ఏడవ యింటి అధిపతికి మధ్యన ఇథషాల కల్గినచో పోలీసుల వలన భయముచే దొంగిలించిన సొమ్మును దొంగ తిరిగి స్వాధీనపరచును. ఇథషాల లేకుండా యుండి లగ్నాధిపతి బలహీనముగా వుంటే సంబంధిత అధికారులకు సొమ్మును దొంగతిరిగి అప్పగించును. లగ్నాధిపతి, పదవ యింటి అధిపతులు కలిసి యున్నచో అధికారుల వద్దకు వెళ్ళుటచే దొంగిలించబడిన సొమ్ము తిరిగి పొందబడును.

**వివరణ :** 94,95 శ్లోకములలో మూడు విషయములు పొందుపరచ బడినవి. 1. అధికారులవలన భయముచే పృచ్ఛకునికి దొంగచే సొమ్ము స్వాధీనపరచబడుట. లగ్న ఏడవ యిండ్ల అధిపతుల మధ్య ఇథషాల కలుగవలెను.

2. పోలీసులకు సొమ్ము స్వాధీనపరచబడుట 1లో చెప్పినట్లు కాకుండ ఇథషాల కలుగకుండుట, లగ్నాధిపతి బలహీనముగా వుండుట.

3. అధికారుల వద్దనుండి ఆస్తి పొందగల్గుట, దీని అర్థం దొంగ పట్టుబడ్డాడనీ, సమ్మేళనం 2వున్నదనీ, లగ్న, పదవ యింటి అధిపతుల కలిసి వుండుట, అంటే అధికారుల వద్ద నుండి సొమ్ము పొందుటకు లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతులకు మధ్య ఇథషాల వుండనవసరము లేదు. లగ్నాధిపతి బలహీనముగా నుండి పదవ యింటి అధిపతితో కలిసి యుండవలెను.

**రంధ్రం చౌరస్య ధనం ధనపే తత్రాధసప్తమే నాప్తిః।**
**రంధ్రపతౌ ధనపస్యతు ముథశిల యోగేచ ప్రాప్యతే విత్తమ్॥96**

శ్లోకం 96: దొంగయొక్క సొమ్ము ఎనిమిదవ యిల్లు సూచించును. రెండవ యింటి అధిపతి ఏడు ఎనిమిది యిండ్లలో ఎక్కడైనా వుంటే దొంగిలించబడిన సొమ్ము స్వాధీనపరచ బడదు. రెండు తొమ్మిది యిండ్ల అధిపతుల మధ్య ముథశిల కల్గియున్నచో సొమ్ము దొరుకును.

**రంధ్రపతౌ ధశమపతే ర్ముథశిలగే చౌరపక్ష కృద్భూపః।**
**ధనపే విలగ్నపే సతి దృష్టి విహీనే శృతిర్భవతినాప్తిః॥ 97**

శ్లోకం 97: ఎనిమిది పది యిండ్ల అధిపతులమధ్య ముథషిల కల్గి వుంటే అధికారి దొంగయొక్క మాటకు అనుకూలిస్తాడు. ఒకటి, రెండు ఇండ్ల అధిపతుల మధ్య పరస్పర దృష్టిలేనిచో పృచ్ఛకునకు పోయిన సొమ్ము గురించి వార్త అందుతుంది. గానీ అతను సొమ్ము స్వాధీనపరచుకొనజాలడు.

**వివరణ :** 96వ శ్లోకంలో దొంగిలించబడిన సొమ్ము తిరిగి పొంద గల్గునా, పొందలేకపోవునా అను వాటికి సంబంధించిన సమ్మేళనకు ఈయ బడింది. 97వ శ్లోకం ప్రకారం నేరస్థుడు గుర్తింపబడతాడు కాని పోలీసుల తప్పుడు నిర్ణయం ప్రకారం నేరస్థుడే లాభపడతాడు. లేకపోతే పోలీసులే దొంగకు వత్తాసుపలికి పృచ్ఛకునకు సొమ్ము లభించకపోవటం జరుగుతుంది. ఎనిమిది పది యిండ్ల అధిపతుల మధ్య ముథషిల కల్గినచో ఇది సాధ్యమగును. మరొక విధముగా అయితే ఒకటి, రెండు అధిపతులకు పరస్పర దృష్టిలేనిచో దొంగగురించి వార్త(వివరము) తెలుస్తుంది. కానీ సొమ్ము స్వాధీన పరచబడదు.

**చౌర జ్ఞాన ప్రశ్నే లగ్న రవి శశిదృశా స్వగృహ చౌరః।**
**అనయో రేక దృశా గృహ సమీప వర్తీఽ సత్యేషః॥ 98**

శ్లోకం 98: "దొంగ ఎవరు?" అన్నది ప్రశ్న అయితే సమాధానం. లగ్నం రవిచేగాని, లేక చంద్రునిచే గానీ వీక్షింపబడితే దొంగ పృచ్ఛకుని యింటికే చెందు సభ్యుడు అని జవాబు చెప్పవలెను. రవి చంద్రులు ఇరు వురూ లగ్నంని వీక్షిస్తే పృచ్ఛకుని యింటికి సమీపంలో దొంగ నివసించునని చెప్పవలెను.

**వివరణ :** రవి చంద్రు లిరువురి దృష్టి కల్గుట వీలవ్వాలంటే వారిద్దరూ కలిసివుండాలి. అంటే అది అమావాస్య రోజుగానీ లేక అంతకుముందు, తర్వాత రోజులుగానీ అవవలెను.

**లగ్నస్థే లగ్నపతౌ వస్తప యుక్తే చ గృహగత శ్చౌరః।**
**యస్తాధి పతౌవన్యే సహజేవా స్వీయ భృత్యోయమ్ ॥ 99**

శ్లోకం 99: లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతి యిద్దరూ లగ్నము నందుంటే దొంగ ఆ యింటికి చెందిన ఒక వ్యక్తి అవుతాడు. ఏడవ యింటి అధిపతి మూడు లేక పన్నెండు యిండ్లలో వుంటే దొంగ పృచ్ఛకుని స్వంత పనివాడు అవుతాడు.

**అస్తేశే తుంగస్థే స్వగృహే వా తస్కరః ప్రసిద్ధః స్యాత్ ।**
**లగ్నదశ మాస్త భావాః క్రమేణ వీక్ష్యాః స్వతుంగ భవనాదౌ**
**యఃఖేటః స్యాద్బలవాన్ సజ్ఞేయస్త స్కరస్య బలీ ॥ 100**

శ్లోకం 100 : ఏడవ యింటి అధిపతి స్వక్షేత్ర ఉచ్ఛలలో వుంటే దొంగ బాగా తెలిసిన వ్యక్తి అగును. లగ్న, ఏడు, పదియింద్లలోగల బలమైన గ్రహము సూచించు వ్యక్తిచే దొంగ సహాయము పొందును.

**వివరణ :** ఏడవ యిల్లు దొంగను సూచించును. ఏడవ యింటిఅధిపతి ఉచ్ఛలో వుంటే దొంగ ఒకచెడుగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి అగును. ఒకటి, ఏడు, పది యిండ్లను జాగ్రత్తగా పరిశీలించండి. స్వక్షేత్ర, ఉచ్ఛల రీత్యా ఈ యిండ్లలో గల బలమైన గ్రహమును గుర్తించండి. ఈ గ్రహము సూచించు శారీరక మానసిక లక్షణాలు కల్గినవ్యక్తి దొంగనేరము చేయుటలో సహకరించి యుండును.

**ఏవం యోగం తువినా ద్యూనే శస్త్యేవ బలమభిగ్రాహ్యమ్।**
**ఇత్థం చౌరజ్ఞానే చౌరః సూర్యే గృహేశ్వరస్యపితా ॥ 101**

శ్లోకం 101 : పైన చెప్పిన సమ్మేళనములు గానీ వున్నట్లయితే ఏడవ యింటి అధిపతియొక్క బలము ననుసరించి దొంగను నిర్ధారణ చేయవలెను. అటువంటి గ్రహము నీచలోవున్న సూర్యుడు అయితే దొంగ యింటి యజ మానియొక్క తండ్రి అగును.

**చంద్రే మాతా, శుక్రే భార్యా మందే సుతో భవేన్నీ చే।**
**జీవే గృహప్రధానం, భౌమే పుత్రో ఽథవా భ్రాతా॥ 102**

శ్లోకం 102: అటువంటి నీచలో వున్న గ్రహము చంద్రుడు, శుక్రుడు, శని, గురుడు లేక కుజుడు అయితే దొంగ క్రమంగా ఇంటి యజమానియొక్క తల్లి, భార్య, కుమారుడు ఆ యింటికిచెందు ఒక ప్రముఖ వ్యక్తి లేక సోద రుడు లేక కుమారుడు అగును.

**వివరణ :** పై శ్లోకములో వివరించబడిన వ్యక్తి సూచింపబడాలంటే ఏడవ యింటి అధిపతి నీచలో వుండాలి. కుజుడు(నీచలోవుంటే) అయితే దొంగ సోదరుడుగానీ, కుమారుడుగానీ అగును. తక్కిన వివరములు స్పష్ట ముగా వున్నాయి.

**జ్ఞే స్వజనో మిత్రం వా జ్ఞాత్వేత్థం పుణ్య సహ మమాదేశ్యమ్ ।**
**నాస్మిన్ క్రూరదృష్టే పురానచౌరోఽస్తపే పురాఽపి స్యాత్ ॥ 103**

శ్లోకం 103 : నీచలో నున్న ఏడవ యింటి అధిపతి బుధుడు అయితే దొంగ (యింటియజమానియొక్క) బంధువుగానీ లేక స్నేహితుడుగానీ అగును. దొంగయొక్క ప్రవృత్తి (వివరణ) "పుణ్యసాహమ్" ద్వారా కూడా ధృవపరచుకొనవచ్చును. "పుణ్యసాహమ్"ద్వారా కూడా ధృవపరచుకొన వచ్చును. పుణ్యసాహమ్ పాపులచే చూడబడకపోయినచో పైన నిర్ధారించిన దొంగ(అసలైన) దొంగ కాజాలడు. కానీ ఏడవ యింటి అధిపతి పాపులచే వీక్షింపబడితే మొదట చేసిన నిర్ధారణ సరి అయినదే అగును.

**వివరణ :** (ఇక్కడ) కొంత వివరణ అవసరం. 102 శ్లోకం ప్రకారం ఏడవ యింటి అధిపతి శని అయి అతను నీచలో వున్నాడనుకుందాం. అప్పుడు యింటి యజమాని కుమారుని దొంగ అని మీరు అనుమానించ వలసి వస్తుంది. ప్రశ్న సమయానికి పుణ్యసాహమ్ గణన చేయగా దానిని పాపులు చూడకుండా వుంటే దొంగ యింటి యజమాని కుమారుడు కాజాలడు. అయితే ఏడవ యింటి అధిపతియైన శని (నీచలో వుండగా)

పాపిచే చూడబడితే దొంగ (యజమాని) కుమారుడే అగును. శని పాపిచే చూడబడకుండా వుండగా పుణ్యసాహమ్ పాపిచే చూడబడితే అప్పుడుకూడా (యజమాని) కుమారుడే దొంగ అగును.

పైన తెల్పిన అన్ని సందర్భాలలోను దొంగగా నిర్ధారింపబడిన వ్యక్తి స్వయముగా దొంగతనము చేసి వుండవచ్చు లేక చేసి వుండకపోవచ్చు అతను తన ప్రతినిధిగా వేరొక వ్యక్తి ద్వారా దానిని చేయించి వుండవచ్చును.

**అస్తేశాన్మూసరిఫే బౌమే చౌః పురాఽపి నిగృహీతః।**
**సప్తేశే రవిపుత్రే చంద్ర దృశా తస్కరోహి పాఖండీ॥ 104**

శ్లోకం 104: ఏడవ యింటి అధిపతి కుజునితో మూసరిఫ యోగము కలిగి వుంటే దొంగ అంతకు ముందు పట్టుబడి వుండడు. ఏడవ యింటి అధిపతి శనిఅవుతూ చంద్రునిచే వీక్షింపబడితే దొంగ ఒక నాస్తికుడు అగును.

**వివరణ :** కుజుడు, ఏడవ యింటి అధిపతులకు మూసరిఫ కల్గితే దొంగ ఒక వృత్తిపరమైన దొంగకాదనీ అంతవరకూ పట్టుబడి యుండడని సూచిస్తుంది. చంద్రుడు శనిని చూడగా శని ఏడవ యింటి అధిపతి అయితే దొంగ ఒక నాస్తికుడు అగును.

**జీవో విలోక్య లోకభౌమే ఖాతేన పాలకం భక్త్యా।**
**ప్రతి కుంచి కయాఽప హృతం సితేఽతిథిర్జ్ఞే ప్రపంచకరః॥ 105**

శ్లోకం 105: గురుడు,నేరము ప్రజలు గమనిస్తూ వుండగా జరిగినదిగా సూచించును. సొమ్ము ఒక గోతిలో దాచబడినదిగా కుజుడు సూచించును. శుక్రుడు మారుతాళం చెవిని సూచించును. దొంగతనం ఒక అతిథి వలన జరిగిందని బుధుడు సూచించును.

**వివరణ :** ఏడవ యింటి అధిపతి వేర్వేరు గ్రహములచే చూబడినపుడు పైన తెల్పిన ఫలితములు కల్గును.

ఒక వార్తాపత్రిక ఆఫీసులో జరిగిన ఒక దొంగతనం నాకు గుర్తుకు వస్తున్నది. ప్రశ్న చక్రము ప్రకారము ఏడవ యింటి అధిపతి గురు, కుజులచే చూడబడుతున్నాడు. మిగిలిన ఉద్యోగుల సమక్షంలో మారుతాళం చెవితో దొంగతనము జరిగినట్లుగా నిరూపితమైంది. నేరస్తుడు పట్టుబడి బర్తరఫ్ చేయబడ్డాడు. నేరస్థుడు అక్కడి ఉద్యోగి అవటంచేత మారుతాళం చెవితో తలుపు తెరుచుకుని కొద్దివే అయినా ఖరీదైన లైనో మెషిన్ స్పేరుపార్టులు కొన్ని తీసుకొని వెళ్ళిపోయాడు. మిగిలిన ఉద్యోగస్థులు దొంగతనం జరిగి నట్లు గమనించలేదు.

**చౌరస్య వయోజ్ఞానే సితేయువా, జ్ఞే శిశుర్గురౌ మధ్యః।**
**తరుణో భౌమే మందే వృద్ధోఽర్కే స్యాదతి స్థవిరః॥ 106**

శ్లోకం 106: కారకుడు శుక్ర, బుధ, గురు, కుజ, శని లేక రవి అయితే దొంగ వరుస క్రమంలో యువకుడు, బాలుడు, మధ్య వయసు వ్యక్తి, యుక్తవయస్సుడు, ముసలివాడు, చాలా ముసలివాడు అగును.

**రవిస భయోః స్వమందిరే స్మర భూమిలగ్నయోర్మధ్యమ్।**
**చరతి రవౌ నవ మధ్యమ వృద్ధ వయోఽతీతకాః క్రమశః॥ 107**

శ్లోకం 107: రవి 12లో గానీ లేక రెండవ యింటినందుగానీ వున్నట్లయితే దొంగ యుక్త వయస్కుడు అగును. రాశి సింహరాశి అయితే దొంగ మధ్య వయస్సు

వ్యక్తి అగును. రవి ఏడవ యింటిలో వున్నట్లయితే దొంగ ముసలివాడు నాల్గవ యింటిలో వున్నట్లయితే బాగా ముసలివాడు అగును.

**వివరణ :** ఏడవ యింటి అధిపతి ఏ గ్రహము అయితే దానినిబట్టి దొంగయొక్క వయసును నిర్ధారించటానికి పైన తెల్పిన రెండు శ్లోకాలూ ఉపయోగపడతాయి. శుక్రుడు, యువకుడు లేక 13 నుండి 19 ఏండ్ల వయసువాడు, కుజుడు–బలిష్ఠ శరీరముగల వయసులో వున్న వ్యక్తి. శని– ముసలి వ్యక్తి, చివరగా రవి అయితే ఒక బాగా ముసలివ్యక్తి దొంగ అని నిర్ధారించాలి.

శ్లోకం 106 ప్రకారం రవియొక్క స్థితినిబట్టి తెలుసుకునే విధానం చెప్పబడింది. వినయంగల మా అనుభవంలో ఇది వాస్తవ జీవితంలో వర్తిల్లక పోవటం గమనించాము. వేరొక విధంగా ఈ యోగం చెప్పబడింది. ఎలాగంటే రవి 10 నుండి 12లలో వుంటే దొంగ బాలుడు, 1 నుండి 3లో వుంటే యుక్తవయస్కుడు, 4 నుండి 6 వరకు ఉంటే బాగా ముసలి వ్యక్తి. 7 నుండి 9 యిండ్లలో వుంటే ముసలివ్యక్తి అగును.

జయపూర్‌లో నేను ఒకసారి కలిసిన పండితుని అభిప్రాయం ప్రకారం పైన చెప్పిన రెండు శ్లోకాలను అన్వయించి దొంగ వయసుని నిర్ధారించాలి. ఉదాహరణకు ఏడవ యింటి అధిపతి గురుడు అయితే 106 శ్లోకం ప్రకారం దొంగ మధ్యవయసు వ్యక్తి అవాలి. రవి వున్న స్థితిని అనుసరించి అతని సరియైన వయసును నిర్ధారించాలి. రవి ఎనిమిదవ యింటిలో వున్నట్లయితే అతను మధ్యవయసు పైబడిన ముసలివాడు అగును. ఇది సరిగ్గా సరిపోవుటను గురించి నేను మాట యివ్వలేను. గానీ దీనిని పరీక్షించటం కూడా మంచిదే అవుతుంది. దొంగనుగానీ అతని వయసును గానీ నిర్ధారించేటప్పుడు జాగ్రత్తలను పాటించవలసినదిగా జ్యోతిష విద్యార్థు లను హెచ్చరిక చేయవలసి వుంది. కారకుడు ఒక్కడే (ఏడవ యింటి అధిపతి) గమనించవలసినది కాకుండా ఏడవ యింటి అధిపతి ఏఏ ప్రభావాలకు గురి చేయబడినదీ, సరిగ్గా ఏ రాశిలో ఎక్కడ స్థితి చెందివున్నది కూడా గమనించాల్సి వుంది. గ్రహములు వున్న అవస్థలు (హిందూ ప్రిడిక్టివ్ ఎస్ట్రాలజీ మూడవ అధ్యాయం ప్రకారం) వివిధ గ్రహాలకు నిర్దేశింపబడిన వయసుల ననుసరించి (దొంగయొక్క) వయసును నిర్ధారించటానికి సహకరిస్తాయి.

**నష్టస్థానే ప్రశ్నే తుర్యే భూమ్యగ్ని వాయుజల మధ్యాత్ ।**
**యో భవతి రాశి రస్మాత్ స్థానం జ్ఞేయం గత ధనస్య॥** **108**

శ్లోకం108: నాల్గవ యిల్లుగల రాశిని అనుసరించి భూ, అగ్ని, వాయు, జల తత్వముల ప్రకారం దొంగిలించబిన వస్తువు వుంచబడిన ప్రదేశం వుంటుంది.

**వివరణ :** రాశి భూతత్వరాశి అయితే ఆ స్థలం గచ్చు(నేల) మీద అగును. అగ్నితత్వం అయితే మంటకు దగ్గరగావున్న స్థలం అవుతుంది. వాయు, కొంచెం పైగా ఉంచబడుతుంది. జలం, నీటికి దగ్గరగా వున్న స్థలంలో ఆ వస్తువు దాచిపెట్టబడి వుంటుంది. ఇక్కడ రాశులయొక్క కారకత్వాలు సహాయకారులవుతాయి. అగ్నితత్వరాశులు వంటగది, ఫర్నెసుల దగ్గర, చిమినీ గొట్టాల దగ్గర సూచిస్తాయి.

**అథ చతుర్థ గృహే తుర్యేశ్వరోథయఃస్యాద్ గ్రహస్తతో జ్ఞేయమ్।**
**మందే మలిన స్థానే, చంద్రేఽంబుని గీష్పతౌ సురారామే॥** **109**
**భౌమే వహ్ని సమీపే రవౌ గృహాధీశ్వరాసన స్థానే।**
**తత్వే శుక్రే, సౌమ్యే పుస్తక విత్తేన్నయాన పార్శ్వేచ॥** **110**

శ్లోకం 109, 110 : నాల్గవ యింటి అధిపతిగానీ లేక నాల్గవ యింటిలో గల గ్రహముయొక్క స్వభావంగానీ కూడా గమనించాలి. అటు వంటి గ్రహం శని అయితే అతి చెత్తస్థలం నందు చంద్రుడైతే నీరు వున్న స్థలం నందు, గురుడు అయితే దేవాలయములయందు, కుజుడు అయితే నిప్పు దగ్గర స్థలములయందు, రవి అయితే ఇంటిలో యజమాని ముఖ్య ఆసనమువద్ద, శుక్రుడు పరుపు, బుధుడు-భోజనాలగది, లేక పుస్తకాల గది లేక డబ్బు దాచేచోటు అవుతుంది.

**వివరణ :** దొంగిలించబడ్డ వస్తువులను దాచిపెట్టిన స్థలాల గురించి 109,110 శ్లోకాలు మరికొంత వివరం తెలియజేస్తున్నాయి. సంబంధిత గ్రహంయొక్క స్వభావాన్ని ఇక్కడ మనం పరిశీలించాలి. నాల్గవ యింటిని ప్రభావితం చేస్తున్న గ్రహం శని,చంద్ర, గురు, కుజ, రవి, శుక్ర లేక బుధుడు అయితే దొంగిలించబడిన వస్తువు దాచిపెట్టబడిన స్థలము క్రమ ముగా దుమ్ము సేకరించు స్థలము, నూతికి సమీపంలో, స్నానాలగది మొదలైనవి, గుడి లేక ప్రార్ధనాస్థలాలు, వంటగది లేక నిప్పు వాడు స్థలము, యజమాని (హెచ్చుగా) కూచుండే స్థలము, పరుపు (మంచము) భోజనాల గది, పుస్తకాల గది, ఇనప్పెట్టి లేక డబ్బు వున్న స్థలము అగును.

## దొంగ యొక్క ఆనవాళ్ళు

**చౌరోఽయమథన వేతి క్రూరేంద్వోర్ముథశిలే చ చౌరః స్యాత్।**
**సౌమ్య శశిముథశిలే ఖలు న భవతి చౌరం ప్రవక్తవ్యమ్॥ 111**

శ్లోకం 111: "అతనే దొంగకాదా?" అన్నది వేసిన ప్రశ్న అయితే సమాధానం చంద్రునికి ఒకపాపికి మధ్య ముథషిల వున్నట్లయితే అనుమాని స్తున్న వ్యక్తి "దొంగ" అని చెప్పండి. చంద్రునికి శుభులకు మధ్యగాని ముథశిల జరిగితే అనుమానించిన వ్యక్తి దొంగ కానేరదు.

**కిమనేన తస్కరత్వం కదాపి విహితం నవేతి పృచ్ఛాయామ్।**
**లగ్నప శశినో రేక స్మాదపి మూసరిఫేఽ స్తపే విహితమ్॥ 112**

శ్లోకం 112: "అతను అంతకుముందు ఏమైనా దొంగతన చేశాడా"? అన్నది ప్రవ్న అయితే ఏడవ యింటి అధిపతితో లగ్నాధిపతిగానీ, చంద్రునికి గాని మూసరిఫ కల్గివుంటే అతను అంతకుముందు దొంగతనము చేసినాడని చెప్పవలెను.

**వివరణ :** అనుమానించిన వ్యక్తి దొంగ అవునా, కాదా అన్న విషయం, ప్రస్తుతం దొంగ అతనేనా, ఇంతకుపూర్వం దొంగతనాలు అతను చేశాడా అనే విషయాలను స్పష్టంగా 111,112, శ్లోకాలు యందలి సమ్మేళనలు తెలియజేస్తాయి.

చంద్రునికి ఒక శుభునితో ముథషిల కల్గితే దొంగతనం చేశాడను నేరం అనుమానంకి విముక్తి కలుగుతుంది. (అంటే అతనుదొంగ కానేరదు) పాపులతో చంద్రుడికి ముథషిల కల్గితే అనుమానించిన వ్యక్తే అసలు దొంగ అని నిర్ధారణ జరగుతుంది. చంద్రుడుగానీ లగ్నాధిపతిగానీ ఏడవ యింటి అధిపతితో మూసరిఫ యోగం కలిగివుంటే అనుమానించిన వ్యక్తి అంతకు పూర్వంకూడా దొంగతనం చేసినట్లుగా భావించవచ్చును.

**చౌరః స్త్రీ పురుషోవా పృచ్ఛాయా మస్తపే స్త్రీ యో రాశౌ।**
**స్త్రీ ఖేటే స్త్రీ దృష్టే చౌరస్త్రీ పృత్యయా త్పురుషః॥ 113**

శ్లోకం 113: ఏడవ యింటి అధిపతి స్త్రీ గ్రహము అయినా, స్త్రీ రాశిలో వున్నా, లేక స్త్రీ గ్రహములతో కలిసి వుండినా లేక స్త్రీ గ్రహములచే చూడబడినా దొంగతనము చేసిన వ్యక్తిని స్త్రీగా భావించాలి. లేకపోతే దొంగతనము చేసిన వ్యక్తి పురుషుడు అగును.

**వివరణ :** బుధ, శుక్ర, శని, చంద్రగ్రహములు స్త్రీ గ్రహములు. రవి, కుజ,గురులు పురుష గ్రహములు. ఏడవ యింటి అధిపతి పురుష గ్రహము అయినా లేక ఏడవ యిల్లు పురుషరాశి అయినా, లేక పురుష గ్రహముతో కలిసి వుండినా లేక పురుష గ్రహముచే చూబడినా దొంగతనము చేసిన వ్యక్తి పురుషుడు అగును.

అన్ని బేసి రాశులు పురుష రాశులు, అన్ని సరి రాశులు స్త్రీ రాశులు అగును.

**లగ్నేశ్వర నవమాంశతే వయః ప్రమాణ జాత యో జ్ఞేయాః।**
**చౌరోఽయ మిహానంతః శాస్త్రం కథితోఽ య ముద్దేశః॥ 114**

శ్లోకం 114: లగ్నాదిపతి యొక్క నవాంశ స్థితిని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత దొంగయొక్క వయసు, పరిమాణము, కులము మొదలైనవి నిర్ధారించండి. దొంగను నిర్ధారించడం అనే అంశము పై గలవిస్తారమైన సాహిత్యమునకు చెందిన కొన్ని సూత్రములను నేను యిక్కడ వివరించాను.

# సంతానమునకు సంబంధించిన కొన్ని ప్రముఖ సూత్రాలు

**లగ్నేశ్వరేణాయ నిశాకరేణ యదీత్థశాలం కురుతే సుతేశః।**
**శుభఃశుభైః సంయుత ఈక్షితః స్యాత్ స సంతతిఃప్రష్టు రసౌ విదద్యాత్॥**

శ్లోకం 115: అయిదవ ఇంటి అధిపతి లగ్నాధిపతితోగానీ, లేక చంద్రునితోగాని ఇథషాలను కలిగియుండి శుభులతో కలిసిగానీ శుభులచే చూడబడిగానీ వున్నచో ప్రశ్న అడిగిన వ్యక్తి సంతానవంతుడగును.

**పుంస్త్రీగ్రహాః పుత్రగ్రహం విలగ్నాత్ పశ్యన్తి యావంతి ఇహాతి వీర్యా।**
**తత్సంఖ్యకాః స్యుస్తవయాశ్చ కన్యాః శుభే శయోగాత్ సుతభాంశతుల్యాః॥116**

శ్లోకం116: అయిదవ ఇంటిని చూస్తున్న బలమైన పురుషగ్రహాల స్త్రీ గ్రహాలయొక్క సంఖ్య మగ సంతాన, ఆడసంతాన సంఖ్యను అనుగుణ ముగా వుండును. లేక అయిదవ యిల్లుగానీ, లేక అయిదవ యింటి అధిపతిగానీ శుభుల కలయిక కలిగివుంటే అయిదవ ఇల్లు గణించిన నవాంశములు సంతాన సంఖ్యను సూచించును.

**వివరణ :** 115 శ్లోకంలో సంతానము కల్గుటను జోస్యము చెప్పటానికి సమ్మేళనములు ఈయబడ్డాయి. అయిదవ ఇంటి అధిపతి లగ్నాధిపతితోగానీ లేక చంద్రునితోగానీ ఇథషాలను కలిగి వుండాలి అన్నది నియమం. 116 శ్లోకం ప్రకారం అయిదవ యింటిని చూస్తున్న బలమైన స్త్రీ, పురుష గ్రహాల సంఖ్యకు అనుగుణముగా నుండును. లేదా అయిదవ యిల్లు అధిపతి శుభులు చూస్తున్నచో అయిదవ యిల్లు అధిగమనించిన నవాంశములను గుర్తించి అదేసంతాన సంఖ్యగా భావించాలి. అయిదవ యిల్లునకు బదు లుగా అయిదవ యింటి అధిపతి గణించిన నవాంశముల సంఖ్యను పరిగణించాలన్నది మా అభిప్రాయము.

**లగ్నేశ పుత్రాధిపతీ పరస్పరం సపశ్య తశ్చద్రుదయం చ పంచమమ్।**
**పాపేత్థశాలో సుతలగ్నపౌచ ప్రష్టుస్తదా సంతతి నాస్తితేం వదేత్॥ 117**

శ్లోకం 117: ఒకటవ యింటి అధిపతికి, అయిదవ యింటి అధిపతికి మధ్య పరస్పర దృష్టులు లేకుండినా లేదా ఒకటవ యింటి అధిపతి అయిదవ యింటి అధిపతిగానీ లేక అయిదవ యింటి అధిపతి ఒకటవ యింటి అధిపతినిగానీ చూడకపోయినా లేదా అయిదవ యింటి అధిపతి పాపులతో ఇథషాలను కలిగివున్నా పృచ్ఛకునకు ఎన్నటికీ సంతానము వుండదు.

**వివరణ :** సంతానము లేకపోవుటకు మూడు సమ్మేళనలు ఈయబడ్డాయి. 1. ఒకటి అయిదు ఇండ్ల అధిపతుల మధ్య పరస్పరదృష్టి 2. ఒకటవ యింటి అధిపతి అయిదవ ఇంటి అధిపతిని వీక్షించకపోవటం, అయిదవ ఇంటి అధిపతి లగ్నాధిపతిని వీక్షించకపోవటం 3. అయిదవ ఇంటి అధిపతి పాపగ్రహాలతో ఇథషాల కలిగి వుండడం.

**పుత్రాలయే సింహ వృషాలి కన్యాః ప్రశ్నోదయాజ్జన్మఛ తస్తథేందో ।**
**అల్ప ప్రజః సంతతి పృచ్ఛకః స్యాత్ పాపైః సుతర్షే సహితేక్షితేవా॥ 118**

శ్లోకం 118: అయిదవ యిల్లు సింహ, వృషభ, వృశ్చిక లేక కన్యారాశి అగుచుండగా ప్రశ్నలగ్నము నుండిగానీ లేదా జన్మలగ్నము నుండికానీ లేదా జన్మ చంద్రుని నుండిగానీ అయిదవ యింటినందు పాపగ్రహాలు వుండినా లేక పాపగ్రహాల వాక్షణ వాటికి కల్గినా ప్రవ్న అడిగిన వ్యక్తికి పరిమితమైన సంతానము మాత్రమే వుండును.

**స్వర్ణస్థితౌ రంధ్రగతౌ యమార్కౌ ప్రష్టుః స్త్రియ సందిశతశ్చవంధ్యామ్।**
**ఛిద్రస్థితౌ చంద్ర బుధౌ సదోషాంవా కాక వంధ్యాం తనయాప్రసూతిమ్॥119**

శ్లోకం 119 : రవిగానీ శనిగానీ ఎనిమిదవ యింటిలోనుండగా అది అట్టి గ్రహముయొక్క స్వక్షేత్రము అయితే పృచ్ఛకుని భార్య గొడ్రాలు అగును. ఎనిమిదవ యింటిలో బుధుడుగానీ లేదా చంద్రుడుగానీ వుంటే ప్రశ్న అడిగిన వ్యక్తి ఒక కుమార్తె కలిగియుండును.

**వివరణ :** 118,119 శ్లోకాల నందు యివ్వబడిన సమ్మేళనములు ప్రామాణిక గ్రంథాలలో ఈయబడిన ఫలిత జ్యోతిషమునందు ఈయబడిన సమ్మేళనములే. అయితే ప్రశ్నలగ్నము లేదా ప్రశ్న అడిగిన సమయానికి గల లగ్నము అన్నదే ప్రవేశపెట్టబడింది. స్వక్షేత్రమైన ఎనిమిదవ యింటి నందు రవి లేదా శని వుంటే భార్య సంతానము పొందలేనిదిగా అగుట కలుగజేయును. బుధ లేక చంద్రుడు ఎనిమిదవ యింటిలో (ప్రశ్న సమయ మునకు) వుంటే కనీసము ఒక ఆడబిడ్డ కలగటమును భావించవచ్చును.

**మృతప్రజా ఛిద్ర గయోఃసితేజ్యయోర్గర్భస్రవాం భూమిసుతేఽష్టమర్షమ్।**
**ఛిద్రేశ్వరే ఛిద్రగతేఽతి వీర్యే పుణ్యం న విందత్వ బలాసుత ప్రదమ్॥120**

శ్లోకం 120: ఎనిమిదవ యింటినందు గురుడు లేక శుక్రుడు వుంటే పృచ్ఛకుని భార్య చనిపోయిన శిశువును ప్రసవించును. ఎనిమిది నందు కుజుడు వుంటే ఆమెకు గర్భస్రావము కలుగును. ఎనిమిదవ యింటి అధిపతి ఎనిమిది నందు బలముగా వుంటే పృచ్ఛకుని భార్య గర్భమును కలుగజేయు అండమును విడుదల చేయజాలదు.

**వివరణ :** ఎనిమిదవ యింటి అధిపతి ఎనిమిది నందు వుండుట అను దాని ద్వారా భార్యకు పిల్లలు పుట్టకపోవుట అనులోటు సూచించ బడింది. ఈ శ్లోకంలో ఇచ్చిన మిగిలిన రెండు సమ్మేళనాలూ స్పష్టముగానే వున్నాయి. ఈ సందర్భంలో "హౌటు జడ్జి ఎ హోరాస్కోప్" అను నా పుస్తకంలో చర్చించబడిన బీజస్ఫుటము, క్షేత్రస్ఫుటములను పరిశీలించండి.

**శుక్రార్కయోరష్టమి సంఖ్య యోర్వ్రక్రూరైర్థనాం త్యాష్టమరాశి సంస్థే ।**
**జాతః పురస్తాం మ్రియతే ప్రజావై ప్రష్టుర్నచాగ్రే శుభసంతతిఃస్యాత్॥121**

శ్లోకం 121 : రవి లేదా శుక్రుడు ఎనిమిదవ యింటిలో వుండినా లేదా రెండు, పన్నెండు, ఎనిమిది యిండ్లలో పాపగ్రహాలు వుండినా మొదటి బిడ్డ చనిపోవుట, తర్వాత సంతానము కూడా హెచ్చుకాలము జీవించ కుండుట జరుగును.

**రిప్ఫేశ్వరే కేంద్రగతే చ సౌమ్యైర్యుతే క్షితే జీవతి బాలకశ్చ ।**
**అపూర్వ మాణే శుభముక్త ఇందౌ కేంద్రే శిశుర్జీవతి దీర్ఘకాలమ్॥ 122**

శ్లోకం 122 : పన్నెండవ యింటి అధిపతి ఒక కేంద్రంలో వుండగా శుభులతో కలసిగానీ లేదా చూడబడిగాని వుంటే శిశువు బ్రతుకును. పూర్ణ చంద్రుడు ఒక కేంద్రంలో శుభదృష్టులు కలిగివుంటే బిడ్డ పూర్ణాయుర్దా యము కలిగి వుండును.

**వివరణ :** 121,122 శ్లోకాల యందివ్వబడిన సమ్మేళనములు స్పష్టము గానే వుండటం వలన వేరేగా వివరణ అవసరంలేదు.

**పంచమే శోఽధ లగ్నేశో విషమరక్ష గతక్షయదా ।**
**పుత్ర జన్మప్రదోజ్ఞేయో కన్యా నా సమరాశిగౌ॥ 123**

శ్లోకం 123 : లగ్నాధిపతి అయిదవ యింటి అధిపతులు బేసి రాశు లలో వున్నచో మగ సంతానంకల్గును. అవి సరిరాశులలో వుంటే ఆడ సంతానము కల్గును.

**సుతాధిపే నృరాశిస్థే పుం రాశి స్థోఽపిలగ్నపంః**
**వీక్ష్యతే పుత్రదై ప్రోక్తోయుగ్మరాశౌ చ దారికః॥ 124**

శ్లోకం 124 : అయిదవ యింటి అధిపతి పురుషరాశిలో వుండగా లగ్నాధిపతి కూడా అయిదవ యింటిలోవుండి పురుష గ్రహములచే చూడబడితే కలుగు సంతానము మగబిడ్డ అగును. అయిదవ యింటి అధిపతి స్త్రీరాశిలో వుండగా లగ్నాధిపతి కూడా సరిరాశిలో వుండి స్త్రీ గ్రహములచే చూడబడితే పృచ్ఛకునకు స్త్రీ సంతానము కలుగును.

**యుగ్మరాశి గతే లగ్నేయదా తత్ర శుభగ్రహాః॥**
**గర్భేఽపత్య ద్వయం వాచ్యం దైవజ్ఞేన విపశ్చితా॥ 125**

శ్లోకం 125 : లగ్నము ద్విస్వభావరాశి అగుచుండగా అందులో శుభగ్రహములు వున్నట్లయితే కవల పిల్లలు జన్మింతురు.

**విషయోపగతో లగ్నాచ్ఛనిః పుత్ర సుఖప్రదః॥**
**సమభే యోషతాం జన్మ విశేషో జాత కోక్తివత్ ॥ 126**

శ్లోకం 126 : లగ్నమునుండి లెక్కించగా బేసి స్థానములో శని వున్నట్ల యితే పృచ్ఛకునకు మగసంతానము కల్గును. లగ్నాధిగా శని సరిస్థానములో వుంటే అతనికి కుమార్తెలు కలుగును. గమనించవలసిందేంటటే ఫలిత జ్యోతిష పుస్తకాల నుండి మిగిలిన వివరాలు గ్రహించాలి.

**వివరణ :** నీలకంఠుడు వ్రాసిన "ప్రశ్న చింతామణి" గ్రంధము నుండి పైన తెల్పిన నాలుగు శ్లోకాలూ గ్రహించబడ్డాయి. మగ, ఆడ, కవల శిశువులు జన్మించుటకు సమ్మేళనములు వీనిలో ఈయబడ్డాయి. సంతా నము కల్గుట, వారి లింగము మొదలగు ఇంకా హెచ్చు వివరాలకోసం ఫలిత జ్యోతిషంకి చెందు ఇతర గ్రంధాలను కూడా పరిశీలించవలసిందిగా మనకు సలహా యివ్వబడింది. "ప్రశ్న మార్గ" పుస్తకంలో కూడా ఫలిత జ్యోతిషము నందు చెప్పబడిన సమ్మేళనములు ప్రశ్ననందు, అలాగే ప్రశ్న నందు

చెప్పబడిన సమ్మేళనములు ఫలిత జ్యోతిషము నందు ఉపయోగించ వచ్చును అని తెలియ జేయబడింది.

# భోజనము గురించి

**కటుకో లవణస్తికో మిశ్రితో మధురో రసః।**
**అమ్లః కషాయః కథితా రవ్యధీనాం రసాబుధైః॥ 127**

శ్లోకం 127 : రవ్యాది గ్రహములు క్రమముగా ఒగరు, ఉప్పు, చేదు, అన్నిరుచుల మిశ్రమము, తీపి, పులుపు, చేదు, రుచులను సూచించును.

**లగ్నం పశ్యతి యః ఖేట స్తతయయః కథితో రసః।**
**భోజనేఽ సౌ రసో వీర్యక్రమాద్యా భ్యాఃపరేరసాః॥ 128**

శ్లోకం 128 : లగ్నమును చూస్తున్న గ్రహాలయొక్క లగ్నము దానికి అనుగుణమైన రుచిని ఆ వ్యక్తి ఇష్టపడు రుచి అని సూచించును.

**చంద్రోయస్య ముధశిలస్త స్య విశేషం పదేద్భుక్తౌ ।**
**లగ్నే వాహౌ మందే రవి దృష్టే భోజనా భావః॥ 129**

శ్లోకం 129 : చంద్రునితో ముధశిల కల్గిన గ్రహము సూచించు రుచిని అతడు హెచ్చుగా ఇష్టపడటం జరుగుతుంది. రాహువు గానీ లేదా శని గానీ లగ్నములో వుండగా రవిచే చూడబడితే ఆ వ్యక్తి పస్తులు వుండ వలసి వస్తుంది.

**వివరణ :** చాలా హిందూ జ్యోతిష పుస్తకాలలో వివిధ గ్రహాలకు వివిధ రుచులు నిర్ణయించబడ్డాయి. ఇక్కడ రుచి అంటే వ్యక్తి యిష్టపడితే తీపి, పులుపు మొదలైనవని అర్థం. ప్రశ్నశాస్త్రంలో ఈ సమ్మేళనలకు విద్యా విషయంగా తప్పించి మరే విధమైనా ప్రాముఖ్యత వుందని మేం భావించటం లేదు.

రాహువు లేక శని లగ్నములో వుండగా రవి చేత చూడబడితే అటువంటి వ్యక్తి దద్భులేక (తిండిలేక) ఉపవాసాలు చేయవలసి వస్తుంది.

**కీదృజ్మాయద్యఽ భుక్తం? పృచ్ఛాయాం యదిభవేత్ స్థిరంలగ్నమ్।**
**తద్భుక్త మేక వేళం, ద్వయాత్మని వేల ద్వయం చరేత్వసకృత్॥130**

శ్లోకం 130 : ఈ రోజు నేను ఏం తిన్నాను ? అనే ప్రశ్న వేయబడితే సమాధానం, లగ్నం స్థిర ద్విస్వభావ, లేక చరరాశి అయితే పృచ్ఛకుడు క్రమంగా ఒకసారి, రెండుసార్లు లేదా చాలాసార్లు తినటం జరిగిందని చెప్పాలి.

**చంద్రే లగ్నగతే స్యాత్ క్షారం, భౌమేచ కటుక మంగలం గురౌ।**
**మధురం దినకృతి తిక్తం శుక్రే స్నిగ్ధం బుధేచ సర్వరసమ్॥131**

శ్లోకం 131 : లగ్నంలో వున్నగ్రహం చంద్ర, కుజ, గురు, రవి, శుక్ర లేదా బుధ అయితే అతను క్రమంగా ఉప్పని వేడి మంచి రుచిగల, పుల్లనితీపి, చేదు, అన్నిరుచులు కలసిన మిశ్రమ రుచులుగల ఆహారమును భుజించెనని భావించాలి.

**మందేకషాయము శుభాన్ మూసరిఫే శశిని ముధశిలేశుభబేఽ రిదృశా।**
**ఉద్వాహప్రత్పియ దృష్ట్యా ప్రాయణికత్వాత్ సమాగతం భోజ్యమ్॥ 132**

శ్లోకం 132 : లగ్నంలో శని వున్నట్లయితే అతను కషాయం లాంటి (చేదు) ఆహారం తినేనని భావించాలి. చంద్రుడు ఒక పాపితో మూసరిషా యోగం కలిగివుండి శుభునితో విరుద్ధమైన (ప్రతికూలమైన) ఇథషాల యోగం కలిగివుండి శుభునితో విరుద్ధమైన ((ప్రతికూలమైన) ఇథషాల కలిగివుంటే అతను ఒక పెండ్లి భోజనమునకు వెళ్ళెనని

చెప్పాలి. శుభునితో చంద్రుని యొక్క ఇథషాల స్నేహపూర్వకమైనదిగా కల్గితే ఆ వ్యక్తి ఆహ్వానం పొంది విందు భోజనంకి వెళ్ళుట జరుగును.

**వివరణ :** ప్రశ్నగానీ దానికి సంబంధించినదైతే వ్యక్తి ఏ విధమైన ఆహారం తిన్నాడనేది చెప్పటానికి పైన తెల్పిన మూడు సమ్మేళనలు ఉద్దేశింప బడ్డాయి. లగ్నాన్ని బలంగా ప్రభావితం చేస్తున్న గ్రహం సూచిస్తున్న అతనికి ఇష్టమైన ప్రధానమైన రుచికి సంబంధించిన ఆహారాన్ని అతను భుజించి యుండును. చంద్రుడు మూసరిఫ మరియు ఇథషాల కలిగి యుండాలి. మూసరిఫ ఒక పాపగ్రహంతో వుండాలి. ఇదషాల ప్రతికూలమైన దృష్టి శుభునితో కలిగివుంటే అతను ఒక పెండ్లి విందుకు వెళ్ళను. ఆ దృష్టి ప్రతికూలము కాకపోతే అతను ఆవిందుకు ప్రత్యేక ఆహ్వానితుడిగా వెళ్ళను.

ప్రశ్నశాస్త్రము సాధించుటకు ఉద్దేశింపబడిన ముఖ్య సమస్యలకు పైన తెల్పిన ప్రశ్నల వంటి వాటికి ఏవిధమైన సంబంధము లేదని నేను భయపడు తున్నాను. మహాఅయితే ఈ ప్రశ్నలు పెరగనియ్యబడకుండా చేయటానికి లేదా వ్యాపార సంబంధ గ్రాహ్యతకు ఉద్దేశింపబడతాయి.

**చంద్రస్య చేత్ స్యాచ్ఛుభజేత్థశాలే పాపే సరాఫే చతదేత దుక్తమ్।**
**పాపే సరాఫే చ శుభేత్థశాలే చంద్రేతు భుక్తం శుభమన్నమీశమ్॥ 133**

శ్లోకం 133 : ఒక శుభునితో చంద్రునికి ఇథషాల కల్గి మరియొక పాపితో ఇసరిఫా కల్గితే పృచ్ఛకునకు ఖరీదైన ఘనమైన విందు లభ్య మౌతుంది.

**శుభే సరాఫ త్వశుభేత్థశాలే చంద్రేకద్రన్నం మధుసర్పిషావినా ।**
**పాపేత్థశాలే థఖలే సరాఫే శక్యం నభోక్తుం పరతో పిలబ్ధమ్॥ 134**

శ్లోకం 134 : చంద్రునికి ఒక శుభునితో ఇసరిఫా కల్గి మరియొక పాపితో ఇథషాల కల్గితే నెయ్యిలేనటువంటి, తీయదనములేని ఘాటైన ఆహారమును అతడు భుజించును, ఎప్పుడైతే ఇథషాల ఇసరిఫా రెండు యోగాలు కూడా పాపులతోనే కల్గితే ఆహారం మరియొక స్థలము నుండి వచ్చినది కానేరదు.

**చంద్రే స్వనాథ దృష్ట సుఖ భోజన మస్యథా కష్టాత్ ।**
**గురుముథశిలే సగౌరవ మర్కేణ ముథశిలేఽ తి శుచితీక్షణమ్ ॥ 135**

శ్లోకం 135 : చంద్రుడు తానువున్న రాశియొక్క అధిపతిచే చూడ బడితే, అతనికి ఘనమైన విందు లభిస్తుంది. లేనిచో ఫలితం విరుద్ధంగా వుంటుంది. చంద్రునకు గురునితో ఇథషాల కలిగిగే అతనికి మర్యాద పూర్వకంగా విందు ఇయ్యబడుతుంది. చంద్రునికి రవితో ఇథషాల కల్గితే అతనికి వేడి రుచిగల స్వచ్ఛమైన పవిత్రమైన ఆహారం లభ్యమగును.

**శుక్రే సుస్వాదురసం సహస్యగీతం బుధే జనాకీర్ణమ్ ।**
**శాస్త్ర కథాద్యం శనినా కుస్థాన గతం కుజే చోష్ణమ్ ॥ 136**

శ్లోకం 136 : చంద్రునకు శుక్రునితో ఇథషాల కలిగితే పృచ్ఛకుని అభిమతం అనుసరించి విందు ఉంటుంది. చంద్రునికి బుధునితో ఇథషాల కల్గితే పృచ్ఛకునకు ఒక విందులో అద్భుతమైన భోజనం సంగీత వినోదాల నడుమ లభిస్తుంది. శనితోగానీ కుజునితోగానీ చంద్రునికి ఇథషాల కల్గితే క్రమంగా సక్రమమైన పద్ధతికి చెందని స్థలములోగానీ వేడి ఆహారముగానీ దొరుకుతుంది.

**యది వదతి భోజనార్థే నిమంత్రితో యామి? శశిమహహీసుతయోః**
**ఏకస్థితయోః కేంద్రే ముథశిల యోర్వా పి పూర్ణతాభవతి॥ 137**

శ్లోకం 137 : "ఆహ్వానింపబడిన విందుకు నేను హాజరవుతానా?" అన్నది ప్రశ్న అయితే, సమాధానం: చంద్ర కుజులు కలసివున్నా లేదా పరస్పర ఇదషాల కలిగివున్నచో అతడు సంతృప్తికరమైన విందుపొందు తాడని చెప్పవలెను.

**విధినాౖ౽శేన శనేః స్యాత్కు భోజనం జ్ఞసిత యోరభీష్టాన్నమ్ ।**
**జీవస్య తుష్టి జనకం హోరేశీ తనుఖగే స్వయముపైతి ॥ 138**

శ్లోకం 138 : గ్రహము శనిగాని అయితే ఆహారము ఆకర్షణలేని దైవుండును. బుధుడు లేక శుక్రుడు అయితే పృచ్ఛకునికి పూర్తి సంతృప్తి కలిగించు ఆహారం అవుతుంది. గురుడు వున్న హోరాధిపతి లగ్నంలోగానీ పదవ యింటిలోగానీ వున్నట్లయితే పృచ్ఛకుడు అతని పరంగా ఏవిధమైన కృషిలేకుండానే ఆహ్వానింపబడి అతనికి తృప్తి కల్గు విధంగా ఆహారం వడ్డించబడుతుంది.

**వివరణ :** ఈ ఆధునిక కాలంలో మాదిరిగానే పూర్వపురోజుల్లో కూడా ప్రజలు విందులు వినోదాలకి ఆహ్వానింపబడుతూ వుండేవారు సహజంగా అలాంటి ఆహ్వానాలు ఒక ఉద్యోగ సంబంధిత పదవి కోసమో, లేక ప్రజల మధ్య హోదా కోసమో వారు అలాంటి ఆహ్వానాలకు తగనివారైనా పిలవబడే వారు. 133 నుండి 138 శ్లోకాలు అలాంటి విందులకు ఆహ్వానాలు అందుకోవటం, అక్కడ ఏవిధమైన ఆహారం వడ్డించబడుతుంది. మొదలైన అంశాలకు సంబంధించినవి. 137 శ్లోకం ప్రకారం కుజుడు చంద్రునితో కలసి ఒక కేంద్రంలో వున్నా లేక ఇథషాల కలిగి వున్నా పృచ్ఛకుడు ఆహ్వానింపబడటమే కాకుండా మంచి విందు భోజనం కూడా పొందుతాడు. అలా సంబంధిత గ్రహం శని అయితే చంద్రునితో కలసి ఒక కేంద్రంలో వున్న లేక చంద్రునితో ఇథషాల కలిగివున్నా పృచ్ఛకుడు తనకు యిష్టపడని భోజనం పొందుట జరుగుతుంది. అలా చంద్రునితో కలసివున్నా గ్రహం బుధుడు లేక శుక్రుడుగానీ అయి ఒక కేంద్రంలో వుండి చంద్రునితో ఇథషాల కలిగివుంటే సంపూర్ణమైన విందు పృచ్ఛకునకు లభించటం అతను సంపూర్ణమైన సంతృప్తిచెందటం జరుగుతుంది.

138వ శ్లోకంలో రెండవభాగం కొద్దిగా అర్థం చేసుకోవలసి వుంది. ప్రశ్న సమయానికి గురుడు ఒక హోరలో వుంటాడు. రవి లేక చంద్రుడు హోరలో అటువంటి హోరాధిపతి లగ్నంలో గానీ లేక పదవ ఇంటిలోగానీ వున్నట్లయితే అడగకుండా తన ప్రయత్నం ఏమీ లేకుండానే పృచ్ఛకుడు విందుకు ఆహ్వానింపబడటం, అతని హృదయానికి పరిపూర్ణ సంతృప్తికర మైన ఆహారం లభ్యమవటం జరుగుతుంది.

ఈ హోర "కాలహోర" అనే అభిప్రాయం కూడా వుంది. ప్రతిదినము నకు 24 హోరలు వుంటాయి. సూర్యోదయ సమయము నుండి మొదటి హోర ప్రారంభమై నియమిత వరుసక్రమంలో అవి వుంటాయి. ఆవిధంగా ఆదివారం ఒకటవ హోరకు రవి ఆధిపత్యం వహించగా తరువాత హోరలు వరుస క్రమంలో శుక్ర, బుధ, చంద్ర, శని, గురు, కుజ, రవి, శుక్ర, బుధ, చంద్ర మొదలైన క్రమంలో తిరిగి సోమవారం సూర్యోదయానికి గల హోర చంద్రునికి ఆధిపత్యం పొందునట్లుగా వచ్చును. ఉదాహరణకు ప్రశ్న మంగళవారం మధ్యాహ్నం గం॥ 3-30 ని॥లకు వేయబడి ఆ రోజు సూర్యోదయం ఉదయం 6గం లకు అయిందనుకుందాం, మంగళ వారం మధ్యహ్నం 3 నుండి 4 గంటల మధ్య శుక్రుని హోర వుంటుంది. "హోరాధిపతి, ఒకటవ లేక పదవ యింటి యందునటువంటి॥

అని చెప్ప బడితే శ్లోకంలో యిచ్చినవిధంగా కంటే ఇంకొంచెం హెచ్చుగా సరిపోతుంది. గురుడువున్న హోరాధిపతి "మొదలైన" అనకుండా వుంటే బాగుండును. గ్రహాలు నిర్దేశిత హోరావిభాగం ప్రకారం హోరలలో ఉండవు. హోర అనే పదానికి హోరా విభజన రీత్యా ఒకటి అనుకుంటే అప్పుడు రెండు హోరలే అమలులోకి వస్తాయి. రవిహోర, చంద్రహోర, అప్పుడు శ్లోకం స్పష్టంగా వుంటుంది. గురుడు రవి హోరలో వున్నాడను కుండా అప్పుడు రవి లగ్నంలోగానీ, లేక పదవ యింటిలోగానీ వుంటే సమ్మేళనకు చెప్పిన ఫలితం అమలు అవుతుంది. ఈ విధమైన రెండవ నిర్వచనం హెచ్చు సరిఅయినదని నేను భావిస్తాను.

**యశ్చంద్రేణ ముథశిలే తస్మిన్నీశేతనోః స్వగృహభోజ్యమ్ ।**
**విత్తేశే బీత్యగృభహే భ్రాత్రూణాం సహజపే తథాఽన్యత్ర।7 139**

శ్లోకం 139 : చంద్రునితో ఇథషాల కల్గినరాశియొక్క అధిపతి సూచించు వ్యక్తి నుండి విందుకు ఆహ్వానము వచ్చును. అతడు లగ్నాధిపతి అయితే విందు అతని స్వగహము నందు, రెండవ ఇంటి అధిపతి అయితే ఉద్యోగుల నుండి, మూడవ యింటి అధిపతి అయితే సోదరులవద్ద నుండి మొదలైన విధముగా నుండును.

**వివరణ :** చంద్రునితో ఇథషాల గల్గిన గ్రహము వున్న ఇంటి ఆధిపత్య మును గ్రహింపుము. ఆ యింటికి అనుగుణమైన స్థలము నందు విందు ఏర్పాటు చేయబడును. చంద్రునితో ఇథషాల గురుడు కల్గియుండగా గురుడు అయిదవ యింటి ఆధిపత్యము వహించుచున్నాడనుకుందాము. అప్పుడు ఆహ్వానము (విందుకు) సంతానము (అయిదవ ఇల్లు) నుండి అందును.

**లగ్నస్థితే సేర్యసుతే ధ రాహౌ సూర్యేక్షితే వైరి నిమంత్రి తస్య॥**
**స్యాచ్ఛస్త్ర ఘూతః శశిభౌమ యోశ్చలగ్నస్థయోః సౌరి దృశాఽస్తిఘూతః॥140**

శ్లోకం 140 : శనిగానీ రాహువుగానీ లగ్నము నందుండగా రవిచేత వీక్షింపబడితే అతడు శత్రువుచే విందుకు ఆహ్వానింపబడి ఎదుర్కొన బడును. చంద్ర కుజులు లగ్నము నందుండగా శనితో వీక్షింపబడితే పృచ్ఛకుడు ఎదుర్కొన బడతాడు.

**జీవేసితే లగ్నగతే బలాఢ్యే చంద్రే, బుధే లగ్నగతే శుభాన్వితే ।**
**త్రిలాభ షష్టాస్పదగైశ్చ పాపైః స్యాత్ప్రే మనిర్వైరకరం సుభోజనమ్॥141**

శ్లోకం 141 : పాపులు 3-6-10-11 లలో వుండగా బలమైన గురు శుక్రులుగానీ లేక బలమైన చంద్ర బుధులు గానీ లగ్నములో శుభ లతో కలసి వున్నచో స్నేహితుడైన అతిధిచే అతడు సానుకూలమైన విందు ఈయబడును.

**భోజ్యం భుక్షా భోక్తాచ సుఖాప్తాంగ బలక్రమాత్ ।**
**లగ్నపో భోజ్యదస్తేషాం బలేన ఫలమాదిశ్యేత్ ॥ 142**

శ్లోకం 142 : నాల్గవ యిల్లు విందు యొక్క వివరణను, పదకొండవ యిల్లు ఆకలిని, లగ్నము విందు భుజించు వానిని సూచించును. లగ్నాధిపతి "భోజ్యాధి"ని సూచించును. సూచనలను ఈ విధముగా గ్రహించవలెను.

**తుర్యేశ లాభాధిపతీత్థశాలే శుభగ్రహేక్షా యుతితః సుభోజ్యమ్ ।**
**ఇత్థంస్వలగ్నాస్తపతీ త్థశాలే లాభేశ్వరీ తత్సుఖలాభ ఊహ్యః॥ 143**

శ్లోకం 143 : నాల్గవ యింటి అధిపతి పదకొండవ యింటి అధిపతి ఇథషాల యందుండగా శుభులచే చూడబడితే అతడు అద్భుతమైన విందును పొందును. పదకొండవ యింటి అధిపతి పదవ యింటి అధిపతిలోగానీ, లగ్నాధితోగానీ లేదా ఏడవ యింటి

అధిపతితోగానీ ఇథషాల కలిగి యున్నచో పృచ్ఛకుడు సంతోషముగా విందును ఆనందించును.

## స్వప్నముల గురించి

**లగ్నేఽర్కే నృపతిం వహ్నిం శస్త్రం పశ్యతి లోహితమ్ ।**
**స్వేత, పుష్పం సితం వస్త్రం గంధం నారీంచ శీతగౌ ॥ 144**

శ్లోకం 144 : లగ్నము నందు రవి వుంటే పృచ్ఛకుడు తన స్వప్నము నందు రాజును, అగ్నిని, ఆయుధమును లేదా ఒక రక్త సంబంధమైన చర్యను చూచును. లగ్నము నందు చంద్రుడు వుంటే అతను స్వప్నములో తెల్లని పువ్వు, తెల్లని వస్త్రము, పరిమళ ద్రవ్యము లేదా ఒక స్త్రీని చూచును.

**రక్తమాంస ప్రవాళం చ సువర్ణం ధరణీ సుతే ।**
**బుధే ఖే గమనం జీవే ధనం బంధు సమాగమమ్ ॥ 145**

శ్లోకం 145 : కుజుడు లగ్నము నందున్నచో స్వప్నము రక్తము, మాంసము, ముత్యము, లేక బంగారంలకు సంబంధించినది అగును. బుధుడు లగ్నము నందున్నచో స్వర్గము నందు ప్రయాణించునట్లు స్వప్నము కలుగును. గురుడు అయితే డబ్బు, బంధువుల యిళ్ళు సందర్శించుటము స్వప్నముగా వచ్చును.

**జలావగాహనం శుక్రే శనౌ తుంగావరోహణమ్ ।**
**లగ్నే లగ్నాంశ పవశాత్ స్వప్నో వాచ్యోఽథవా బుధైః॥ 146**

శ్లోకం 146 : లగ్నమునందు శుక్రుడు వున్నచో చెరువునందుగానీ లేక నది నందుగానీ స్నానము చేయుచున్నట్లు కల వచ్చును. శని లగ్నము నందున్నచో కొండలు, పొడుగాటి మేడలు మొదలగు ఎత్తైన స్థలములు ఎక్కుచున్నట్లుగా స్వప్నము వచ్చును. లేదా స్వప్నము ఎటువంటిది అన్నది నవాంశ లగ్నము ననుసరించి నిర్ధారించవచ్చును.

**సర్వోత్తమ బలాద్వా ఽపి ఖేటాద్బుధ్యావిచింత యేత్ ।**
**బలసామాన్యేఫలం మిశ్రం దుఃఖ స్వప్నో నిర్బలైఃఖగైః॥ 147**

శ్లోకం 147 : లేదా ప్రశ్న చక్రమునందు గల బలమైన గ్రహమునుబట్టి ఎటువంటి స్వప్నము కలుగునన్నది, నిర్ధారించవచ్చును. గ్రహముల ప్రభావ ములు సమతూకముగా నున్నచో పృచ్ఛకునకు సాధారణమైన కలలు కల్గును. అన్ని గ్రహములు బలహీనముగా నున్నచో అతనికి చెడు స్వప్నములు కల్గును.

**వివరణ :** శ్లోకములు 144 నుండి 147 వరకు మంచి కలలు, చెడు కలలు కలుగుటకు వ్యక్తికి ఎటువంటి కలలు కల్గును. అనువానికి సంబంధించిన సమ్మేళనలు వివరించబడినవి. వ్యక్తికి కలుగు లేదా కల్గి యుండిన స్వప్నముల యొక్క మర్మమును లగ్నము నందున్న గ్రహము లేదా చక్రము నందుగల బలమైన గ్రహము లేదా నవాంశ లగ్నాధిపతిల ద్వారా తెలుసుకొనవచ్చును. ఈ నిబంధనలను కూర్చు సమయము నందు కలలకు ఎంత గొప్ప ప్రాముఖ్యత ఇయ్యబడిందంటే చాలామంది తమకు రాబోయే కలలో ఏది చూడగలుగుతారో ముందుగానే తెలుసుకొనగోరేవారు.

**రవిలగ్నే శశే దృష్టే రవి శశి సమేత లగ్నాద్వా ।**
**స్వప్నం దుష్టం ప్రవదేత్ ప్రష్టుర్లగ్నాంత రాత్కాలః॥ 148**

శ్లోకం 148 : లగ్నము నందు రవి వుండగా చంద్రునిచే వీక్షింపబడినా లేదా రవి చంద్రులిరువురూ లగ్నము నందుండినా పృచ్ఛకునకు చెడు స్వప్పము వచ్చును. ప్రశ్నవేయు

సందర్భములో ఉదయించుచున్న లగ్నము యొక్క ప్రమాణమునకు అనుగుణముగా స్వప్నము యొక్క ప్రమాణ కాలము వుండును.

**వివరణ :** ఈ శ్లోకము భట్టోత్పలునివద్ద నుండి గ్రహించబడింది.

# క్రీడలు గురించి

**లగ్నేశ జామిత్ర పతీత్థశాలే సుస్నేహదృష్ట్యా త్వన యోర్ద్వయోశ్చ ।**
**అఖేటకః స్యాత్ సఫలోఽ రి దృష్ట్యా స్యాన్నిష్ఫలో వాఽ ల్పఫలోతికష్టాత్॥ 149**

శ్లోకం 149 : లగ్నాధిపతి, సప్తమాధిపతి ఇద్దరూ ఇథషాల కలిగి యుండగా పరస్పర స్నేహపూర్వక దృష్టి కలిగి వుంటే ఆ వ్యక్తి ఆనందకరమైన వేటను సమూహ ముతో చేయును. అట్టి దృష్టి ప్రతికూలముదైతే వేట కష్టతరమైనది, అపజయకరమైనది అగును.

**లగ్నేశ్వరీ ద్యూనగే విలగ్నే జాయేశ్వరీ స్యాక్మృగయా ప్రభూతా।**
**జామిత్ర నాథే హిబుకే నభః స్థేచాఖేటకః స్వల్పతరోఽ పినస్యాత్ ॥ 150**

శ్లోకం 150 : లగ్నాధిపతి ఏడు నందుండగా ఏడవ యింటి అధిపతి లగ్నము నందున్నచో వేట జయప్రదం మగును. ఏడవ యింటి అధిపతి నాలుగు నందుగానీ పదవ యింటి నందుగానీ వుంటే వేటనందు ఏవిధమైన జంతువు పట్టుబడడు.

**జ్ఞభౌమౌ సబలౌ సిద్ధిరస్తాం సే మృగయా చ్యుతిః।**
**లగ్నాద్ద్యూనే తత్పతీచ హేతుస్తైర్జలరాశిగైః॥ 151**
**జలజంఖేటకం బ్రూయా ద్వన్యరైక్షర్వన సంభవః।**
**క్రూరాకాంతాని యావంతి మధ్యే ఛా నీందు లగ్నయోః।**
**తావంతః ప్రాణినో వాచ్యా ద్విత్రి య్నాః స్వాంశకాదిషు॥ 152**

శ్లోకం 151,152 : కుజ, బుధులు బలంగా వుంటే మంచి జంతువులు పట్టుబడును. వారు అస్తంగత్వము చెందినా లేదా నవాంశలో ఏడవ యిటి నందుం డినా పృచ్ఛకుడు వేటను ఉపసంహరించవలసి యుండును. ఏడునందున్న నాల్గవ యింటి అధిపతిగానీ లేదా పదవయింటి అధిపతిగానీ వేటయొక్క ఉద్దేశ్యమును తెలియజేయును. రాశి జలతత్వముదైనచో జల జంతువుల కొరకు ఉద్దేశింపబడిన వేట అగును. వనరాశి అయినచో క్రూరజంతువుల కొరకు వేట అగును. లగ్నమునకు చంద్రునకు మధ్యన ఎన్ని పాపగ్రహములుండునో అన్ని జంతువులు పట్టుబడును. అటువంటి గ్రహములు స్వనవాంశలో వున్నచో రెట్టింపుగాను లేక స్వద్వాదశాంశలో వున్నచో మూడురెట్ల సంఖ్యను పై సంఖ్యను సరిచేయవలసి వుంది.

**వివరణ :** పైన తెల్పిన నాలుగు శ్లోకములు వేటాడుట యందలి జయాపజయ ములకు ఎన్ని జంతువులు పట్టుబడతాయి. ఎటువంటి జంతువులు పట్టు బడతాయ అనే అంశాలను విశదీకరిస్తాయి.

నాల్గవ యింటి అధిపతిగానీ లేదా పదవ యింటి అధిపతిగానీ ఏడవ యింటి నందున్నచో అపుడు ఏవడ యింటి యొక్క స్వభావమును గుర్తించవలెను. జల, చతుష్పాద, వాయుతత్వ మొదలైన మరియు దానికి అనుగుణముగా వేట యొక్క ఉద్దేశ్యము క్రమముగా చేపలను, పక్షులను లేదా నాలుగు కాళ్ళ జంతువులను పట్టు కొనుటకుగా భావించాలి.

ఈ ఆధునిక కాలములో ఈ సమ్మేళనములకు ఏవిధమైన అంతర్యం వుంటుందని నేను భావించటం లేదు.

హిందూ ఋషులు అతిపవిత్రమైన జీవితాన్ని గడిపారు. జంతువులను చంపటం ఈ భూమిపై ఎందుకు ఎలా ఒక క్రీడగా మలచబడింది అన్న విషయం వారి వారి గ్రాహక శక్తిపై ఆధారపడి వుంటుంది. మాతృగ్రంధము నందు ఈ సమ్మేళనములు ఈయబడుటచే అదేవిధముగా (ఈ పుస్తకము నందు కూడా) ఈయబడినవి.

## విభేదాలకు సంబంధించి

**క్రూరః ఖచరె లగ్నేవివాద పృచ్ఛాసు జయతి వివాదేతమ్ ।**
**సర్వావసాధసు పరం నీచేఽ_స్తే జయతి న ద్విషతః॥ 153**

శ్లోకం 153 : లగ్నమునందు పాపగ్రహములు వుంటే పృచ్ఛకుడు విభేదమును జయించును. లగ్నాధిపతి నీచ లేక అస్తంగత్వముల యందున్నచో శతృవుపై విజయము పొందుట అసాధ్యమగును.

**లగ్నేద్యూనే ముక్త్వా పరస్పరం క్రూరయోర్ఘకట దృష్టౌ ।**
**వివాదద్వాదియుగ తుచ్ఛరికాభ్యాం ప్రహరతి తదైవమ్ ॥ 154**

శ్లోకం 154 : లగ్నము ఏడుకాని ఇతర యిండ్ల యందున్న పాపులు పరస్పర ప్రతికూల దృష్టికల్గియున్నచో తగవుగల వారిద్దరూ పరస్పరము పోట్లాడుకుంటూ దండెత్తుకొనెదరు.

**వివరణ :** 153వ శ్లోకం ప్రకారం లగ్నంలోగానీ పాపులు వుంటే అది పృచ్ఛకునకు అనుకూలము అగును. లగ్నాధిపతి యొక్క నీచగానీ, అస్తంగత్వముగానీ పృచ్ఛకుడు జయించుట కష్టతరము చేయును. 154వ శ్లోకం ప్రకారం పాపుల యిండ్లలో వుండినా (లగ్నము, ఏడవ యిల్లు తప్పించి) పరస్పర అనుకూలము కాని దృష్టి కల్గియున్నచో (ఎదురెదురు లేక పరస్పర కేంద్రస్థితి) తగవులాడు వారిద్దరూ దెబ్బలాటను తీవ్రతరము చేసి ఒకరి కొకరు దౌర్జన్యము కలుగజేసికొందురు.

బహుశా ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునేటప్పుడు ఈ విధమైన దౌర్జన్యము బహుశా అవసరమై ఉంటుంది. కానీ వివాదానికి గొడవలకు మొదలైన వాటికి ఇది వర్తింపజేసేటప్పుడు కఠినమైన అంతవరకు ఈ యుద్ధము కొనసాగునని మనము చెప్పగలము.

**లగ్నద్యూనేచ యది క్రూరః ఖచరె వివాది నోర్నతదా ।**
**కలహానివృత్తిః కాలే జయతిహి బలవాన్ గతబలంతు ॥ 155**

శ్లోకం 155 : లగ్నము ఏడవ యిండ్ల యందు పాపగ్రహములు వున్నచో ఈ వివాదమునకు శాంతియుత పరిష్కారము లేదు. క్రమేపి బలమైన వాడు తన ప్రత్యర్థిని జయించును.

**వివరణ :** లగ్నము నందు ఏడవ యింటినందు పాపులు వున్నచో, అందులో బలమైన పాపులు ఉన్న ఇల్లు సూచించు వ్యక్తికి చివరకు విజయము లభించును. ఆవిధముగా లగ్నమునందలి పాపులు బలమైనవి అయినచో పృచ్ఛకుడు తన ప్రత్యర్థిపై విజయమును సాధించును.

**లగ్నేశ సుతదః సౌమ్యా కేంద్రే సంధిర్నవాఽన్యథా ।**
**లగ్నద్యూనే శషష్ఠే శారిత్వే ఽప్య న్యోన్య విగ్రహః॥ 156**

శ్లోకం 156 : లగ్నాధిపతి, అయిదవ యింటి అధిపతి శుభులతో కలసి కేంద్రములందువున్నచో, ఉభయులై రాజీకి వచ్చెదరు. ఆ విధముగా గ్రహములు లేకపోతే రాజీకి రారు. ఆరవ యింటి అధిపతి, ఏడవ యింటి అధిపతి శత్రువులైనచో పరస్పర శతృత్వము వుండును.

**వివరణ :** లగ్నాధిపతి, అయిదవ యింటి అధిపతి కేంద్రముల యందు శుభులతో కలసివుంటే శాంతి సూచింపబడుతుంది. ఆవిధమైన యుతి లేకపోయిన లేక అటువంటి యుతికి పాపుల కలయిక లేదా పాపుల వీక్షణము కలిగితే ఏవిధమైన శాంతిగానీ లేక అవగాహన గానీ వుండదు. ఆరవ యింటిలో అధిపతి, ఏడవ యింటి అధిపతులు శత్రువులైనచో వారి శతృత్వము పొడిగింపబడును. (ఆ విధము గానే భవిష్యత్తులో కూడా వుండును.)

పైన తెల్పిన నాలుగు శ్లోకములు, "భువనదీపిక" గ్రంథమునకు చెందినవి.

# ప్రయాణము చేయువాని గురించి

**గృహమాగతో న యదసౌ కింబద్ధః కిమథవా హతః? ఇతి ప్రశ్నే ।**
**మూర్తౌక్రూరో యది తున్న హతో బద్ధోఽవా పురుషః॥ 157**

శ్లోకం 157 : "వెళ్ళిన నా మనిషి తిరిగి యింటికి చేరుకుంటాడా?" లేదా? లేక అతను బంధించబడ్డాడా? లేక చంపబడ్డాడా?" అన్నది ప్రశ్న అయితే సమాధానం లగ్నంలో పాపులు వేరే అతను బంధించబడటంగానీ చంపబడటంగానీ జరగలేదని చెప్పండి.

**త్రికోణ చతుర స్రాస్త స్థితః పాపగ్రహోయది ।**
**గ్రహైర్నిర్నిరీక్షతః పాపైర్నూనం బంధన మాదిశేత్ ॥ 158**

శ్లోకం 158 : 4–5–7–9 యిండ్లలో పాపులు వుండగా పాపులచే చూడబడితే ప్రయాణముపై వెళ్ళినవాడు నిర్భంధములో నుండును.

**సప్తమ గోఽష్టమ గోవాచేత్ క్రూరస్తద్ధతేపి వా బద్ధః।**
**మూర్తౌచ సప్తమేవా యద్వాలగ్నేష్టమేఽ పి భవేత్ ॥**
**క్రూరస్తద పురుషోబద్ధశ్చ హతశ్చ ముచ్యతే చ పరమ్॥ 159**

శ్లోకం 159 : ఏడవ యింటినందు లేక ఎనిమిదవ యింటినందుగాని పాపులు వుంటే పారిపోయినవాడు (ప్రయాణీకుడు) కొట్టబడి, బంధించబడి యుండును. ఒకటి, ఏడు లేక ఎనిమిది ఇళ్ళలో పాపులువుంటే, పారిపోయిన వ్యక్తి బంధింపబడిన తర్వాత కొట్టబడి ఆ తర్వాత విడుదల చేయబడును.

**బద్ధ సప్తాష్టమే క్రూరే మూర్త్యస్తే చాష్టలగ్నగే ।**
**బద్ధో విముచ్చతోఽత్యేశు క్రూరః శ్రేయాంస్తనౌతదా॥ 160**

శ్లోకం 160 : ఏడు, ఎనిమిది నందు లేక లగ్నములో, మరియు ఏడు నందు లేక ఎనిమిది మరియు లగ్నమునందు పాపులు వున్నచో బంధింపబడిన ప్రయాణీకుడు త్వరగా విడుదల చేయబడును. లగ్నము నందు పాపులు వుంటే అనుకూలఫలితము కల్గును.

**వివరణ :** పైన తెల్పిన నాలుగు శ్లోకములు “భువనదీపిక” గ్రంధము నందలివి. ఇవి దూరప్రాంతమునకు వెళ్ళిన వ్యక్తి బంధింపబడుట, విడుదల చేయబడుటలకు సంబంధించు సమ్మేళనములను తెలియజేస్తున్నాయి.

## బంధితుడైన ప్రయాణీకుని విడుదల

**బద్ధోఽస్తి తత్కింభవ తేతి ప్రశ్నే విపుచ్ఛతే సౌఽఖలు మృత్యుయోగే ।**
**కదా విముచ్యేదితి పృచ్ఛమానే శుభం కదా భావిచతైర్శుబుతిఃస్యాత్॥ 161**

శ్లోకం 161 : బంధించబడిన వ్యక్తికి ఏం జరుగుతుంది ? అన్నది ప్రశ్న అయితే సమాధానం; న్యాయ (ప్రశ్న) జ్యోతిషంలో మృత్యుయోగం కలిగితే అట్టి వ్యక్తి విడుదల చేయబడతాడని చెప్పాలి. “అతడు ఎప్పుడు విడుదల చేయబడతాడు?” అనేది ప్రశ్న అయితే పాప సంబంధిత యోగాలువుంటే అతను చనిపోతాడని సమాధానం చెప్పాలి.

**వివరణ :** జన్మ సంబంధిత జ్యోతిషం ప్రకారం (అంటే జన్మించిన సమయంలో వేసిన రాశ్యాది చక్రములరీత్యా చెప్పు జ్యోతిషములో బలమైన మృత్యుయోగముగానీ వుంటే శిశువు త్వరగా చనిపోవును. అదే యోగము ప్రశ్న చక్రములో నుండగా ప్రశ్న “బంధనములో వున్నవాడు ఏమౌతాడు?” అన్నది అయితే సమాధానం అతను బంధనం నుండి విడుదల చేయబడతాడు అని చెప్పాలి. మిగిలిన పాప యోగాలు

ఏవైనా వుండగా ప్రశ్న "అతడు ఎప్పుడు క్షేమంగా నుండును." అని వేస్తే పాప సమ్మేళనములు (అతనికి) మృత్యువును కలుగుచేయును.

**మృతిప్రశ్నే యదా కేంద్రే కేంద్రేశాః స్యుర్న మోక్షదదాః।**
**తస్మిన్వర్షేఽథ లగ్నేశః పతితః కేంద్రగేనచః॥ 162**
**సబంధేప్సుః సచేత్ క్రూరోమృతీశః స్యాత్తదా మృతిః।**
**లగ్నేశోఽ స్త మితేఽంబుస్థే కుజదృష్టే తదా మృతిః॥ 163**

శ్లోకం 162,163 : కేంద్రముల యొక్క అధిపతుల కేంద్రములందు వుంటే బంధించబడిన వ్యక్తి విడుదల చేయబడటం జరుగదు. వార్షిక చక్రంలో లగ్నాధిపతి నీచలో వుండి కేంద్రములో పాపితో కలసి వుండగా ఎనిమిదవ యిల్లు అధిపతి పాపగ్రహము అయితే ప్రయాణీకుడు చనిపోవును. లగ్నాధిపతి అస్తంగత్వము చెంది నాల్గవ యింటి నందుండగా కుజునిచే చూడబడుచున్నచో ఆ వ్యక్తి చనిపోవును.

**వివరణ :** కేంద్రములందు వాని అధిపతుల వుంటే వెళ్ళిపోయిన వ్యక్తి విడుదల చేయబడతాడు. వార్షిక చక్రము (తాజక సిద్ధాంతము ప్రకారము వేయబడిన చక్రము నా పుస్తకం వార్షఫల్‌రీత్యా) నందు లగ్నాధిపతి బలహీనుడై, నీచలో నుండి, కేంద్ర ములో గల పాపగ్రహము సంబంధము కలిగివుండగా ఎనిమిదవ యింటి అధిపతి కూడా పాపగ్రహము అయితే బంధించబడిన వ్యక్తి మరణించును.

నా ఉద్దేశ్యంలో వార్షిక చక్రం వెయ్యవలసిన అవసరం లేదు. పైన శ్లోకంలో చెప్పిన బలహీన లక్షనాలు అంటే లగ్నాధిపతి నీచలో వుండటం మొదలైనవి ప్రశ్న చక్రంలోనే గాని వున్నట్లయితే, బంధించబడిన వ్యక్తి ఒక సంవత్సరంలోగా మరణిం చును. నీలకంఠుడు ఎప్పుడైతే "తస్మిన్ వర్షే" అని అన్నాడో వార్షిక చక్రం ప్రశ్న వేసిన సందర్భపు సంవత్సరం యొక్క వార్షిక చక్రం వెయ్యటాన్ని అది సూచిస్తుంది.

**చంద్ర శ్చాంబుగ పాపేన మృత్యునాథేన యోగకృత్ ।**
**తదా గుప్త్యాం మృతిశ్చంద్రః కేంద్రే మందయుగీక్షితః॥ 164**
**దీర్ఘపీడాచ భౌమౌన యుగదృష్టే బంధతాడనే ।**
**దృశ్యార్ధే లగ్న పశ్చేత్ స్యాత్ వ్యయమపేనే త్థశాలవాన్॥ 165**
**పలాయతే తదా బద్ధోవ్యయగో లగ్నగేఽపివా ।**
**తృతీయ నవమ స్వామీ వ్యయగో లగ్నపేనచ ॥ 166**
**యదీత్థ శాలయోగే స్సుస్తదాఽపి చ పలాయతే ।**
**దృశ్యార్ధే హ్యుపచా రేణ చంద్రో ముథశిలో తదా ॥ 167**
**బంధమోక్షస్తి ధర్మేశః సద్గహః శీఘ్రమోక్షకృత ।**
**పతేతేందు స్త్రీధర్మ స్థగ్రహ సంబంధ కృత్తదా॥ 168**

**కేంద్రస్థ త్రిభవేశేన యోగే ప్శు శ్చేత్తదాఽ చిరాత్ ।**
**యావచ్ఛు క్రోబలీ లగ్నే తాపత్కర్తా బలాధికః॥ 169**
**అస్తంగతే శనౌశుక్రే బద్ధమోక్షాది సంభవః॥**
**మ్రియతే యేన యోగేన తేన యోగేన ముచ్యతే॥ 170**
**మేషే తులేచ శీఘ్రం స్యాత్కర్కే నక్రే సకష్టతా ।**
**స్థిరేఽచిరాద్ద్విదే హస్థే మోక్షోమధ్యమకాలతః॥ 171**

శ్లోకం 164-171 : చంద్రుడు పాపితో కలసి నాల్గవ యింటిలోవున్నా లేక ఎనిమిదవ యింటి అధిపతితో కలిసివున్నా వ్యక్తి ఖైదులో మరణించును. కేంద్రములో గల చంద్రుడు శనితో కలసి గాని చూడబడిగాని వుంటే అతను దీర్ఘకాలం బాధించ బడును. కుజునితో కలసిగానీ చూడబడిగానీ వుంటే ఖైదులో అతను కొట్టబడతాడు లగ్నాధిపతి దృశ్యార్ధములో వుండగా పన్నెండవ యింటి అధిపతితో ఇధషాల కలిగి వుంటే ఆ వ్యక్తి ఖైదు నుండి తప్పించుకొని పారిపోవును. పన్నెండవ యింటి అధిపతి ఒకటవ యింటి నందుండి, మూడు, తొమ్మిదవ ఇండ్ల అధిపతులు పన్నెండవ యింటి నందు ఒకటవ యింటి అధిపతితో యిధషాల కలిగివుంటే అప్పుడు కూడా ప్రయాణీకుడు ఖైదు నుండి తప్పించుకొనును. చంద్రుడు దృశ్యార్ధములో వుండి ఏదైనా గ్రహముతో ముధశిల కలిగివుంటే ఖైదీ విడుదల చేయబడును. మూడు, తొమ్మిది ఇండ్ల అధిపతులు శుభులు అయితే అతను త్వరగా స్వేచ్ఛపొందును. పాప సంబంధముగల చంద్రుడు మూడు. తొమ్మిదలలో గల గ్రహముతో ఇధషాల కలిగివుంటే అప్పుడు కూడా అతను విడుదల చేయబడతాడు. కేంద్రమునందు గల మూడవ యింటి లేదా తొమ్మిదవ యింటి అధిపతితో చంద్రునకు ఇధషాల కలిగితే విడుదల త్వరగా జరుగును. లగ్నంలో బలమైన శుక్రుడు వున్నంతకాలము అధికారి ఆ వ్యక్తిని అధీనములో నుంచుకోగల్గును. శని లేక శుక్రుడు అస్తంగత్వము చెందితే తప్పించుకొనుటకు అవకాశములు హెచ్చుగా నుండును. జన్మ చక్రము నందుగల మరణమునకు సంబంధించు సమ్మేళనములు ప్రశ్న చక్రమునందున్నచో వ్యక్తి విడుదల చేయబడటం సూచింపబడుతుంది. శని కుజులు ఎవరైనా మేష, తులల్లో ఎక్కడైనా వుంటే విడుదల అతిత్వరగా జరుగును. వారు కర్కాటక మకర రాశులలో వుంటే విడుదల ఆలస్యముగా జరుగును. వారు ద్విస్వభావ రాశులలో వుంటే విడుదల సమయము త్వరగా గానీ లేక ఆలస్యముగా గానీ జరుగదు.

**వివరణ :** విడుదల చేయబడకపోవుటం, విడుదల చేయబడటం, బంధంలో వున్న వ్యక్తి తప్పించుకుని వెళ్ళిపోవటం మొదలైన సమ్మేళనములను పైన ఎనిమిది శ్లోకములు తెలియజేస్తున్నాయి. 166వ శ్లోకంలోగల వాక్యము " లగ్నంలో శుక్రుడు బలంగా వున్నంతకాలము" అనుదానిని ఈవిధంగా అర్థం చేసుకోవాలి. ప్రశ్న సమ యానికి శుక్రుడు లగ్నంలో బలంగా కలడు అప్పుడు అధికారి ఆ సమయంకి అధికారి బలహీనపడి ఖైదీ విడుదల చెయ్యబడటం జరుగుతుంది.

170 శ్లోకం ప్రకారం జన్మ చక్రంరీత్యా మరణం సూచించే యోగంగానీ, సమ్మేళనంగానీ ప్రశ్న చక్రంలో వున్నట్లయితే అప్పుడు ఖైదీ విడుదల చెయ్యబడతాడని మీరు గట్టిగా చెప్పవచ్చును. మిగిలిన సమ్మేళనములు స్పష్టముగా వుండుటచే సులభంగా అర్ధం చేసుకోవచ్చును.

165, 167 శ్లోకాలలో చెప్పబడిన దృశ్యార్ధము అంటే భ చక్రములో కనుపించే భాగము అని అర్ధం. అనగా లగ్నము నుండిగల ఆరు యిండ్లయిన 12,11, 10,9,8,7 యిండ్లు అని అర్ధం.

## నావలకు సంబంధించు ప్రశ్నలు

**క్షేమాయతం వహిత్రస్య మజ్జనం వపనం జలే ।**
**పణ్యవ్యవ హీతౌ లాభో వాఽపి ప్రశ్న చతుష్టయమ్॥ 172**

శ్లోకం 172 : నావలకు సంబంధించి నాలుగు ప్రశ్నలు వున్నాయి. సురక్షిత సముద్ర ప్రయాణము, సముద్రముపై కల్లు (చిన్న) ఇబ్బందులు, సముద్రముపై ఆగిపోవుట, నావ అమ్మకవిషయంలో లాభనష్టాలు.

**నౌర్గాభదా స్యాన్మమ నేతి పృష్టేకేంద్రే శుభశ్చేదిత రేషు పాపాః।**
**బలోజ్ఘితాఐ క్షేమ జయార్ధదా నౌర్భావీతి వాచ్యం విదుషావిమృశ్య॥ 173**

శ్లోకం 173 : "నావ వలన నేను లాభం పొందుతానా." అన్నది ప్రశ్న అయితే సమాధానం, శుభులు కేంద్రములందు, పాపులు బలహీనులై 3,6 లేక 11 యందు వున్నచో పృచ్ఛకునకు లాభములను తీసుకువచ్చి పృచ్ఛకునకు లబ్ధి చేకూర్చును.

**లగ్నాధిపే వక్రిణి బాంశ నాధే వ్యావృత్యనౌ రేతిచ మార్గతఃసా।**
**చేత్ సౌమ్యదృష్టః కుశలేన పాపైర్దృష్టస్తధా వస్తువినేతివాచ్యమ్॥ 174**

శ్లోకం 174 : లగ్నాధిపతి, నవాంశ లగ్నాధిపతులు వక్రించి యుండి శుభులచే చూడబడితే నావ వ్యాపార సామాగ్రితో సురక్షితముగా చేరుకుంటుంది. లగ్నాధిపతి, నవాంశ లగ్నాధిపతి పాపులచే వీక్షింపబడితే నావ వ్యాపార సామాగ్రి లేకుండాచేరును.

**విలగ్న రంధ్రాధిపతి స్వగేహే ప్రవేక్ష్యత శ్చేద్ వ్యవహార లాభః।**
**యదాష్టమే సౌమ్య ఖగా బలాఢ్యస్తదా తరీ లాభసుఖ ప్రదాస్యాత్॥ 175**

శ్లోకం 175 : లగ్నాధిపతి, ఎనిమిదవ యింటి అధిపతి తమ తమ స్వక్షేత్రములలో వుంటే వ్యవహారములో లాభము వస్తుంది. ఎనిమిదవ యింటి నుండి బలమైన శుభుడు వుండటం లాభము. ఇతర శుభప్రదమైన ఫలితములను సూచించును.

**కుశలాఽఽయాతి పృచ్ఛాయాం మృత్యుయాగే సమాగతే ।**
**తదానౌరేతి శీఘ్రేణ లాభాద్యం చాన్యయోగతః॥ 176**

శ్లోకం 176 : "సురక్షితంగడా చేరుతుందా?" అన్నది ప్రశ్న అయితే సమాధానం, చక్రమునందు మృత్యుయోగము వుంటే త్వరగా చేరుకుంటుందని చెప్పవలెను. కానీ లాభాలు జోస్యం చెప్పటానికి యితర సమ్మేళనలను పరిశీలించాలి.

**లగ్నేశం చంద్ర నాథం వా చంద్రం వా మృత్యుపోయది ।**
**పశ్యేత్ క్రూరదృశా నావా సమం పశ్యతి నౌపతిః॥ 177**

శ్లోకం 177 : ఎనిమిదవ యింటి అధిపతి లగ్నాధిపతితోగానీ, లేక చంద్రుడు వున్న రాశ్యాధిపతితోగానీ లేక స్వయముగా చంద్రునితోనైనాగానీ అనుకూలము కాని దృష్టి కలిగివుంటే నావ స్వంతదారుడు (కమేండరు) సముద్రంలో మునిగి పోవును.

**లగ్నేశోஉ ష్టపతిః స్వస్వగేహం నాలోకతే యది ।**
**తదా యానేஉ స్య వక్తవ్యం నిశ్చితం మజ్జనం బుధైః॥ 178**

శ్లోకం 178 : లగ్నాధిపతి, ఎనిమిదవ యింటి అధిపతులు వారివారి యిండ్లను చూచుకొనకపోతే సముద్ర యానములోనున్న నావ మునిగిపోవుట తథ్యము.

**తావుభౌ సప్తమ స్థౌ చేజ్జలే వా పని కాం వదేత్ ।**
**ద్యూనే వా పనికాం కృత్వా యానమాయాతి మందిరం॥ 179**

శ్లోకం 179 : లగ్నాధిపతి లేక ఎనిమిదవ యింటి అధిపతి ఏడవ యింట్లో వాణిజ్యపరమైన సామాగ్రి కోల్పోయి నావ మాత్రము సురక్షతముగా యిల్లు చేరును.

**లగ్న చంద్రవతీ క్రూర దృష్ట్యా உ న్యోన్యం యదీక్షతౌ ।**
**తదా పోత జననాం చమిథః కలహమాదిశేత్ ॥ 180**

శ్లోకం 180 : లగ్నాధిపతి, చంద్రలగ్నాధిపతులిద్దరకు మధ్య అనుకూలము కాని పరస్పరం వీక్షణము వుంటే నావ నందుగల మనుజులు పరస్పర తగవులలో చిక్కు కుంటారు.

## పుకార్ల యొక్క నిజానిజాలు

**లగ్నంతు లగ్నేశ్వర శీ గూదయైః శుభాన్వితైః కేంద్రగతైస్తుసత్యా ।**
**శుభ దృగ్యోగతః సౌమ్యాం వార్తాం సత్యాం వినిర్దేశేత్ ॥ 181**

శ్లోకం 181 : లగ్నము, లగ్నాధిపతి మరియు చంద్రుడు శుభులతో కలసి గానీ లేక చూడబడిగానీ వున్ననూ లేదా కేంద్రమునందున్ననూ నావ గురించి వచ్చిన అనుకూలమైన వార్త నమ్మదగినది అగును (నిజమగును)

**పాప దృగ్యోగతో దుష్టావార్తా సత్యేతి వీర్యతే ।**
**లగ్నేశ్వరే భావి వక్రం మిథ్యా వార్తా భవిష్యతి ॥ 182**

శ్లోకం 182 : పైన చెప్పిన అంశములకు పాపుల సంబంధము కల్గితే నావకు సంబంధించిన దుర్వార్త సత్యమగును. లగ్నాధిపతి వక్రించి వుంటే అప్పుడు అందిన వార్త అది మంచిది అయినా కాకపోయినా నమ్మదగినది కానేరదు (వార్త అసత్యమగును.)

## కొనుగోలు అమ్మకముల గురించి

**క్రేతా లగ్నపతి ర్జేయో విక్రేతాஉ గ్రపతిః స్మృతః।**
**గృహ్ణో మ్యహమిదం వస్తు ప్రశ్న ఏవం విధేనతి ॥ 183**

శ్లోకం 183 : " ఈ వస్తువు నేను కొనగల్గుదునా?" అన్నది ప్రశ్న అయితే సమాధానం : లగ్నాధిపతి కొనుగోలుదారునిగానూ, రెండవ యింటి అధిపతిగానీ, పదకొండవ యింటి అధిపతిగానీ అమ్మకం దారునిగానూ భావించాలి.

**బలశాలి విలగ్నం చేద్ గృహ్యతే తత్క్రయాణకమ్ ।**
**తస్మాత్ క్రయాణ కాల్లాభః ప్రష్టుర్భవతి నిశ్చితమ్ ॥ 184**

శ్లోకం 184 : లగ్నము బలముగా నున్నచో పృచ్ఛకునకు లాభదాయకమగును కాబట్టి వస్తువు కొనదగినదిగా అగును.

**వీక్రీణామ్యముకం వస్తుప్రశ్న ఏవం విధే సతి ।**
**ఆయస్థానే బలవతి విక్రేతవ్యం క్రయాణకమ్ ॥ 185**

శ్లోకం 185 : " ఈ వస్తువు నేను అమ్ముదునా ?" అన్నది ప్రశ్న అయితే సమాధానం–పదకొండవ యింటినందు బలమైన గ్రహములు వుంటే ఆ వస్తువు లాభమునకు అమ్మబడునని చెప్పవలెను.

**వివరణ :** 183 నుండి 185 శ్లోకములు అమ్మకం దార్లకు, వ్యాపారస్తులకు, సాధారణ ప్రజలకు కూడా వస్తువుల కొనుగోలు, అమ్మకంల కొరకు దైనందిన జీవితములో చాలా ఉపయోగంగా వుండుట గమనించవచ్చును.

**ప్రశ్నలు :**

1. ఈ వస్తువు నేను కొనవచ్చునా?
2. ఈ వస్తువు నేను అమ్మవచ్చునా ? గా వుండును?

ఒకవస్తువు కొనటంలో వుద్దేశ్యం (వ్యాపారంలో) దానిని లాభంకి అమ్మటం కోసం, అలాగే ఒక వస్తువు అమ్మకంలో వుద్దేశం లాభం పొందటానికి, లగ్నాధిపతి కొనుగోలుదారుని, రెండవ యింటి లేదా పదకొండవ యింటి అధిపతి అమ్మకం దారుని సూచిస్తాయి. లగ్నం లగ్నాధిపతి బలంగా వుంటే పృచ్ఛకునకు వస్తువు కొనుగోలు చేయుట లాభకరముగా వుంటుంది.

పదకొండవ యిల్లు బలంగా వుంటే అంటే బలమైన గ్రహాలు పదకొండవ యింటిలో వుంటే పృచ్ఛకుడు మంచి లాభమును పొందును.

అగ్రపతి అనే పదాన్ని కొంతమంది వ్యాఖ్యాతలు పదవ యింటి అధిపతిగానూ, మరికొందరు రెండవ లేక పదకొండవ యింటి అధిపతిగానూ వ్యాఖ్యానించారు. మొదటి వ్యాఖ్యానం అంగీకరించి నట్లయితే 183వ శ్లోకం ప్రకారం అప్పుడు పదవ యింటి అధిపతి అట్టి అమ్మకం యొక్క కారకుడు అవుతాడు.

మేం ఈ విభాగానికి చెందిన కొన్ని వందల ప్రశ్నలను పరిశీలించాము. లగ్నాధిపతి, పదకొండవ యింటి అధిపతి పరస్పరం కోణముల యందుగానీ లేదా 60 డిగ్రీల దూరములోగానీ వున్నట్లయితే వుద్దేశించిన వస్తువును ఆ వ్యక్తి సులభంగా కొనుగోలు చేయవచ్చును. మన తెలివితేటలను ఉపయోగించి ఈ సమ్మేళనమును ఉద్దేశించబడే వస్తువుయొక్క లక్షణాల ననుసరించి కొద్దిగా సవరించ వచ్చును. అది భూ ఆస్తులకు సంబంధించినది అయితే కుజునకు పాపుల సంబంధము కలుగ కూడదు. అది వ్యాపార సంబంధముదైతే బుధునకు పాపుల సంబంధము కలుగరాదు. అది ఒక ఫ్యాక్టరీ ఐతే శనికి పాపుల సంబంధము కలుగరాదు. ఒక జ్యోతిష్కుడు పైన చెప్పిన మూడు శ్లోకములతో పాటు తన స్వంత తెలివితేటలు, విశ్లేషణా సామర్థ్యములతో తన వద్దకు వచ్చిన కార్యార్థికి సులభంగా సలహా ఈయ కల్గును.

## పంటల గురించి

**దిశి కస్యాం భవేత్ సస్య నిష్పత్తిః క్వచ సా నహి ।**
**పూర్యేదేశస్య భంగోహి క్వదిశి క్వతమే నహి ॥ 186**

శ్లోకం 186 : "ఏ దిశలో పంటలు అభివృద్ధి చెందుతాయి?" ఏదిశలో అవి అభివృద్ధి చెందలేవు? అన్నది ప్రశ్న అయితే సమాధానం మొట్టమొదటగా భూమిలో ఏభాగం దెబ్బతింటుందో (పాడవుతుందో) గమనించండి.

**చతుర్ణామపి కేంద్రాణాం మధ్యేయత్ర శుభగ్రహః।**
**తస్యాంచ సస్యనిష్పత్తిః స్వస్థం చైవ భవిష్యతి॥ 187**

శ్లోకం 187 : ఏకేంద్రంలో అయితే శుభులు వుంటారో ఆ కేంద్రము సూచించు దిశనందు పంటలు అభివృద్ధి చెందుతాయి.

**యస్యాందిశి శనిః పాపైర్యుతో వాఽ ప్యవలోకితః।**
**దిశి తస్యాంచ తత్ స్వాస్థ్యం దుర్భిక్షంచ భవిష్యతి ॥ 188**

శ్లోకం 188 : ఏ కేంద్రమైతే శనిలేక యితర పాపులకచే బలహీన పడుతుందో ఆ కేంద్రం సూచించు దిశ తగినది కానేరదు. తత్ఫలితంగా కరువు వస్తుంది. (అంటే ఆదిశలో పంటలు అభివృద్ధి చెందవు అని అర్థం)

**దిశియస్యాం రవిస్తత్ర ధాన్యనాశో నృపాద్భవేత్ ।**

**యత్రాపి మంగలస్తత్ర ధాన్యనాశోఽగ్నిభిస్తథా॥ 189**

శ్లోకం 189 : రవిచే సూచింపబడుదిశనందు రాజు కారణముగా పంటలు విధ్వంసమగు ప్రమాదము వుండును. కుజునిచే సూచింపబడు దిశనందు అగ్ని కారణముగా పంట ధ్వంసమగును.

**యస్యాందిశి శుభాః ఖేటాః సమస్తబల శాలినః।**

**నిష్పన్నా సైవ విజ్ఞేయా సస్యస్యాస్థ్యంచ తత్రహి॥ 190**

శ్లోకం 190 : బలవంతులైన శుభులుగల కేంద్రము సూచించు దిశ నందు పంటలు అభివృద్ధి చెందును.

**కేంద్రేషు సర్వతం పాపాః సమస్తబలసంయుతాః।**

**దేశస్తదా వినష్టోఽసౌ జ్ఞాతవ్యః శాస్త్ర కోవిదైః ॥ 191**

శ్లోకం 191 : అన్ని కేంద్రములందు బలమైన పాపులు వుంటే మొత్తం పొలము వ్యవసాయమునకు పనికిరాదని జ్యోతష్కులు గ్రహించాలి.

**వివరణ :** పెద్ద భూస్థితి కల్గిన భూకామందులు లేక ప్రభుత్వాధినేతలు వంటి వారు ఇలాంటి ప్రశ్నలను సాధారణంగా వేసే వారైనప్పటికీ ఆ సూత్రాలు ఆధునిక కాలంలో కూడా వర్తింప చేయవచ్చును. ఒక రాష్ట్రములో గానీ లేదా దేశంలో ఒక భాగంలోగానీ లేదా ఎలా పంటలు అభివృద్ధి చెందుతాయో ( ఈసిద్ధాంతాల నుపయోగించి) జోస్యం చెప్పవచ్చు. శాంతి సమయాలలో రాజుల కారణంగా దేశము ధ్వంసమవుటం అన్నది లేకపోయిన ఆందోళనకారుల మూలంగా ఇళ్ళు తగలబెట్టడం లేదా ఇతర విధ్వంసల పద్దతుల రీత్యా (పంట) నాశనం అనబడే అవకాశం వుంది.

## అధ్యాయం - 4

# మిశ్రమ విషయాలు

**లగ్నపో మృత్యు పశ్చాపి మృత్యో స్యాతౌ మా భౌయది ।**

**స్థితా ద్రేక్కాణ ఏకస్మిన్ ప్రష్టుర్లాభస్తదా ధృవమ్॥ 1**

శ్లోకం 1 : లగ్నాధిపతి ఎనిమిదవ యింటి అధిపతి ఇద్దరూ ఒకే ద్రేక్కాణములో వుంటే ప్రశ్నవేయు వ్యక్తి తప్పక లాభము పొందును.

**ఏవం ద్వాదశ భావేషు ద్రేక్కాణైరేవ కేవలమ్ ।**

**బుధో వినిశ్చయం బ్రూయాద్యోగేష్వన్యేషు నిః స్పృహః॥ 2**

శ్లోకం 2 : ఈవిధంగా వివేకవంతుడైన జ్యోతిష్కుడు వేరే ఏ విధమైన సమ్మేళన లనూ పరిగణించకుండా ద్రుక్కోణములను మాత్రమే పరిగణించుతూ అన్ని యిండ్ల (భావముల) ఫలితాలను ఊహించగల్గును.

**ప్రశ్నకాలే సౌమ్య వర్గే లగ్నే యదధికో భవేత్ ।**

**గ్రహభావా నపేక్షణ తదాఽఽఖ్యేయం శుభం ఫలమ్ ॥ 3**

శ్లోకం 3 : ప్రశ్నలగ్నం (కాలము) లో అధిక శుభవర్గుల కల్గిన గ్రహములు ఆధిపత్యము వహించు భావములు శుభప్రదమైన ఫలితముల నిచ్చును.

**వివరణ :** 1,2 శ్లోకములు సాధారణ సమ్మేళనములను యిచ్చుచున్నవి. భావములో భావాధిపతి, లగ్నాధిపతులు కలసి ఒకే ద్రేక్కాణములో వుంటే అటువంటి భావము యొక్క ఫలితములు బాగా వృద్ధిచెందును.

శ్లోకం 3 ప్రకారం ప్రవ్న సమయానికి లగ్నం కన్యలో అయిదు డిగ్రీలు వుంది అనుకుందాం. అప్పుడు లగ్నముయొక్క షోడశ(16) వర్గులు కనుక్కోండి. గురుడికి హెచ్చు శుభవర్గులు వచ్చాయనుకుందాం. గురుడు నాలుగు, ఏడు యిండ్ల అధిపతి అవుతూ వుంటే ఈ రెండు యిండ్లకు సంబంధించిన ఫలితాలు బాగా వృద్ధిచెందుతాయి.

**లగ్నాధిపశ్చ లాభస్యాధీశశ్చ దాయకో భవేత్ ।**

**లగ్నాధి సస్యా యోగో లాభధీశేన లాభకరః॥ 4**

శ్లోకం 4 : లబ్ధి కలుగజేయు గ్రహములు లగ్నాధిపతి, లాభాధిపతి అగును. (అందువల్ల) లగ్నాధిపతి లాభాధిపతి కలసివున్న సమ్మేళనము ఎల్లప్పుడు శుభఫలితాలను యిస్తుందన్న విషయం గుర్తించాలి.

**భవతి పరమలాభ కరస్తదైవ స యది చంద్రదృగ్లాభే ।**

**యోగాః సర్వేఽన్య ఫలాశ్చంద్ర మృతే వ్యక్తమేతశ్చ॥ 5**

శ్లోకం 5 : లగ్న లాభాధిపతులు కలసి యుండగా వారికి చంద్రవీక్షనము కల్గితే వారు మరింత హెచ్చు శుభఫలితాల నివ్వగలిగేశక్తి కల్గివుందురు. చంద్రునియొక్క దృష్టి లేకపోతే ఏ యోగము యొక్క శక్తి అయినా తగ్గింపబడును అన్నది స్పష్టముగా వుంది.

## ధనలాభము

**కర్మాధీశేన నవమం కర్మాధీశేన చ నివృత్యధీశేన ।**
**మృత్యు పతినా చ యోగ లాభాధీశస్య వక్తవ్యమ్ ॥ 6**

శ్లోకం 6 : తొమ్మిదవ యింటి అధిపతిని పదవయింటి అధిపతి చూస్తున్నా లేక (వారిద్దరూ) కలసి వున్నా; లేదా పదకొండవ యింటి అధిపతి 10,12,8 ఇండ్ల అధిపతులలో ఎవనితోనైనా కలసి వుంటే అప్పుడు అపరిమితమైనా లాభము కలుగుతుంది.

**తత్తత్ స్థానే క్షణతః పుణ్య వివృద్దిశ్చ కర్మ వృద్దిశ్చ ।**

**విబుధైస్తదా నివృత్తిర్ మృత్యుర్భావా పరేఽ ప్యేవమ్॥ 7**

శ్లోకం 7 : ఎనిమిదవ యింటిని, పన్నెండవ యింటిని శుభులు చూస్తే నీతివంత మైన, మంచిపనులు హెచ్చుగా నుండుట జరుగును. ఇదేవిధంగా ఇతర భావాలను కూడా పరిశీలించాలి.

**లగ్నేశో యతి షష్ఠః స్వయమేత్య రిపుర్భవ త్యాత్మా ।**

**మృత్యుకృదష్టమ గో సౌ వ్యయగో సౌ సతతం వ్యయకురుతే॥ 8**

శ్లోకం 8 : లగ్నాధిపతి ఆరవ యింటిలోగాని వున్నట్లయితే పృచ్ఛకుని అంతరాత్మే అతనికి శతృవు అవుతుంది. లగ్నాధిపతి ఎనిమిదవ యింటిలో వుంటే మరణం కలుగుతుంది. లగ్నాధిపతి పన్నెండవ యింటిలో వుంటే పృచ్ఛకునకు ఎల్లప్పుడు నష్టములు కలుగును.

**లగ్నస్థం చంద్రజం చంద్రః క్రూరోవా యది పశ్యతి ।**

**ధనలాభో భవత్యాశు కింత్వ నర్థోఽపి పృచ్ఛతః॥ 9**

శ్లోకం 9 : లగ్నంలో బుధుడు వుండగా (క్షీణ) చంద్రునిచే గాని ఇతర పాపులచే గాని చూడబడితే అప్పుడు తక్కువ కాలంలోనే (త్వరలోనే( ధనలాభము కల్గును. కానీ పృచ్ఛకునకు నష్టములు కూడా కల్గును.

## ఇండ్ల (భావముల)యొక్క సాధారణ నిర్ణయం

**ఇందుః సర్వత్ర బీజాభో లగ్నంచ కుసుమ ప్రభమ్ ।**

**ఫలేన స దృశోంఽశశ్చ భావః స్వాదు సమప్రభః॥ 10**

శ్లోకం 10 : చంద్రుడు విత్తనముగానూ, లగ్నము పుష్పము గానూ నవాంశ లగ్నము ఫలముగాను, భావము రుచిగానూ ఎల్లప్పుడూ భావించాలి.

**లగ్నపతిర్యది లగ్నం కార్యాధీశశ్చ వీక్షతే కార్మమ్।**

**లగ్నాధీశః కార్యే కార్యేశః పశ్యతి విలగ్నమ్॥ 11**

**లగ్నాశః కార్యేశం విలోకయే ల్లగ్న పంచకార్యేశః।**

**శీతగు దృష్టా సత్యాం పరిపూర్ధా కార్య సంసింధ్ధిః॥ 12**

శ్లో 11,12 : లగ్నాధిపతి లగ్నమును, కారకుడు భావమును వీక్షిస్తే లేదా లగ్నాధిపతి భావమును, కారకుడు లగ్నాధిపతిని వీక్షించినా అటువంటప్పుడు చంద్రుని వీక్షణం కూడా వున్నట్లయితే ఆశించిన ఫలితం పూర్తిగా కలుగుతుంది.

**వివరణ :** సంఘటనకు సంబంధించిన ఇంటియొక్క అధిపతి కారకుడు అగును. ఆవిధంగా ప్రశ్న వివాహానికి సంబంధించినదైతే ఏడవ యింటి అధిపతి అగును. ప్రశ్న సంతానానికి సంబంధించినదైతే కారకుడు అయిదవ ఇంటి అధిపతి అగును. ప్రశ్న ఉద్యోగము (వృత్తి)కి సంబంధించినదైతే కారకుడు పదవ యింటి అధిపతి అగును. పైన తెల్పిన రెండు శ్లోకాల యందు తెల్పబడిన యిల్లు అంటే ఆ సంబంధిత భావము అని అర్థం.

అందువల్ల ఉదాహరణకు, ఒక ప్రశ్న వివాహమునకు సంబంధించినదవుతూ లగ్నం సింహాలగ్నం అయిందనుకుందాం. అప్పుడు సంబంధిత అంశములు లగ్నము (సింహము) దాని అధిపతి రవి, ఏడవ యిల్లు (కుంభము) ఏడవ యింటి అధిపతి (శని) అగును.

లగ్నమును రవి, ఏడవ యింటిని శని వీక్షించినా, లేదా రవి ఏడవ యింటిని, శని లగ్నమును వీక్షించినా, లేదా రవి శనిని, శని రవిని వీక్షించినా (రవి, శనులకు పరస్పర వీక్షన కల్గినా) ప్రశ్నకు చెందు ఉద్దేశ్యము అంటే వివాహం తప్పకుండా నెరవేరుతుంది. అయితే పైన చెప్పిన సమ్మేళనము నందలి రెండు అంశములలలో దేనికైనా చంద్రుడు చూస్తూ ఉండాలి.

**కద్యన్తి పాదయోగం పశ్యతి సౌమ్యో నయల్లగ్నమ్ ।**
**లగ్నాధిపంచ పశ్యతి శుభగ్రహశ్చార్ధ యోగో త్ర॥ 13**
**ఏకః శుభగ్రహో యది పశ్యతి లగ్నాధిపా విలోకయతి ।**
**పాదోన యోగ మాహుస్తదా బుధాః కార్య సంసిద్ధిః॥ 14**

శ్లోకములు 13,14 : లగ్నము శుభునిచే వీక్షింప బడకపోతే శుభఫలితం పావు వంతు కల్గును. శుభుడు లగ్నాధిపతిని చూస్తే శుభఫలితం అర్ధవంతు(సగం) కల్గును. శుభుడు లగ్నాన్ని, చూస్తే శుభఫలితం ముప్పావువంతు కల్గును. అంటే వుద్దేశ్యం (పూర్తిగా) నెరవేరుతుంది.

**వివరణ :** ఒక విషయాన్ని పరిశీలిస్తున్నప్పుడు లగ్నము, లగ్నాధిపతులు బలంగా వుండటం చాలా ముఖ్యము. శుభుడు లగ్నాన్ని చూస్తూ వుంటే శుభఫలం 75 శాతము వుండుటచే మనం (పూర్తి) జయముగా ప్రకటించవచ్చును. అధిపతి మాత్రమే శుభునిచే చూడబడితే శుభఫలము 50 శాతము అంటే జయము సగానికి సగం పాళ్ళు మాత్రమే వుండును. లగ్నంకి ఎవని (శుభుల) దృష్టి లేకపోతే ఫలితం అను కూలముగా వుండదు.

## సమయ నిర్ధారణ గురించి

**ఉదయోప గతం రాశిం తంచ కలో కృత్య లిప్తికాగుణయేత్ ।**
**ఛాయాంగులైశ్చ కుర్యాత్ హృత్వా మునిభిస్తతః శేషమ్ ॥ 15**
**గ్రహ గునకారోజ్ఞేయోదైవ విదా పంచ వింశతిః సైకా ।**
**మనవోఽంకాష్టౌత్రితయం భవాశ్చ 5-21-14-9-8-3-11**
**సూర్యాదితో జ్ఞేయాః॥16**
**గుణయిత్వైవం ప్రాగ్వత్ హృత్వా సౌమ్యస్యయదది భవేదుదయః।**
**కార్యప్రాప్తిః ప్రష్టుర్యక్త వ్యానేత్ రైర్గ్రహై భవతి ॥ 17**
**గుణకారైక్య విభక్తః కార్యః సూర్యాది గుణక సంశుద్ధః।**
**యస్యన శుద్ధయతి వర్గో విజ్ఞేయస్తద్దశాత్కాలః। 18**

**ఆరదివాకర శేషే దివ సాః పక్షాశ్యభృగుశశినోః ।**
**గుర్వవశేషే మాసాఋతువః సౌమ్యే శనైశ్చరేఽబ్దాస్యుః॥** **19**

శ్లోకం 15-19 : మేషము నుండిగల లగ్నస్ఫుటమును నిమిషాలలోకి మార్చుకోవాలి. దీనిని కాలపిండ మంటారు. ప్రశ్న సమయానికి గల వ్యోమ కక్ష్య (విషమండల) నీడచే దీనిని హెచ్చవేయవలెను. అట్టిగుణకార లబ్ధమును ఏడుచే భాగించవలెను. భాగఫలము (భాగించగా వచ్చు సంఖ్య)ను తృణీకరించవలెను. (అంటే శేషమును మాత్రము పరిగణించాలి) శేషము 1 రవి, 2 చంద్ర, 3 కుజ, 4 బుధ, 5 గురు, 6 శుక్ర, 7 శని (శేషం సున్న అయితే శని)లను సూచించును. కాలపిండను సంబంధిత గ్రహగుణకముచే (రవి5, చంద్ర21, కుజ14 బుధ9, గురు8, శుక్ర3, శని11లు గ్రహగగుణకములు) హెచ్చవేయవలెను. రవి నుండి సంబంధిత గ్రహము వరకు గల గ్రహగుణకములను కూడి అలా కూడగా వచ్చిన సంఖ్యచే పైలబ్ధమును భాగించవలెను. ఈ శేషమునుండి (శేషమును వై అనుకొనండి) రవి ఆదిగా గల గ్రహగుణకములను తీసి వేయవలెను. ఏ గ్రహముయొక్క గుణకము అయితే (శేషము నుండి) తీసివేయబడలేదో అటువంటి గ్రహమును ఉదయిస్తున్న గ్రహముగా భావించాలి. ఇటువంటి గ్రహము శుభుడు అయితే ప్రశ్న యొక్క ఉద్దేశం నెరవేరుతుంది. ఫలితము కలుగు సమయము పైన తెల్పిన శేషము (వై) చే సూచించబడును. ఉదయిస్తున్న గ్రహము రవి, కుజులలో ఏదైనా గ్రహము అయితే శేషము (వై) అన్ని దినములను సూచించును. శుక్ర చంద్రులు (ఉదయిస్తున్న) గ్రహములైతే పక్షము (పదిహేను రోజులు) ను సూచించును. అదే గురుడు అయితే నెల, బుధుడు, ఆరు నెలలు, శని సంవత్సరములను సూచించును.

**వివరణ :** 115 నుండి 119 శ్లోకాలకు కొంత వివరణ అవసరం వుంది. అయితే ఈ ఆధునిక కాలములో వీటియొక్క వాస్తవ వర్తింపు అనుమానాస్పదము ఎందుకంటే రాత్రి సమయాలలోగానీ లేక మబ్బుగా వున్నరోజులు మొదలైన రోజులలో విషుపదచ్ఛాయలు గణనచేయబడజాలవు (కొలవలేము)

ప్రశ్న సమయానికి లగ్నము వృషభములో 5 డిగ్రీల 54 నిమిషములుగాను, విషుపదచ్ఛాయ పొడుగు 8గాను వున్నదనుకుందాము.

**మొదటి గమనము (స్టేజి 1) :** వృషభలగ్నం 5 డిగ్రీల 54 నిమిషాలను (మేషాదిగా లెక్కించాలి) నిమిషాలలోనికి మార్చుకొన్నచో 35 డిగ్రీల 54 నిముషాలు అంటే 2,154 నిమిషాలు అగును. దీనిని కాలపిండ అందురు. దీనిని 8చే హెచ్చవేయగా 17,232 వచ్చును. దీనిని 7చే భాగించగా భాగఫలము 2461, శేషము 5 వచ్చును. దీనిని "ఎక్స్" అని పిలుద్దాం. శేషం 5 అంటే అయిదవ గ్రహమైన గురుడుని సూచించును. గురునియొక్క గ్రహగుణకము 8.

**రెండవ గమనము (స్టేజి 2) :** కాలపిండ (2154)ను గురించి గ్రహగుణకమైన 8చే హెచ్చవేయాలి. మనకు 2154×8=17232 వచ్చును. ఈ లబ్ధమును రవి

నుండి గురుని వరకుగల గ్రహగుణకముల మొత్తము 57 (5+21+14+9+8 =57)చే భాగించవలెను. 17232÷57 అగును. అంటే భాగఫలము 302, శేషము 18 వచ్చును. ఈ శేషము 18ని (వై) అందాము.

**మూడవ గమనము (స్టేజి 3) :**

| | | |
|---|---|---|
| శేషము | 18 | |
| రవి గుణకమును తీసివేయగా (–) | 5 | |
| | 14 | |
| చంద్రుని గుణకమును తీసివేయగా (–) | 21 | (సాధ్యపడదు) |

కాబట్టి చంద్రుని గుణకములో గతించిన 13 పాయింట్లు వచ్చును. చంద్రుడు ఉదయిస్తున్న గ్రహము అగును. చంద్రుడు శుభగ్రహము కాబట్టి ప్రశ్నయొక్క ఉద్దేశము నెరవేరును. చంద్రుడు పక్షమును సూచించును కాబట్టి ఈ సందర్భములో ఫలితము ఒక పక్షము (15) రోజులలోపుగా కల్గును.

విషపదచ్ఛాయలు అన్నివేళలయందు కొలవేము కాబట్టి ఈ అదిదీర్ఘమైన విధానము హెచ్చుగా వాస్తవ విలువ కల్గిలేదు.

**అధానేఽధ ప్రాప్తౌ గమనాగమనే పరాజయే విజయే।**
**రిపునాశే వా కాలే పృచ్ఛాయాం నిశ్చితం బ్రూయత్॥ 20**

గర్భధారణ, ధనలబ్ధి, రాకపోకలు, జయాపజయములు, శత్రువును నశింప జేయుట మొదలగు వాటికి సంబంధించిన ప్రశ్నలను పైన తెలియజేసిన ఫలించు సమయ నిర్ధారణ పద్ధతిని జయప్రదముగా ఉపయోగించవచ్చును.

**అకచట తపయశవర్గా రవి కుజ సిత్ సౌమ్య జీవసౌరాణాం ।**
**చంద్రస్యచ నిర్దిష్టా స్తైః స్యుః ద్రపథమోర్భవైర్వర్ణైః॥ 21**
**జ్ఞాత్వా తస్మాల్లగ్నం విజ్ఞాయ శుభా శుభంచ వదేత్ ।**
**వర్గాది మధ్యమాంత్యైర్వర్ణైః ప్రశ్నోద్భభవైర్విషమ రాశిః॥ 22**
**రాత్రౌ లగ్నం ప్రవదేత్ పృచ్ఛాయుగ్మం కుజజ్ఞ జీవానామ్ ।**
**సిత రవి జయోశ్చనైవం రవి శశినో రేక రాశిత్వాత్ ॥ 23**
**తస్మాత్రాగ్వత్ ప్రవదేత్ పృచ్ఛా సమయే శుభాశుభం సర్వమ్ ।**
**కాలస్యచ విజ్ఞానాదే తచ్ఛింత్యం బహుప్రశ్నే ॥ 24**

రవి కుజ శుక్ర, బుధ, గురు, శని, చంద్రగ్రహములు క్రమముగా అ,క,చ,ట,ప, య, స అక్షరములకు చెందు సముదాయము (గ్రూప్) అక్షరములను సూచించును. పృచ్ఛకుడు పలికే మొదటి అక్షరమును అనుసరించి రాత్రిపూట లగ్నమును నిర్ధారించుకొని దానిననుసరించి మంచి చెడులు జోస్యము చెప్పవలెను. ఈ సముదా

యములో మొదటి అక్షరము ఒకటవది, మూడవది మొదలుగా అయితే లగ్నము చేసి రాశికి చెందును. అది రెండు, నాలుగు మొదలుగా అయితే లగ్నము సరిరాశి అగును.

రవి, చంద్రులకు ఒక్కొక్కరాశి మాత్రమే వుండుటచే వారి విషయములో (పైన తెల్పిన విధంగా) బేసి, సరిరాశులు వర్తిల్లవు. కాబట్టి ఇదివరకు చెప్పినట్లుగా లగ్నమును ప్రాతిపదికగా గ్రహించి జోస్యము చెప్పాలి. ఒకటికంటే హెచ్చు ప్రశ్నలు వేయబడినప్పుడు ఈవిధమైన పద్ధతిలో లగ్నములను నిర్ణయించవలెను.

**వివరణ :** పైన తెల్పిన శ్లోకములకు కొంత వివరణ అవసరమున్నది. సంస్కృతములో 56 అక్షరములు వుండగా అవి ఏడు సముదాయములుగా (గ్రూపులుగా) విభజింపబడి ఒక్కొక్క సముదాయము ఒక్కొక్క గ్రహమునకు నిర్దేశింపబడినవి.

| గ్రహము | ప్రారంభ వర్గు అక్షరము |
|---|---|
| రవి | అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ |
| కుజ | క ఖ గ ఘ ఙ |
| శుక్ర | చ ఛ జ ఝ ఞ |
| బుధ | ట ఠ డ ఢ ణ |
| గురు | త థ ద ధ న |
| శని | ప ఫ బ భ మ |
| చంద్ర | య ర ల వ శ ష స హ ళ |

పృచ్ఛకుడు “మ” అను అక్షరమును మొదటగా పలికెననుకుందాము. కావున అప్పుడు ఆధిపత్య గ్రహము శని అగుచుండగా లగ్నము మకరముగానీ లేక కుంభముగానీ అగును. “మ”అను అక్షరము “ప” యొక్క సముదాయములో అయిదవ అక్షరము అనగా బేసి అక్షరము అగును. కావున బేసి రాశి కుంభము లగ్నముఅగును.

పృచ్ఛకుడు పలికే మొదటి అక్షరము శుభగ్రహమునకు చెందు సముదాయము ముందలిదైతే మంచి జరుగుతుందని జోస్యము చెప్పవచ్చును. అదే పాపగ్రహానికి చెందినదైతే అనుకూలము కాని ఫలితములను భావించవలసివుంది. మొదటి అక్షరము ఆధారంగా లగ్నమును నిర్ధారించి ఆ రోజునకు చెందునట్లుగా (గోచార రీత్యా) గ్రహములను వుంచి ప్రశ్న చక్రమును తయారు చేసుకొని ఆరూఢ మాదిరిగా జవాబులను చెప్పవచ్చును.

## వ్యక్తియొక్క స్వంత ఆలోచనల గురించి

**స్వాంశం విలగ్నే యది వా త్రికోణే స్వాంశే స్థితః పశ్యతి ధాతుచింతామ్।**
**పరాంశక స్థస్య కరోతి జీవం మూలం పరాంశోపగతః పరాంశమ్॥ 25**

స్వనవాంశములోవున్న గ్రహము తన ఆధిపత్యములోగల నవాంశ లగ్నమును అయిదవ ఇంటినిలేదా తొమ్మిదవ ఇంటిని వీక్షించినచో, అప్పుడు ప్రశ్న ఖనిజమునకు చెందును.

వీక్షిస్తున్న గ్రహము ఇంకొక గ్రహమునకు చెందు నవాంశములో వున్నచో ప్రవ్న జీవికి (ప్రాణి) సంబంధించినది అగును. చూస్తున్న గ్రహము వేరొక గ్రహమునకు చెందు నవాంశములో వుండి ఇంకొకరికి చెందు నవాంశమును వీక్షించినచో ప్రశ్న మూల అనగా వృక్షసంపదకు చెందునది అగును.

**వివరణ :** ఈ శ్లోకము తర్వాత చెప్పబోవు శ్లోకము "షట్పంచశిఖి" గ్రంథమునకు చెందును. ప్రొఫెసర్ రావుగారు ఈ గొప్ప గ్రంథముయొక్క ఇంగ్లీషు అనువాదములో చెప్పినట్లుగా "సంస్కృత పదములయొక్క సంక్షేపము, సూచన (అర్థము) ఇంగ్లీషులో సులభముగా చెప్పబడజాలవు" అన్న విధముగా శ్లోకము 25 సూచన సంక్షేపములో కూడినది.

ఏ ప్రశ్న ఖనిజ (ధాతు) జీవ (జంతు) లేదా మూల (వృక్ష సంబంధ) ములకు చెందినచో ఎవరైనా చెప్పగలిగి వుండాలి. ఈ క్రింద తెలియజేయబడిన సమ్మేళనము ఒక ఆధారం యిస్తుంది.

1. ఒక గ్రహము తన నవాంశమునందుండగా తనకే చెందు నవాంశ లగ్నమును వీక్షించుట, లేదా స్వనవాంశములో వున్న గ్రహము తనకే చెందు నవాంశ అగు అయిదవ ఇల్లు లేక తొమ్మిదవ ఇంటిని వీఓఇంచుట. ఈ సమ్మేళనములో ప్రశ్నదాతు (ఖనిజ) నకు చెందినదిగా భావించాలి.

ప్రశ్న వేసే సమయమునకు లగ్నము మేషం 24 డిగ్రీలనుకుందాం. అయిదవ ఇల్లు సింహం 22 డిగ్రీలు, తొమ్మిదవ ఇల్లు ధనుస్సు 26 డిగ్రీలు అగుచుండగా కుజుడు సింహలో 3 డిగ్రీలలో వున్నాడనుకుందాం. నవాంశ చక్రం-1 పటమునందు:

**ఒకటవ ఉదాహరణ**

| | | | |
|---|---|---|---|
| | కుజ | | |
| | నవాంశ - 1 | | |
| | | | |
| IX | లగ్నం | V | |

కుజుడు మేసమునందు గలడు. లగ్నము వృశ్చికము అవుతున్నది.

2. కుజుడు తనకు చెందిన నవాంశమైన మేష నవాంశను నందుండి తనకు చెందినది నవాంశ లగ్నము అయిన వృశ్చికమును వీక్షించు చున్నాడు. ప్రశ్న (పోయిన వస్తువు గురించి అనుకుందాం) ఖనిజం (ధాతు)కి సంబంధించినది అవుతుంది.

**రెండవ ఉదాహరణ**

(2) లగ్నం సింహం 26 డిగ్రీలు గురు తులలో 28 డిగ్రీలు.

అయిదవ ఇల్లు ధనుస్సులో 27 డిగ్రీలు

ఒక గ్రహము తనదికాని నవాంశము నందుండగా 1/5/9 ఇండ్లలో ఎక్కడైనా వుండి, తనకు చెందిన నవాంశమును చూచినచో వస్తువు ఒక జీవించి వున్న జంతువు (ప్రాణి)నకు చెందును




ఇచ్చిన ఉదాహరణలో లగ్నం సింహం 26 డిగ్రీలు, గురుడు తులలో 28 డిగ్రీలు, అయిదవ ఇల్లు ధనుస్సు 27 డిగ్రీలు అనుకుందాం.

గురుడు తనదికాని నవాంశ (మిథున నవాంశ) యందుండి అయిదవ ఇంటికి చెందిన తన నవాంశ (ధనుర్నవాంశ) ను వీక్షించుచున్నాడు. కాబట్టి వస్తువు జీవము (ప్రాణి)కి చెందినది అవుతుంది.

(3) ఒక గ్రహము తనదికాని నవాంశ నందుండి 1/5/9లలో ఏదైనా ఇంటికి చెందు ఇంకొక గ్రహము (తనదికాని) నవాంశమును వీక్షించినచో వస్తువు వృక్ష సంపద (మూల)కు చెందుతుంది.




**మూడవ ఉదాహరణ**

శని తులలో 19 డిగ్రీలు, 1వ ఇల్లు మేషంలో 23 డిగ్రీలు తొమ్మిదవ ఇల్లు ధనస్సు 27 డిగ్రీలు (అనుకుందాం) శని తనదికాని (మీన) నవాంశ యందుండి తొమ్మిదవ ఇంటికి చెందిన తనదికాని నవాంశ (ధనుర్నవాంశ)ను వీక్షిస్తున్నాడు. కాబట్టి వస్తువు 'మూల'కు సంబంధించిన వృక్ష సంబంధ మగు పదార్థము అవుతుంది.

**ధాతుం మూలం జీవ మిత్యోజరాశౌ యుగ్మే విద్యాందేతదేవ ప్రతీవమ్।**
**లగ్నేయోఽంశస్త్రక్రమాద్గణ మేవం సంక్షేపోయం విస్తారాత్తత్॥ప్రబేధః26**

బేసి రాశులకు చెందు నవాంశలు క్రమముగా ధాతు (ఖనిజ) మూల(వృక్ష) జీవ (ప్రాణి)లకు చెందినవి అగును.సరిరాశులలో ఇవి తలక్రిందులుగా వరుస క్రమంలో వుండును. ఉదయిస్తున్న నవాంశలగ్నము ననుసరించి వస్తువుయొక్క ప్రవృత్తి (లక్షణము) నిర్ణయించాలి. ఇక్కడ సూత్రములు సంక్షిప్తముగా మాత్రమే ఈయబడ్డాయి. ఇతర గ్రంథాల నుండి మిగిలిన వివరాలు గ్రహించవచ్చును.

**వివరణ :** బేసి రాశులయందు (మేష, మిధున, సింహ మొ॥) ఒకటి నాలుగు ఏడు నవాంశమలు ధాతునవాంశములను సూచించును. రెండు, అయిదు, ఎనిమిది నవాంశములు మూల నవాంశములను సూచించును. మూడు ఆరు తొమ్మిది నవాంశములు జీవ నవాంశము అగును.

**బలినౌ కేంద్రోప గతౌ రవి భౌమౌ ధాతుకరౌ ప్రశ్నే ।**
**బుధ సౌరి మూల కరౌ శశిగురు శుక్రాః స్మృతా జీవాః॥ 27**

ఒక కేంద్రములో రవి కుజులు బలవంతులైతే ప్రశ్న ధాతువుకు సంబంధించి నది అగును. బుధ శనులు ఒక కేంద్రములో బలవంతులుగా వున్నచో ప్రశ్న(మూల) వృక్ష సంబంధముగా చెందినది అగును. చంద్ర గురు శుక్రులు ఒక కేంద్రంలో బలముగా వుంటే ప్రశ్న జీవ (జంతువు)కు చెందినది అగును.

**మేషాలి సింహలగ్నే కుజార్కయుక్తే నిరీక్షితేఽప్యథవా ।**
**ధాతోశ్చింతాం ప్రవదేద్యుగ ఘటకన్యా గతైర్లగ్నైః ॥ 28**
**బుధ రవి జయుతైర్మూలం వృషతుల హరి మీన చాపకర్కటకైః।**
**చంద్ర గురు శుక్ర యుక్తై ర్దష్టైర్జీవో వినిర్దేశ్యః॥ 29**

మేష, వృశ్చిక,సింహ, లగ్నములలో ఒకటి అగ్నమవుతుండగా రవి కుజులు లగ్న ములో వుండిగానీ లగ్నమును వీక్షించిగానీ వున్నచో ప్రశ్నధాతువుకు సంబంధించినది అగును. మిథున, కుంభ, కన్యాలగ్నములలో ఒకటి అగ్నమచు చుండగా, బుధశనులు, లగ్నమందుండుటగానీ లేక లగ్నమును చూచుటగానీ జరిగితే ప్రశ్నమూలకు సంబంధించి నది అగును. వృషభ తుల సింహ మీన ధను కర్కాటక లగ్నములలో ఒకటి లగ్నమగు చుండగా చంద్ర గురు శుక్రులు లగ్నములో వుండిగానీ లేదా లగ్నమును చూచుటగానీ జరిగినచో ప్రశ్న జీవికి చెందును.

**వివరణ :** పైన తెల్పిన మూడు శ్లోకములు ఉత్పల నుండి గ్రహింపబడినవి, శ్లోకములు స్పష్టముగా నుండుటచే వివరణ అవసరములేదు.

**లగ్నలాభ పయోః ప్రాణితయోర్వ ద్భావగః శశీ ।**
**తస్య భావస్య యా చింతా ప్రష్టుః సాహృది వర్తతే ॥ 30**

బలమైన లగ్న లాభాధిపతులు చంద్రునితో కలిసివున్న ఇల్లు పృచ్ఛకుని మనస్సులో గల ప్రశ్న ప్రవృత్తి (లక్షణములను) తెలియజేయును.

**ఏవం బలాధికాచ్ఛంద్రాల్లగ్న నాథో యతః స్థితః।**
**దైవజ్ఞేన వినిర్ణేయః ప్రశ్న సద్భావ సంభావః॥** **31**

అదేవిధముగా లగ్నాధిపతి, బలమైన చంద్రులు కలిసివున్న ఇంటి ఆధారంగా ప్రశ్న యొక్క స్వభావమును జ్యోతిష్కుడు గ్రహించవచ్చును.

**వివరణ :** శ్లోకం 30 ప్రకారం లగ్నలాభాధిపతులు బలంగా వుండాలి. 31 శ్లోకం ప్రకారం అయితే చంద్రుడు బలంగా వుండాలి.

30 లేక 31 శ్లోకం ప్రకారం బలమైన లగ్న లాభాధిపతులు, చంద్రుడు, లేదా లగ్నాధిపతి, బలమైన చంద్రుడు ఏడవ ఇంటిలో వుండటం జరిగిందను కుందాం. ప్రశ్న భార్యకు లేక భాగస్వామికి చెందినదవుతున్నది స్పష్టము. అదే కలయిక రెండవ ఇంటినందు జరిగితే ధనమునకు సంబంధించిన విషయం అవుతుంది. ఆ విధంగా యుతి జరుగు భావము సూచించు సంఘటన పృచ్ఛకుని మనస్సులో బలంగా వుంటుంది.

**ఆత్మ సమం లగ్నగతై స్తృతీయ గైర్భ్రాతరః సుతం సుతగైః।**
**మాతావా భగినీవా శతృగతైః శతృభార్యాస్యాత్ ॥** **32**
**సప్తమ సంస్థైర్నవమై ర్ధర్మాశ్రిత యుగ్గుర ర్దశమైః।**
**స్వాంశ పతిమిత్ర శతృషుపథైవ వాచ్యం బలయుతేషు ॥** **33**

లగ్నమునందు ఏదైనా గ్రహము బలంగా వుంటే పృచ్ఛకునకు దగ్గర సంబంధము గల వ్యక్తి గురించి ప్రశ్న అగును. మూడవ ఇంటిలో బలమైన గ్రహం వుంటే ప్రశ్న సోదరుల గురించి అయిదవ ఇంట్లో బలమైన గ్రహం వుంటే సంతానం గురించి; ఆరవ ఇంట్లో వుంటే శతృవుగురించి; ఏడవ ఇంట్లో వుంటే భార్య గురించి; తొమ్మిదవ ఇంట్లో వుంటే సత్ప్రవర్తనముగల వ్యక్తుల గురించి; పదవఇంట్లోవుంటే గురువు గురించిన ప్రశ్న అగును. నవాంశ లగ్నాధిపతి బలంగా వున్నాడా లేదా అతడు లగ్నాధిపతికి మితృడా శతృవా అన్న అంశములకు కూడా తగు ప్రాధాన్యత యిస్తూ జోస్యం చెప్పాలి.

**వివరణ :** "నేను ఆలోచిస్తున్న వ్యక్తి ఎవరు?" అన్నది ప్రశ్న అయితే సమాధానం 32,33 శ్లోకాలను అనుసరించి వుంటుంది. బలమైన గ్రహముగల ఇల్లు పృచ్ఛకుని మనస్సులోగల వ్యక్తిని సూచిస్తుంది. అటువంటి బలమైన గ్రహముగల ఇల్లు మూడవ ఇల్లు అయితే సోదరుల గురించి, ఆరవ ఇల్లు అయితే శతృవు గురించి మొదలైన వగును. ఒక ఇంటిలో ఒకటికంటే హెచ్చు గ్రహాలు వున్నా, లేక ఒకటికంటే హెచ్చు ఇండ్లయందు (బలమైన) గ్రహములు వున్నా జ్యోతిష్కుడు వాటిలో బలమైన ఇంటిని అతిజాగ్రత్తగా నిర్ణయించుకొని తన జోస్యమును చెప్పాలి.

నవాంశ లగ్నాధిపతి లగ్నమునందున్నచో అప్పుడు ప్రశ్న పృచ్ఛకుని గురించినదే అగును. నవాంశ లగ్నాధిపతి లగ్నాధిపతికి మితృడైతే ప్రశ్న ఒక మితృడి గురించి అగును. నవాంశ లగ్నాధిపతి లగ్నాధిపతికి శతృవు అయితే పృచ్ఛకుని శతృవునకు సంబంధించినది అగును.

**చరలగ్నే చరభాగే మధ్యాద్భ్రష్టే ప్రవాస చింతే స్యాత్ ।**
**భ్రష్టః సప్తమ భవతాత్పునర్ని వృత్తో యది న వక్రీ॥ 34**

లగ్నము చరరాశి అగుచూ నవాంశ లగ్నము కూడా చరరాశి అగుచూ 6,7,8 లేదా 9 అయితే దూరప్రాంతాలకు వెళ్ళిపోయిన వ్యక్తికి సంబంధించిన ప్రశ్న అగును. ఏడవ యింటియందు నీచలో వున్న గ్రహము వక్రించి వుండనిచో విదేశములకు వెళ్ళిన వ్యక్తి తిరిగి వచ్చును. అట్టి గ్రహము వక్రించి వుంటే వెళ్ళిన వ్యక్తి తిరిగిరాడు.

**వివరణ :** శ్లోకములు 31 నుండి 34 కూడా షట్పంచ శిఖకు చెందినవే. 34వ శ్లోకం ప్రకారం నవాంశ లగ్నము, లగ్నము రెండూ చర రాశులకు చెందివుండి, నవాంశ లగ్నము 6-7-8 లేదా 9 నవాంశ అగుచున్నదో విదేశములకు వెళ్ళిపోయిన వ్యక్తికి సంబంధించిన ప్రశ్న అవుతుంది. కర్కాటకలగ్నం అయితే ఏడవ నవాంశ కావలసిన సమాధానం యిస్తుంది. అంటే నవాంశ చర నవాంశ అవుతూ అయిదవ నవాంశ కంటే హెచ్చు సంఖ్యగల నవాంశ అవాలి.

ప్రశ్న సమయానికి గ్రహం ఆరవ యింటిలో వక్రించకుండా వుంటే ప్రయాణీకుడు తిరిగి వచ్చును. గ్రహము వక్రించి వుంటే అతడు తిరిగిరాడు.

## కామసంబంధ విషయాల గురించి

**అస్తే రవి సిత వక్రైః పరజాయాం స్వాంగురౌ బుధే వేశ్యమ్ ।**
**చంద్రే చ వయః శశివత్ ప్రవదే త్స్వైరేస్త్య జాదీనామ్॥ 35**
**కుమారికాం బాలశశీ బుధశ్చ వృద్ధాం శనిః సూర్య గురుప్రసూతామ్।**
**స్త్రీ కర్కశాం భౌమ సితౌచ ధత్తే ఏవం వయః స్యాత్పురుషే షుచైవమ్॥ 36**

శ్లోకములు 35,36: కుజ,శనిరవి, శుక్రులు ఏడవ యింట్లో వుంటే పృచ్ఛకుడు వేరొక స్త్రీతో అక్రమ సంబంధం కల్గియుండుట సూచించును. ఏడవ యింట్లో గురుడు వుంటే తన భార్యతో మాత్రమే సంబంధము కల్గియుండును. బుధ లేదా చంద్రులు ఏడవ యింట్లో వుంటే ఒక వ్యభిచారిణితో అక్రమ సంబంధము వుండును. ఏడవ యింట్లో శని వుంటే తక్కువ కులముకు చెందు స్త్రీతో అక్రమ సంబంధము కల్గి వుండును. అట్టి స్త్రీయొక్క వయసు చంద్రునియొక్క వయసును అనుసరించి యుండును.

ఏడవ యింటి నందున్న చంద్రుడు బాలగ్రహమైతే అట్టి స్త్రీ చిన్న అమ్మాయి అగును. బుధుడు అయితే యువతి సూచింపబడును. శని అయితే పెద్ద వయసుగల స్త్రీ అగును. రవి లేక గురుడు అయితే బంధించబడిన స్త్రీ అగును. కుజశుక్రులు అయితే పోట్లాడు స్త్రీ అగును. ఆ విధంగా స్త్రీ యొక్క వయసు తెలుసుకోవాలి.

**వివరణ :** "నేను ఎలాంటి స్త్రీతో అక్రమ సంబంధము కలిగి వుందామనుకుంటున్నాను?" అనేది ప్రశ్న అయితే 35,26 శ్లోకాలలో చెప్పబడిన సమ్మేళనలు అలాంటి ప్రశ్నకు సమాధానం చెబుతాయి.

అయిదవ తిథి(శుద్ధపంచమి) వరకు అంటే రవి నుండి చంద్రుడు రవి నుండి 48 డిగ్రీల దూరములో వున్నంతవరకు చంద్రుడిని బాల గ్రహము అంటారు. ఇదే ప్రశ్నను స్త్రీ వేసినచో పైన ఇచ్చిన ఫలితములు పురుషునకు వర్తిల్లును. ఏడవ యింటిలో శని వున్నట్లయితే ఆమె ఒక ముసలి వ్యక్తితో సంబంధంకలిగివుంటుంది.

**శుబేత్థశాలే హిమగౌ చతుష్టయే సౌమ్యాతిరేకః స విలాస హాసః।**
**క్రూరేత్థశాలే హిమగౌ సరోషే క్రూరాన్వితే భూత్కలహోన్నృవధ్వాః॥ 37**
**పీడాఽ థవాఽ ఽ సీత్పురతే యువత్యోరజీ యథాఽ స్త్రర్ణము పైతి తద్వత్।**
**లగ్నే సురేజ్యే భృగుజే కళత్రే తుర్యే హిమాంశౌ సవిలాసహాసమ్॥ 38**

శ్లోకములు 37,38 : చంద్రుడు శుభులతో ఒక కేంద్రము నందు ఇథషాల కలిగివుంటే పృచ్ఛకుడు సుఖసంతోషాలతో అనుభవించటం జరుగుతుంది. చంద్రుని ఇథషాల పాపితో జరిగితే దంపతుల కలయిక తగవులాటలతో, కోప దూషణలతో వుండును లేదా వారి కలయిక వ్యధలను కల్గించును. స్త్రియొక్క స్రావపు లక్షణము ఏడవ యింటికిచెందు రాశియొక్క స్వభావంబట్టి వుంటుంది. లగ్నమందు గురుడు, ఏడునందు శుక్రుడు, నాలుగునందు చంద్రుడు స్రావము దంపతులయొక్క పూర్తి సంతృప్తి సంతోషములను కల్గించును.

**శుభగ్రహోత్థే చ కంబూలయోగే యుతోరజః పుష్పసుగంథయుక్తమ్।**
**స్వర్ణోచ్ఛగే హర్మ్యరతం నిగద్యం స్థితే ద్వీదేహే। వనితాస్వకియా॥ 39**

శ్లోకం 39 : చంద్రుడు ఒక శుభగ్రహముతో కంబూల యోగము కలిగి వుంటే స్త్రీయొక్క స్రావము పువ్వులా తాజాగా మంచి వాసన కలిగి వుంటుంది. చంద్రుడు స్వక్షేత్రము ఉచ్ఛలలో వుంటే వారి కలయిక పెద్ద భవంతిలో జరుగుతుంది. చంద్రుడు ద్విస్వభావరాశిలో ఉంటే కలయిక స్వంత భార్యతో జరుగును.

**చరోదయే సారమితే పరస్త్రీ కేంద్రే శనౌ సాసురజా దివారతిమ్।**
**నిశోదయేశే త్రిస్వగే చరౌత్రౌ దివానిశం తద్బలినో ర్ద్విఖేటయోః॥ 40**

శ్లోకం 40 : లగ్నము చరరాశిలో వుంటే తన భార్యకాని స్త్రీతో పృచ్ఛకుడు అక్రమ సంబంధం కల్గియుండును. నాల్గవ యింటిలో శనివుంటే సంగమము ఋతు క్రమములో వున్న స్త్రీతో జరుగును. దినాగమునకు చెందు రాశియొక్క అధిపతి మూడు లేక తొమ్మిది ఇండ్లయందు వున్నచో సంభోగము పగటిపూట జరుగును. రాత్రి భాగమునకు చెందు రాశియొక్క అధిపతి మూడు లేక తొమ్మిది ఇండ్ల యందు న్నచో సంభోగము రాత్రి సమయంలో జరుగును. పైన తెల్పిన ఇద్దరు అధిపతులు మూడు లేక తొమ్మిది యిండ్ల యందున్నచో సంభోగము పగటిపూట, రాత్రిపూట కూడా జరుగును.

## వర్తక వాణిజ్యముల గురించి

**మేషే, వృషే మిథునే శుభయుక్త దృష్టేన గ్రైష్మికం తు సులభం**
**భవితా పృథివ్యామ్।**
**సూర్యే ధనుర్మృగ ఘటేషుచ సారధాన్యం కుర్యాత్ సమర్ఘ**
**మశుభైః సహితోఽ సమర్ఘమ్ 41**

శ్లోకము 41 : ప్రశ్న సమయానికి మేషము, వృషభము లేక మిధునము ఉదయిస్తుండగా అందు శుభులు వుండడంగానీ లేక శుభులచే వీక్షింపబడటం గానీ జరిగితే గ్రీష్మ ఋతువునకు చెందు ఆహార పంటలు అభివృద్ధి చెందవు. లగ్నము ధనుస్సు, మకరం, కుంభములు అవుతూ అందు రవి వుంటే ధాన్యసంబంధ మైన (గింజ) పంటలు అందుబాటులో వుండును. రవి పాపులతో కలసిగానీ, పాపులచే చూడబడిగానీ వుంటే కరువు కల్గుతుంది.

**లగ్నే బలాఢ్యే నిజనాథ సౌమ్యైర్యుక్తే క్షితే కేంద్ర గతైః శుభైశ్చ ।**
**సర్వైః సమర్ఘ విబలై ర్విలగ్నే కేంద్రేషు పాపైః సకలం సమర్ఘమ్॥ 42**

శ్లోకం 42 : ప్రశ్నలగ్నం బలం కల్గి అందు లగ్నాధిపతి వుండటంగానీ వీక్షించ టంగానీ లేదా శుభులు వుండటంగానీ చూడడంగానీ జరిగి శుభులు కేంద్రాలలో వుంటే వాణిజ్య ఖరీదులు సాధారణంగా వుండును. లేకపోతే హెచ్చు వ్యాపార ఖరీదులు చలామణిలో వుండును.

**రాకా కుహూ శశిప భాస్వదజ ప్రవేశే లగ్నేశ్వరాః శుభఖగైర్యుత వీక్షితాశ్చేత్।**
**తద్వత్సరే జగతిసౌఖ్మలం ప్రకుర్యుః పాపాదితే గద నరేంద్ర భయం ప్రజానామ్॥**

శ్లోకం 43 : పౌర్ణమినాడుగానీ, అమావాస్యనాడుగానీ, సంక్రమణ ప్రారంభము నాడుగానీ, చంద్రుడు మేషరాశినందు ప్రవేశించునాడుగానీ, ఉదయించు రాశియొక్క అధిపతి శుభులతో కలిసిగానీ లేక శుభులచే చూడబడిగానీ వున్నచో ప్రపంచము నందు శాంతి సౌఖ్యాలు వుంటాయి. అట్టి లగ్నాధిపతికి పాప సంబంధము కల్గితే ప్రభువుల వలన రోగముల వలన ప్రజలు పీడింపబడతారు.

**మేష ప్రవేశోదయతః స్వరాశిః కేంద్రేషు పాపోదు పతీత్థశాలే॥**
**పాపగ్రహైర్దృష్టియుతేఽథ తస్మిన్వర్షే గదాతిః ప్రియమన్నముర్వ్యామ్॥44**

శ్లోకం 44 : మేష సంక్రమణ ప్రారంభ సమయంలోగల లగ్నము పృచ్ఛకుని జన్మరాశికి కేంద్రము నందుండగా పాపులతో, చంద్రునితో ఇథషాల కలిగియుండి పాపులతో కలిసిగానీ లేదా పాపులచే చూడబడిగాని యున్నచో అట్టి సంవత్సరము అనారోగ్యము సూచించునుగానీ అధిక ఆహారము (పంటలు) అందుబాటులో వుండును.

**భానోర్మేష ప్రవేశోదయ భవన పతిః స్వగృహః సోచ్ఛసంస్థః।**
**స్వరస్థో వా పి కేంద్రే శుభగగన చరై ర్దృష్ట యుక్తో బలాఢ్యః॥**

**తస్మిన్ వర్షే విదధ్యజ్జగాంత శుభసుఖం భూరి సస్యం సువృద్ధిః।**
**క్రూరః క్రూరాదితో వాదిశతి నృపభయం కష్టమన్నం మహర్ఘమ్॥ 45**

మేష సంక్రమణ ప్రారంభ సమయంలోగల లగ్నముయొక్క అధిపతి శుభుడు అగుచూ స్వక్షేత్ర ఉచ్చలలో నుండుటగానీ లేదా కేంద్రములో నుండగా శుభులతో కలిసిగానీ వీక్షింపబడిగానీ బలముగా వున్నచో అప్పుడు ఆ సంవత్సరములో ప్రపంచము సంతోషమును పొంది, పంటలు బాగా అభివృద్ధి చెంది పొలములలో అధికముగా నుండును. అట్టి లగ్నాధిపతి పాపి అగుచూ బలహీనత చెంది పాపుల సంబంధము కల్గివుంటే ప్రభువుల నుండి, కరువు నుండి ప్రజలు పీడింపబడుట ఆహారధాన్యాల ఖరీదులు ఆకాశాన్నంటుతాయి.

**వివరణ :** పైన యిచ్చిన శ్లోకములు భౌగోళిక జ్యోతిషం (మండేన్ ఎస్ట్రాలజీ)కి చెందినవి. 41నుండి45 వరకుగల శ్లోకములలోగల సమ్మేళనలను నేను వివరించాలని భావించటం లేదు. అవి స్పష్టంగా వున్నాయి. అంతే కాకుండా పూర్తిగా యిదే అంశానికి చెందేటట్లుగా వేరేగా ఒక పుస్తకాన్ని వ్రాయాలని నేను భావిస్తున్నాను.

## వ్యక్తియొక్క భవిష్యత్తు గురించి

**జన్మోదయాద్భా స్వదజ ప్రవేశలగ్నం హి యద్భాగవతం శుభాన్వితమ్।**
**తద్భావ వృద్ధి విదధాతి తస్మిన్ వర్షే నృణాం పాపయుతం తదన్యథా॥ 46**

శ్లోకం 46 : మేష సంక్రమణ సమయానికి ఉదయించే రాశి (లగ్నము)ని జన్మ చంద్రము నందు సూచించే భావము ఆ భావము నందు శుభులు వున్నా లేక శుభులు ఆ భావమును వీక్షించినా బాగా అభివృద్ధి చెందుతుంది. లేకపోతే వ్యతిరేక ఫలములు కలుగుతాయి.

**వివరణ :** రాబోయే సంవత్సరం ఒక వ్యక్తికి ఎలా వుంటుంది అన్న విషయం అంచనా వేయటానికి ఒక సిద్ధాంతం యిక్కడ యివ్వబడింది. సౌర సంవత్సరం ప్రారంభం అంటే సూర్యుడు మేషరాశిలో ప్రవేశించు సమయం, మేష సంక్రమణ ప్రారంభ సమయం, ఇక్కడ ప్రాతిపదికగా తీసుకోబడింది. రవి మేషంలో ప్రవేశించు సమయానికి మిథున లగ్నం అవుతూ ఆ వ్యక్తియొక్క జన్మచక్రంలో యిది నాల్గవ యిల్లు (అంటే జన్మలగ్నం మీనం అన్నమాట) అయితే అటువంటి నాల్గవ యింటి ఫలితాలు, మేష సంక్రమణ వార్షిక చక్రంలో ఆ భావం పాపులచే బాధింపబడకపోతే బాగా అభివృద్ధిలోకి వస్తాయి. ఫలితాలను ఉజ్జాయింపుగా మాత్రమే (ఈవిధంగా) అంచనా వేయగలం. ప్రశ్న జ్యోతిషంలో ఈ పద్ధతియొక్క వర్తిల్లటం అన్న విషయం అంత స్పష్టంగా ఈయబడలేదు.

**జన్మోదయే దేహసుఖం ధనేర్థఽలాభ స్తృతీయేచ కుటుంబ వృద్ధిః।**
**తుర్యే సుహృత్ సౌఖ్య మథాత్మజాప్తిః ప్రత్రేథఽషష్ఠేఽ రి పరాజయంస్యాత్॥47**
**స్త్రీసౌఖ్యాప్తిర్భవతి మదనే మృత్యురుగ్భీశ్చ రంధ్రే ।**

**ధర్మార్థాపి స్తపసి దశమే విత్త సౌఖ్యాస్సదాప్తిః**
**లాభే లాభః సుఖ ధనచయో దుఃఖ దారిద్ర్య మంత్ర్యే।**
**పుంసో మేషే ప్రవిశతి రవౌ జన్మ లగ్నాద్విలగ్నే" 48**

శ్లోకం 47,48 : సౌరమాన వార్షిక ప్రారంభ సమయానికి వేసిన చక్రంలో బలము కల్గిన లగ్నము జాతకుని జన్మచక్రంలో వివిధ యిండ్లకు చెందునప్పుడు ఫలితములు ఈవిధంగా వుంటాయి. వార్షిక లగ్నము జన్మచక్రరీత్యా ఒకటవ యింటిలో వుండుట, తటస్థించితే శరీర సౌఖ్యము, భౌతిక సంతోషము కల్గును. రెండవ యింటిలో వుంటే ధనలాభము లేక సంపద అభివృద్ధి మూడవ ఇంటిలో వుంటే ధనలాభము లేక సంపద అభివృద్ధి నాల్గవ యింటిలో అయితే స్నేహితులతో ఆహ్లాదకరమైన సంబంధాలు, అయిదవ ఇంటిలో సంతానము కల్గుట, ఆరవ యింటిలో అయితే శత్రువులపై జయము, ఏడవ యింటిలో అయితే స్త్రీ మూలంగా సంతోషము, ఎనిమిదవ ఇంటిలో అయితే వ్యాధి మరణముల భయము, తొమ్మిదవ యింటిలో అయితే ధర్మబద్ధమైన పనులు, పదవ యింటిలో అయితే అన్నివిధములైన లాభములు, పన్నెండవ యింటిలో అయితే దుఃఖము, దరిద్రము కల్గును.

## తాజక సిద్ధాంత దృష్టుల గురించి

**నవ పంచమ యోర్ద్రుష్టిః పాదోనా సర్వదృష్టితః సబలా।**
**మేలాపక దృష్టిర్యిం ప్రత్యక్ష స్నేహ దృష్టిరితి॥ 49**

శ్లోకం 49 : అయిదవ ఇంటి దృష్టి తొమ్మిదవ ఇంటి దృష్టి 75 శాతము బలము కల్గి యుండును. ఈ దృష్టి అన్నిదృష్టుల కంటె అతిశుభకరమైన బలమైన పూర్తిగా బాహ్యంగానే స్నేహపరమైన దృష్టి అగును.

**తృతీయైకాదశయో దృష్టో యో వీక్షతే తృతీయ దృశా।**
**తద్దృష్టి స్త్రతయం శోనా నాన్యత్రతు షడ్భాగ దృష్టిశ్చ॥ 50**
**అనయోర్గుప్త స్నేహ దృష్టిః సర్వత్ర కార్యసిద్ధి కరీ ।**
**దశమ చతుర్థజ దృష్టిః పాదోనా దుర్జనా ఖ్యాతా ॥ 51**

శ్లోకములు 50,51 : మూడు, పదకొండు ఇండ్ల దృష్టులలో మూడవ యింటి దృష్టి 40 శాతం బలమును, పదకొండవ యింటిదృష్టి 10శాతము బలమునుకల్గి వుంబును. మూడు, పదకొండు యిండ్ల దృష్టులు రహస్యపరమైన స్నేహదృష్టులు అగుచూ కోర్కెలు తీరుటకు ఎల్లప్పుడూ అనుకూలమైనవి అగును. నాల్గవ యింటి దృష్టి, పదవ యింటిదృష్టి కూడా 75 శాతం బలమునే కలిగి వుంటాయి. కానీ యిది శత్రుపరమైన, అనుకూలము కాని దృష్టి అగును. ఒకటవ, ఏడవ యిండ్ల దృష్టి 100 శాతం (పూర్తిగా) బలము కల్గియుండును. ఇది రహస్యపరమైన శత్రుత్వము సూచించు అనుకూలము కాని దృష్టి అగును.

**వివరణ :** 49 నుండి 51 శ్లోకములు తాజక సిద్ధాంతరీత్యా దృష్టులను వివరించును. ఈ క్రింద వివరింపబడిన దృష్టులు (ముఖ్యముగా) పరిగణింపబడినవి.

**కోణపరమైన దృష్టి :** రెండు గ్రహముల మధ్య దూరము 120 డిగ్రీలు వుంటే అనగా పరస్పరము 5,9 యిండ్లలో వుంటే అన్ని దృష్టులలోకి అతిబలమైన, శుభప్రద మైన దృష్టిగా భావించబడిన 75 శాతము బలము కల్గియుండును. ఇది ఫలితములను ఈడేర్చును.

**వృత్తములో ఆరవభాగము దృష్టి :** రెండు గ్రహములు పరస్పరము మూడు పదకొండు యిండ్లలో (అంటే 60 డిగ్రీల దూరములో) వుంటే ఈ దృష్టి కలుగుతుంది. మూడవ యింటి దృష్టి 40 శాతం బలము, 11వ యింటి దృష్టి 10శాతం బలము కల్గియుండును. ఇది శుభఫలితములను కలుగజేయు దృష్టిఅగుచూ కోణపరమైన దృష్టివంటి ఫలముల నిచ్చును.

**కేంద్రగత దృష్టి :** రెండు గ్రహములు పరస్పరము నాలుగు పది యిండ్లలో వుంటే (అనగా 90 డిగ్రీల మధ్యదూరము) కేంద్రగత దృష్టి కల్గును. ఇది 75 శాతం బలము కల్గి యుండును. ఇది అనుకూలముకాని దృష్టి అగుచూ ఎప్పుడూ కష్టాలనూ, ఆటంకాలను సూచించును.

ఎదురెదురుదృష్టి : రెండు గ్రహములు పరస్పరము ఏడవ యింటిలో వుంటే (రెండుగ్రహాల మధ్యదూరం 180 డిగ్రీలు) ఈ రకమైన దృష్టి ఏర్పడును. ఇది నూటికి నూరుశాతము (పూర్తి) బలము కల్గిన దృష్టి. ఈ దృష్టి ఎల్లప్పుడు అనుకూల ముగాని, విరుద్ధ ఫలితములను కలుగజేయును.

కేంద్రగతమైన దృష్టి, ఎదురెదురు దృష్టులను వర్ణించేటప్పుడు తాజక (సిద్ధాంత) గ్రంథకర్తలు గ్రహములలోగల నిబిడీకృతమైన అంతర్గత లక్షణమును ఎరుగనట్లుగా విడిచిపెట్టినారేమోననిపిస్తున్నది. గ్రహముయొక్క (స్వాబావిక) లక్షణము కొంతవరకు (అదికల్గించు) దృష్టియొక్క ప్రవృత్తిని ప్రభావితం చేస్తుందని నాకు అనిపిస్తున్నది. ఉదాహరణకు గురుశుక్రుల మధ్య కల్గు కేంద్రగత దృష్టిగానీ లేక ఎదురెదురు దృష్టిగానీ కుజశనుల మధ్య అదేవిధంగా కలిగే దృష్టి కల్గించునంతటి విరుద్ధఫలిత మును ఈయజాలవు. ఏమైనప్పటికీ ప్రశ్న చక్రము వివరించేటప్పుడు తాజక గ్రంథకర్తలు ఈ అంశాన్ని పరిగణించలేదు. కారణం వారికే బాగా తెలిసి వుంటుంది.

**సర్వాశ్చేతా హి దృశో ద్వాదశ భాగాంతరో భవే యుశ్చేత్ ।**
**సర్వ విశేషః ప్రాక్తో దృష్ట్యను సారా త్ఫలం చింత్యమ్॥ 52**
**సూర్యః పంచ దశాంశౌరిందు ర్ద్వాదశభి రవినిజోష్టాభిః॥**
**సప్తాంశౌర్భుధ శుక్రౌ గురు మందౌ నవభిరీక్షతే॥ 53**

శ్లోకాలు 52,53 : అన్నిరకాల దృష్టులకు వర్తల పరిమితి 12 డిగ్రీలే అయినా ప్రతిగ్రహమునకు చెందు ప్రత్యేక వర్తుల పరిమితి ఆధారంగా ఫలితాలను విశ్లేషించాలి.

రవికి 15 డిగ్రీలు, చంద్రునికి 12 డిగ్రీలు, కుజునకు 8 డిగ్రీలు, బుధునకు 7 డిగ్రీలు, గురునకు 9 డిగ్రీలు, శుక్రునకు 7 డిగ్రీలు, శనికి 9 డిగ్రీల దూరము ప్రత్యేక వర్తుల పరిమితులుగా గుర్తింపబడ్డాయి.

**వివరణ :** సాధారణంగా దృష్టియొక్క వర్తుల పరిమితి 12 డిగ్రీలు అంటే గ్రహములు గల స్ఫుటస్థితి చెరివైపు 6 డిగ్రీలదూరము, కానీ దృష్టియొక్క తీవ్రత ఫలితములయొక్క తీవ్రతలు ఆయా గ్రహములకు 53 శ్లోకమునందు నిర్దేశించిన ప్రత్యేక వర్తుల పరిమితి లేక దీప్తాంశల ప్రకారం వుండును.

## ఇథషాల యోగము

**యదిశీఘ్రః స్వల్పాంశః పంచాన్మందం ఘనాంశ ముపగమ్య।**
**స్వదీప్త భాగమస్మై దత్తే ధృవ మిత్థశాల యోగోయమ్। 54**
**లిప్తార్థవిలిప్తి కా ఖ్యాం యది హీనో మందతో ప్యతుల్యః స్యాత్ ।**
**తత్పూర్ణ మిత్థశాలం ముథశిల మపి కథ్యతే తజ్ఞైః॥ 55**

శ్లోకములు 54,55 : శీఘ్రగతి గ్రహము తక్కువ గ్రహస్ఫుటము కల్గియుండగా హెచ్చు గ్రహస్ఫుటము కల్గిన మందగతి గ్రహమునకు వెనుకవైపు వుంటే "ఇథషాల" యోగము కల్గును. రెండవసారి చెప్పిన మందగతి గ్రహము గ్రహము మొదటిసారి చెప్పిన (శీఘ్రగతిగ్రహము) గ్రహముకంటె నిమిషము గానీ లేదా అర్ధనిమిషము గానీ (అంటే 60 సెకండ్లు లేక 30 సెకండ్లు) ముందుగా వుంటే పూర్తి ఇథషాల యోగము కల్గి ముథషిల యోగముగా పరిగణింపబడును.

**వివరణ :** నా పుస్తకం 'వార్షఫల్ ఆర్ ది హిందూ ప్రోగ్రెస్సుడ్ హోరోస్కోప్' అను ఈ మధ్యనే వచ్చిన ముద్రణలో ఈ తాజక యోగాలు పూర్తిగా వివరించబడ్డాయి. గౌరవనీయుడైన పాఠకుడు ఈ పుస్తకం చదివి లబ్దిపొందవచ్చును. అయినా ప్రస్తుతం ఈ పేజీలలో కూడా క్లుప్తంగా వివరణ యిస్తాను.

శని అతి తక్కువ వేగముతో చలించు (మంద) గ్రహము అగుచుండగా చంద్రుడు అతి ఎక్కువ వేగముతో చరించు (శీఘ్ర) గ్రహము అవుతున్నది. వరుస క్రమంలో పడి పెరుగుదల శని, గురు, కుజ, రవి, శుక్ర, బుధ, చంద్రులకు వర్తిల్లుతుంది.




ఉదాహరణ పటం పరిశీలిద్దాం. 54వ శ్లోకం ప్రకారం రవి శీఘ్రగ్రహము అగుచూ తక్కువ గ్రహ స్ఫుటముకల్గి మందగ్రహము హెచ్చుస్ఫుటము కల్గిన కుజునికి వెనుకవైపుగాకలడు. సరియైన కేంద్రగతి దృష్టి కలగటానికి ఇంకా 14 డిగ్రీలు కావలసి వుది. ఇది దీప్తాంశకులోబడి (దృష్టియొక్క వర్తుల పరిమితి) వుంది. కాబట్టి ఇథషాల యోగము కల్గినది. మరొక విధంగా చెప్పాలంటే ఇది ఒకఅన్వయింపునకు

అవకాశము గల దృష్టి (ఎప్లయింగ్ ఏస్పెక్ట్) అని చెప్పాలి. వీక్షించుకొంటున్న గ్రహాలు సరియైన దృష్టి (పరిధి)కి ఒక్క డిగ్రీ వర్తులములో గానీ ఇంకా ఆ డిగ్రీ భేదము కూడా లేకుండా గానీ వుంటే అటువంటి దృష్టిని పూర్ణ యోగమును కల్గించుటచే అటువంటి ఇథషాల యోగమును ముథషిల యోగముగా పరిగణింతురు.

## ఈసరాఫ యోగము

(దీనఇనే హేసరాఫ యోగము లేక మూసరిఫ యోగము అని కూడా పిలుస్తారు)

**అథశీఘ్రో మందగత్తైరపి భాగైకం సముత్త రత్యగ్రే ।**
**తదిహే సరాఫ సంజ్ఞో మూసరిఫః కద్యతేఽత్య శుభః॥ 56**

శ్లోకం 56 : శీఘ్రగతిగల గ్రహము మందగతి గల గ్రహమునకు ఒక్క డిగ్రీ ముందుగా వున్నట్లయితే ఈ సరాఫ యోగము కల్గును. దీనినే మూసరిఫ యోగము అని కూడా పిలుస్తారు. ఈ సమ్మేళనము అనుకూలముకాని ఫలితములను కలుగ జేయును.

**వివరణ :** శీఘ్రగతిగల గ్రహము (బుధుడు అనుకుందాం) మందగతిగల గ్రహము (శుక్రుడు అనుకుందాం) నడకు ఒక డిగ్రీ ముందు వుండవలెను. అంటే ఇది విడిపోవు (అన్వయింపునకు అవకాశములేని) దృష్టి సెపరేటింగ్ ఎపెక్ట్ అగును. ఇటువంటి దృష్టి అనుకూలము కాని ఫలితములను ఇచ్చును. శీఘ్రగతి గ్రహము (బుధుడు) మందగతి గ్రహము (శుక్రుడు) నకు ఒక డిగ్రీ వెనుకగా వుంటే శ్లోకం 56 నందు చెప్పిన సమ్మేళనము వ్యతిరిక్తము (తిరగబడును) అగును. అప్పుడు అన్వయింపునకు అవకాశముగల దృష్టి (ఎప్లయింగ్ ఎస్పెక్ట్) అగుచూ ఇథషాల యోగమగును. వేరేవిధంగా చెప్పాలంటే మూసరిఫ యోగము అన్నది విడిపోవు దృష్టి (సెపరేటింగ్ ఎస్పెక్టు) గల ఇథషాల అని అనవచ్చును.

## నక్తయోగము

**యద్యుభయ దృష్టి రహితో దయ్యసయః శీఘ్రగోఽంతరే ।**
**పంచాచ్చ తదన్య స్మైదదాతి తేజః స నక్త సంజ్ఞ పి స్యాత్॥ 57**

రెండుగ్రహములకు పరస్పర వీక్షణము లేకుండి, శీఘ్రగతి గ్రహము (పైన తెల్పిన రెండు గ్రహములు కానట్టి వేరొక గ్రహము) ఆ రెండింటి మధ్యలో ఆ రెండు గ్రహములతో వీక్షనము కల్గియుండగా ఇటువంటి శీఘ్రగతి గ్రహము పైన తెల్పిన రెండు గ్రహములలో శీఘ్రగతి గ్రహమునుండి మందగతి గ్రహమునకు కాంతిని మార్పిడి చేయును. దీనినే నక్తయోగము అందురు.

| | | | |
|---|---|---|---|
| గురు 12 | | | |
| | నక్తయోగమునకు ఉదాహరణ | | |
| | | | బుధ 10 |
| చంద్ర 8 | | | లగ్నం |

**వివరణ :** ఉదాహరణ చక్రములో గురు బుధుల మధ్య వీక్షణము లేదు. శీఘ్రగతి గ్రహమగు చంద్రుడు

బుధ గురులతో వీక్షణమును కల్గియున్నాడు. (ఇద్దరితో) అందువలన చంద్రుడు శీఘ్రగతి కల్గిన బుధుని నుండి మందగతి గ్రహమగు గురునికి కాంతిని మార్పిడి చేయును. ఈవిధమైన దృష్టినందు విషయముల పరిష్కరణ మొదలగు వానికి మూడవ వ్యక్తి సహాయము కోరబడును.

**స్త్రీ లాభస్య ప్రశ్నే కన్యాలగ్నే బుధః పతిః సింహే ।**
**మీనే చ తత్పతిర్గురు స్త్రత్రాన యోర్న త్వస్తి దృష్టిస్తు ॥ 58**
**శీఘ్రశ్చంద్రో ద్వాభ్యాం దృష్టో బుధోత్తన్మహో నీత్వా ।**
**జీవాయ దదౌ తద్వత్పర హస్తాద్యోషితః ప్రాప్తిః॥ 59**

భార్యను పొందుటకు సంబంధించు ప్రశ్న విషయములో కన్యాలగ్న మగుచుండగా (నక్తయోగ ఉదాహరణమందలి చక్రము) లగ్నాధిపతియగు బుధుడు సింహరాశిలో గలడు. ఏడవ ఇంటి అధిపతియగు గురుడు ఏడవ ఇంటినందు (స్వక్షేత్రములో) గలడు. ఈ రెండు గ్రహముల (బుధ, గురుల) మధ్య వీక్షణములేదు. శీఘ్రగమనము గల గ్రహము (చంద్రుడు) బుధ గురుల మధ్య వుంచబడినాడు. బుధ, గురు లిరువురను చంద్రుడు వీక్షించుచున్నాడు. కావున బుధుని నుండి కాంతి గురునకు (శీఘ్రగతిగల గ్రహమునుండి మందగతి గ్రహమునకు) మార్పిడి చేయబడును. మరియొక వ్యక్తి సహకారముచే వధువు పొందబడగలుగుతుంది.

## యమయ యోగము

**అథయది మందోఽంతః స్థో ధ్యావపి పశ్యతి నిజోక్త దీప్త దృశా ।**
**తేజోనీత్వా శీఘ్రాద్దదాతి మందాయ తద్యమయా ॥ 60**

రెండు గ్రహములకు వీక్షణము లేకుండా యుండగా వాని నడుమ మందగతి గ్రహము నుండి ఈ రెండు గ్రహములను ఆ మందగతి గ్రహము వీక్షించు చున్నచో అప్పుడు అట్టి మందగతి గల గ్రహము తొలుత రెండు గ్రహములలో శీఘ్రగతి గల గ్రహము నుండి మందగతి గల గ్రహమునకు కాంతి మార్పిడి చేయును. ఇట్టి యోగము యమయ యోగము అందురు.

**వివరణ :** ఇచ్చిన ఉదాహరణ చక్రములో లగ్నాదిపతియగు శుక్రునికి, పదవ ఇంటి అధిపతి యగు చంద్రునకు వీక్షనము లేదు. మందగతి గ్రహమైన గురుడు కర్కాటకము నందుండి ఈ రెండు గ్రహములకు చంద్ర శుక్రులను వీక్షించు చున్నాడు. కాబట్టి శీఘ్రగ్రహమగు చంద్రుని నుండి మందగతి గ్రహమగు శుక్రునికి (మధ్యవర్తి యగు) మందగతి గ్రహమైన గురుడు కాంతిని మార్పిడి చేయుచున్నాడు. కావున ఇది యమయ యోగమగును.

| | | | |
|---|---|---|---|
| | శుక్ర 16 | | |
| | యమయ యోగమునకు ఉదాహరణ | | గురు 10 |
| | | | |
| | | లగ్నం | చంద్ర 8 |

# కంబూల యోగము

**ఉభయేత్థశాల యేగే యది చంద్రో ప్యత్ర ముథషిల విధాయీ ।**
**తత్కంబూలం హి భవేదుత్తమ మధ్యాధ మైర్భేదైః॥ 61**

రెండు గ్రహములకు ఇథషాల యోగము కల్గుచుండగా అప్పుడు చంద్రుడు కూడా వానిలో ఒక గ్రహముతో ఇథషాలను కల్గివున్నచో అట్టి తరుణమున కలుగు యోగమును కంబూల యోగమని అందురు. ఈ యోగము ఉచ్ఛ,మధ్యస్థము, నీచ లగు మూడు విధములగు యోగముగా కలదు.

**ఈవిధముగా నీలకంఠ విరచితమగు ప్రశ్న తంత్రము (అనుగ్రంథము) పరిసమాప్తము.**

**వివరణ :** రెండు గ్రహములు ఇథషాల యందుండగా వానిలో ఒక గ్రహముతో చంద్రుడు ఇథషాల కలిగివున్నఓ కంబూల యోగము కల్గును. ఇది చంద్రుడు. ఇతర రెండు గ్రహముల బలములను అనుసరించి ఉత్తమము, మధ్యమము, అధమము(నీచ)గా మూడు రకాలైన యోగము అగుచున్నది.

ఇచ్చిన ఉదాహరణ చక్రములో గురు శుక్రులు ఇథషాల యోగము కలిగియున్నారు. చంద్రుడు కూడా ఇద్దరితో (విడివిడిగా) ఇథషాలను కల్గియున్నాడు. కాబట్టి కంబూల యోగము కల్గినది. గురు, శుక్రులిరువురూ ఉచ్ఛలో గలరు. కాబట్టి ఇది ఉత్తమమైన కంబూల యోగమగు చున్నది.

| | | | |
|---|---|---|---|
| శుక్ర 12 | | | |
| | కంబూల యోగమునకు ఉదాహరణ | | గురు 14 |
| | | | |
| చంద్ర 10 | | లగ్నం | |

కంబూల యోగములో లగ్నాధిపతి కారకుడు (సంఘటన యొక్క అధిపతి) చంద్రుడు అగు మూడు గ్రహములు చేరివున్నాయి. రెండు గ్రహములు, చంద్రుడు ఉచ్ఛ స్వక్షేత్రములలో వున్నచో అది ఉత్తమోత్తమమగును. చంద్రుడు ఉచ్ఛలో నుండగా మిగిలిన రెండు గ్రహములు స్వనవాంశ, స్వద్రదేక్కాణము, హద్దమొదలగు వానికి చెందినచో అది మధ్య మోత్తమము అగును. చంద్రుడు ఉచ్ఛలో లేకుండా మిగిలిన రెండు స్వనవాంశ, స్వద్రేక్కాణము, మొదలుగా నున్నచో అది ఉత్తమము. చంద్రుడు ఉచ్ఛ, స్వక్షేత్రములలోనుండగా మిగిలిన ఇద్దరు అధిపతులు నీచ మొదలుగానున్నచో అది ఉత్తమాధమము అగును. చంద్రుడు స్వనవాంశ, స్వద్వాదశాంశలయందు వుండగా మిగిలిన రెండు గ్రహములు వారి ఉచ్ఛస్థానములలో నున్నచో మధ్యమోత్తమము అగును. చంద్రుడు స్వనవాంశ లేక స్వద్రేక్కాణములలో నుండి స్వక్షేత్రము, హద్దలోగల లగ్నాధిపతితో ఇథషాల కలిగి వున్నచో అది మధ్యమమగును. ఈ మూడు గ్రహములలో ఏ ఒక్క గ్రహమునకు కూడా పంచమాధికార (వార్షఫల్3 అధ్యాయం చూడండి) అది అధమమగును. ఈ విధముగా కంబూలయోగము యొక్క శుభత్వ, అధికశుభత్వ, అత్యధికశుభత్వ లక్షణాలను చంద్రుడు, ఇతర రెండు

గ్రహములయొక్క అంతర్గత బలములను ఆధారంగా గ్రహించాలి. ఈ యోగముల కొన్నింటిని వివరణలో నీలకంఠుడు వ్రాసిన ప్రశ్నతంత్రము పరిసమాప్తి అయినది.

ఓం తత్‌సత్

# కొన్ని ఉదాహరణలు

నేను సమాధానం చెప్పిన అసంఖ్యాకమైన ప్రశ్న జ్యోతిష సంబంధిత ప్రశ్నలలో ఎంచబడిన 12 ఉదాహరణలను ఇస్తున్నాను. కొన్ని ప్రధానమైన సూత్రాలను అవి వివరిస్తాయి.

వ్యక్తియొక్క (అతనుగాని, ఆమెగాని) జనన వివరాలు తెలిసినా తెలియక పోయినా ఏవిధమైన ప్రవ్నకైనాసరే సమాధానం ఇవ్వటానికి ప్రవ్న జ్యోతిషం ఉపయోగ పడుతుంది. ప్రతి ఇల్లు కొన్ని నిర్దేశిత సంఘటనలను సూచిస్తుంది. కాని జ్యోతిష విద్యార్థి ఒక్కడే తన అనుభవం ద్వారా ఈ రోజులలోగల అసంఖ్యాక మైన సంఘటన లకు సరియగు ఇండ్లను నిర్ణయించగలడు. "విమానంలో ప్రయాణించటం క్షేమకరం అవుతుందా? వంటి ప్రశ్న వేస్తే ప్రాచీన మూలమును ఆధునిక కాలానికి తగునట్లుగా ప్రయాణ పరిస్థితులను అన్వయించుకోవాలి. అది దీర్ఘకాల ప్రయాణమైతే, అంటే సముద్రయానము లాంటివైతే, తొమ్మిదవ యింటిని పరిశీలించండి. అది దేవంలోపలి భాగంకి మాత్రమే చెందినదైతే మూడవ ఇంటిని పరిశీలించండి. అది అతని రాష్ట్రంలో మాత్రమే అంటే స్థానిక ప్రయాణం మాత్రమే అయితే 12వ ఇంటిని కారకునిగా తీసుకోండి. కొన్ని సమయాలలో ఏవడ ఇల్లు కూడా విదేశ ప్రయాణాలకు సంబంధిం చిన వివరాలను జోస్యం చెప్పటానికి కావలసిన వివరాలకు ఇస్తుంది. అయితే అప్పుడు తొమ్మిదవ ఇంటి అధిపతి ఏడవ ఇంటిలో వుండాలి.

ప్రాచీన గ్రంథాలలో ఇచ్చిన మూల సూత్రాలు అన్నిరకాల చక్రాలకు వర్తిల్లేవిగా భావించవచ్చును; అయితే రాజకీయ ఆర్థిక, పరిస్థితులయందు, ఒక స్థలమునుండి వేరొక స్థలమునకు తీసుకొని పోవు పరిస్థితుల యందు కల్గిన మార్పుల విశ్లేషణ పద్ధతులలో మార్పువచ్చింది.

ప్రశ్నను స్పష్టమైన పద్ధతిలో ఏర్పాటుచేసుకోవటం అన్నివేళలా అత్యుత్తముగా వుంటుంది. ఉదాహరణకు "నేను వివాహం చేసుకుంటానా?" అనే ప్రవ్నకు వెంటనే ఉప సిద్ధాంత మాదిరిగా దాని ఉపప్రశ్న "ఎప్పుడు"? అనేది అనుకోకుండానే వస్తుంది. చిన్నమార్పులుమినహా, ప్రశ్నజాతకం లోని ఇళ్ళు అంతో ఇంతో జన్మ జాతక చక్రంలో మాదిరిగానే అవే సంఘటనలను సూచిస్తాయి. కారకుల పరస్పర స్థితి, బలము, పాపుల సంబంధము ఇత్యాదులను పరిశీలించటం ద్వారా ఏవిధమైన ప్రశ్ననైనా జయప్రదంగా జవాబు చెప్పవచ్చును. అయితే ఇక్కడ కూడా జోయతిష్కుని విశ్లేషణా చాతుర్యము, భావనా పరిటమలపై జాతక నిర్ణయం ఆధారపడి వుంటుంది.

పైన తెల్పిన సాధారణ సూచనల మార్గదర్శికత్వంలో క్రింది విషయాలను గ్రహించటం ద్వారా పాఠకుడు లబ్ధిపొందగలడు.

### (1) ధనవంతుడవటానికి ఏవిధమైన అవకాశమైనా వుందా?

దత్తాంశము (ఇచ్చిన వివరాలు) 20-10) 1950 రాత్రి 9 గంటలకు (హిందూ ప్రమాణకాలము) బెంగుళూరు నందు (ప్రశ్న సమయం)

| | | | |
|---|---|---|---|
| రాహు 4-57 | | లగ్నం 25-32 | |
| | ప్రశ్న చక్రం -1 | | |
| X15-27 చంద్ర5-23 గురు5-56 | | | |
| | కుజ 25-31 | రవి 5-0 | కేతు4-57 శని 5-6 బుధ26-57 శుక్ర28-45 |

పృచ్ఛకుడు ఒక చిన్న దుకాణదారుడు. తాను ఎప్పటికైనా ధనవంతుడనవుతానా అని తెలుసుకోవటానికి ఆతృతపడుతున్నాడు.

లగ్నాదిపతి రెండు ఇంటి అధిపతులు కలసి వున్నారు. రెండవ యింటి అధిపతి అయిదవ ఇంటిలో ఉచ్ఛలో వున్నాడు. రెండు ఇంటిని కుజుడు, 12వ ఇంటి అధిపతి వీక్షిస్తున్నాడు. చంద్ర లగ్నం నుండి చూస్తే రెండవ ఇంటి అధిపతి లగ్నంలో వున్నాడు. ఈ అంశాలు పృచ్ఛకుడు ధనవంతుడవుతాడని సూచిస్తున్నాయి.

అతను ఏవిధంగా ధనవంతుడవుతాడు? లగ్నాధిపతి రెండవ యింటి అధిపతితో అయిదవ ఇంటిలో ఇథశాల కల్గియున్నాడు. అంటే అతను అయిదవ ఇల్లు సూచించు విషయాల ద్వారా ధనవంతుడవుతాడు. అనగా లాభాపేక్షచేత నిష్చయములేని వ్యాపారము తెగించి చేయుట ద్వారానూ (స్పెక్యులేషన్ ద్వారా), దళారి తనము మొదలైన వాటి ద్వారా అన్నమాట. ఏడవ ఇంటి అధిపతి అగు కుజుడు (భాగస్వామి, భార్య మొ॥) కూడా లగ్నాధిపతి ధనాధిపతులలో ఇథశాల కలిగివున్నాడు. పదకొండవ ఇంటి అధిపతి (గురుడు) రెండవ ఇంటి అధిపతి (బుధుడు) లకు మధ్య యమయ కూడా కలదు. ఫలితంగా అతడు వివాహం ద్వారా కొంత ఆర్థిక సహాయం పొందుతాడు అని జోస్యం చెప్పబడింది. ఆ పెట్టుబడితో అతను వ్యాపారం చేసి బాగా ధనవంతుడవుతాడని కూడ జోస్యం చెప్పబడింది. బుధ శుక్రులు రెండు డిగ్రీల ఎడమలో వుండుటచే కాలవ్యవధి సుమారుగా రెండు సంవత్సరాలని చెప్పబడింది.

ఒక సంవత్సరం లోపుగా అతనికి వివాహం అవటం, ఆ వచ్చిన కొద్దిపాటి కట్నం డబ్బుతో అతను ఇండ్లు, భూముల అమ్మకం మొదలైన వాటిలో కమీషను వ్యాపారంచేసి బాగా ధనవంతుడవటం జరిగింది.

### (2) తల్లి ఆయుర్దాయము

దత్తాంశము 1-3-1950 రాత్రి 8 గంటలు (హిందూ ప్రమాణకాలము బెంగుళూరు)నందు

| | | | |
|---|---|---|---|
| రాహు 17-36 | | | X 12-40 |
| రవి 18-43 | ప్రశ్న చక్రం -2 | | చంద్ర 11-43 |
| గురు28-43 బుధ28-20 శుక్ర12-50 | | | శని(వ) 24-47 |
| | | | లగ్నం12-8 కుజ17-25 కేతు17-36 |

లగ్నం (పృచ్ఛకుడు) కన్య అవుతుండగా కుజ కేతువులు అందులో వుండుటచే పృచ్ఛఖుని ఆతృతను ప్రతి ఫలింపజేస్తున్నారు. లగ్నాధిపతి నాల్గవ ఇంటిఅధిపతి యగు గురునితో ఇథశాల కల్గి

వున్నాడు. కారకులగు బుధుడు (పృచ్ఛకుడు) గురుడు (తల్లి) కలిసివుండుటచే ప్రశ్న తల్లి గురించి అని నిర్ధారణ పరుస్తున్నాయి.

నాల్గవ ఇంటి నుండి ఎనిమిదవ ఇల్లు తల్లి ఆయుర్ధాయమున సూచించును. ఎనిమిదవ ఇంటిలో ఆ ఇంటి అధిపతియగు చంద్రుడు గలడు. నాల్గవ యింటి అధిపతి, అక్కడి నుండి ఎనిమిదవ ఇంటి అధిపతితో ఇధషాల (అన్వయము) కలిగి వున్నాడు. చంద్రుడు కూడా అలాగే బలంగా వున్నాడు. నాల్గవ ఇల్లు అక్కడి నుండి ఆరు ఎనిమిది ఇండ్ల అధిపతులచే బాధింపబడుట లేదు. అయితే నాల్గవ ఇంటి అధిపతి అక్కడ నుండి ఆరవ ఇంటి అధిపతి యుతి (అన్వయము) చెందుతున్నారు. ఫలితంగా యుతి పూర్తి అగుసమయం (తే.24-3-1950ది) వరకు అనారోగ్యం వుండును. నాల్గవ ఇంటి అధిపతి నీచలో వుండినప్పటికి నీచ భంగము చెందినాడు. పచ్ఛకుని తల్లి ఆయుర్ధాయానికి ఏవిధమైన భంగము వుండదనీ, ఆమె చాలా సంవత్స రాలు బ్రతుకు తుందని జోస్యము చెప్పబడింది.

ఆమె అప్పటికి 45 సంవత్సరాల వయసు వుండగా ఆమె 60 సంవత్సరం పూర్తి చేసిన తర్వాత 1965లో చనిపోవుట జరిగింది.

## సంతానం పొందుట

దత్తాంశము : 9-9-1947 మధ్యాహ్నం గం. 12-25ని (హిందూ ప్రమాణ కాలం) బెంగుళూరులో

| | | | |
|---|---|---|---|
| | | రాహు 4-10 | చంద్ర8-46 కుజ 25-12 |
| | ప్రశ్న చక్రం -3 | | శని 25-4 |
| | | | రవి25-5 X26-5 శుక్ర25-36 |
| మాంది 7-41 | లగ్నం 22-52 గురు0-16 కేతు4-16 | | |

పృచ్ఛకుడు తన భార్య ద్వారా తనకు సంతానం కల్గునా? అని తెలుసుకొనగోరెను. దంపతులకు ఎనిమిది సంవత్సరాల వైవాహిక జీవితంలో సంతా నం కలుగలేదు.

లగ్నం (వృశ్చికం) లగ్నాధిపతి (కుజుడు) పృచ్ఛకుడిని సూచించును. అయిదవ ఇల్లు (మీనము) అయిదవ ఇంటి అధిపతి (గురుడు) కారకులు అగును. చంద్రుడు కూడా పృచ్ఛకుని సూచించునట్లుగానే భావించాలి. చంద్రుడుగానీ లగ్నాధిపతి లగ్నంలో లేడు. ఈ సూచనలు సంతానం పొందుటకు అనుకూల లక్షణాలు కానేరవు. కానీ లగ్నాధిపతి అయిన కుజుడు అయిదవ ఇంటి అధిపతి అయిన గురునితో అనుకూల ఇధషాల (కోణగత)ను కల్గియున్నాడు. ఇది చక్కటి సమ్మేళనము. అయిదవ ఇంటి అధిపతి,పదకొండవ ఇంటి అధిపతులకు కూడా ఇధషాల (60డిగ్రీలు)కలదు. కాబట్టి ఈ రెండు అంశములను బేరీజువేస్తూ పృచ్ఛకునకు ఒక కుమార్తె కల్గునని (లగ్నం, అయిదవ ఇల్లు రెండూ కూడా సరిరాశులు) జోస్యం చెప్పబడింది. అయితే ఇది ఒక గర్భస్రావం తర్వాత (కుజుడు అయిదవ యింటితో అనుకూలము కాని ముధషిల) జరుగునని చెప్పబడింది. లగ్నము ఆరు నవాంశములు (ఆరుమాసాల సమయము) గతించినది. 2 డిగ్రీల 52

నిమిషాలు (26రోజులకు సమానమైనది) ఏడవ నవాంశములో గతించినది. 36శ్లోకం అధ్యాయం-2 లో ఇచ్చిన సూత్రమును అన్వయిస్తూ ఆమె బహుశా 5 లేక 6వ తేదీ ఏప్రిల్ 1948 నాడు గర్భం ధరిస్తుందని అంటే ప్రశ్న వేసిన 6 నెలల 26 రోజుల తదనంతరం అని చెప్పబడింది. అయితే ఉత్తరోత్తరా చెప్పిన సమయం సరిగ్గా సరిపోలేదని గ్రహించాము. నిజానికి ఆమె 1 లేక 2 జులై 1948నాడు గర్భం ధరించెనని తెలియజేయబడింది. ప్రశ్న లగ్నాధిపతి అయిన కుజుడు ప్రశ్న చక్రంలో గురుని గుండా చరిస్తూ గలడని గ్రహించగలము.

## (4) తప్పిపోయిన వ్యక్తి జీవించగలడా? మరణించెనా ?

దత్తాంశము : 1-7-1942 రాత్రి 8-15 (హిందూ ప్రమాణకాలం) బొంబాయి నందు

| | | | |
|---|---|---|---|
| | | శుక్ర 12-55 శని13-12 బుధ27-20 | గురు 13-55 రవి17-33 |
| కేతు 15-40 చంద్ర0-40 | ప్రశ్న చక్రం -4 | | కుజ 19-12 |
| లగ్నం 9-13 | | | రాహు 15-40 |
| | | X 18-40 | |

పృచ్ఛకుని కుమారునికి సంబంధించిన ప్రశ్న ఇది. ఆకస్మికంగా ఆ అబ్బాయి. ఇల్లు వదిలి వెళ్ళిపోవటం జరిగింది. అతని జాడ ఏమీ తెలియ లేదు.

ప్రశ్న చక్రంలో లగ్నాధిపతి యగు శని అయిదవ ఇంటిలో వుండుటచే ప్రశ్న పృచ్ఛకుని కుమారునికి (సంతానంకి) చెందినదని తెలియ జేస్తున్నాది. అయిదవ ఇల్లు. అయిదవ ఇంటి అధిపతి (శుక్రుడు) కారకులు అగుచున్నారు. అయిదు నుండి ఎనిమిదవ ఇల్లునకు ఏవిధమైన పాపుల సంబంధము కలుగలేదు. అయితే (లగ్నాధిగా) ఎనిమిద ఇంటి అధిపతి దానిని వీక్షిస్తున్నాడు. కారకుడైన శుక్రునికి ఏ పాప ఇంటి అధిపతితోగానీ, పాపులచే గానీ వీక్షనములు కలుగలేదు. లగ్నాధిపతి యగు శని ఆరవ ఇంటి అధిపతితో కలసివున్నాడు గానీ అట్టి యుతి విడిపోవుట (దృష్టి) అగుచున్నది.

తప్పిపోయిన వ్యక్తి చనిపోలేదనే ఋజువు చాలా అనుకూలంగా వుంది. అయితే అతని జాడ ఏంటి ? అతను ఎప్పుడు వస్తాడు ?

ఇక్కడ అయిదవ ఇల్లు తప్పిపోయిన కుమారుని సూచించును. పదకొండవ ఇల్లు అతని మార్గాన్ని ఎనిమిదవ ఇల్లు అతని సంతోషం మొదలైన (అయిదవ ఇంటి నుండి నాల్గవ ఇల్లు ఎనిమిదవ ఇల్లు అగుటచే) సూచించును. అయిదవ ఇంటి నుండి రెండులో రవి అయిదవ ఇంటి నుండి ఎనిమిదవ ఇంటి అధిపతి అగు గురునితో కలిసి వుండుట తప్పిపోయిన వ్యక్తి ఆర్థికపరంగా సుఖంగా లేడని తెలుస్తున్నది. అయిదవ ఇంటినుండి ఏడవ ఇల్లు వృశ్చికరాశి అగుటచే అతడు దాగి వున్నట్లుగా తెస్తున్నది.

లగ్నము చరరాశి అగుచూ, ఏడవ ఇంటి అధిపతియగు చంద్రుడు లగ్నంలో గలడు. అయిదవ ఇంటి అధిపతి లగ్నాదిపతితో కలసి ఇథశాల (అన్వయింపు)

పదకొండవ ఇంటి అధిపతితో కల్గియున్నాడు. ఇవి అతను తిరిగి ఇంటికి రావటం సూచిస్తాయి. శుక్రుడు శనితో జులై 4వ తేదీ కలసి యుండును. శుక్రకుజుల మధ్య ఇధషాల దృష్టి సరిగ్గా జులై 13కు ఇంటికి తిరిగి వస్తాడని జోస్యం చెప్పబడింది. అతని జాడ సరియైన సమయం (జులై4) కి తెలియలేదుగానీ అతను జులై 12, 1942కి ఇంటికి తిరిగి వచ్చాడు.

## (5) అనారోగ్యం

దత్తాంశము : 27-5-1964 ఉదయం 6-20 (హిందూ ప్రమాణకాలం) కొత్త ఢిల్లీనందు

<table>
<tr><td></td><td>కుజ22-32<br>బుధ19-00<br>గురు18-40</td><td>లగ్నం<br>19-19<br>రవి14-5</td><td>రాహు<br>11-39<br>శుక్ర14-51</td></tr>
<tr><td>శని 12-50<br>X 2-42</td><td colspan="2" rowspan="2">ప్రశ్న చక్రం -5</td><td></td></tr>
<tr><td></td><td></td></tr>
<tr><td>కేతు<br>11-39</td><td>చంద్ర<br>20-48</td><td></td><td></td></tr>
</table>

ప్రశ్నతంత్రరీత్యా లగ్నం వైద్యుని, ఏడవ ఇల్లు వ్యాధిని, పదవ ఇల్లు రోగిని, నాల్గవ ఇల్లు చికిత్సను సూచించును. కానీ వ్యాధి విషయంలో ఏడవ ఇల్లు బదులుగా ఆరవ ఇల్లు ఎక్కువ ప్రభావం కలిగి వుంటుందని నా అభిప్రాయం.

శుక్రుడు లగ్నాధిపతి (ఆరవ ఇంటి అధిపతి కూడా) అగుచూ, రెండవ ఇంటిలో శని, కుజ, బుధ (పాపి) గురువులతో ఇధషాల కలిగియున్నాడు. శుక్రుడు రాహువుతో కలసియున్నాడు. ఎనిమిదవ ఇంటి అధిపతి యగు గురువుతో ఇధషాల (అన్వయము లేక ఎప్లయింగ్‌గా) కల్గుచున్నది. పాపియైన శనితోకూడా ఈ యోగము అన్వయముగానే జరుగుచున్నది. వ్యాధి యొక్క మూలము ముఖము నందు పాక్షిక పక్షవాతము, కల్గుచున్నది. ఎనిమిదవ ఇంటి అధిపతిగా గురుని వీక్షణము క్రమేపీ కోలుకొనుటకు అనుకూలించును. లగ్నాధిపతి చంద్రాదిగా ఎనిమి దవ ఇంటిలో వుండుట ఏవిధముగానూ తొందరగా నయమగుటకు సూచనకాదు. లగ్నము స్థిరరాశిలో నుండుటచే అనుమానించిన వ్యాధి పాక్షిక పక్షవాతము సరి యగుచున్నది.

రోగకారకుడు (శుక్రుడు) రాహువుతో కలిసి వుండుటచే రోగము త్వరగా నయమగుటకు అవకాశము లేవు. ఈ వ్యాధి మితిమీరిన కామసంగమ జీవితము కారణంగా ఉద్భవించి వుండుటకు (శుక్ర రాహువుల కలయిక) అవకాశము హెచ్చుగా కలదు.

ఏడవ యింటిలో చంద్రుడు పదవ ఇంటిలోగల శనితో అనుకూలముకాని దృష్టి (పరస్పర కేంద్రస్థితి)తో వుండుటచే రోగి కోలుకొనుటకు సూచనలు తక్కువగా కలవు. లగ్నాధిపతియగు శుక్రునితో ఎనిమిదవ ఇంటి అధిపతియగు గురునికి వైరుధ్యకరమగు దృష్టిలేదు. అలాగే ఆరవ ఇంటి అధిపతికి కూడా లేదు. అయితే 7,12 అధిపతియగు కుజునితో కలసియున్నాడు. కనుక వ్యాధి ఇంకా తీవ్రతరమగుటే సూచింపబడుతున్నది. కానీ సమీపమరణము కూడా లేదు.

నాల్గవ ఇంటి అధిపతి రవి అగుటచే,రవి సూచించు మూలికలు, మంత్రములు, విలువైన రాళ్ళు మొదలగునవి రోగికి కొంత ఉపశమనమును కల్గించవచ్చును. జీవించివున్న ఈ రోగి యింకా ఇదే వ్యాధివలన బాధింపబడును. అతడు ఏమాత్రమూ మాట్లాడలేకపోతున్నాడు. కానీ స్వల్పముగా కదలగలుగుచున్నాడు.

## (6) వివాహం

దత్తాంశము : 6-11-1962 ఉదయం 9-20 (హిందూ ప్రమాణకాలము) బెంగుళూరునందు.

| | | | |
|---|---|---|---|
| | | | |
| చంద్ర2-20 గురు11-11 | ప్రశ్న చక్రం -6 | | రాహు 14-54 కుజ20-20 |
| శని13-29 కేతు11-45 | | | |
| లగ్నం 8-00 | శుక్ర 1-52 | బుధ9-50 రవి21-22 | X 14-51 |

సుమారుగా 30 సంవత్సరముల వయసు కల్గిన పృచ్ఛకుడు తనకు వివాహము అగునా? అని తెలుసుకొనుటకు వచ్చెను.

పృచ్ఛకుని కారకుడు (లగ్నాధిపతి) గురుడు అగుచున్నాడు. పెండ్లికి కారకుడు (ఏడవ ఇంటి అధిపతి) బుధుడు అగుచున్నాడు. కారకులైన బుధ గురులు ఇథషాలలో గలరు. లగ్నాధిపతితో చంద్రుడు కలిసియున్నాడు. కాబట్టి సాక్ష్యాధారంగా వివాహం జరగటం అనే అంశం అనుకూలంగా వివాహం జరగటం అనే అంశం అనుకూలంగా వున్నట్లుగా భావించగలము. కానీ ఏడవ ఇంటి అధిపతి అస్తంగత్వను చెంది వుండగా ఎనిమిదవ ఇంటినందు రాహు, కుజులు గలరు. ఇది ఆటంకములను సూచించును. ఎనిమిది రెండులయందుగల కుజవనులు ఏడవ ఇంటి అధిపతియగు బుధునితో ఇథషాలను కలిగియున్నారు. కాబట్టి కుటుంబ సభ్యులు వివాహం అవటానికి అడ్డుతగలటానికి ప్రయత్నిస్తారు. అయినప్పటికీ ఇద్దరు కారకులతో చంద్రునికి సంబంధము కల్గటము, లగ్నాధిపతి కంబూల యోగము నిచ్చుట అనునవి తొలుతగల యిబ్బందులను అధిగమించి వివాహమును ఇచ్చుటకు అనుకూలముగా నుండును.

